# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 18, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 27

## FRIDAY, THE 18th MARCH, 2005

**12 L.A. III S. VOL-- IV No. - 4**

27 - Phalgun , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు :  ఇరవై రెండవ రోజు )

శుక్రవారము, మార్చి **18, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**18-3-2005**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

   (అనుబంధము – 1)

5. జీరో అవర్

6. ప్రభుత్వ బిల్లు

2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారి (మూడవ సవరణ) బిల్లు

7. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. VI | (6) | - | ఆబ్కారీ పరిపాలన |
| అభ్యర్థన నెం. X | (10) | - | హోం పాలన |
| అభ్యర్థన నెం. VII | (7) | - | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం. V | (5) | - | రెవెన్యు, రిజిస్ట్రేషన్ మరియు సహాయం |
| అభ్యర్థన నెం. VIII | (8) | - | రవాణా |

(ప్రతిపాదించబడినవి)

8. లఘుచర్చ

దుర్భిక్ష పరిస్థితి మరియు వ్యవసాయ కూలీల వలస గురించి

9. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXX | (30) | - | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII | (27) | - | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXVIII | (28) | - | పశుసంవర్థక మరియు మత్స్య పరిశ్రమ |
| అభ్యర్థన నెం. XXXVIII | (38) | - | పౌరసరఫరాల నిర్వహణ |

(కొనసాగింపు)

------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: First, let met read out the Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding " New Excise Policy 2005 and the deviations from the earlier one."

2) Second Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding "Increasing suicides of Handloom Workers and the hardship faced by the Rural Artisans."

3) Third Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding "Sanction of Government degree college and girls junior college at Metpalli and Government Junior Colleges at Mallapur, Kathlapur, Ibrahimpatnam and Maidpalli in Karimnagar District."

All the Adjournment Motions have been disallowed.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): చేనేత కార్మికులు సార్.

మిస్టర్ స్పీకర్: మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఒక్క సబ్జెక్ట్ పై ఒకేసారి ఇవ్వాలి. మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ రిపిటీషన్ అవుతుంది. This is not the proper procedure to follow. మీరు ఇచ్చిన తరువాత మనం బి.ఎ.సిలో కూర్చొని దానిని ఏ విధంగా తీసుకోవాలో అని నిర్ణయం కూడా తీసుకున్నాము.

(INTERRUPTIONS)

Adjournment Motions on Excise and Handlooms have been given earlier also. After that the BAC has already decided some thing on that. Kala Venkat Rao garu, on the same subject, you have given some adjournment motions. As a policy, and as a principle, and as a practice, on one subject, the same matter can not be raised in the House under the same motion. It has already been discussed and was decided to take it up later. I told you to come in another form.

(INTERRUPTIONS)

You come in a different rule అని నేను మొన్న చెప్పాను. How can you give adjournment motions on the same subject?. It is a bad practice. Kindly resume your seats.

(Interruptions)

**( At this juncture, Sri Devineni Uma Maheswara Rao and Sri B.C. Govindappa, holding a banner from each side, came in front of the Speaker's podium and started shouting slogans against the Government)**

MR. SPEAKER : Previously, you used to bring play cards, Now, you started bringing posters also into the House.

The cameras can not be focussed on this (poster). Kindly resume your seat.

శ్రీ కె. కళా వెంకట్రావు (ఉణుకూరు): అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Everything is listed in the demands. You can speak at that time. This is the third time that you have given similar notice. I am sorry. The Question Hour is being wasted. Kindly resume your seats.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని ): అసెంబ్లీ బిగిన్ అయ్యే ముందు ఎక్సైజ్ పాలసీ పెట్టారు.

MR. SPEAKER: Ramakrishnudu Garu, Demands are there. You can speak during that time. You are well aware of the fact as to what is Budget ? The Budget and the Demand of the concerned Department are itself statements. Now, I will take up Question Hour. QN. No. 2321, Minister for Revenue...

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: గతంలో చేనేత కార్మికుల పై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. It is coming up for discussion. గ్రామీణ ప్రాంతాలలోని చేతి వృత్తి కార్మికుల పై చర్చించడానికి నిర్ణయం తీసుకున్నాము. చేతి వృత్తి కార్మికులపై చర్చిద్దామని We already agreed. మళ్లీ ఎందుకండి? why adjournemnt motion that it has been decided......

(INTERRUPTIONS)

ఏ సమస్యనైనా ప్రాపర్ రూల్ క్రింద చర్చించాలంటే, చర్చించవచ్చు. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. I

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రాను రాను శాసనసభలో ఏదో చేత్తో ప్లకార్డ్స్‌లాగా పట్టుకొని రావడం, ఇది నిషిద్ధమైనప్పటికీ నిత్యకృత్యంగా మారిపోయింది. ఈరోజు ఒకరి కాదు, ఇద్దరు ముగ్గురు కలిపి బ్యానర్స్ కూడా పట్టుకొచ్చిన పరిస్థితి ఉంది. ఇది ఎలా ఉందంటే, బాగా చదివిస్తే ఉన్న మతి పోయిందంట. శాసనసభలో అనుభవం పెరుగుతుంటే ...

అధ్యక్షా, ఇది శాసనసభా ? దీనికి ఏమైనా పవిత్రత ఉందా? లేదు ఇలాగ బ్యానర్స్ పట్టుకొని వచ్చి నిత్యం ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, తమరే చూడండి. వారి ప్రవర్తన వారి పార్టీకి కాని శాసనసభకు గాని ఏమాత్రం కూడా గౌరవం పెంచే ప్రవర్తన కాదు. దయచేసి అలాంటి సీనియర్ సభ్యులు కొత్తగా వచ్చిన వారికి మార్గదర్శకంగా ఉండాలి కాని మాట్లాడితే శాసన సభా సమావేశాలు ప్రారంభం కాగానే రెండు చేతులు ఎత్తి పైకి రావడం, మీదకి రావడం, అదిరించడం, బెదిరించడం ఏమి సాంప్రదాయం ఇది? My appeal to you is దీనిని కంట్రోల్ చెయ్యాలి. ఎలా చేస్తారో నిర్ణయించండి. దీని వల్ల ప్రతిజ్ఞ భంగం అవుతుంది. నేను మిమ్మల్ని రూలింగ్ ఇవ్వమంటున్నాను. రూల్ 277 సబ్ రూల్ 113 వరుసగా కంటిన్యుయేషన్ ఉంది వీటిని ప్రదర్శించకూడదని. తమరు ఈ రూల్‌ని దృష్టిలో పెట్టుకొని దీనిని అమలు చెయ్యాలి. తప్పనిసరిగా రూలింగ్ ఇచ్చి దిగజారిపోతున్న వాతావరణాన్ని కాపాడవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. ఆయన మాట్లాడుతుంటే మీరు బ్యానర్స్ పట్టుకొని నిలబడతారా? Take your seats. This banners is a bad practice. The Rules are very clear. Which ever side may bring the play cards, but the same is disallowed as per the rule. I request all of you to follow the rules.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు ఈ శాసనసభలో 89 నుండి ఉన్నారు. మేము అంతా కూడా ఉన్నాము. రోశయ్య గారు కూడా అప్పుడపడ్డుడూ వచ్చి వెళ్తూ ఉన్నారు. అయితే అధ్యక్షా, ......

(అంతరాయం)

MR. SPEAKER: Any side ...placards are not allowed.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్లకార్డ్స్ అనేది రూల్స్‌లో ఇప్పుడు నుండి కాదు. చాలా కాలం నుండి ఉంది. రూల్స్‌లో ఉన్నప్పటికీ ..

MR. SPEAKER: Do you like to suggest any amendment to the rule.

శ్రీ పై. రామకృష్ణుడు: యస్ అధ్యక్షా. ఫస్ట్ టైం ఈ సెషన్‌లో రూలింగ్ పార్టీ ప్లకార్డ్స్ తీసుకొచ్చినటువంటిది ఫస్ట్‌టైం ఇక్కడ బిగిన్ అయ్యింది. Is it right according to the rules? ఎప్పుడైనా ఆందోళన చేసినప్పుడు ప్రతిపక్షాలు ప్లకార్డ్స్ తీసుకురావడం అనేది అన్ని సంధర్భాలలోనూ ఉన్నాయి. అప్పుడు రాజశేఖర రెడ్డి గారు తీసుకొచ్చారు, అంతకు ముందు కూడా తీసుకొచ్చారు. కాని అధికార పార్టీ మొట్టమొదటిగా బిగిన్ చేసింది ఈ సెషన్ నుండి. అధికార పార్టీ ప్లకార్డ్స్ తీసుకురావడం ఏ చట్టసభల్లో ఎక్కడా కూడా లేదు. మీరు ప్రారంభించారు. దానికి సిగ్గుపడవలసిన అవసరం ఉంది. మాగురించి చెప్పడం ఏమిటి

రోశయ్య గారు? ఎందుకు తీసుకొస్తున్నారు ప్లకార్డ్స్? ఒకసారి వెనక్కి చూడండి. వెనక్కి చూస్తే ప్లకార్డ్స్ ఉంటున్నాయి. అధికార పక్షం ఎందుకు తీసుకొస్తుంది? ఎవరైనా ప్లకార్డ్స్ తీసుకురావడం తప్పు. దానికి తమరు నిర్ణయం తీసుకుంటే మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. ఎక్సైజ్ పాలసీ బయట ప్రకటించినప్పుడు ఇక్కడ స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది.
ఉ.8.40

స్టేట్‌మెంట్ ఇవ్వమని అడుగుతున్నాము. మెంబర్స్ తెలుసుకునే హక్కు ఉంది. హైకోర్టులో కూడా మెంబర్స్ డిస్కస్ చేయాలని చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడు గారికి గతంలో ఆ సీటులో అపారమైన అనుభవం ఉంది. అపారమైన నైతిక విలువల గురించి అనేక రూలింగ్సు ఇచ్చారు. ప్లకార్డు వారు తేలేదు. ధన్యవాదాలు. వారి పార్టీ వారు తెచ్చారు. ప్లకార్డ్స్ అనివార్యంగా నెస్సిసిటీ నోస్ నో లాస్. మాకున్న గ్రివెన్సు తెలుపుతున్నాము. Necessity knows no loss. వారు అధికారంలో ఉన్నప్పుడు తేలేదు అని అంటున్నారు. అది గురువిందలాగ ఉంది. తెలుగుదేశం అని అనడం లేదు. Even though it is not being permitted by the rules. ఫైనల్‌గా రామకృష్ణుడుగారు మాట్లాడుతూ ప్లకార్డ్స్ తీసుకురావద్దని అనేది వారి ఒపీనియన్. ప్లకార్డ్స్ తీసుకురాకూడాదనే దానికి బైండ్ అయి ఉండాలని నా అభిప్రాయం . ఇక్కడున్న రూల్సును మనం ఒప్పుకొని వాటికి అనుకూలంగా ప్రవర్తించేట్టు చాలా విషయాలలో అలాగే ఉండాలని నా కోరిక.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి)ః రామకృష్ణుడుగారికి అపారమైన అనుభవం ఉంది. అనేక రూల్సు గురించి, డీవియేషన్సు గురించి అవగాహన ఉంది. దానిని కాదనడం లేదు. మనకున్న రూల్సుకు విరుద్ధంగా ఎవరు వ్యవహరిస్తున్నారని పరిశీలన చేయాలి. ప్ల కార్డ్సుకు సంబంధించి అంగబలం ఇక్కడ ఎక్కువ అంగబలం ప్రదర్శించగలిగే వారికి మీ నుండి అనుమతి లభిస్తుంది. దానితో మేము ప్రేక్షక పాత్ర వహిస్తున్నాము. మేము రూల్సు పాటిస్తున్నాము. పాటించాలని ఆకాంక్షతో ఉన్నాము. ప్లకార్డ్సును సందర్భాన్ని బట్టి తప్ప అధికార పార్టీ వారు అయినా, ఎవరైనా రూల్సు ఒకటే. మేము కూడా రూల్సు ప్రకారం ప్లకార్డ్సు తీసుకురాకూడదనే అభిప్రాయంలో ఉన్నాము. మీరు రూల్సులు ఖచ్చితంగా అమలు పరచాలని కోరుతున్నాము.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Sir, placards should not be brought into the House. At the same time, I thank you very much for giving this opportunity for inviting my opinion.

But Sir, What business did we transacted in this august House for the past few days? It is so sad that we have not been able to take up a single Demand and complete it. For three days we have a single Short Discussion and a single 304 we have discussed up to 4 to 5 days and with regard to Budget, we have discussed only for a single day. Sir, this is not the way that the House should run. Sir, both the Treasury Benches as well as the opposition are equally responsible for this. The people have sent them to Assembly to play their respective roles. Even with regard to live telecast of the proceedings, we have an 8 to 9 days debate.

Sir, the Government is also equally at fault. With regard to Naxalite Violence, the Home Minister is making statements outside the House. Recently, he made a statement with regard to ex-gratia to the people affected by Naxalite violence. Even though the House was in session, it was not taken into confidence. I think both the ruling party and opposition are not taking the business seriously and are not discussing public important issues and smaller parties like us, which are interested in raising public issues, are not able to do so, due to continuous disturbances. Sir, you have to come to our rescue. Sir, the House is just like Hyderabad Open, wherein Sonia Mirza is playing and people sitting in the gallery are watching. Here also every day, ruling and opposition parties are playing the game and the people are watching the Assembly proceedings.

Sir, I hope that both the ruling and opposition parties should think about these things seriously and would take public issues without wasting the time of the House.

డా.జి.విజయ రామారావుః స్పీకర్ సర్, పాలక పక్షం ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ప్రతిపక్షానికి రైట్ ఉంది. వారు నిరసన వ్యక్తం చేయవచ్చు. సభను హాల్ట్ చేయవచ్చు. అనేక రకాలుగా వారి గొంతును ఎత్తి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చట్ట సభల ద్వారా ప్రజలకు చూపించవలసిన బాధ్యత వారికి ఉంది. ఇక్కడ జరిగే ఏ కార్యక్రమం రోజు వారీ జరిగే చర్చలు, రోజు వారి కార్యక్రమం రూల్సుకు అనుకూలంగా నడవాలి. ఉన్న రూల్సున్ అమెండ్‌మెంట్ చేయకుండా, మార్చకుండా ప్రతి రోజు వాయిలేట్ చేస్తున్న సంధర్భాలు, దృశ్యాలు మనం గమనిస్తున్నాము. ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి వ్యతిరేకంగా రూల్సును అతిక్రమించడం న్యాయం కాదు. మంచిది కాదు. రాబోయే కాలంలో అయినా ఖచ్చితంగా రూల్సును మార్చకుండా దానిని అమెండ్‌మెంట్ చేయకుండా ఏ పక్షం డీవియేట్ కాకుండా చూడాలని అధ్యక్ష స్థానంలో ఉన్న మీ పై న ఉంది. రేపటి నుండి ఈ రూల్సును, నియమావళిని, నిబంధనలను సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, చాడా వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ అంగబలం, మీ అనుమతి, ప్రేక్షక పాత్ర అని చెప్పారు. అంగ బలం విషయానికి ప్రధాన అపోజిషన్ టిడిపి కాని , మా కామ్రేడ్స్ కూడా ప్రతిసారి లేచి తప్పనిసరిగా అంగబలం చూపిస్తున్నారు. ఇటూ, అటూ సీరియస్‌నెస్ లేదని చెబుతూ రాష్ట్రంలో మీ కంటే కూడా ఎక్కువ చెబుతున్నాము. సీరియస్‌నెస్‌కు సంబంధించి రాజశేఖర్ రెడ్డిగారు ఎన్ని గంటలు అసెంబ్లీలో ఉన్నారు? మిగతావారు ఎంతసేపు కూర్చున్నారో రికార్డు చూడండి. డెఫినెట్లీ ట్రెజరీ బెంచెస్, సి.ఎమ్.గారికి ఆ సీరియస్‌నెస్ ఉంది. మా వారికి కూడా సీరియస్‌నెస్ ఉండవలసిన అవసరం ఉంది. ప్లకార్డ్స్ విషయంలో తప్పనిసరి ................

/అంతరాయం/

దయచేసి ప్రతిసారి బిఎసిలో డిస్కషన్ అవుతుంది. ప్రతిసారి మీరు చెబుతున్నారు. ఇక్కడికి వచ్చిన తరువాత ప్రొటెస్ట్ చేయండి. ప్లకార్డ్స్ చూపించడం బంద్ చేయాలి. టిడిపికి ఒక నిమిషం ప్రొటెస్ట్ చేయమని చెప్పండి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్)ః కూర్చోవయ్యా, చెంచాగిరి చేస్తున్నావు.

శ్రీ కొమిరెడ్డి రాములుః కూర్చుంటాము, కూర్చోవడానికి చెబుతున్నాము. అధ్యక్షా ప్రతి పార్టీకి ఆఫ్ మినిట్ ఇవ్వాలి కాని...........

/అంతరాయం/

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్)ః సీనియర్ మెంబర్ అలాగేనా మాట్లాడేది? ఆ మాటను విత్‌డ్రా చేసుకోండి.

మిస్టర్ స్పీకర్ః రాములుగారు పూర్తి చేయండి. I call Komireddi Ramulu garu and he is only entitled to speak. మీ ఇద్దరు ఆర్గ్యుమెంట్ చేయడానికి రెండు మైకులు ఉండవు. Sashidhar Reddy garu, మీరు కూర్చోండి, ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః సీనియర్ మెంబర్స్ నుండి నేర్చుకోవలసినది ఇదేనా? సీనియర్ ఎమ్ఎల్ఏ ఆ విధంగా మాట్లాడవచ్చా?

ఉ. 8.50

MR. SPEAKER : Ramulu garu, you give your opinion. ఆర్గ్యుమెంట్ చేయడానికి మీకు, ఆయనకు ఇద్దరకూ మైకు వుండాలి కదా. శశిధర్ రెడ్డి గారూ, మీరు కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, క్షమాపణ చెప్పాలి. సీనియర్ మెంబర్ ఈ విధంగా మాట్లాడడం ఏ మాత్రం సబబు కాదు.

SRI KOMIREDDI RAMULU : Speaker sir, is it not goondagiri? He is asking me to sit down.

మిస్టర్ స్పీకర్ : ఒకసారి ఒక సభ్యునికి మైకు ఇచ్చిన తరువాత పక్కనున్న సభ్యులు ఇంటరెప్ట్ చేయడం అనేది It is not permissible. It is a bad practice.

{Interruptions}

నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడి చెప్పండి. Please take your seat. Some Members are indulging in this kind of activity.

SRI KOMIREDDI RAMULU : You kindly ask Janardhan Reddy to express apology for what he said.

{Interruptions from Sri P. Shasidhar Reddy}

MR. SPEAKER : Ramulu garu, you ask your Member to sit down. ఇద్దరు ఎలా మాట్లాడతారు? మీరు కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, శాసనసభలో ఈ విధంగా ఎలా మాట్లాడతారు? మాట్లాడే పద్ధతి ఇదేనా? కూర్చోవయ్యా అని, చెంచాగిరి అని ఏమిటి మాట్లాడడం?

MR. SPEAKER : Ramulu garu, don't get into an argument with the chair. You give your opinion on exhibiting placards. కొమిరెడ్డి రాములు గారూ, మిమ్ములను మాట్లాడమని చెబుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మాకు అంగబలం చిన్నదే వుండవచ్చు. ప్రతి దానికీ ప్ల కార్డులు పట్టుకొని అక్కడకు వస్తున్నారు. దానిని మీరు కండెమ్ చేయాలి మీరు.

మిస్టర్ స్పీకర్ : రాములు గారు, మీకు అందుకే అవకాశం ఇచ్చాను. ప్లకార్డుల పైన మాట్లాడమని.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, కనీసం ఈ నిమిషం నుండి అయినా డిసిప్లిన్ కలిగిన లెజిస్లేటర్స్‌గా బిహేవ్ చేయడానికి ప్రయత్నం చేద్దాము. నాకు పర్సనల్‌గా ఏమీ లేదు. జనార్ధన రెడ్డి గారు ఊరిలో నడిపించిన విధంగా అసెంబ్లీలో కూడా నడిపించడం బాగుండదు. దీనిని ఎక్కడో ఒక చోట ఆపివెయ్యాలి.

SRI P. SASIDHAR REDDY : He must withdraw his words.

SRI KOMIREDDI RAMULU : Display of placards should not be allowed in this House, sir.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, రాష్ట్ర శాసన సభ యొక్క గౌరవాలను, సాంప్రదాయాలను, మర్యాదలను మనందరమూ కూడా దయచేసి కాపాడవలసిందిగా నేను మీ ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు, శాసనసభ్యులందరకీ విజ్ఞప్తి

చేస్తున్నాను. ఎందుకంటే ఈ శాసన సభ చాలా పవిత్రమైనది. ప్రజా సమస్యలను ఇందులో చర్చించి, కొంత పరిష్కార మార్గం చూపించవలసినటు వంటి ప్రయత్నం చేయవలసి వున్నది. ఈ సభలో అనేక మంది మహనీయులు, త్యాగ పురుషులు ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి సేవ చేసినటువంటి చరిత్ర వున్నది. మొదటిసారిగా నేను శాసన సభలో అడుగుపెట్టిన తరువాత ప్లె కార్డుల విషయంలో వ్యవహరిస్తున్న విధానం మరియు సభ్యులెవరైనా సభలో మాట్లాడేటప్పుడు హేళన చేయడం, సభ్యులు అవహేళన చేయడం అన్ని దిక్కులా మా అందరి పొరపాటు వుంది. నేను ఏ రాజకీయ పార్టీని దోషిగా చూపించడం లేదు. మా అందరి పొరపాటు వుంది. కాబట్టి మీరు రూలింగ్ ఇవ్వండి. తప్పకుండా మీ రూలింగ్స్‌ను మేము పాటిస్తాము. ఒకరొకరుగా మనం దోషులం కాదని ఈ రోజున రోశయ్య గారు మాట్లాడేటప్పుడు అన్నారు. ఒక వేలు ఒక దిక్కు చూపిస్తున్నప్పుడు, నాలుగు వేళ్లు మన దిక్కు చూపిస్తాయి. కాబట్టి అది కూడా పరిగణనలోకి తీసుకొని పార్టీని సెట్‌రైట్ చేయండి. మీరు రూలింగ్ పార్టీని, ట్రెజరీ బెంచెస్‌ను సెట్‌రైట్ చేయండి. ఈ సభా సాంప్రదాయాలకు సంబంధించి అన్ని విషయాలలో మీరు ఒక నిర్ణయం తీసుకోండి. ప్రతిపక్షముగా మేము కూడా ఒక నిర్ణయం తీసుకుంటాము. మీరు ఇచ్చే రూలింగ్‌ను మేము కూడా తప్పకుండా పాటిస్తాము. ఎవరైనా శాసన సభలో మాట్లాడేటప్పుడు వేరే వాళ్లకు ఇష్టం లేదనుకుంటే, వారికి నచ్చలేదనుకుంటే తప్పకుండా వారికి అవకాశం వచ్చినప్పుడు వారిని మాట్లాడమని చెప్పండి గాని మాట్లాడేటప్పుడు అవహేళనగా మాట్లాడడం, ఎవరైనా కాని ఆ విధంగా చేయడం పద్ధతి కాదు. మీ యొక్క రూలింగ్‌ను గౌరవించి మేము కూడా ఈ సభా సాంప్రదాయాలను తప్పకుండా పాటిస్తాము. అన్ని విషయాలలో కూడా మీకు సహకరిస్తాము. తప్పకుండా మీరు ఈ విషయం పైన నిర్ణయం తీసుకోండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, అక్బరుద్దీన్ ఒవైసీ గారు చెప్పినట్లు మేము ఇద్దరం ఏదైతే చేస్తున్నామో, సానియా మీర్జా మ్యాచ్ మాదిరిగా వాచ్ చేస్తున్నామని వారు అంటున్నారు. ఒకసారి ఆ పక్కన చేరి ఆడుతున్నారు, మరొకసారి ఈ పక్కన చేరి ఆడుతున్నారు. ఒక్కోసారి వాచ్ చేస్తున్నారు. ఆ విధంగా ఒకరికొకరం మేము రెస్పాన్స్ కాదు. మీ ఇష్యూ వచ్చినప్పుడు మీరు రెయిజ్ చేస్తున్నారు. కమ్యూనిస్ట్ ఇష్యూ వచ్చినప్పుడు వారు రెయిజ్ చేస్తున్నారు. నేను మిమ్మలను కోరేది ఏమిటంటే మీరు ఒకసారి ఆలోచించండి. ఈ రోజున ఇది బెస్ట్ ఎగ్జాంపుల్. ఈ రోజున మేము దీనిని రెయిజ్ చేశాము. మీరు మాట్లాడారు. మాట్లాడిన తరువాత రోశయ్య గారు మాట్లాడేటప్పుడు ఎంత ఎమోషన్? దానికి అంత ఎమోషన్ అవసరమా? మేము అడిగింది ఏమిటి? మేము ఒక్కటే విషయం అడిగాము. మీరు న్యూ ఎక్సైజ్ పాలసీని తీసుకు వచ్చారు. మామూలుగా న్యూ ఎక్సైజ్ పాలసీని ఈ హౌస్‌లో పెట్టాలి. ఆ విధంగా చట్ట ప్రకారంగా కాకపోయినా మోరల్‌గా మీరు ఒక పాలసీని పెట్టినప్పుడు హౌస్ కాన్ఫిడెన్స్‌ను తీసుకోవలసిన అవసరం వుంది. అసెంబ్లీలో అది చేయమని అడిగితే మీకు ఎందుకంత కోపం వచ్చిందో నాకు అర్థం కాలేదు. ఎంతో కోప్పడ్డారు. రెండవ విషయం ఏమిటంటే మేము ఎందుకు ప్లకార్డ్సు తీసుకొని రావలసి వచ్చిందో మీరు కూడా ఒకసారి ఆలోచించండి. ఈ హౌస్‌లో ఎవరు తెచ్చారో మీరు కూడా చూడండి. మొట్టమొదటిసారిగా రూలింగ్ పార్టీయే ప్లెకార్డులను తీసుకువచ్చిన సందర్భాలు వున్నాయి. మీరు రెచ్చగొట్టినప్పుడు ప్రజల సమస్యల పైన మేము మాట్లాడాలి కాబట్టి తీసుకువచ్చాము. కాబట్టి ఆ విధంగా ప్లెకార్డులకే మీరు ఆ మాట అంటున్నారు. ప్లెకార్డులు తీసుకు రాకూడదు గాని ఉరి తాళ్లు తీసుకురావచ్చా? అది కూడా మీరు ఆలోచించండి. ఈ రోజు నుండి ఇంకా ఎనిమిది రోజులు అసెంబ్లీ వుంది. ఈ రోజు, రేపు వుంది. వచ్చే వారంలో నాలుగు రోజులు వుంది. తరువాత 31వ తారీఖున అప్రాప్రియేషన్ బిల్ వుంది. తరువాత ఫ్రీ డే అవుతుంది. అంటే నాలుగు రోజులు అసెంబ్లీ వుంది. ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. మేము ప్రతిపక్షముగా అందరమూ కూడా చాలా ఇష్యూలను తీసుకువచ్చాము. ఒక సమస్యకు అయినా పరిష్కారం చేయగలిగారా? మేము మినిమం సపోర్ట్ ప్రైజ్ అడిగాము, గిట్టుబాటు ధరలు అడిగాము. మూడు రోజులు చర్చ జరిగింది. ఇష్యూ కాదు అధ్యక్షా, ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోండి. ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు. ఈ హౌస్‌లో ఏదైనా సమస్య వుంటే ప్రతిపక్షములో వున్న వారు గట్టిగా అడుగుతారు, అడిగినప్పుడు ప్రభుత్వం సమాధానం చెబుతుంది.ఆ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీని గురించి ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు. దానికి విరుద్ధముగా మేము ఏమి అడిగామని మీరు ఎదురు దాడి చేస్తున్నారు. నిన్న కరువుకు సంబంధించిన విషయం కూడా మేము మాట్లాడితే మీ సభ్యులు ఎదురుదాడికి వచ్చిన పరిస్థితి వుంది. ఏ విధంగా మీరు

ప్రజలకు సమాధానం చెబుతారనేది అర్థం కాకుండా వుంది. ఒక్క విషయం మీకు గుర్తు చేస్తున్నాను. ఎక్సైజ్ పాలసీ గాని, టెండర్స్ కరప్షన్స్ గాని, మినిమం సపోర్ట్ ప్రైస్ గాని, రైతుల ఆత్మహత్యలు మొదలైన విషయాల గురించి అడిగాము. అదే మాదిరిగా నేను అడిగేది ఏమిటంటే ...

{Interruptions from the treasury benches}

మిస్టర్ స్పీకర్ : మరలా ఈ విధంగా మాట్లాడితే ఎలా? Don't get into the deviations. You confine yourself to the issue of display of placards in the House.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ దృష్టికి మేము తీసుకువచ్చేది ఏమిటంటే సమస్యలు ఇన్ని వచ్చాయి. పరిష్కార మార్గాలను చూపలేక పోయారు. ప్రజలు మమ్మలను అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది. దయచేసి ఒక్క రూలింగ్ ఇవ్వండి. మేము చాలా క్రమశిక్షణగా మీకు పూర్తిగా సహకరిస్తాము. ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వచ్చి సమస్యల పరిష్కారం కోసం, ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారో, ఆ నిర్ణయాలను ఈ హౌస్‌లో చెప్పడం కోసం ముందుకు వస్తే ఈ సమస్య రాదు. ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. మీ సభ్యులు తప్పు చేసినా, మీ మంత్రులు తప్పు చేసినా మీరు కంట్రోల్ చేసే పరిస్థితి వస్తే, వారికి చెప్పే పరిస్థితి వస్తే సమస్య రాదు. మీరు కూడా ఎదురు దాడి చేయమంటే ఇంక సమస్య పరిష్కారం కాదు. దయచేసి ఆ యాంగిల్‌లో ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఉ.9.00

{Interruptions from Sri P. Shasidhar Reddy}

మిస్టర్ స్పీకర్: నేను చెప్పేది మీరు వింటే కదా! మీరు మాట్లాడుతూనే ఉన్నారు. Nothing is going on record. నేను ఏమి చెబుతున్నానో మీరు వినండి.

{Interruptions from Sri P. Shasidhar Reddy}

The chair has to say some thing. Will you listen to me for a minute?

{Interruptions from Sri K. Ramulu, Sri P. Shasidhar Reddy}

What is this? You should not get into an argument with the chair.

{Interruptions from Sri K. Ramulu, Sri P. Shasidhar Reddy}

I am not permitting you. You have to sit down. I request Ramulu garu to advise your Member.

SRI KOMIREDDI RAMULU: Please give us mike.

MR. SPEAKER: I would like to advise the Members that whenever chair speaks or whenever the chair tries to intervene, it is the responsibility of all the Members to see that order is brought into the House. నేను మాట్లాడేటప్పుడు మీరు నాతో ఆర్గ్యుమెంట్‌కి ఎంటర్ అయితే there would not be any solution to the problem. రాములు గారు మాట్లాడేటప్పుడు Couple of Members have made some comments. వారు కామెంట్స్ చేసారు కాబట్టే I have reprimanded those members and I said that they should not get into argument. సభ్యులు ఎవరైతే మాట్లాడుతున్నారో అది ఛైర్ అనుమతితో మాట్లాడుతున్నారు. సభ్యులు మాట్లాడుతున్న సమయంలో పక్కన ఉన్న వాళ్లు ఇంటర్‌ఫియర్ చేసే ప్రయత్నం గాని డిస్టర్బెన్స్ చేసే ప్రయత్నం గాని It is a bad practice. If they found any thing objectionable to what the Member is saying, they can attract the chair and clarify the issue. అలా ఉంటుంది. కాని, ఈ విధంగా continuousగా ఆర్గ్యుమెంట్ చేస్తూ పోతే It would be a never-ending thing. Even though there is no mike, if any Member speaks any thing abusive, I told them to be restraint and not to indulge in such acts in future. I went on to the extent of saying

that if they continue to do any such activity then they will be named. Because we are reaching a stage, where we have to control the House. I would be compelled to name the Members. I request the Members to be sensitive, serious to the issues and try to understand what the chair is trying to say. As a last resort the chair is forced to take the decision of naming the Members. In order to maintain decorum of the House, so as to ensure that the business listed for the day is conducted, the chair will be compelled to take such a decision. I advise the Members to be restraint and they will be given the opportunity. But at the same time ఈ రోజు మీరందరూ మాట్లాడుతూ ... ప్రధాన అంశం ఏమిటంటే, మనం సబ్జెక్ట్స్‌ని టేకప్ చెయ్యలేకపోతున్నామనే అభిప్రాయం గౌరవసభ్యులు వ్యక్తం చేసారు. దానికి ప్రధాన కారణం ఏమిటంటే it is fundamentally ఒకొక్క సబ్జెక్ట్‌కి మనం టైం లోపల నిర్ణయం చేసుకున్న తరువాత కూడా దానిని పాటించడం లేదు. If every body maintains the time limit we can see that the business listed for the day can be completed. If the reply of the Government is not satisfactory, the opposition has its options and they can utilize them. The opposition during the course of the debate can definitely try to impress upon the Government or they can force the Government to get the reply what they feel is good. But at the end of the discussion ఒకసారి చర్చ పూర్తి అయిన తరువాత We have to close the issue. So my only request to the Members is that unless we follow all these, it will be very difficult for all of us.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) ఇప్పుడే కదండి వారు చెప్పింది. ఒకరు మాట్లాడుతున్నప్పుడు రెండవ వారిని వినమని. అది మీకు వినబడడం లేదా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

వారు (స్పీకరు గారు) చెప్పినటువంటి మాట మిమ్మల్ని ఉద్దేశించినది కాదు, సభను ఉద్దేశించినది. ఒక సభ్యుడికి పర్మిషన్ ఇచ్చిన తరువాత వారు మాట్లాడుతున్నప్పుడు రన్నింగ్ కామెంట్రీ పనికి రాదు. అది నాకు వర్తిస్తుంది. మీకు వర్తిస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: I also request the Floor Leaders to please advise their Members to maintain order. It is not proper. పది నిమిషాలు మాట్లాడిన తరువాత if you indulge in the same thing, it is of no use. I have called the Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతూ నేను కోప్పడ్డానని అన్నారు. నేను అసలు అడ్జర్న్‌మెంట్ మోషన్ కంటెంట్ గురించి వాళ్ల వైపు నుండి కాని కిషన్ రెడ్డి గారి వైపు నుండి కాని కొమిరెడ్డి రాములు గారి వైపు నుండి గాని పేరెత్తి ఒక మాటైనా అన్నానా? నేను మాట్లాడింది ఒక్కటే! ఇదివరకు ప్లకార్డ్స్ పట్టుకొచ్చారు ఇప్పుడు సైజ్ పెరిగింది. చిన్న చిన్నవి పోయి, బ్యానర్స్ ఇద్దరు ముగ్గురు పట్టుకొచ్చే వాతావరణం కనిపిస్తుంది. సభలో ఇది బాగా లేదు. ఇది మంచి పద్ధతి కాదు అనే మాట కాకుండా .. ఒక సభ్యుడు తన సీట్‌లో కూర్చొని అభ్యంతరం గాని తాను చెప్పవలసిన ఆలోచనను చెప్పడం కాకుండా ఇంకొక రకంగా బిహేవ్ చేస్తుంటే దానిపై మనసు బాధ కలిగి ఏమిటి రాను రాను ఇలాంటి పరిస్థితి వస్తుంది అనే మాట అన్నాను కాని వారిని గురించి కాని మరొకరి గురించి కాని నేను ఏమి అనలేదు. నేను విషయమే ప్రస్తావని చెయ్యలేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి నేను ఒక్క మాట మాట్లాడితే , ఏమిటండీ మీరు ఇట్లా మాట్లాడారని తప్పకుండా వాళ్లు నన్ను అడగొచ్చు. దానికి నేను క్షమాపణ చెప్పడానికి కూడా తయారుగా ఉన్నాను. సభలో ఈ విధంగా జరుగుతుందని బాధాకరంగా ఉంది. వాళ్లకి బాధ లేకపోతే అది వేరే విషయం. మీరు కూడా బాధపడండి అని కంపెల్ చెయ్యలేను. నాకు కలిగిన బాధను నేను ఎక్స్‌ప్రెస్ చెయ్యడానికి

ప్రయత్నం చేసాను. స్పీకర్ గారికి అప్పీల్ చేశాను, అయ్యా, మీరు కాపాడండి, ఈ సభ ప్రతిష్ట నానాటికి దిగజారిపోతుంది, ఇది పద్ధతి కాదు, సభలో చర్చలు చేసుకోడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఎన్నోసార్లు చెప్పాను. నేను విషయాల జోలికి మళ్లీ వెళ్లి ఈ విషయం మాట్లాడదామని నేను చెప్పడానికి తయారుగా ఉన్నాను. సాంప్రదాయ బద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా సభ నడుపుకుందాము. ప్రతిపక్షంగా ప్రజా సమస్యల గురించి గాని ప్రభుత్వ లోపాల గురించి గాని వాళ్లు ప్రస్తావ న చేసే సంపూర్ణమైనటువంటి హక్కు మీ అనుమతితో ఏ సభ్యునికైనా ఉంటుంది. వాళ్లు లేవనెత్తితే, మీరు డైరెక్షన్ ఇస్తే మేము జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాము. సాంప్రదాయబద్ధంగా సభను నడుపుకుందాము. అంతే కాని దారితప్పే పరిస్థితులలో బాధాకరంగా పరిణమించేటట్లు చెయ్యొద్దనే కాని మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, రోశయ్య గారు ముందు మాట్లాడుతూ రూలింగ్ ఇవ్వమని అడిగారు. ఒకొక్కసారి We need a ruling on the rule position. రూల్ పొజిషన్ వరకు

Rule 277 sub clause (xii) " shall not shout slogans "
(xiii) " Shall not wear or display badges of any kind in the House "
(xv) " Shall not display flags, emblems or any exhibits in the House without the permission of the Speaker. "

మళ్లీ, బ్యాడ్జెస్ వేసుకోవద్దని అన్నారు, స్లోగన్స్ చెయ్యకూడదని అన్నారు. Display flags, emblems or any exhibits అని అన్నారు. వీళ్లకు బ్యానర్స్ అనేది ఆ రోజు ఆలోచనే రాలేదు. ప్లకార్డ్స్ లెవల్ దాటిపోయి బ్యానెర్స్ లెవల్‌కి వెళ్లిపోయారు.
ఉ.9.10

ఇక బ్యానర్స్ అయిపోయిన తరువాత హోర్డింగ్స్‌కు పోతారేమో ! అధ్యక్షా, నేనల్లా కోరేది ఒకటే. ఇవ్వాళ మళ్లీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు New Excise Policy-2005 మీద. ఇప్పుడే చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, అసెంబ్లీలో డిస్‌కస్ చేయకుండా ఎట్లా పెట్టారు, పెట్టకూడదని మీకు తెలియదా అని అన్నారు. వారు ఇక్కడ తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు ఎనిమిదిసార్లు Excise policy ని అసెంబ్లీలో డిస్‌కస్ చేయకుండానే మార్చారా లేదా.....

(కాంగ్రెస్‌కు పార్టీకి చెందిన సభ్యులు షేమ్ షేమ్ అన్నారు )

అధ్యక్షా, ఇంకొకటి. ఇదే ఎక్సైజ్ పాలసీ అంశం మీద, ఫిబ్రవరి 25వ తేదీన ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇచ్చారు. మార్చి 3వ తేదీన మరొక నోటీసు ఇచ్చారు. ఈ రోజు మళ్లీ ఇచ్చారు. ఒకే అంశం ఇదే సెషన్‌లో రెండుసార్లు రిజక్టు అయిన తరువాత తిరిగి ఇదే సెషన్‌లో అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇవ్వడం ఏ రూల్ అయినా పర్మిట్ చేస్తుందా? అసలు అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ఏమిటి? It should be given on an incident of recent occurrence. రెండుసార్లు రిజక్టు అయిన తరువాత కూడా మళ్లీ మళ్లీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం it is in no way correct. Same is the case with BJP also. ఒకే ఇష్యూ పైన రెండు, మూడు, నాలుగుసార్లు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం ఎట్లయ్యా? కొత్త విషయం ఏదైనా ఉంటే, అంటే, something on recent occurrence ఏదైనా అటువంటి అర్జంట్ ఇష్యూ ఉంటే ఇవ్వండి. Speaker has every right to reject it. రిజక్టు చేసిన తరువాత, చేసిన విషయం పబ్లిక్‌కూ తెలుస్తుంది. That's how the issue has to be projected. ప్రస్తుత ప్రతిపక్షం అంటున్నది అధ్యక్షా --ప్రజలు చూస్తున్నారు అని. ప్రతిపక్షంగా వారు రేయిజ్ చేసే ఇష్యూల మీద మేము ఏ మేరకు వారిని satisfy చేయగల్గుతున్నామా, ప్రజల్ని satisfy చేయగల్గుతున్నామా, లేకపోతే ప్రజలకు వ్యతిరేకమైన లైన్ తీసుకున్నామా లేకపోతే అనుకూలమైన లైన్ తీసుకున్నామా అని చెప్పడానికి, ప్రజలు తెలుసుకోవడానికి మన కుంటే ప్రజలు బాగా తెలివ గల వాళ్లు. వారు ఏ మాత్రం తక్కువ తెలివి గల వారు కాదు. They are quite intelligent. ఒకే ఇష్యూని డ్రాగాన్ చేసి

చేసి, ఒకటి, రెండు, మూడు రోజులు డ్రాగాన్ చేయవలసిన పని లేదు. నిమిషాల్లో అర్థం చేసుకోగల్గుతారు ప్రజలు. వారు రేయిజ్ చేయమని చెప్పండి. పరిష్కారానికి సంబంధించిన మార్గాలను మీరు సూచించినా మంచిదే. మేము అనుకున్న మార్గాలు వారికి satisfactory గా ఉంటే మంచిదే. Satisfactory కాలేకపోతే, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రొటెస్టు చేయమనండి. మాకెలాంటి అభ్యంతరం లేదు. డెమక్రసీలో ప్రొటెస్టుకు అనేక మార్గాలున్నాయి. ప్రొటెస్టు చేసి కూర్చోవచ్చు, ప్రొటెస్టు చేసి వాకౌట్ చేయవచ్చు, మరొకటి మరొకటి చేయవచ్చు. ఒక్కొక్కసారి అన్యాయంగా తయారవుతున్నది పరిస్థితి. కామెంట్స్ abusive గా తయారవుతున్నది. It is not to cross decency line. డీసెన్సీ లైన్స్‌ను దాటకుండా ఉండవలసిన అవసరం ఉంది. అందులో మీరు ఇప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ను ఇంటర్‌నెట్‌లో పెట్టారు. మొత్తం ప్రపంచంలో ఏ మూల ఉన్న వారు అయినా ఈరోజు అసెంబ్లీలో జరిగే ప్రొసీడింగ్స్‌ను throughout the day వాచ్ చేయడానికి అవకాశం ఉంది. అక్బరుద్దీన్‌గారు మాట్లాడారు. అసెంబ్లీ జరిగేటప్పుడు, బయట స్టేట్‌మెంట్లు చేస్తున్నారు, హోమ్ మినిస్టర్‌గారు గాని ఇంకొకరు కాని అని చెప్పారు. అసెంబ్లీ జరిగేటప్పుడు స్టేట్‌మెంట్లు చేయకూడదని ఎక్కడా లేదు. పాలసీ స్టేట్‌మెంట్లు చేయకూడదు. అసెంబ్లీ జరిగేటప్పుడు అక్కడకు పోయి హోమ్ మినిస్టర్‌గారు ఎక్స్‌గ్రేషియా అనౌన్స్ చేశారన్నారు. నక్సలైట్ల వల్ల చనిపోయిన కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. There is nothing new about it. చట్టబద్ధంగా ఇవ్వవలసిన ఎక్స్‌గ్రేషియా వరకు వారు అనౌన్స్ చేయడం జరిగింది. It is in no way wrong according to us. If it is a policy statement, the Government should restrain from giving such a policy statement in public during the Assembly Sessions. అనేది నాకు తెలిసిన మేరకు రూల్.

తరువాత ఇంకొకటి అధ్యక్షా. Number of issues రేయిజ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా కొన్ని పద్ధతులు ప్రజలు అల్టిమేట్‌గా తెలుసుకోవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షం కాని, లేకపోతే మిగిలిన పక్షాలు గాని వాళ్లు ఇష్యూస్‌ను రేయిజ్ చేయడానికి అవకాశాలుంటాయి. ఏదైనా అత్యవసర సమస్య ఉంటే, మీరు స్పెషల్ మెన్షన్ కింద కూడా అవకాశం ఇస్తున్నారు. కాబట్టి స్పెషల్ మెన్షన్ కింద రెండు నిమిషాల్లో ఇష్యూ రేయిజ్ చేయవచ్చు. పిటీషన్ కింద రేయిజ్ చేయవచ్చు. అయితే ఇష్యూ రేయిజ్ చేయడం సభ్యుల యొక్క బాధ్యత, కర్తవ్యం. ఆ కర్తవ్యాన్ని ఎంత ఎక్కువగా చేయగల్గితే అంత ఎక్కువగా ప్రజల యొక్క సమస్యలు ఈ సభ ద్వారా ప్రభుత్వానికి తెలియాలి, ప్రభుత్వానికి తెలియడంతోపాటు ప్రపంచానికి కూడా తెలుస్తుంది. ప్రపంచానికి తెలిసే కార్యక్రమం చేయవచ్చు.

ఉ.9.20

ఇక టైమ్ మేనేజ్‌మెంట్ విషయానికి వస్తే అధ్యక్షా, ఒక్కొక్కసారి మీ మంచితనాన్ని కూడా దుర్వినియోగం చేసుకునే పరిస్థితి మేము చేయవచ్చు, వాళ్లు చేయవచ్చు. దయచేసి ఆ విధంగా కాకుండా, మీరు గట్టిగా నియంత్రించండి. మేము కూడా మా సభ్యులందరం ఆలోచించి, చేసుకోగల్గితే చాలా ఎక్కువ ఇష్యూస్ రేయిజ్ చేసుకోవచ్చు.

మరొకటి కూడా అధ్యక్షా. ఉదయం 8.30 గం.ల నుండి 1.30 వరకు హౌజ్‌ను నడిపి, ఒకటిన్నర కల్లా క్లోజ్ చేయాలని మేము చాలాసార్లు చెపుతుంటే, దానిని ప్రతిపక్షం తప్పు పడుతున్నది. ఒకటి గమనించండి అధ్యక్షా. ఉదయం 8.30 గం.ల నుండి 1.30 వరకు అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన సమయం. ఒక్కొక్కసారి ఎప్పుడైనా రేర్ ఇష్యూస్ వచ్చినపుడు, అంటే గవర్నర్ అడ్రస్ మీద కాని, బడ్జెట్ మీద కాని రిప్లయ్ ఇవ్వవలసి వచ్చినపుడు ఒకటి, రెండు రోజులు ఒకటి, రెండు గంటలు ఎక్స్‌టెండ్ అయితే అర్థం చేసుకోవచ్చు. కాని ప్రతిరోజు ఎంతసేపు వడితే అంత సేపు అసెంబ్లీ సమయాన్ని పొడిగించుకుంటూ పోతే సీరియస్‌నెస్ ఉండటం లేదు. ఉన్న సమయాన్ని సక్రమంగా వాడుకోరు. కాని ఒకటిన్నర కల్లా క్లోజ్ చేద్దామంటే కాదు, రెండున్నర, మూడున్నర వరకు జరపాలి అంటారు.

అధ్యక్షా, number of days విషయానికి వస్తే, అంతకు ముందు అయిదు సంవత్సరాల గురించి మీకు కూడా తెలుసు. ఆ రోజున ప్రభుత్వాన్ని చాలాసార్లు అడిగాము, number of days పెంచమని. ఆ విధంగా స్పీకర్ల కాన్ఫరెన్స్‌లో కాని మరొక సందర్భంలో కాని పెంచే కార్యక్రమాలు చేయమని అడగటం జరిగింది. పెద్ద పెద్ద రాష్ట్రాల్లో 100 రోజులు సమావేశాలు జరపమని స్పీకర్ల కాన్ఫరెన్స్ రికమెండ్ చేసింది. కాబట్టి, మీరు 50 రోజుల్లే సమావేశాలు జరుపుతున్నారు, పెంచండి అని అడిగితే, ఒక్క రోజు కూడా పెంచే సమస్యే లేదని ఆనాడు వారు అన్నారు. అయితే ఈ సంవత్సరం మా అంతట మేమే 50 నుండి 55 రోజులకు పెంచుతున్నాము ఈ సంవత్సరం. అధ్యక్షా, ఒకటిన్నర కల్లా హౌజ్‌ను క్లోజ్ చేయకపోతే, ఇష్యూస్ మీద సీరియస్‌నెస్ ఉండటం లేదు. మీరు చూస్తూనే ఉన్నారు. సెషన్ మొదలైన ఎనిమిదన్నర నుండి ఒకటిన్నర వరకు మీరు కూర్చొంటున్నారు, మేము కూర్చొంటున్నాము, మంత్రులు కూర్చొంటున్నారు, శాసనసభ్యులు కూర్చొంటున్నారు. కాబట్టి ఎనిమిదన్నర నుండి ఒకటిన్నర వరకు కూర్చొంటే సీరియస్‌గా ఉండటానికి అవకాశం ఉంటుంది. ఒకటిన్నర తరువాత కూడా హౌజ్ కొనసాగాలంటే చాలా రకాలైన ఇబ్బందులుంటాయి. అడ్మినిస్ట్రేషన్ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. లేదూ, నెక్స్ట్ డే కి సంబంధించి ప్రిపేర్ కావలసిన అవసరం ఉంటుంది. మెంబర్లకు సంబంధించి వాళ్ల వాళ్ల నియోజక వర్గాల నుండి పెద్ద పనికో, చిన్న పనికో ప్రజలు వస్తుంటారు, వారి గురించి పట్టించుకోవలసిన అవసరం ఉంటుంది. లేదూ, మరో సమస్య ఉంటుంది. ఎనిమిదన్నరకు ఇక్కడకు వచ్చి, ఒకటిన్నర కల్లా ముగించకపోతే, కనీసం లంచ్ కూడా తీసుకునే వీలుండదు. షుగర్ పేషెంట్లు ఉంటారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడుతాయి. వీటన్నింటి గమనించి ఒకటిన్నర కల్లా తప్పకుండా క్లోజ్ చేసుకొంటే, number of issues రేయిజ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాని, ఒకే ఇష్యూని డ్రాగాన్ చేసుకుంటూ పోవలసిన పని లేదు. ఆ విధంగా చేసినట్లయితే బోర్ కొడుతుంది. అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేసిన మొదట్లో చాలా మంది viewers ఉండేవారు. ఈ మధ్య కాలంలో వారి సంఖ్య తగ్గిపోతున్నది. కారణం ఏమిటంటే, అసెంబ్లీ సమావేశాల్లో పొద్దుటి నుండి ఏదో మాట్లాడుకుంటూనే ఉన్నారు తప్ప, interesting గా ఉండటం లేదనేది ఒక యాంగిల్. దాని గురించి ఆలోచన చేయమని కోరుతున్నాను. ..

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం )

ఏమిటిది అధ్యక్షా? రాత్రంతా రామాయణం విని పొద్దున లేచి రాముడికి సీత ఏమవుతుంది అన్నాడంట ఓ పెద్దమనిషి. రాత్రంతా రామాయణం విని సీత ఏమవుతుందో తెలియకపోతే ఎట్లా అధ్యక్షా. ఈ రన్నింగ్ కామెంటరీలను ఆపమంటే ఆపరు. కొంత మంది gesticulations చూస్తే, రెండు చేతులూ ఇలా పెట్టి "యా " అని నోరు వెళ్లబెట్టుతారు......

(తెలుగుదేశం నుండి అంతరాయం )

నాలుగు రోజుల క్రితం మా రోశయ్యగారిని ఒక కాలేజీ అమ్మాయి అడిగిదంట--ఎవరండీ ఆ పెద్ద మనిషి ఎప్పుడు చూసినా రెండు చేతులూ ఇలా పెట్టి "యా " అంటూ నోరు తెరిచి మాట్లాడుతుంటారు అని....

(పేరు చెప్పమని కొంత మంది తెలుగుదేశం సభ్యులు అడిగారు)

పాపం ఆ అమ్మాయికి ఆయన పేరు తెలియకపోతే మా రోశయ్యగారే పేరు చెప్పవలసి వచ్చింది.

(అంతరాయం )

సభ్యుల్లో ఏ ఒక్కరికైనా బాగా యాజిటేట్ అయిన సబ్జెక్టులో ప్రభుత్వం నుండి వారు ఆశించిన మేరకు సొల్యూషన్ రాకపోతే, రిప్లయ్ రాకపోతే ఒక్కొక్కసారి కోపం కూడా రావచ్చు. I am not disputing that also. కాని కోపం వచ్చినప్పుడు అప్పటికప్పుడు ఆ కోపం పోయేటట్లు చేసుకోవాలి. ఒకవేళ తప్పు చేస్తే వెంటనే రిమార్క్‌ను విత్‌డ్రా చేసుకోవడానికి ఇబ్బంది పడకూడదు. ఆ విధంగా మనం కొంచెం డీసెన్సీ అండ్ డెకోరమ్‌ను బాగా మేయిన్‌టేయిన్ చేసుకోలేకపోతే చాలా ఇబ్బంది వస్తుంది...........

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): ఏమిటి సార్ ఇది?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మరొకటి ఏమిటంటే, ఈవేళ ప్రతిపక్షంలో ఉన్న నాయకుడికి అధికారంలో ఉన్న అలవాట్లే చాలా ఎక్కువగా ఉన్నాయి, గత తొమ్మిది, పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నందుకు. ప్రతిపక్షంలో ఉన్న అలవాట్లు వారికి పెద్దగా లేవు. అధ్యక్షా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు number of issues ను ఎన్ని ఎక్కువగా ప్రొజెక్టు చేసుకోగల్గితే, అంత మంచిది. ఒక్కొక్క రోజు రెండు, మూడు ఇష్యూలను కూడా ప్రొజెక్టు చేసుకోగల్గితే, ఆ మేరకు ప్రజలకు సంబంధించిన ఇష్యూస్ ప్రపంచ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చిన బాధ్యతను వారు నెరవేర్చినట్లవుతుంది. అంతే కాని ఒకే ఇష్యూని డ్రాగాన్ చేసుకుంటూ పోతే, ఆ ఇష్యూ మీద సీరియస్‌నెస్ పోతుంది. సభ్యులకు బోర్ కొడుతుంది, ప్రజలకు బోర్ కొడుతుంది. అటువంటి పరిస్థితులు రానీయకుండా మీరు టైమ్‌ను బాగా రెగ్యులేట్ చేయండి. మేము కూడా తప్పనిసరిగా రెగ్యులేట్ చేస్తాము. జనం గమనిస్తూనే ఉన్నారు. మా సభ్యుల్లో ఏ ఒక్కరు అయినా రెచ్చిపోతే కూర్చోమంటున్నామా , లేకపోతే లేవండీ లేవండి అని రెచ్చగొడుతున్నామా అనే విషయాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. మనం చేసే ప్రతి పని కూడా అందరికీ తెలిసిన వ్యవహారాలే కాబట్టి దయచేసి మీరు కొంచెం గట్టిగా వ్యవహరించండి. మీ మంచితనాన్ని చేతకాని తనంగా తీసుకునే పరిస్థితులు అక్కడక్కడ జరుగుతున్నాయి. కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా చాలా గట్టిగా సమయాన్ని నియంత్రించండి అని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నేను, ముఖ్యమంత్రిగారు తీసుకున్నంత సమయాన్ని తీసుకోను, రోశయ్యగారు మాట్లాడినంత కోపంగా కూడా మాట్లాడను.

అధ్యక్షా, మీరు ఒకసారి లెక్క చూస్తే దీని కే 55 నిమిషాలు అయిపోయింది దానికి కారణం ఎవరో మీరు ఆలోచించండి.

ముఖ్యంగా రెండు, మూడు విషయాలు చెప్పాలి. ఇక్కడ ఉన్నప్పుడు వారు చాలా స్పష్టంగా చెప్పారు 100 రోజులు అసెంబ్లీ కావాలని. అదే మాదిరిగా ఉదయం నుండి సాయంకాలం వరకు మాట్లడటానికి మీరు ఆనాడు ప్రిపేర్ అయి వచ్చేవారు. రాత్రి 12 గంటల వరకు ఉంటాము, మీరు ఎక్కడికి పోతారు, మీరు మాట్లాడండి, ప్రజల సమస్యలు ముఖ్యమా, మీరు వెళ్లిపోవడం ముఖ్యమా అని మాట్లాడారు. ఈ రోజు అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారు. 55 రోజులు అంటున్నారు. ఒకటిన్నర కల్లా క్లోజ్ చేయాలని చెప్పి చాలా రీజన్స్ చెప్పారు. నేను వాటిని రిపీట్ చేయను. మేము తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నాము. ఆ తొమ్మిది సంవత్సరాల్లో ఎన్ని గంటలు హౌజ్‌లో చర్చించారు, ఈ రోజు ఎన్ని గంటలు చర్చిస్తున్నారు? వాటన్నింటిని మీరు ఆలోచిస్తే మీకు ఒక ఐడియా వస్తుంది. మీ అనుభవం మీకు ఉంది. ఈ రోజు అపోజిషన్ రోల్ గురించి మీరు చెపుతున్నారు. ప్రజలు కూడా వాచ్ చేస్తున్నారు. మేము సమస్యల్ని గట్టిగా అడుగుతున్నాము. మీరు డీవియేట్ కాకుండా వాటికి సమాధానం చెప్పి, ఎదురు దాడి లేకుండా సమాధానం చెప్పితే సమస్య రాదు. ఎవరు రెస్పాన్సిబుల్ దీనికి? ఒక ఇష్యూని మూడు నాలుగు రోజులు పోస్ట్‌పోన్ చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదనుకుంటున్నాను, మొట్టమొదటిసారి, అపోజిషన్ పార్టీ మిమ్మల్ని ప్రెస్ చేసే పరిస్థితికి వచ్చింది. ఈరోజు ఎజెండా తీసుకోండి, ఇది పూర్తి చేయండి, ఇంకొక ఎజెండా తీసుకోండి, చాలా ఇష్యూస్ ఉన్నాయి, మిస్ అయిపోతున్నాయి అని మీ ఛాంబర్స్‌కు వస్తున్నాము, ఇక్కడా అడుగుతున్నాము, గట్టిగా ఫైట్ చేస్తున్నాము. ఆ పరిస్థితి వచ్చిందంటే, ఎవరు కారణము? మీరు ఒకసారి ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను.

అదే మాదిరిగా, ఈ రోజు స్టేట్‌మెంట్ల గురించి చెప్పారు. మీకు కొన్ని కొన్ని అధికారాలు ఉంటాయి. నేను కూడా తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశాను. హౌజ్ జరుగుతున్నప్పుడు అదే ఇష్యూ గురించి హౌజ్‌లో చెప్పితే హుందాగా

ఉంటుంది. బయట స్టేట్‌మెంట్ ఇచ్చినపుడు, దానినే హౌజ్‌లో కూడా చెప్పితే సభ్యులకూ తెలుస్తుంది. హౌజ్ జరిగే సందర్భంలో పేపర్లు చదివి మీ స్టేట్‌మెంట్లు తెలుసుకోవలసిన పరిస్థితి వస్తున్నది. అది మంచిది కాదు. హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లో తీసుకోమని చెపుతున్నాను. అంతకంటే ఎక్కువ మాట్లాడను. ఒకసారి మీరు ఆలోచించండి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఎన్ని సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి? ఎన్ని సమస్యలకు ఈ హౌజ్ పరిష్కార మార్గాలు చూపించిందో మీరు ఆలోచిస్తే, ఇక ఏమి మాట్లాడక్కర్లేదు. The Government is forcing us. ఒత్తిడి తీసుకుని వస్తున్నారు, మేము ఫైట్ చేయవలసి వస్తున్నది. ఈ రోజు కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. Excise policy మీద మూడుసార్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు, ఇది న్యాయమేనా అని అడిగారు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను -----మీకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే, మూడు సార్లు నోటీసు ఇవ్వకముందే, మొదటిసారి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినపుడే మీరు ఎందుకు Excise policy ని ఇక్కడ పెట్టలేదు? మీరు ముఖ్యమంత్రిగా చేశారు మీకు తెలియదా అన్నారు. కొన్ని విషయాలపై నిర్ణయం తీసుకునే అధికారం మీకు ఉంది. అయితే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆ పాలసీని అసెంబ్లీలో పెట్టి సభ్యులకు తెలియచేయవలసిన అవసరం ఉంది. అలాంటివి చేసినపుడు, చాలా సజావుగా జరుగుతుంది. దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, వారు అధికారంలో ఉన్నప్పుడు మేము 100 రోజుల అసెంబ్లీని పెట్టమని చెప్పిన మాట, స్పీకర్ల కాన్ఫరెన్స్ రికమెండ్ చేసిన మాట వాస్తవమే. వారు నూటికి నూరుపాళ్లు 100 రోజులు కాదు కదా 50 రోజులకు పైబడి ఒక్క రోజు అయినా పెట్టే సమస్య లేనే లేదని చాలా ఖచ్చితంగా, నిర్ద్వంద్వంగా చెప్పారు. ఒక్క రోజు కూడా పొరపాటున పెంచలేదు. ఒక్కొక్క సంవత్సరం అయితే 35 రోజులు మాత్రమే సమావేశాలు జరిగిన సందర్భాలు కూడా చూశాము. అధ్యక్షా, మేమైతే 100 రోజులు పెట్టమని అన్నాము. To start with, ఈ సంవత్సరం 50 నుండి 55 రోజులకు పెంచాము. Is it not a right direction? అల్టిమేట్‌గా మేము 55 రోజులకు పెంచామా లేదా అనే విషయాన్ని ప్రజలందరూ చూస్తున్నారు.....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : Number of hours గురించి చెప్పండి....

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఒకటిన్నర కల్లా హౌజ్ అయిపోవాలని చాలా గట్టిగానే కోరుతున్నాము. కారణం ఏమిటంటే, క్వాలిటీ వర్క్ ఉండాలి. ఎనిమిదన్నర నుండి ఒకటిన్నర వరకు అంటే హౌజ్‌లో ఎంత అటెండెన్స్ ఉంటుందో చూడండి. అలా కాకుండా ఎంతసేపు పడితే అంతసేపూ కొనసాగితే, మిగిలిన పనులకు ఇబ్బందే. మనతో పని ఉండి వచ్చిన వాళ్లకే ఇబ్బందే. ఇన్ని రకాలైన ఇబ్బందులుంటాయి. కాబట్టి హౌజ్ సీరియస్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో ఒకటిన్నర వరకు కూర్చొందామని చెపుతున్నాను. నాకు తెలిసినంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత సేపు హౌజ్‌లో కూర్చోలేదు అనుకుంటున్నాను......

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు )

వీలైనంత వరకు నాలుగైదు నిమిషాలు కూడా నేను బయటకు పోవడం లేదు. We have to take seriously. ఉన్న టైమ్‌లో క్వాలిటీ వర్క్, టర్నవుట్ చేయాలి తప్ప, మీరు అధికారంలో లేనప్పుడు, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత సేపు సభలో కూర్చొన్నారు, ఎంతసేపు సభలో మాట్లాడారు అని అన్నారు. అధ్యక్షా, మేము అడిగినపుడు, మీరు oblige చేసినపుడు, చేశారు, లేకపోతే మమ్మల్ని బయటకు పంపించారు. అల్టిమేట్‌గా రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. There is nothing new about it.

అధ్యక్షా, వారు చెప్పిన మేరకు సమాధానం చెప్పాలంటే, ఇక రాసి ఇస్తే అది చదవడం తప్ప మరొక మార్గం లేదు. లేకపోతే వారు మా వెనక సీట్లో కూర్చొని డ్రైవింగ్ చేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి సంపూర్ణ హక్కు ఉంది ప్రజా సమస్యల

గురించి లేవనెత్తడానికి. మేము ఏమైనా తప్పులు చేస్తుంటే తప్పకుండా మీరు ఎక్స్‌పోజ్ చేయండి. Decision is ours. మీరు చెప్పినట్లుగా ప్రభుత్వానికి సంబంధించి డెసిషన్స్ తీసుకోవలసిన అవసరం మాకు లేదు.

ఉ. 9.30

అధ్యక్షా, ఎక్సయిజ్ పాలసీకి సంబంధించి వారు ఏమేరకు ఇంతకుముందు హౌస్‌లో ఫేస్ చేశారో, అదే పద్ధతిలో మేము ఫేస్ చేస్తున్నాము. ఎక్సయిజ్ డిమాండ్స్ వొస్తున్నాయి. వారికి సీరియస్‌నెస్ వుంటే డిమాండ్స్ సందర్భంగా మాట్లాడవచ్చు. ఈ రోజు డిమాండ్ కూడా మూవ్ చేస్తున్నాము. డిమాండ్ మూవ్ చేసిన ప్రకారం మాట్లాడితే ఈపాటికి ఎప్పుడో మాట్లాడేవారము. ఇంతకుముందే ఎక్సయిజ్ డిమాండ్ మూవ్ చేయవలసిన అవసరం వున్నా ఆలస్యం అయింది. ఈరోజు మూవ్ చేస్తున్నాము. ఈరోజు మూవ్ చేస్తున్న డిమాండ్స్ విషయం కూడా తెలియకుండా ఈనాడు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం విజ్ఞతా? ఈనాడు డిస్కషన్ వుందా, లేదా అధ్యక్షా? ఇది పార్లమెంటరీ సాంప్రదాయమా? లేక మరలా ' రాత్రంతా రామాయణం' కథ చెప్పాలా? నేను కోరేదల్లా వాళ్లు అడగవలసింది అడగమనండి. నేను జవాబు చెప్పవలసింది చెబుతాను. నిర్ణయం ప్రజల మీద పెడదాము. వారు అడిగిన మేరకు మేము జవాబు చెప్పలేదని ,ఫలానా విధంగా చెబుతారా లేదా అని మమ్మల్ని ఫోర్స్ చేసే కార్యక్రమం చేయవద్దండి. వారు అడిగేది అడగమనండి, మేము చెప్పేది మేము చెబుతాము. Leave the decision to the people.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, He has blamed us. లీడర్ ఆఫ్ ది హౌస్ యిలా మాట్లాడడం సబబు కాదు.

MR.SPEAKER: There is no blaming on that. That is the observation raised. You have made your point. The Goverment has made its point. Let us leave it here.

SRI AKBARUDDIN OWAISI: He has named me. You are not giving me chance. The Leader of the House and the Leader of the Opposition have taken my name. But you are not giving me chance.

MR.SPEAKER: Question No.171

(INTERRUPTIONS)

Please take your seat. The question came up on the Adjournment Motion. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఒకటి, రెండు, మూడు సార్లు సేమ్ సబ్జెక్ట్ మీద యిచ్చినట్లు గవర్నమెంట్ అంది. ఎందుకు ఆ విధంగా యివ్వవలసి వచ్చిందీ మీరు చెప్పారు. The explanation was given. The matter is closed now. I already gave my viewpoint on that. I have called Venkateswara Rao Garu. Now, please take your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విజయవాడ సబ్-జైలుకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం.171(2321)

Sri M.Venkateswara Rao (Gannavaram), V.Radha Krishna(Vijayawada East) and Sri P.Venkata Ramaiah (Bandar) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that the Government has allotted 30 acres of land in Kesarapalli village of Gannavaram Mandal for Vijayawada Sub-jail; and

b) If so, whether there is any proposal to reconsider the decision and allocate land in Veerapaneni gudem which is more safe and having pleasant atmosphere?

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

a_) Yes, Sir.
b) No, Sir.

శ్రీ యం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, కొత్తగా శాసనసభకు వచ్చాము. మాకు అవకాశాలు చాలా తక్కువగా వుంటున్నాయి. అటు,యిటు దాదాపు వన్ అవర్ టైమ్ వేస్ట్ అయింది. అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గన్నవరం మండలంలోని కేసరపల్లి విలేజ్‌లో నేషనల్ హైవే దగ్గరలో గత ప్రభుత్వంలో దాదాపుగా 30 ఎకరాల 60 సెంట్ల భూమిని జైలుకొరకు కేటాయించారు. అయితే నేషనల్ హైవే పక్కనే వెటర్నరీ కాలేజ్ వుంది. దాని పక్కనే ఆర్‌డివో ఆఫీస్ వుంది. అదే సైట్‌కు ఎదురుగా ఎయిర్‌పోర్ట్ వుంది. ఆ స్థలం కాస్ట్ దాదాపు రు. 30 కోట్లు వుంటుంది. గత ప్రభుత్వ హయాంలో ఆ భూమిని కేటాయించడం జరిగింది. మా నియోజకవర్గంలో కాలేజ్‌కి గాని, స్టేడియంకి గాని యూనివర్సిటీకి గాని అన్ని విధాలా సరిపోయే స్థలం అది ఒకటే వుంది. జైలుకు పక్కనే విలేజ్ వుంది. నేషనల్ హైవేకి 7 కిలోమీటర్ల దూరంలో వీరపనేని గూడెం విలేజ్ వుంది. అక్కడ 100 ఎకరాల సైట్ వుంది. జైలుకు ఈ సైట్ బాగా ఉపయోగపడుతుందని పెద్దలు చాలామంది చెప్పడం జరిగింది. గతంలో జైలుకు యిచ్చిన సైట్‌కు సంబంధించి ఖైదీలు తప్పించుకొని బయటపడితే దొరకడం చాలా కష్టం . ఆ జైలు స్థలాన్ని నేను సూచించిన మేరకు మార్చే అవకాశం వుందా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 2003 సంవత్సరంలో అప్పుడున్న ప్రభుత్వం జైలు నిర్మాణం కోసం 30 ఎకరాల భూమిని కే టాయించింది. అడ్వాన్స్ పొసెషన్ యివ్వడం జరిగింది. జైలర్ ఈ సైట్‌ను హ్యాండ్‌వోవర్ చేసుకొని కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం ప్రస్తుతం జరుగుతోంది. సభ్యులు చెప్పిన విషయాలతో ఏకీభవించగలను. ఒక డిపార్ట్‌మెంట్‌కు ల్యాండ్ హ్యాండ్‌వోవర్ చేసిన తరువాత వెనక్కు తీసుకోవడం అనేది ఆ డిపార్ట్‌మెంట్ మరలా హ్యాండ్‌వోవర్ చేస్తే తప్ప సాధ్యం కాదు. వారు చెప్పిన విషయం ఖరీదైన భూమి అనేది, మంచి అవసరాలకు ఉపయోగపడుతుందనేది, దొంగలు పారిపోవడానికి ఉపయోగపడుతుందనే వాటితో ఏకీభవించగలను. వీరపనేని గూడెంలో జైలు కొరకు భూమిని యివ్వవలసిందిగా సభ్యులు అడుగుతున్నారు. జైలు డిపార్ట్‌మెంట్ నుండి ప్రతిపాదన వస్తే రెవిన్యూ డిపార్ట్‌మెంట్ అంగీకరించగలదు. అడ్వాన్స్ పొసెషన్ యివ్వడం జరిగింది కాబట్టి ఈ స్టేజ్‌లో సాధ్యం కాదు. సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తూ హోం డిపార్ట్‌మెంట్‌కు వ్రాయగలను. వీరపనేని గూడెంలో ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ యిస్తామని తెలియజేయగలను. హోం డిపార్ట్‌మెంట్ అంగీకరిస్తే తప్పకుండా అంగీకరించగలము. యాజ్ యిట్ ఈజ్ నేను తీసుకోవడం సాధ్యపడదనే విషయం సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అమ్మకపు పన్ను సి-ఫారాల దురుపయోగం

ప్రశ్న నెం.172(2076)

Sri E.Prathap Reddy (Atmakur)- Will the Minister for Commercial Taxes be pleased to state:

a) Whether it is a fact that the Government has fixed sales tax at the rate of 4% on the items sold to the registered dealers in other States, on the strength of C-Form issued by the concerned State Governments;
b) Whether it is also a fact that the provision is being misused by producing fake C-Forms; and
c) If so, the steps taken by the Government to curb this mis-use?

**MINISTER FOR COMMERCIAL TAXES, (SRI K.RAMAKRISHNA):**

a) Yes, Sir.
b) Yes, Sir. Certain instances of misuse have come to the notice of the Government.
c) The following steps are taken by the Government to curb this misuse:-

   i) verification of genuineness of the 'C' forms (produced by the sellers in A.P. claiming concessional rate of 4%) by deputing officials of CT Department to other states;
   ii) obtaining and communicating the details of series and numbers of 'C' forms issued by neighbouring states to all Dy.Commissioners in the State for cross verification; and
   iii) co-ordinating regularly with other states to ascertain the genuineness of the 'C' forms filed by the dealers in other states.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గుతున్నా ఆర్థిక నేరాల సంఖ్యమాత్రం దినదినం పెరుగుతోంది. ఈనాడు నకిలీ దొంగనోట్లు మొదలుకొని, నకిలీ స్టాంపుల కుంభకోణం వరకు రకరకాల ఆర్థిక నేరాలు ప్రబలుతున్నాయి. నకిలీ 'సి' ఫారమ్స్ ద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావలసిన ఖజానాకు గండికొట్టి స్వార్థపరులు లాభపడుతున్న విషయం వాస్తవమా అని అడుగుతే 'ఔను' అని ఒప్పుకున్నారు. నకిలీ ' సి ' ఫారాలను దాఖలు చేయడం ద్వారా మన రాష్ట్రానికి రావలసిన 4 శాతం విక్రయ పన్ను రాకుండా చేస్తున్నారు. మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే ఇతర రాష్ట్రాలకు సి.టి. అధికారులను పంపించి 4 శాతం రాయితీ రేట్లను క్లెయిం చేస్తూ ఎపిలో విక్రయదార్లు దాఖలు చేసిన సి ఫారాల యదార్థతను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మామూలుగా ' సి' ఫారమ్స్ వెంబడి వెహికిల్స్ పంపుతాము. వన్ యియర్ గడిచిన తరువాత ఎసెస్‌మెంట్ సమయంలో ' సి ' ఫారం యివ్వడం జరుగుతుంది. వన్ యియర్‌లో జరిగిన బిజినెస్‌ను వెరిఫై చేయడం ప్రాక్టికల్‌గా యింపాజిబుల్. ఏ ట్రేడ్‌లో ఎక్కువ టేక్సేషన్ వుంది? దానికి సంబంధించి ఎంత వసూలు చేశారు? ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ వ్యవస్థను కంప్యూటరైజ్ చేసే ఆలోచన మీకు వుందా? జవాబు చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఉ. 9.40

శ్రీ కె. రామకృష్ణ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చాలాకాలంగా సి-ఫారమ్సు మిస్‌యూజ్ చేయడం, ఫేక్ సి-ఫారమ్సు వాడటం ద్వారా కట్టవలసిన టాక్సు కట్టకుండా ఎగవేత జరుగుతోంది. లేకపోతే టాక్సు ఎగ్జంప్షను కోరుకోవడం జరుగుతోంది. స్పెషల్ టీమ్సు పెట్టి ఇతర రాష్ట్రాలకు పంపించి, అక్కడ ఇష్యూ చేసిన సి-ఫారమ్సు తీసుకుని ఆ సీరియల్ నెంబర్సుతో వీటిని ట్యాలీ చేసుకోవడం వంటి చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా సిమెంటు ఇండస్ట్రీలో ఆయిల్ ట్రేడ్‌లో ఇటువంటివి ఎక్కువ జరుగుతున్నాయి. ఆయిల్ ట్రేడ్‌లో ఎఫ్-ఫారమ్ ప్లేస్ చేసి, కన్‌సైన్‌మెంటుని పై రాష్ట్రాలకు పంపించేమని చెప్పి, ఈ రాష్ట్రంలోనే అమ్మకం చేసే ప్రక్రియ జరుగుతోంది. ఈ రకంగా చేయడం వల్ల 4 శాతం టాక్సు కట్టాల్సింది ఎగవేతకు గురవుతోంది. దీని నిమిత్తం ఈ ఏడాదిలో 12 కేసులు పట్టుకుని రూ.42 కోట్లకు డిమాండ్సు రెయిజ్ చేయడం జరిగింది. ఇందులో రూ.7 కోట్ల 69 లక్షలు రికవరీ అయింది. ఇంకొక రూ. 2 కోట్ల 26 లక్షలు రికవరీ అయింది. ఎస్‌టిఏటికి ఈ కేసులు కొన్ని స్టేలో ఉన్నాయి. అంతేకాకుండా సిమెంటు ఇండస్ట్రీకి సంబంధించి బోగస్ సి-ఫారమ్సు పెట్టి ఇంటర్ స్టేట్ సేల్ అని చెప్పి రాష్ట్రంలో అమ్మకం జరుగుతోంది. దీనిలో ఒక ప్రముఖ సిమెంటు కంపెనీని పట్టుకుని సుమారు రూ.15 కోట్ల టర్నోవరు మీద వాళ్లు రాంగ్ క్లెయిమ్ చేయడం వల్ల రూ.1 కోటి 84 లక్షలు కట్టకపోతే వారికి నోటీసు ఇవ్వడం జరిగింది. దీనిలో రూ.1 కోటి 73 లక్షలు రికవరీ జరిగింది. కావలసిన చర్యలన్నీ తీసుకోవడం తో బాటు ఎక్సైజు డిపార్టుమెంటుతో ఇతర రాష్ట్రాలతో, ఇన్‌కం టాక్సు డిపార్టుమెంటుతో కోఆర్డినేట్ చేసి సాధ్యమైనంత వరకు రికవరీస్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి ఫిగర్ నథింగ్. Just negligible. కోట్లాది రూపాయలు రావలసిన వాటికి గండి పడుతోంది. ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రల విషయంలో ఆయిల్ గాని, సిమెంటు గాని వేల కోట్ల రూపాయల టాక్సు ఎగవేత జరుగుతోంది. ఇది ఎలా బయటకు వచ్చిందంటే, ఈ కాగితం మంత్రి గారికి పంపిస్తున్నాను, ఒక చోట సేల్సు టాక్సు స్టాంప్‌కి బదులుగా కమర్షియల్ టాక్సు స్టాంపు కొట్టడం వల్ల ఇది వెలుగులోకి వచ్చింది. ఇది మీ దృష్టికి వచ్చిందా? వీటి మీద ఏం చర్యలు తీసుకుంటున్నారు? రికవరీ చేశామని చెబుతున్నారు, అది చాలా నెగ్లిజిబుల్ ఎమౌంటు. ఇంకా ఎక్కువ ఉంది. మీరు వెరిఫై చేస్తామని చెబుతున్నారు గానీ, అది ప్రాక్టికల్‌గా ఇంపాసిబుల్. ఒక సంవత్సరం తర్వాత రిటర్న్ సబ్మిట్ చేసినపుడు ఏ ఏ రాష్ట్రాలకు పంపించారో తెలుస్తుంది. కాబట్టి దీనిని కంప్యూటరైజ్ చేసి, అరికడతారా?

శ్రీ కె. రామకృష్ణ : అధ్యక్షా, వీటికి స్పెషల్ టీమ్సు వేయడం జరిగింది. ప్రతి ట్రేడ్‌కి వేయడం జరిగింది. ఆటోమొబైల్ ఇండస్ట్రీ, పల్సెస్ వంటి వాటిల్లో మిస్‌యూజ్ జరుగుతోంది. టీమ్సు వేయడం, వారు వెరిఫై చేయడం జరుగుతోంది. వారు చెప్పినట్లు కంప్యూటరైజ్ చేయడానికి, రాష్ట్రంలో కనెక్టివిటీతో అన్ని సిటిఓ ఆఫీసులలో కంప్యూటరైజ్ చేయాలనుకుంటున్నాము. ఇదే కాకుండా దేశం స్థాయిలో అన్ని రాష్ట్రాలతో ఇంటిగ్రేట్ చేయాలనే ఆలోచనతో టిన్ నెంబర్ ఎస్‌టికి పెట్టి అన్ని రాష్ట్రాలకు ఈ రకంగా ఇంటిగ్రేట్ చేసి కంప్లయింట్స్ ఉన్న చోట బాగా తనిఖీ చేసి, ట్రాన్స్‌పరెన్సీ పెరిగే విధంగా ప్రయత్నం జరుగుతోంది. వారు చెప్పింది వాస్తవం. టాక్సు ఎవేజన్ జరుగుతోంది. మిస్‌యూజ్ జరుగుతోంది . మేము పట్టుకున్నది కొంత మాత్రమే. చాలా పోతోంది. తప్పనిసరిగా గేరప్ చేసి, మెకానిజాన్ని ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. దానికి చర్యలు తీసుకుంటున్నాము.

## ఆర్ అండ్ బి టెండర్లలో అవినీతి చర్యలు

ప్రశ్న నెం.173(2822)

సర్వశ్రీ టి. జయప్రకాశ్ (తెర్లాం), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), కె. కళా వెంకటరావు (ఉణుకూరు), వి. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్), ఎన్. అమరనాథ్ రెడ్డి (పుంగనూరు), డి. రమేష్ (మదనపల్లి), ఎం. గోవిందరెడ్డి (రాయదుర్గం)–గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రోడ్లు, భవనాల శాఖలో టెండర్ల ప్రక్రియలో మార్పులను ప్రభుత్వం ఉద్దేశిస్తుందా?
ఆ. అట్టి ప్రక్రియలో భారీ స్థాయిలో అవినీతి పద్ధతులు జరుగుతున్న విషయం వాస్తవమేనా?
ఇ. రోడ్లు వేయడానికి పాటిస్తున్న ప్రమాణాలపై నిఘా విభాగం ఏదైనా నివేదికను సమర్పించిందా?
ఈ. అయితే,అవకతవకలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామమోహన రావు):**

అ. లేదండీ.
ఆ. లేదండీ.
ఇ. లేదండీ.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. కళా వెంకటరావు : స్పీకర్ సర్. మంత్రి గారు జవాబు చెబుతూ లేదండీ, ఉత్పన్నం కాదండీ అన్నారు. ఆర్ అండ్ బి డిపార్టుమెంటులో గత 10 మాసాలుగా జరుగుతున్న విషయాలు పత్రికలలో గాని, బయట గాని చూసుకుంటే, మొట్టమొదటి

సారిగా ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన రూ.110 కోట్లను ఈ డిపార్టుమెంటుకి కేటాయించారు ఈ ప్రభుత్వంలో. కేటాయిస్తే గత అక్టోబరులో రూ.77 కోట్లకు 19 ప్యాకేజీలతో కొన్ని పనులకు పిలిచారు. ఈ పిలిచినపుడు 14.5 శాతం నుంచి 25 శాతం వరకూ టెండర్సులో ఎక్సెస్ వేశారు. గత సంవత్సరంలో చీఫ్ ఇంజనీరు ఆఫీసులో నగరం నడిబొడ్డున జరిగిన ఘర్షణ ఈ ప్రభుత్వానికి గుర్తు లేదా? ఈ 19 ప్యాకేజీలలో 14.5 శాతం నుంచి 25 శాతం వరకూ వెళ్లిన విషయం వాస్తవమేనా? కాదా? అదే విధంగా దీనిలో మార్పులు చేర్పులూ కూడా తీసుకువచ్చారు. అలాగే రూ.10 లక్షలకు పైబడినవి ఈ-ప్రొక్యూర్‌మెంటులో పిలుస్తామని గతంలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పిలవ వలసిన పరిస్థితి ఉంది. బాగానే జరిగిందని ఉంది. మరి ఈ ఈ-ప్రొక్యూర్‌మెంటును కంటిన్యూ చేస్తామని రూ.10 లక్షలకు పైబడిన వాటి విషయం గురించి మంత్రి గారు చెప్పిన మరుసటి రోజునే సెక్రటేరియట్‌లో నార్త్ బ్లాకుకు గ్రిల్సు పెట్టడానికి రూ.25 లక్షలతో టెండరు పిలిచిన మాట వాస్తవమా కాదా? ఎందుకు డీవియేట్ అవుతున్నారు? దీనికి కారణం ఏమిటి? దీనికి బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? ఆలోచించాలి.

అలాగే హాట్ మిక్స్ ప్లాంట్సు ఉన్నాయి. రాష్ట్రంలో ఉండే రోడ్సుకు ఈ హాట్ మిక్స్ వేయడం వల్ల నాణ్యత ఏ విధంగా వుంది? గతంలో హాట్ మిక్స్ వేయడం వల్ల నాణ్యత బాగా ఉండి వాహనాలు ఏ స్పీడులో వెడుతున్నాయో గమనించండి. అలాంటి రోడ్సుకు హాట్ మిక్స్ ప్లాంట్సు 70 కి.మీ లోపల ఉండాలని ఉన్న నిబంధనలను ప్రభుత్వం ఎత్తివేయలేదా? దాని వల్ల నాణ్యత బాగా ఉండే దానిని లిఫ్ట్ చేసే ముందు ఆలోచించారా? ప్రభుత్వం రూఢి చేయాలి. అదే విధంగా క్వాలిటీ, క్వాంటిటీ చూడాలి. ప్రజలు చూస్తున్నారు. ఎర్రబస్సులో వెళ్లినా, కారులో వెళ్లినా చూస్తున్నారు. హాట్ మిక్స్‌తో వేసిన రోడ్సు ఏ విధంగా చేస్తున్నామో ఈ 10 నెలల కాలంలో నిబంధనలకు తిలోదకాలిచ్చినపుడు ఎలా ఉన్నాయో. తారు ఎంత మిక్సు చేస్తున్నారో, ఎన్ని అంగుళాలు ఉంటున్నాయో, ఏ విధంగా డీవియేట్ అవుతోందో మొదలైన విషయాలు, హాట్ మిక్స్ లేకపోతే జరిగేది సభ ఆలోచించాల్సిన అవసరం ఉంది. హాట్ మిక్స్ ప్లాంట్సుకి ప్రభుత్వం లిఫ్ట్ చేసిన విషయం వాస్తవమా? ఒకవేళ లిఫ్ట్ చేస్తే మళ్లీ హాట్ మిక్స్ ప్లాంట్సు ఉండే వాళ్లకు ఈ కాంట్రాక్టులు ఇస్తామని పెట్టాలి. ప్రభుత్వం ఆ విధంగా చెప్పవచ్చు. అందరికీ ఇస్తామని. మనం వేసుకున్న రోడ్ల వల్ల మేలు జరిగిందా లేదా? రోడ్సు మీద ప్రతి ఒక్కరూ నడుస్తున్నారు, చూస్తున్నారు. ఈ నిబంధన ఉండటం వల్ల నష్టం లేదు. గతంలో బాగానే జరిగాయి. హాట్ మిక్స్ ప్లాంట్సు చాలా వరకూ ఉన్నాయి. కాంపిటీషను ఉంది. నాణ్యత బాగుంటే ఎందుకు పాటించకూడదు? నాణ్యత కోసం ఈ ప్రభుత్వం చూడాలి. నాణ్యత కోసం పాటించాల్సిన విషయాలున్నాయి. మీరింకా ఎక్కువ నాణ్యత కోసం మార్పు తెస్తే హర్షిస్తాము గాని, ఈ విధంగా పాడు చేసేలాగా ఉండకూడదు.

అదే విధంగా విజిలెన్సు విషయం ఉత్పన్నం కాదన్నారు. ఇక్కడ ఉండే సభ్యులు గాని, పాత సభ్యులు గాని మన రాష్ట్రంలో సుబ్బిరామిరెడ్డి అనే చీఫ్ ఇంజనీర్‌తో ఒక టీమ్ ఏ విధంగా నాణ్యత చూసే వారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇన్ని అంగుళాలు వేయాల్సింది తగ్గిందని అంటే, ఆ కాంట్రాక్టరు పని అయిపోయింది అని ప్రజలు చెప్పుకునేలా ఉండేది. అలా నాణ్యత పెరిగింది. ఆయన లేకపోయినా అదే విధంగా ఉండే వారితో విజిలెన్సును ఎందుకు కంటిన్యూ చేయకూడదు? ప్రభుత్వ పరంగా మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

టెండర్సు పిలిచినపుడు జరిగే అవకతవకులు, అదే విధంగా నాణ్యత లోపించడమే కాకుండా ఇంజనీర్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పోయే విధంగా, ఎక్కడో ఉండే వారిని, అవినీతిపరులను అందలాలెక్కించి కూర్చోబెడుతున్నారు. దానికి సంబంధించిన న్యూస్‌పేపర్ కటింగ్సు నా వద్ద ఉన్నాయి. అలాంటి పోస్టింగ్సు ఇవ్వడం వల్ల డబ్బులు చేతులు మారి, నాణ్యత లోపిస్తుంది. పత్రికలలో చూస్తున్నాము. ప్రభుత్వం దీనికి జవాబు చెప్పాలి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు : అధ్యక్షా, ఒకపక్క గౌరవ సభ్యులు హాట్ మిక్స్ ప్లాంట్సు ఉంటే క్వాలిటీ బాగుంటుందని అంటూ, ఆయనే మళ్లీ విమర్శ చేస్తూ అంగుళాలు, కొలతలు చెబుతున్నారు. స్పెసిఫిక్ ఎలిగేషను ఉంటే సరైన

విచారణ జరిపించి, సరైన యాక్షను తీసుకోవడం జరుగుతుంది. జనరలైజ్ చేసి మాట్లాడటం, అప్పుడు క్వాలిటీ ఉండేది, ఇప్పుడు లేదు అంటే ఎలా? రాజశేఖర రెడ్డి గారి గవర్నమెంటు వచ్చేక గత గవర్నమెంటులో రూ.50 లక్షల వరకూ ఉన్న ఈ-ప్రొక్యూర్‌మెంటు సిస్టంను రూ.10 లక్షలకు కుదించి చాలా తక్కువ మొత్తంలో జరిగే విధంగా టెండర్సు విధానం తెచ్చిన విషయం పది మందికీ తెలుస్నదే. ఆ విధంగా పబ్లిక్‌గా జరగాలని జీఓ రిలీజ్ చేయడం జరిగింది. జీఓ ఎంఎస్ నెం. 2001, ఆర్అండ్‌బి డిపార్ట్‌మెంట్, తేది.6-7-2004. రూ.10 లక్షల విలువ గల పనులకు టెండర్సు ఈ-ప్రొక్యూర్‌మెంటు పెట్టడం వల్ల 2003-04లో కనీసం రూ.75 కోట్లు ఆదా అయింది.

ఉ 9 . 50

అదే సిస్టం కంటిన్యూ చేయాలని అనుకున్నాము . హాట్ మిక్సింగ్ ప్లాంట్లు కొంతమంది మొనోపలీ చేసి ఉన్న పనులు వారికే ఇచ్చేట్లుగా గ్రిప్ మెయిన్‌టెయిన్ చేస్తే, అది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని కొంతమంది వచ్చిన రిప్రజెంటేషన్సను దృష్టిలో పెట్టుకుని, ఎవరయినా టెండర్లలో పార్టిసిపేట్ చేయవచ్చు, హాట్‌మిక్సింగ్ ప్లా ంటు ఉన్నా లేకపోయినా, , వాళ్లు వాళ్లు మాట్లాడుకునే పద్ధతిలో, ఓపెన్‌గా చేయడం జరిగింది . గత ప్రభుత్వం కొందరితో ఉన్న అక్రమసంబంధాల వలన మొనోపలీ చేసి కొందరికే పరిమితం చేసి వారికే కంట్రాక్టులు వచ్చేట్లు చేసిన పరిస్థితిని గమనించి దానికి గండిపడేట్లు డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం చేసిన దానిపై సభ్యులు ఈ విధంగా మాట్లాడుతున్నారు . సుబ్బరామిరెడ్డిగారి గురించి మాట్లాడారు . ఆయన నిజాయితీ పరుడు కావచ్చు, అయనంటే కొంత భయభక్తులు ఉండి , పనులు చేయించి ఉండచ్చు . కాదని అనము . ఈ గవర్నమెంట్ సిఇగా వంచి పేరు ప్రతిష్టలున్న పీటర్‌గారిని ఎడ్వయిజర్‌గా వేసింది . ఆయన అక్కడక్కడ రోడ్లు పరిశీలించి, క్వాలిటీ టెస్ట్ చేస్తున్నారు. దానికి మీరు కూడా ఎంకరేజ్ చేసి ఆయనకు చాలా ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు . అటువంటి వ్యక్తికి మేము బాధ్యతలు అప్పగించడం జరిగింది . ఆయన రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, క్వాలిటీ ఉండేట్లు చూస్తున్నారు . గత ప్రభుత్వంలో సందర్భం వచ్చింది కాబట్టి, క్వాలిటి విషయం వచ్చింది కాబట్టి కొన్ని విషయాలు తప్పనిసరిగా ప్రస్తావించవలసి వస్తున్నది . గతంలో తారు, కంకర కలిపి నమిలిన ప్రభుత్వం . ఆ సాక్ష్యాధారాలు కూడా తెచ్చాను . తమకు పంపుతున్నాను . విజయవాడలో సుమారు రు 60 లక్షల విలువచేసే కారు విశాఖపట్టణానికి బయలుదేరితే అది ఎక్కడకు పోయిందో కనీసం పోలీసు కంప్లయింట్ ఇవ్వలేదు . ఈ రోజు వరకు ఆ ఫైల్ అలాగే ఉంది . అందులో వున్న వాళ్లు చాలామంది రిటైర్ అయిపోతున్నవాళ్లు ఉన్నారు . ఆ కారు ఎక్కడ మాయం అయింది . దాని వెనుక ఎంఎల్ఏలు వున్నారా, ప్రభుత్వం ఉందా ? ఈ విషయాలు లోతుగా పరిశీలించితే వస్తాయి . పోలీసు కంప్లయింట్ ఇవ్వకపోతే, ఎసిబికి ఆ విషయం ఇప్పుడు అప్పగించాము . ఫైన్‌బోర్డు అంటున్నారు, రెండు కోట్లు కుంభకోణం జరిగితే సరైనచర్యలు తీసుకోలేదు . శ్రీ యనమల రామకృష్ణుడు గారు ఇక్కడే వున్నారు . డిడిఆర్‌సి మీటింగ్ నేను చాలాసార్లు, రాజమండ్రి టోల్ దగ్గర తప్పు జరుగుతున్నదని , రు . 2 కోట్లు దుర్వినియోగం జరుగుతుందని ఎన్నోసార్లు చెబితే అసలు పట్టించుకోకుండా, హైదరాబాద్ వచ్చి ప్రశ్నించినపుడు 50 మందిని సస్పెండ్ చేయక తప్పని పరిస్థితి వచ్చింది, తిరిగి నాలుగు రోజులు తిరగకుండా ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మిగిలిన వాళ్లను చాలా ముఖ్యమైన విజయవాడలో పోస్టింగ్ ఇచ్చారు . ఎందుగురించి చెప్పవలసి వస్తుంది అంటే చాలా తప్పులు చేసిన గత ప్రభుత్వం విధానాలు పరిశీలించి రోడ్స్ విషయంలో వీటిని రెక్టిఫై చేయడానికి , సంస్కరించి, డిపార్ట్‌మెంట్‌ను దారిలో పెట్టి కొంతమంది ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తున్నాము .

శ్రీ కె కళా వెంకట రావు : స్పీకర్ సర్, వారు చాలా వివరంగా, సవివరంగా చాలావారిపైన లేనిపోని అబద్ధాలు చెప్పారు . గత ప్రభుత్వం విషయంలో చెబుతున్నారు . ప్రభుత్వం నడిపేవ్యక్తి ఈ ప్రభుత్వంలో ఏమి చేస్తున్నాము అని చెప్పాల్సిన అవసరం ఉంది . పాత ప్రభుత్వంలో , గత చరిత్ర చెప్పి ఈ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుని పోతే మేలు జరగదు . ప్రజలు చూస్తున్నారు . మీరు ఏమిచేస్తున్నారు చెప్పండి . నేను ప్రస్తావించబోయే 2, 3 విషయాలు చెప్పండి .

ఎక్కడ అనీతి జరగడంలేదు అంటు న్నారు . పులివెందుల కడప రోడ్‌కు రు . 13 .99 లక్షల టెండరు పిలిస్తే 14 .86 శాతం ఎక్సెస్ ఇచ్చిన విషయం వాస్తవం అవునా కాదా ? అనంతపూర్ తాడిపత్రి రోడ్‌కు రు 3 . 47 లక్షలు ఎక్సెస్ ఇచ్చిన విషయం వాస్తవం అవునా కాదా ? గుత్తి ఆదోని రోడ్‌కు రు . 3 కోట్లు ఎక్సెస్ ఇచ్చిన విషయం వాస్తవం కాదా ? ఎవరి మనుషుల కొరకు, ఎవరి ప్రయోజనం కొరకు ఇచ్చారు ? కడపలో ఎందుకు చేశారు . నాణ్యత పెంచడానికి, ఎక్కువమందికి అవకాశం ఇవ్వడానికి చేశామని అన్నారు . హైదరాబాద్‌లో గుడిమల్కాపూర్ రు . 38 లక్షల ఎక్సెస్ టెండరు ఎవరి ప్రోద్బలంతో ఇచ్చారు ? ఈ గవర్నమెంట్‌లో టెండర్లు రింగ్ అయి, పలు సందర్భాలలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన విషయం వాస్తవం అవునా కాదా ? స్పెసిఫిక్‌గా చెప్పమంటే చెబుతాను . నిన్న జరిగిన శంషాబాద్ శంకుస్థాపనలో వేసిన రోడ్‌కు రు . 7 కోట్లు 5వ వ్యక్తికి బ్యాంకు తాలూకు గ్యారంటీ లేదని చెప్పిన వ్యక్తికి కంట్రాక్టు ఏ విధంగా ఇచ్చారు ? గవర్నమెంట్ కంట్రాక్టు ఈ విధంగా మీరు చేసిన పరిస్థితి ఉందా లేదా ?

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఆర్ అండ్ బి శాఖ నిర్వహించిన తుమ్మల నాగేశ్వర రావుగారు ఈ సభలో లేరు . కాబట్టి ఆయన గురించి మాట్లాడను, కానీ అప్పటి ముఖ్యమంత్రిగారికి ఎక్స్‌పీరియన్స్ ఉంది . ఎపిఆర్‌సి పనులకు లిమిట్ ఉందా లేదా అనేది వారికి తోటి సభ్యులు ఎక్స్‌ప్లెయిన్ చేయాలని కోరుతున్నాను . మేము ప్రయత్నం చేస్తున్నాము . జనరల్ వర్క్స్, ఎపిఆర్‌సి పనులు కలిపి మాట్లాడడం దురదృష్టకరం . వరల్డ్ బ్యాంకు నిధులలో ఎక్సెస్‌కు లిమిట్ లేదు . రీ ప్రొక్యూర్‌మెంట్ జరుగుతున్న తతంగం ఎక్కడో ఒకచోట కూర్చుని జరిగేది కాదు . గత ప్రభుత్వం ఈ రీ ప్రొక్యూర్‌మెంట్‌కు రు . కోటి లిమిట్‌కు ఒక జివో, రు . 50 లక్షల లిమిట్‌కు ఒక జివో ఇస్యూ చేశారు . ఇది ఇంకా పారదర్శకంగా ఉండాలని ప్రస్తుత ప్రభుత్వం రు . 10 లక్షలకు కూడా ఈ జివో ఇస్యూ చేశారు . వరల్డ్ బ్యాంకు పనులకు అప్పట్లో వున్న రూల్స్ కంటిన్యూ చేస్తున్నాము . వాళ్ల విల్లింగ్ కూడా ఉండాలి . ఈ విషయం తోటి సభ్యులు గానీ, పాత ముఖ్యమంత్రిగారు గానీ తెలియజేస్తే మంచిది .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : డిఫరెన్సియేషన్ చెప్పారు .

శ్రీ కె కళా వెంకట రావు : స్పీకర్ సర్, వరల్డ్ బ్యాంకు టెండర్లయినా, ఆంధ్రప్రదేశ్ ఫండ్స్ అయినా, ఎక్సెస్ ఎక్సెస్ అవుతుంది . ప్రజాధనం కదా ? ఈ రు . 7 కోట్ల విషయంలో ఎందుకు చేశారు ? షంషాబాద్ విమానాశ్రయం వరల్డ్ బ్యాంకు ఫండ్, ఎంత ఎక్సెస్ అయినా పోవచ్చు ఏమీ చేయలేము అంటే ఎట్లా ? ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఈ రు 7 కోట్లు ఏమన్నా చేశారా ?

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : అధ్యక్షా, షంషాబాద్‌కు 6 శాతం లెస్ పెడితే, పేపర్లో 6 శాతం ఎక్సెస్ అని, గవర్నమెంపట్‌కు లాభం వచ్చిందని రాయించిన మహానుభావులు వాళ్లు . వరల్డ్ బ్యాంకు రూల్స్ ఏమిటి అనేది గౌరసభ్యులకు తెలియదనేది క్లియర్‌గా అర్థం అవుతోంది . కాబట్టి వారు తెలుసుకోవాలని కోరుతున్నాను . షంషాబాద్ రోడ్ విషయంలో ప్రభుత్వానికి రు . 40 లక్షలు లాభం మిగిలింది . గౌరసభ్యులు చూడకుండా మాట్లాడుతూ ఈ గొడవ ఏమిటి సార్ ?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఎక్సెస్ కాదని వారు చెప్పారు . That has been clarified. It is not excess.

## హెచ్.ఐ.వి. రోగుల వివరాలు

ప్రశ్న నెం .174( 2764)

Sri S. Udayabhanu (Jaggaiahpet)- Will the Chief Minister be pleased to state:

a) Whether any uptodate survey was conducted to collect the statistics pertaining to HIV affected patients in the State;
b) Whether ilt is also a fact that there is a wide variation prevailing in between official figures and actual figures pertaining to HIV affected patients;
c) If so, the system evolved by the Government to collect uptodate figures on regular basis; and
d) the steps taken to prevent the spread of the disease?

**MINISTER FOR FINANCE (ON BEHALF OF CHIEF MINISTER)(SRI K. ROSAIAH) :**

a) Yes, Sir.
b) No, Sir.
c) Does not arise.
d) Raising awareness, increasing facilities for voluntary conselling and testing, providing treatment to the affected patients and involving all sections of society in fighting this dreaded disease.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ ః ఫైనాన్స్ మినిస్టరుగారు ఏదైతే జవాబు ఇచ్చారో, హెచ్ ఐ వి ఎయిడ్స్ I have made it clear. I am not allowing. That is HIV AIDS. The question is postponed.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం ) ః అధ్యక్షా, ఇది అసెంబ్లీలో వస్తుంది అనే నమ్మకం నాకు లేదు . నా ఉద్దేశ్యం దీనికి ఒక అరగంట సప్లిమెంటేషన్‌కు ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ ః హాఫానవర్ డిస్కషన్ I will take it up. You want half-an-hour discussion?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః Better. సర్, ఇది చాలా ముఖ్యమైనది . కావాలంటే టైం ఎగ్జంప్ట్ చేసి అరగంట సప్లిమెంటరీ టైం ఇచ్చినా ఫరవాలేదు . మీ ఇష్టం .

ఉ.10.00

MR. SPEAKER: The mood of the House is that they want half-an-hour discussion on HIV Aids. We will look for time and take it up.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, తమరు నలుగురితో మాట్లాడి డిసైడ్ చేసి ఎప్పుడైనా పెట్టండి, మాకు డిస్కస్ చేయడానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః సర్ ఈ క్వశ్చన్‌ను ఇప్పుడే అలౌ చేసి, హాఫ్ యాన్ అవర్ క్లారిఫికేషన్స్ అలౌ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

MR. SPEAKER: As a precaution I will postpone the question and get it posted at a later date.

## సహకార సంఘాలలో ఉద్యోగుల తొలగింపు

ప్రశ్న నెం.175(2163)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ) – గౌరవనీయులైన సహకార శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ప్రాథమిక సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య ఎంత ?

(ఆ) పై సంఘాలలోని ఉద్యోగుల సర్వీసులను రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా ?

(ఇ) అయితే, వారికి ఏదైనా ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించడమవుతుందా ?

**సహకార శాఖామాత్యులు ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ )ః**

(అ) ప్రాథమిక సహకార సంఘాలలో 11,213 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు

(ఆ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పి.ఎ.సి.ఎస్.) ను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

(ఇ) ఈ దశలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని చెప్పారు. దానివల్ల ఎన్ని సంఘాలు తగ్గిపోతున్నాయి ? అదే విధంగా ఉద్యోగస్తులు చాలా ఆందోళనలో వున్నారు. ఎంతమంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం వుంది ? అటువంటి ఉద్యోగుల గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా ?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఈ విషయంపై గత ప్రభుత్వం పి.వి.ఎ.రామారావు కమిటీని 2002లో నియమించింది. దాని తరువాత ఒక క్యాబినెట్ సబ్‌కమిటీని నియమించడం కూడా జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా దానిని పునరాలోచించాలనే ఉద్దేశ్యంతో మళ్లీ 22-9-04 నాడు ముఖ్యమంత్రిగారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ఆ క్యాబినెట్ సబ్ కమిటీ రామకృష్ణయ్య అనే ఐ.ఎ.ఎస్. అధికారి అధ్యక్షతన ఐదుగురు సభ్యుల కమిటీని నామినేట్ చేయడం జరిగింది. వారు విషయాన్ని పూర్తిగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఎంత మందికి వి.ఆర్.ఎస్. ఇవ్వాలి, ఎంత మందిని కంటిన్యూ చేయాలి అనేటటువంటి పలు అంశాలు ఇంకా ఎగ్జామినేషన్ స్టేజ్‌లోనే వున్నాయి. అందువల్ల ఫిగర్స్ ఫైనల్‌గా చెప్పే పరిస్థితులు లేవు. ఫిగర్స్ ఫైనలైజ్ అయిన తరువాత సభకు తెలియజేస్తాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా, ఉద్యోగస్తులు చాలా ఆందోళనలో వున్నారు. కాబట్టి ఈ నెలాఖరు లోపు సభముందు ఆ కమిటీ రిపోర్టును వుంచే అవకాశం వుందా ? అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం కూడా చాలా ఆందోళనలో వున్నారు. కొన్ని సహకార సంఘాలు మండలాలకు వెళ్లే ఆలోచన కూడా వుందని పత్రికలలో వార్తలు వస్తున్నాయి కాబట్టి సభ ముందు ఆ రిపోర్టును పెట్టే అవకాశం వుందా ? సభలో ఎప్పటిలోగా ప్రవేశ పెడతారని నేను మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, పాలసీ డిసైడ్ అయిన తరువాత ఆ పాలసీని సభ ముందు పెట్టడానికి అభ్యంతరం లేదు. సర్, ఇవన్నీ రిపోర్టులు. ఇవి ప్రభుత్వానికి వచ్చాయి. వాటిని క్యాబినెట్ సబ్ కమిటీ ముందు పెట్టవలసిన అవసరం వుంది. కాబినెట్‌లో అవి అప్రూవ్ అయిన తరువాత బయటకు వస్తాయి కాని, ఇంకా ఎగ్జామినేషన్ స్టేజ్‌లోనే వున్నపుడు దానిని బయటకు తీసుకురావడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, పుకార్లు చాలా వస్తున్నాయి. పత్రికలలో చాలా వ్రాసారు. ప్రభుత్వం ఈ విషయాన్ని త్వరగా తేల్చుకుని ఎన్నికలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే దానిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఇంతకు ముందు కూడా ఈ హౌజ్‌లో నేను ఒకసారి చెప్పాను. బీహార్‌లో ఎన్నికలు వున్నందువల్ల, అధికారులందరూ ఆ ఎన్నికలకు వెళ్లడం వల్ల 25 రోజుల పాటు ఆలస్యమైంది. అందువల్ల తప్పకుండా సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కూడా మార్గం కనుగొంటాము.

## ఎంసెట్‌లో గ్రామీణ విద్యార్థులకు బోనస్ మార్కులు

ప్రశ్న నెం.176(2868)

శ్రీ ఎస్.శైలజానాథ్ (శింగనమల) – గౌరవనీయులైన సాంకేతిక విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఎంసెట్‌లో గ్రామీణ విద్యార్థులు, పట్టణ విద్యార్థులతో, కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు పోటీ పడలేకపోతున్నారన్న విషయంలో ప్రభుత్వం ఏమైనా అధ్యయనాలు నిర్వహించిందా ?

(ఆ) గ్రామీణ విద్యార్థులకు బోనస్ మార్కులను కలిపే ప్రతిపాదన ఏదైనా వుందా ? అయితే ఆ వివరాలు ఏమిటి ?

**సాంకేతిక విద్యా శాఖా మంత్రి ( శ్రీ నాయని నరసింహా రెడ్డి ):**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

శ్రీ ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థుల యొక్క ' ఎంసెట్ ' అంశానికి సంబంధించిన ప్రశ్న ఇది. మా నియోజక వర్గంలో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గత 10 సంవత్సరాలలో 2 ' ఎంసెట్ ' సీట్లు వచ్చాయి. ఒకటి అగ్రికల్చర్‌లో ఒకటి ఆయుర్వేదిక్ మెడిసిన్ లోనూ సీట్లు వచ్చాయి. 6 మంది వరకూ ఇంజనీర్లు అయ్యారు. అదీ 10 సంవత్సరాల సమయంలో. మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారినీ అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో వున్న జూనియర్

కళాశాలల్లో వసతులు సరిగా లేవనే విషయం వాస్తవం . లెక్చరర్లు సరిగా వుండరనేది వాస్తవం. అంతేకాదు, గ్రామీణ ప్రాంతాలలో వున్న వారు పట్టణాలకు వెళ్లి చదువుకోలేని వారు, కరువు కాటకాల వల్ల చదువును కొనుక్కోలేకపోతున్న వారు వున్నారు.

ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్నపుడు, గ్రామీణ ప్రాంతాలలో వున్న విద్యార్థులలో శక్తి సామర్థ్యాలకేమీ తక్కువ వుండదు. అవకాశాలు లేకపోవడం వల్ల వారు రాణించలేకపోతున్నారని చాలా సందర్భాలలో రుజువైంది. ఒకవేళ చదువును ఒక ఇండస్ట్రీగా అనుకుంటే, చిన్న కుటీర పరిశ్రమలకు రాయితీలు ఇచ్చినట్లుగానే వెనుకబడ్డ ప్రాంతాలలో, వెనుకబడ్డ వర్గాలకు రాయితీలు కల్పించి, గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుకునే వారికి ' ఎంసెట్ ' వంటి కాంపిటీటివ్ పరీక్షలకు వెళ్లడానికి ఏమైనా అదనంగా మార్కులు ఇచ్చి ప్రోత్సహించే అవకాశం వుందా ? అట్లా కాని పక్షంలో కొన్ని సబ్జక్ట్‌లకు ఫుల్‌ఫ్లెడ్జ్‌గా కోచింగ్ క్యాంపులు పెట్టి వారిని ప్రమోట్ చేసే విషయాన్ని ఆలోచిస్తారా అనేది మంత్రిగారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహా రెడ్డి ః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో వున్న విద్యార్థులు ఆంగ్లంలో కొంత వెనుకబడి వున్న మాట వాస్తవం. అయితే వారిని అభివృద్ధి చేయడానికి ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారి దగ్గర మాకు రెవ్యూ మీటింగ్ జరిగినపుడు ముఖ్యమంత్రిగారు మాకు క్లియర్‌గా చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో అటువంటి విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జక్ట్‌లో కొంత కోచింగ్ ఇచ్చి వారిని మిగిలిన వారితో పాటుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాని కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ మధ్యనే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కె.వి. బ్యాండ్ ద్వారా మన టి.వి.లో 1-9-2004 నుంచి ' ఎంసెట్ ' కోచింగ్ తరగతులు నిర్వహించడం జరుగుతోంది. సదరు తరగతుల ముఖ్యోద్దేశ్యం, గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం కోచింగ్ ఇవ్వడం. ఆ కార్యక్రమం జరుగుతోంది. కార్పొరేట్ కళాశాలల్లో ఇచ్చే కోచింగ్‌తో సమతూకంగా వుండే విధంగా ఆ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతున్నది. గ్రామీణ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల్లో అధిక వ్యయ భారంతో కోచింగ్ పొందలేరు కాబట్టి మన టి.వి.ద్వారా వారికి కోచింగ్ ఇవ్వడం జరుగుతోంది.

' ఎంసెట్ ' కోచింగ్ విధానం ఈ విధంగా వుంది. గణిత శాస్త్రం కాని, భౌతిక శాస్త్రం కాని, రసాయిన శాస్త్రం కాని, వృక్ష శాస్త్రం కాని, జంతు శాస్త్రం కాని – ఈ సబ్జక్టులలో సోమవారం నుంచి, శనివారం వరకూ సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకూ తరగతులను నిర్వహించడం జరుగుతోంది. సదరు ప్రోగ్రామ్ కె.వి. బ్యాండ్ ద్వారా మన రాష్ట్రమంతటా మన టి.వి. ద్వారా ప్రసారం చేయడం జరుగుతోంది.

శ్రీ ఎస్.శైలజానాథ్ ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తే, నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. ఏ మాత్రమూ ఆర్థిక స్తోమత వున్నా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాకుండా టౌన్స్‌కు వెళ్లి పెద్ద కళాశాలల్లో చదువునే పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు వుంటుంది. కె.వి. బ్యాండ్స్, మన టి.వి.,– ఇదంతా సాధ్యమయ్యే పనేనా ? పెద్దలు ఆలోచించాలి. అట్లాగే ప్రభుత్వం కూడా ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాలలో వుండే పేద ప్రజలు చదువుకు దూరం చేయబడుతున్నారు. ఉన్నత విద్య వారి నుంచి బలవంతంగా లాగివేయబడుతోంది. కాబట్టి ఇప్పటికైనా దానిపైన ఒక అధ్యయనం చేసి, ఆ లోటుపాట్లను సవరించడానికి ఒక పాలసీని రూపొందించాలని, మంత్రి గారు దీనికి సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ నాయని నరసింహారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం యంసెట్ కి సంబంధించి ఐదుగురు సభ్యులతో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోని ఆరు ప్రదేశాల్లో సదస్సును నిర్వహించి అన్ని వర్గాల నుండి సమాచారాన్ని సేకరించి మార్పులను సూచించవలసిందిగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. యంసెట్‌లో కమిటి సభ్యులుగా ప్రొఫెసర్. దయారత్నం, మాజీ వైస్ ఛాన్సలర్ ఛైర్మన్‌గా, ఐ.వి. సుబ్బారావు, మాజీ వైస్‌ఛాన్సలర్, ఆచార్య ఎన్.జి.రంగా యూనివర్సిటి, ప్రొ. వి. శ్యాంసుందర్, ఎన్‌టిఆర్ యూనివర్సిటి ఆఫ్ హెల్త్ సైన్సెస్, జి. వెంకటరామరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్., మాజీ డైరెక్టర్, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మిస్టర్ ఫర్నాండేజ్, ప్రిన్సిపాల్, డిగ్రీ కాలేజ్, బేగంపేట్ వీరి ద్వారా కమిటి వేయడం జరిగింది. ఈ కమిటి మార్చ్ చివర వరకూ రిపోర్ట్ అందచేయడం జరుగుతుంది. అందులోఒకవేళ సలహాలు ఇచ్చినట్లయితే దాని గురించి ప్రభుత్వం ఆలోచించి చేస్తుందని తెలియచేస్తున్నాను.

## ఆలేరు వాగుపై కొత్త వంతెన నిర్మాణం

ప్రశ్న నెం:177(2718)

శ్రీ కె. నగేష్, (ఆలేరు) – గౌ.న రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

అ) 202వ జాతీయ రహదారిలోని ఆలేరు కాలువపై నిజాం పాలనలో నిర్మించిన వంతెన పురాతనమైనదిగానూ, ఇరుకుగానూ ఉన్నదా?

ఆ) ప్రమాదాలను నివారించడానికి ఈ పాత వంతెన స్థానంలో కొత్త వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, నిర్మాణం పనులను ఎప్పటిలోగా ప్రారంభించడం జరుగుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు( శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు ):**

అ) అవునండి

ఆ) అవునండి

ఇ) వంతెన మార్గాన్ని, ప్రాథమిక ప్రతిపాదనలను ఆమెదించిన తరువాత కేంద్ర ప్రభుత్వ, ఓడరేవులు, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవివరమైన అంచనాలను మంజూరు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆమెదం పొందిన వెంటనే పనిని ప్రారంభించడానికి వీలౌతుంది.

డా.కె. నగేష్: మంత్రిగారి సమాధానానికి చాలా సంతోషం. ఎప్పుడు దీని నిర్మాణం ప్రారంభిస్తారో తెలియచేయాలి. ఇక్కడ కృష్ణా నదికి ట్రిబ్యూటరి ఆలేరువాగు. నిజాం కాలంలో కట్టారు. దాదాపు నేషనల్ హైవే మీద 12 మీటర్ల రోడ్డు ఉండాలి.

కానీ ఇక్కడ ఐదున్నర మీటర్లు కూడా సరిగ్గా లేదు. దాని వల్ల రెండు వైపులా ఫుట్‌పాత్ కూడా లేదు. దాదాపు 8 అడుగుల ఎత్తులో ఉంది. అక్కడ, సైకిల్స్, స్కూటర్స్, టాంగాల మీద, ఆటోల మీద పోయేవారికి కష్టం . ప్రక్కనే 30 పడకల హాస్పటల్ ఉంది. మార్కెట్ కమిటి ఉంది. యంఆర్‌ఓ., యండిఓ., ఇంజనీరింగ్ ఆఫీస్‌లు ఉన్నాయి. గ్రామాలలో ప్రజలు అక్కడే పోతుఉంటారు. వరంగల్ హైవే మీద లక్షలాది జనం రెగ్యులర్‌గా పోయే పరిస్థితి ఉంది. అంతెందుకు. మొన్ననే, అమెరికా నురి వచ్చి పెళ్లి చేసుకొని వెళుతూ ఉంటే, కుటుంబం అంతా ఆనవాళ్లు లేకుండా, వారసులు లేకుండా మొత్తం కుటుంబం పోయింది. మా మంత్రిగారి కార్ యాక్సిడెంట్ కూడా అయింది. చాలా మంది రాజకీయ నాయకుల వాహనాలు యాక్సిడెంట్ అయ్యాయి. దీనిని త్వరగా చేపట్టాలి. ఎప్పుడు చేపడతారని అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావుః ఈ వంతెన నిర్మాణం ఐదారు సంవత్సరాల్లో మొదలవుతుంది. సి.ఆర్.ఎఫ్‌కి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. రు.360 లక్షలతో ప్రపోజల్స్ పంపించడం జరిగింది. అది శాంక్షన్ అయి వచ్చిన తరువాత ఒక్క సంవత్సరంలో పూర్తి చేయడం జరుగుతుంది.

## మంథని ఆసుపత్రిలో వైద్యుల నియామకం

ప్రశ్న నెం.178 (2694)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని), శ్రీ జె. రత్నాకర్ రావు (బుగ్గారం ) – గౌ.న ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) కరీంనగర్ జిల్లా మంథని, మహదేవపూర్‌లలోని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో వైద్యులు లేరనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, పై ఆసుపత్రులకు వైద్యులను నియమించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఆర్థిక శాఖామాత్యులు ( ముఖ్యమంత్రిగారి తరఫున) ( శ్రీ కె. రోశయ్య )ః**

అ)లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః మొదటి ప్రశ్నకు నో అన్నారు. రెండవ ప్రశ్నకు ఉత్పన్నం కాదని అన్నారు. కానీ ప్రాక్టికల్‌గా మా మంథని, మహదేవ్‌పూర్ వైద్య విధాన పరిషత్ హాస్పటల్స్‌లో, ముఖ్యంగా మంథనిలో ఉండవలసిన 6 డాక్టర్లకుగాను కాంట్రాక్ట్ బేసిస్‌లో ఒక డాక్టరమ్మ పని చేస్తున్నారు. ఆరుగురి బదులు ఒకే డాక్టర్ పని చేస్తున్నారు. ఒక సివిల్ సర్జన్, ఒక లేడీ డాక్టర్, ఒక డెంటల్ డాక్టర్, ముగ్గురు వైద్య సిబ్బంది ఉండవలసిన ఒక ఆసుపత్రికి ఒకే ఒక డాక్టర్ మాత్రమే పని చేస్తున్నారు. మహదేవ్‌పూర్‌లో అదే పరిస్థితి. ఒకే డాక్టర్ ఉన్నారు. కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేసే వారు పూర్తి స్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారు. ఈ విషయంలో ప్రత్యేకంగా మారుమూల ప్రాంతాల విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. మారుమూల గిరిజనులు నివసించే ప్రాంతాలు. అక్కడ ఉన్న 7 పి.ఏ.సిలలో ఒక్కడాక్టర్ లేకుండా పి.ఏ.సిలు పనిచేస్తున్నాయి. నేను నిన్ననే గౌరవ మంత్రిగారు రిక్రూట్‌మెంట్‌ఫరంగా 10,000 మందిని రిక్రూట్‌చేయాలన్నారు. చాలా సంతోషం. ఇంతవరకూ రిక్రూట్‌మెంట్ చేసినా మారూమూల గ్రామాలకు ఎవరూ ఉండరు. మంత్రిగారు కూడా రూరల్ ప్రాంతం నుండి నాలుగుమార్లు ఎన్నికయ్యారు. అక్కడ డాక్టర్ల విషయంలో వారికి అనుభవం ఉంటుంది. ఒక్కసారి ఆలోచిస్తే, పోస్టింగ్ చేసిన డాక్టర్ ఒకటి, రెండు నెలల్లో

ట్రాన్స్‌ఫర్ కావడం లేదా సెలవు పెట్టి వెళ్లడం జరుగుతుంది. గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే, స్పెషల్ ఇన్సెంటివ్ ప్యాకేజ్ పెట్టిరిమోట్ ఏరియాల్లో నక్సలైట్ల సమస్య ఉన్న ప్రాంతాలలో పని చేస్తున్నారో, వారికి ఇన్సెంటివ్ ప్యాకేజ్ డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. డాక్టర్‌గా పని చేసేవారు పి.జి. చదువుకునేందుకు, స్పెషలైజ్ కోర్స్ చేసేందుకు రిజర్వేషన్ వారికి ప్రత్యేకించి కేటాయించాలని కోరుతున్నాను. మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ని చాలా వరకూ మనం ప్రొడ్యూస్ చేస్తున్నాము. ఎంతో మంది మెడికల్ డాక్టర్స్ కనీస మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వలేకపోతున్నారు. దీనికిగాను ఒక సూచన చేయదలచాను. దీని ఫలంగా ఆలోచించాలంటే, గౌరవ మంత్రిగారు లెజిస్లేషన్ తీసుకురావాలి. గౌరవ మంత్రిగారికి తమద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే.My request to the Hon'ble Minister is to make all the medical graduates work in the rural areas for a period of two years at least and to make it mandatory. This will help the rural people to get medical facilities. అంతవరకూ వారికి ఫైనల్ సర్టిఫికేట్స్ ఇవ్వకుండా, ఒక లెజిస్లేషన్ తీసుకువస్తే బాగుంటుంది. లేకపోతే, ఎంత రిక్రూట్‌మెంట్ చేసినా స్పెసిఫిక్ రూల్స్ పెడితేతప్ప మారుమూల గ్రామాలకు డాక్టర్లు రావడం కష్టతరం. మొన్న మొన్ననే రిటైర్డ్ డాక్టర్స్ పని చేసే వారు. చాలా వరకు మెడికల్ ఫెసిలిటిస్ ఇవ్వడానికి తోడ్పడేవారు. రిటైర్డ్ డాక్టర్ల విషయంలో ఎవరయితే నిజంగా పని చేయగలరో, కెపాసిటి ఉన్నదో, ఎనర్జీ ఉన్నదో వారికి అవకాశం ఇచ్చి చేస్తే మారుమూల గ్రామాలకు న్యాయం చేసినవారవుతారు. అక్కడ ఎవరయినా చనిపోతే పోస్ట్‌మార్టం విషయంలో చాలా కష్టం. ఒకే ఒక కాంట్రాక్ట్ బేసిస్ డాక్టర్. నా మొదటి ప్రశ్నలో ' నో 'అన్నారు. Doctor has to perform all the duties. Contract doctor cannot perform all the duties. పోస్ట్ మార్టెం విషయంలో మా ప్రాంతాల నుండి 100, 200 కి.మీ పోవలసి వస్తుంది. నేను కోరేదేమంటే, కరీంనగర్‌లో 46 డాక్టర్ పోస్టులు వేకెన్సీస్, అదే విధంగా హెల్త్ అసిస్టెంట్స్‌విషయంలో కోర్ట్‌కేసు పెండింగ్‌లో ఉందో ఆ విషయంలో చర్యలు తీసుకొని పెండింగ్ ఉన్న డిస్‌ప్యూట్స్ క్లియర్ చేయాలని కోరుతున్నాను. My only request is to bring in legislation, whereby doctors have to work mandatorily in the rural areas. I request the Hon'ble Minister to respond to this.
ఉ.10.20

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, మామూలుగా, ఈ ప్రశ్నలకు జవాబు వచ్చేప్పుడు, డిపార్ట్‌మెంట్ వారు టూ టెక్నికల్‌గా ఉంటారు. వారు అడిగిన ప్రశ్న "Whether it is a fact that there are no doctors in Andhra Pradesh Vaidya Vidhana Parishad Hospitals of Manthani and Mahadevpur of Karimnagar district" అంటే తగిన సంఖ్యలో డాక్టర్లు లేరన్న మాట వాస్తవమే, అయినా, "There are no doctors" అంటే "No Sir" అని సమాధానం చెప్పాను. కానీ, వారు చెప్పిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. మహదేవ్‌పూర్ లో డాక్టర్ల సాంక్షన్డ్ స్ట్రెంథ్ 7 కాగా, అక్కడ ముగ్గురు డాక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంథనిలో మూడు శాంక్షన్డ్ పోస్టులు కాగా, ఒక్కరే పనిచేస్తున్నారు. రెండు ఖాళీగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా మొత్తం మీద 98 శాంక్షన్డ్ పోస్టులు ఉంటే, 75మంది పనిచేస్తున్నారు. 23పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మహదేవ్‌పూర్, మంథని ఆసుపత్రులు వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వస్తాయి. వీటిలో డాక్టర్ల కొరత ఉంది. వారు చెప్పిన సలహాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ విషయం ఆలోచిస్తున్నది. నిన్న కుడా చాలా మంది సభ్యులు చెప్పిన సలహాల వంటివే వీరూ చెప్పారు. డాక్టర్లు ఎమ్.బి.బి.ఎస్. పరీక్ష పాసైన తరువాత, రెండు సంవత్సరాలు రూరల్ సర్వీస్ చేస్తేనే తప్ప వారికి పోస్టింగ్ ఇవ్వకుండా ఉండేలా నిబంధన పెట్టాలని అన్నారు. తప్పనిసరిగా నిన్న నేను ఇచ్చిన హామీనే పునరుద్ఘాటిస్తున్నాను. డాక్టర్ల రిప్రజంటేటివ్‌లను, శాసనసభ్యులైన డాక్టర్లను, ప్రతిపక్షల వారిని కూర్చోపెట్టి, దీంట్లో ఉన్న యింప్లికేషన్స్‌ని, లీగల్‌గా ఉన్న అవరోధాలను తెలుసుకొంటాను. సభ్యుల అభిప్రాయంతో ప్రభుత్వం కూడా ఏకీభవిస్తోంది. రూరల్ ఏరియాల్లో మెడికల్ సర్వీసులను మెరుగుపరచాలని అనుకొంటున్నాము. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రింద వెయ్యి మంది డాక్టర్లను రెగ్యులర్ బేసిస్‌పై నియమించుకొనే కార్యక్రమాన్ని మొదలు పెట్టాము. 18వ తేదీ వరకు ధరఖాస్తులు తీసుకొంటారు. 19న అప్లికేషన్స్ ఇవ్వాలి. ఈ ప్రాసెస్‌ని వేగవంతంగా చేస్తున్నాము. వీటన్నిటి ఉద్దేశ్యం, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఇవ్వడానికే అని తెలియజేస్తున్నాను.

## కౌలు ంతులకు రెవిన్యూ పాసు పుస్తకముల జారీ

ప్రశ్న నెం.179(2629)

Sarvasri K.Venkatanarasaiah (Madhira), Nomula Narasimhaiah (Nakrekal), M.A.Gafoor (Kurnool), Paturu Ramaiah (Nidumolu), Sunnam Rajaiah (Bhadrachalam), T.Veerabhadram (Khammam), J.Ranga Reddy (Miryalaguda), K.Lakshmana Murthy (Nagur)and M.Narsimha(Ibrahimpatnam) - Will the Minister for Revenue be pleased to state:

a) whether Section 91(1) of the Land Revenue Act, 1991 is being enforced strictly in the State;
b) whether the tenant farmers are being issued revenue pass books as envisaged under the Act;
c) if so, details of pass books issued so far in the State; and
d) the steps proposed by the Government for effective implementation of the above enactment.

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

a) No Sir, there is no such Act called the Land Revenue Act, 1991.
b) Does not arise.
c) Does not arise
d) Does not arise.

శ్రీ నోముల నర్సింహయ్య :-అధ్యక్షా, ఇంతకు ముందు రోశయ్య గారు చెప్పినట్లు, రెవెన్యూ మంత్రి గారు too technical గా too logical గా సమాధానం ఇచ్చారు. లాల్‌బహదూర్ శాస్త్రి గారు అధికారంలో ఉన్నప్పుడు, విద్యార్థులకు సంబంధించిన ఒక సమస్య వచ్చింది. వారు సమ్మెలో వెళ్లేప్పుడు అడిగారు. చర్చలకు వస్తామంటే ఒకటే కండీషన్ అన్నారు. ఎవరైనా టోపీ ఉన్న పోలీసు లు రాకుండా ఉంటే మీ దగ్గరకు చర్చలకు వస్తామని వారు అన్నారుట. సరే అని వీరు అన్నారుట. తెల్లవారు ఝామున పోలీసులందర్ని టోపీలు లేకుండా పంపించారు. రెవెన్యూ మంత్రి గారు చాలా టెక్నికల్‌గా సమాధానం చెప్పారు. 1991 భూమి శిస్తు చట్టాన్ని రద్దు చేశారు. కానీ ఆర్.ఓ.ఆర్. యాక్ట్ ఉంది. ఆర్.ఓ.ఆర్. యాక్టుకి సంబంధించి, రెవెన్యూ చట్టాలు రాష్ట్రానికి సంబంధించినవే, కానీ కేంద్ర చట్టాలు కావు. 1991 భూమి శిస్తు చట్టం కాకుండా, ఆర్.ఓ.ఆర్. యాక్టు ప్రకారం, కౌలుదార్లకు సబంంధించినంతవరకు, ఏ కౌలుదారు తన పేరు రిజిస్టర్ చేసుకొంటే, burden of proof lies on tenant. ఈ tenant అనుకొనే వారు ఇద్దరు ప్రక్క రైతులచే అఫిడవిట్ ఇస్తే, ఆ ప్రమాణ పత్రాన్ని పాస్ చేసుకొని పర్టిక్యులర్ సర్వే నెంబర్‌కి ఆయనను కౌలుదారుగా చేయడానికి వీలు ఉంది, దీనిని చేయడానికి మీకు ఇబ్బంది ఉందా? అప్పుడు burden of proof ownerపై వెళుతుంది. ఇది చేస్తే ప్రయోజనం ఉంటుంది. 14లక్షల మంది కౌలుదారులకు, 80శాతం మంది కౌలుదారులని గుర్తించి, ఈ రోజు బెంగాల్‌లో 12 లక్షల ఎకరాల భూమిని పంచిన తరువాత, ఆ ప్రభుత్వం 30 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా పరిపాలన చేస్తోంది. మన కౌలుదార్ల సంగతేమిటంటే, ఇక్కడ వీరికి లీజ్ ఉండదు. కౌలుదార్లకు సంబంధించిన గుర్తింపు కార్డు ఉండదు. బ్యాం కర్ అప్పు ఇవ్వడం లేదు. వారు ప్రయివేటు వారి దగ్గరకు వెళుతున్నారు. అప్పుల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. రైతులను ఆదుకోవాలన్న కమిట్‌మెంట్‌తో ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మీరు అంటున్నారు. కాబట్టి, ఈ విధంగా పనిచేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపైన భారం పడదని తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, 1991 భూమి శిస్తు చట్టం లేదు. ఆర్.ఓ.ఆర్. చట్టం ఫోర్సులో ఉంది. దీని క్రింద టెనెంట్స్ ఏవరైతే ఎవిడెన్స్ చూపించగలరో, చట్టం పేర్కొనే మేరకు టెనెన్సీని రికార్డు చేయాల్సిన అవసరం ఉంది. దానిని కాదని అనడం లేదు. నేనూ అంగీకరిస్తున్నాను. ఏ రైతు , రాష్ట్రంలో, ఏ కౌలుదారుకి, డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఇవ్వడం లేదు. ఇది చాలా పెద్ద అవరోధంగా ఉంది. దీని విషయమై శాసనసభలో చర్చ జరగాలి. అందరి అభిప్రాయాలను తీసుకోవాలి. ఆర్.ఓ.ఆర్. చట్టం అమలు జరుగుతోంది. దీంట్లో డాక్యుమెంటరీ ఎవిడెన్స్ చూపించాలి. చూపించకపోతే టెనెంట్‌గా రికార్డు చేయడం సాధ్యం కాదన్న విషయం అందరికీ తెలుసు. దీనిపై చర్చ జరగాలి. అనుకూలంగా, ఒక పద్ధతిలో వస్తే, ఈ సమస్య పరిష్కారించినట్లే అని అనుకొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నేను గతంలో అయితే అడిగేవాణ్ణి కాదు. ఈ ప్రభుత్వం రైతులకు సంబంధించి 'ఇందిరాప్రభ' పేరుతో, భూమిని పంచుతామని అంటోంది. హక్కులు ఇవ్వాలని అడుగుతున్నాను. వీరందరి దగ్గర రికార్డెడ్ డాక్యుమెంట్స్ ఉండవు. Burden of proof కౌలుదారుపై ఉంటుంది. ప్రక్క రైతులు, అఫిడవిట్ ఇవ్వడం వల్ల, దానిని బేస్ చేసుకొనిఇవ్వడానికి సంబంధించి సులభమైన మార్గం ఉంది. రెవెన్యూ మంత్రి గారు ఒక బిల్ పెడితే, దానికి ఈ సభ ఆమోదం తెలుపుతుంది. గుర్తింపుకార్డు కౌలుదారుడికి రావడం వల్ల మీ కాన్‌సెప్ట్ కొంత వరకు నెరవేరుతుంది. ఇది చేస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- నర్శింహయ్య గారు చెప్పినట్లు చిన్న బిల్లుతో సరిపెట్టేది కాదు. ఇది చాలా పెద్ద విషయం. రాష్ట్రమంతటా కోట్లాది మంది రైతులకు, కౌలుదార్లకు సంబంధించిన విషయం. అటువంటి వారికి భూమిని ఇప్పించాలి. హక్కులు కల్పించాలి. గతంలో ఈ చట్టాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది. భూమి పంపిణీ కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది. ఇది చిన్న చట్టం కాదు, ఎలాబరేట్ డిస్కషన్ జరగాలి. ఆ సందర్భంలో అందరం కలిసి ఆలోచించాలి.

శ్రీ నోముల నర్సింహయ్య :- చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చింది. కాదని నేను అనడం లేదు. పి.వి.నర్శింహారావు గారు భూసంస్కరణల విషయంలో కొంత ప్రయత్నం చేశారు. ఇందిరాగాంధీ గారు భూ సంస్కరణల చట్టం తీసుకు వచ్చారు. అదే చట్టం ద్వారా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 12లక్షల ఎకరాలను పంచాము. రాష్ట్రం మొత్తంలో 18లక్షలు అయితే, కేవలం బెంగాల్‌లోనే 12 లక్షల ఎకరాలు పంచాము. రాష్ట్రంలో మీరు 9సంవత్సరాల తరువాత, అధికారంలోకి వచ్చారు. మీరు రైతుల యెడల, కౌలుదార్ల యెడల ఒక కాన్‌సెప్ట్ బిల్డప్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఈ విధంగా ఆలోచిస్తారా? లేదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, దేశంలో ఒక కోటి50లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి బీదలకు పంపిణీ చేయడం జరిగితే, అందులో ఒక్కఆంధ్ర ప్రదేశ్‌లోనే, 42లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాము. దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున జరగలేదు. ఈ 42లక్షల ఎకరాలు కూడా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పంచడం జరిగింది. ల్యాండ్ సీలింగ్ చట్టంలో లోపాలు ఉన్నాయి. సరిగా అమలు కావడం లేదు. ఇబ్బందులు జరిగాయని అనేక సందర్భాల్లో అంగీకరించాము.
ఉ. 10.30

అది కూడా చూస్తున్నాం . త్వరత్వరగా ఉన్నటువంటి భూములను పంపిణీ చేయడానికి, కోర్టు లిటగేషన్ ఉన్నటువంటి వాటిని డీల్ చేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నాము. సభ్యుల ఆవేదనను అర్థం చేసుకున్నాం . ఈ ప్రభుత్వానికి ఆవేదన ఉంది. కాబట్టి ఆ వైపు భూములను కట్టుదిట్టంగా పంపిణీ చేయడానికే ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉంది. కాబట్టి తప్పకుండా సందర్భం వచ్చినప్పుడు ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను లోపలి ఫ్యాక్టులలోకి పోనే పోను. మరి కౌలుదారీ చట్టంతో కాకున్నా

ఇతనే ఆ భూమిపై కౌలు చేస్తున్నాడు అని ఒక గుర్తింపు కార్డు ఇవ్వండి. రెవిన్యూ వారికి చెప్పి ఒక కార్డు ఇప్పిస్తారా లేదా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇది పరిశీలించవలసిన అంశమే. రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉందని నేను అంగీకరిస్తున్నాను. చాలా మందికి భూమి రైతుల వద్ద కాకుండా ఇతరుల చేతులలో ఉన్నమాట వాస్తవం. భూమిని సాగు చేస్తున్నది ఒకరు. ఆ సాగవుతున్న భూమిపై హక్కు వేరే ఒకరికి ఉంది. రైతు కూడా డాక్యుమెంట్ ఎవిడెన్సు ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. నిజానికి భూమిని సాగు చేస్తున్నది ఒకరు, భూమి హక్కు ఒకరిది. అందువల్ల అక్కడ ఫైనాన్సు అందించలేని పరిస్థితి ఉంది. కాబట్టి అందుకోసం ఒక ఆలోచన చేద్దాము. ఎలాబరేటెడ్‌గా ఈ విషయంపై డిస్కస్ చేద్దాం. రైతులకు మరింత ఎక్కువగా ఫైనాన్సు అందించడానికి ప్రయత్నం చట్టపరంగా ఉన్నటువంటి రైతులకు అందించే విధంగా చేసే మార్గాన్ని గురించి తప్పకుండా ఆలోచన చేస్తాము.

## వర్కు బుక్కుల సరఫరా

ప్రశ్న నెం . 180 (2736),

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు (తాడికొండ) : గౌ. పాఠశాల విద్యా శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) 9 వ , 10 వ తరగతులకు వర్క్ పుస్తకాల సరఫరా కోసం ప్రభుత్వం టెండర్లను కోరిన విషయం వాస్తవమేనా?
ఆ) పరీక్షలు మార్చిలో ప్రారంభం అవుతున్నప్పటికీ ఈ వర్క్ పుస్తకాల సరఫరాపై ప్రభుత్వం రూ. 30 లక్షలను ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి ( శ్రీమతి ఎన్.రాజ్య లక్ష్మి ) :**

అ) లేదండీ. 9 వ , పదవ తరగతతులకు వర్క్ పుస్తకాల సరఫరా కోసం ప్రభుత్వం ఏవిధమైన టెండర్లను కోరలేదు.
ఆ మరియు ఇ) లేదండీ. జాతీయ పాఠ్య పుస్తకాల సరఫరాలో భాగంగా, ప్రతి సంవత్సరం జూన్, జూలై నెలల్లో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ముద్రణాలయం వర్కు పుస్తకాలను ముద్రించి , సరఫరా చేస్తున్నది. బడ్జెటు కేటాయింపుల నుండి ఈ వ్యయాన్ని భరించడం అవుతున్నది. 2004-05 ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 9 వ తరగతి ఇంగ్లీషు వర్క్ పుస్తకాలు, 7,32,000 ప్రతులను, పదవ తరగతి ఇంగ్లీషు వర్కు పుస్తకాలు 6,30,000 ప్రతులను సరఫరా చేయడమయింది.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, మంత్రి వర్యులు సమాధానం చక్కగా చెప్పారు. అయితే ఈ ప్రశ్న పాఠశాల విద్యాశాఖా మంత్రి గారు, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు ఇద్దరూ సమన్వయంతో ఆలోచించాల్సింది. సాంఘిక

సంక్షేమ హాస్టల్సులో చదువుకునే విద్యార్థులకు వర్క్ బుక్స్ ఫిబ్రవరి నెలలో ఇస్తున్నారు. మార్చిలో పరీక్షలు మొదలవుతున్నాయి. మార్చిలో పరీక్షలు మొదలవ్వడం వల్ల, ఫిబ్రవరిలో వారు సరఫరా చేసిన ఆ బుక్స్ అన్నీ వేస్టు అవుతున్నాయి. మరి మీరు దానిపై రూ. 30, 40 లక్షలు ఖర్చు పెడుతున్నారు. విద్యార్థులకు బాగా చదువు రావాలనే ఉద్దేశ్యంతో అంత డబ్బు పాఠ్య పుస్తకాలకు ఖర్చు చేస్తున్నా, ఫిబ్రవరి మాసంలో ఇవ్వడం మూలంగా విద్యార్థులకు అవి ఉపయోగంలోకి రాకుండా పోతున్నాయి, ప్రభుత్వం ఖర్చు పెట్టిన డబ్బు వృధా అవుతున్నది. దాని వల్ల విద్యార్థులకు నాలెడ్జి కూడా రావడం లేదు. కాబట్టి, విద్యాశాఖా మంత్రి గారు , సాంఘిక సంక్షేమ మంత్రితో, అధికారులతో కూడా మాట్లాడి, సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థులకు జూన్ నెలలో పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ అందించే విధంగా చర్యలు తీసుకుంటే విద్యార్థులు చక్కగా చదువుకుని మరిన్ని మార్కులను తెచ్చుకునే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. నేను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారిని, సమన్వయం చేసుకుని ఈ పాఠ్య పుస్తకాలు, వర్కు బుక్సు జూన్ నెలలోనే వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని మరోసారి కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, విద్యార్థులు అభ్యాసంలో మెళకువల సాధనకు భాషా సామర్థ్యానికి అభివృద్ధి కోసం ఈ పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు మేము అందిస్తున్నాము. అందుకోసం ఈ వర్కు బుక్సు రూపొందించడం జరుగుతోంది. ఇంగ్లీషు అన్య భాష అవ్వడం వల్ల ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఇంగ్లీషు వర్కు బుక్కు, అలాగే గణితానికి సంబంధించి, 1,2 తరగతులకు ఇప్పటి వరకూ వర్కు బుక్సు రూపొందించడం జరుగుతోంది. 1 నుంచి 10వ తరగతి వరకూ 107 లక్షల వర్కు బుక్సు ముద్రిస్తున్నాము. అందులో 5,7,8,9,10 తరగతులకు సంబంధించి 32 లక్షల వర్కు బుక్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ముద్రణాలయంలోనే ముద్రించడం జరుగుతోంది. ఇందులో 9వ తరగతికి సంబంధించిన 7 లక్షల 32 వేల వర్కు బుక్సును 10వ తరగతికి సంబంధించిన 6 లక్షల 30 వేల ఇంగ్లీషు వర్కు బుక్సును మొత్తం ప్రభుత్వ ముద్రణాలయంలో ముద్రించడం జరిగింది. అయితే ప్రభుత్వ ముద్రణాలయంలో పుస్తకాలను ముద్రించే సామర్థ్యం తక్కువగా ఉన్న కారణంగా ఇప్రభుత్వం ఆమోదించిన రేట్ల ప్రకారం మిగిలిన తరగతులకు సంబంధిరిన 75 లక్షల వర్క్ బుక్స్‌ను యూనిట్ రూ. 1.40 పైసలు చొప్పున రూ. ఒక కోటీ 6 లక్షల వ్యయంతో ప్రైవేటు ప్రెస్‌లో ముద్రించడం జరిగింది. మొత్తం వర్క్ బుక్స్ విద్యా సంవత్సరం ప్రారంభంలో అంటే జూన్, జులై మా సాలలోనే పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతోంది. ప్రభుత్వ ,స్థానికి సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలలో చదువుకునేటువంటి 1 నుంచి 5 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ వర్కు బుక్స్ అందించడం జరుగుతోంది. ఎస్.సి, ఎస్టి, బిసి , వికలాంగ విద్యార్థులకు 6 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ వర్క్ బుక్సును అందిస్తున్నాము. సర్వ శిక్షా అభియాన్ 6,7,8 తరగతుల ఓసి బాలికలకు కూడా ఉచితంగా ఈ వర్క్ బుక్స్ అందించడం జరుగుతోంది. నా పాఠశాల శాఖ పరిధిలో వర్కు బుక్స్ ముద్రణ గానీ, పుస్తకాల సరఫరా కానీ సకాలంలో సక్రమంగానే జరుగుతున్నాయి. గౌరవ శాసన సభ్యులు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారిని కలుసుకుని పుస్తకాలు సక్రమంగా వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయమని చెప్పారు. తప్పకుండా వారితో సంప్రదించి సకాలంలో పుస్తకాలు సరఫచా చేసేందుకు చర్యలకు తీసుకుంటాం.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : ఈ రోజు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్సులో చదివే విద్యార్థులు క్వాలిటీ ఎడ్యుకేషన్ కావాలని కోరుతున్నారు. అందు కోసం వారు కాంపిటీషన్‌లో నిలబడాలన్న ఆకాంక్షతో ఉన్నారు. మరి సాంఘిక సంక్షేమ హాస్టలు విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలంటే, ఆన్ పార్ విత్ జనరల్ విద్యార్థులు, కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడి చదువుతున్నారు. ప్రభుత్వం కల్పించే రాయితీలు, సదుపాయాలూ ఆ సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులను సమన్వయం చేసుకుని సరైన సమయంలో పుస్తకాలను వారికి అందించినట్లం యితే వారికి కూడా మంచి మార్కులు వచ్చే అవకాశం ఉంటుందని , ఇద్దరు మంత్రులనూ సమన్వయం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ హాస్టల విద్యార్థులకు సంబంధించి తప్పని సరిగా పుస్తకాలను సకాలంలో అందించడానికి ప్రయత్నం చేస్తాము. మంత్రి గారితో సమన్వయం చేసుకుంటాము. సకాలంలో పుస్తకాలను అందించడం జరుగుతుంది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## చిత్తూరు జిల్లాలోని పిచ్చటూర్ గ్రామ సర్పంచ్ శ్రీ కె.జి. గంగాధరం హత్య

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .180( 2734-జెడ్)

సర్వశ్రీ , కె.నారాయణ స్వామి (సత్యవేడు), గాలి ముద్దు కృష్ణమ నాయుడు(పుత్తూరు), పి.రామచంద్రా రెడ్డి (పీలేరు), ఎమ్.వెంకట రమణ (కూచినపూడి), కె.పార్థసారథి (ఉయ్యూరు) – గౌ. హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చిత్తూరు జిల్లాలోని పిచ్చటూరు గ్రామ సర్పంచి శ్రీ కె.జి. గంగాధరంను 31-1-2005 తేదీన క్రూరంగా హత్య చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, నిందితులను అరెస్టు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) సదరు హత్య కోసం ఆ గ్రామ మాజీ సర్పంచి తమిళనాడు రాష్ట్రం నుండి కిరాయి హంతకులను ఏర్పాటు చేసిన విషయం కూడా వాస్తవమవేనా?

ఈ ) అయితే, కీశే. శ్రీ గంగాధరం కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియాను చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**హోం శాఖా మంత్రి గారు ( శ్రీ కె.జానారెడ్డి ) :**

అ) అవునండీ. పిచ్చటూరు గ్రామ సర్పంచి శ్రీ కె.జి. గంగాధరంను 31-1-2005 తేదీన పిచ్చటూరు – వెంగలపూర్ రోడ్డు వద్ద వాటర్ ట్యాంకు సమీపంలో క్రూరంగా హత్య చేశారు.

ఆ) ఐపిసి లోని 149,120 (బి) సెక్షన్లతో బాటు, 147,148,302 సెక్షన్ల కింద పిచ్చటూరు పోలీసు స్టేషన్‌లో నేరం నెం . 3/2005 గా ఒక కేసును నమోదు చేసి, దర్యాప్తును చేపట్టడమయింది. 20-2-2005 తేదీన నిందితుడు అప్పంబట్టు నివాసి బలరాం అలియాస్ రవిచంద్రన్, (2) పిచ్చటూరు నివాసి నిం దితుడు దొరైనాల్ రెడ్డి కుమారుడు దొరైవేలు అలియాస్ దైవ ప్రకాశం, (3)బి.కార్తికేయన్(4) ఆర్.వేలాయుధం (5) పి. వజ్రవేలు రెడ్డి, అలియాస్ వజ్రం (6) ఆర్.నెహ్రూ,(7) ఎమ్.పి. సెంథిల్ కుమార్, (8) ఎ.గిరి ( వీరందరూ అప్పంబట్టుకు చెందిన వారు) లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపడం జరిగింది. తర్వాతి రోజు అంటే 21-2-2005 తేదీన నిందితులు 1. రాంకుమార్, 2. సెంగుతువాన్, 3. ఎస్. స్వయంప్రాజ్ లను కూడా అరెస్టు చేసి రిమాండుకు పంపడమయింది.

తరువాత ప్రధాన నిందితుడు దొరైవాల్ రెడ్డిని కూడా అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండుకు పంపడం జరిగింది. సెల్వం అనే ఒక నిందితుడు పరారీలో ఉన్నారు. అతనిని పట్టుకోవడానికి కృషి చేయడమవుతున్నది. కేసు ఇంకా దర్యాప్తులో ఉంది.

ఇ) కిరాయి హంతకుడు అయిన సెల్వం అనే పేరుగల ఒక వ్యక్తిని మాత్రమే మృతుని హత్య కోసం నియమించడం అయింది.

ఈ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

ఉ.10.40

శ్రీ కె.నారాయణస్వామి:అధ్యక్షా, నేను శాసన సభకు కొత్త శాసన సభ్యుడని నాకు మీరు అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను. ప్రజానాయకుడు కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిచ్చటూరు గ్రామ సర్పంచి మండల కాంగ్రేస్ ప్రెసిడెంటు అయినటువంటి గంగాధరరెడ్డి 31.1.05తేదీన 6.30 నిముషాలకు చంపడం జరిగింది. ఈ దొరైవేలురెడ్డిగారు మన ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడుగారి ప్రథమ శిష్యుడు. 1987లో లింగ్విస్టిక్ మైనారిటీస్ క్రింద జిల్లాపరిషత్తు సభ్యుడుగా చేయడం జరిగింది. అదే విధంగా పిచ్చటూరు గ్రామ సర్పంచిగా కూడా చేయడం జరిగింది. ప్రస్తుతం నాగాలపురం మార్కెటింగ్ కమిటి చైర్మన్‌గా టిడిపి తరుపున ఉన్నారు. బలరామిరెడ్డి అనే అతను కూడా టిడిపికి సంబంధించిన శివప్రసాదుగారి అనుచరుడు. వీళ్లు ఇద్దరు మద్రాస్ నుంచి కిరాయి హంతకులను తీసుకొచ్చి గంగాధరరెడ్డిని దారుణంగా అందరు కలసి చంపడం జరిగింది. సదరు గంగాధరరెడ్డిగారి మీద ఎలాంటి కేసులు,కక్షలు లేవు. తన గ్రామ, మండల అభివృద్ధి ధ్యేయంగా తీసుకొని పరిపాలిస్తున్నారు. సదరు దొరైవేలిరెడ్డిగారు భూకబ్జాదారుడు దాదాపు 5,6 కోట్ల రూపాయులు పంచాయితీ ఆస్థిని కాజేశాడు. తను సర్పంచిగా ఉన్నప్పుడు పంచాయితీ భూమిని కాజేసుకొని అందులో ఒక ఇల్లు కట్టుకొని బాడుగకు ఇచ్చి దానిపైన జీవనం గడుపుతున్నారు.

(అంతరాయం)

మన సోది కాదు, బాధలు, ఎందుకంటే ఇవి కూడా ప్రాణాలే, పరిటాల రవీంద్ర చనిపోతే ఎంత దూరం తిరిగారు, ఒక కిరాయి హంతకుల చేతిలో చంపబడితే చంద్రబాబునాయడుగారు ఒక స్టేట్‌మెంటు కూడా ఇవ్వలేదు. కనీసం జిల్లాకు సంబంధించిన వ్యక్తి ఇంత ఘోరంగా, కిరాతకంగా చంపబడితే , చంద్రబాబునాయడుగారు ఇది తప్పు అని చెప్పలేని పరిస్థితులలో ఉన్నారు.

(అంతరాయం)

ఇది చాలా సిగ్గు చేటు.

మిస్టర్ స్పీకర్: మీరు ఉప ప్రశ్న అడగండి. Don't deviate from the subject.

శ్రీ కె.నారాయణస్వామి: అధ్యక్షా, ఇప్పుడు హోం మినిస్టర్‌గారు చెప్పారు. వారు అప్పంబట్టుకు సంబంధించిన వ్యక్తులు అని చెప్పడం జరిగింది. తమిళనాడుకు సంబంధించిన కిరాయి హంతకులు సెల్వం అనే అతని 2 లక్షలరూపాయలకు ఆశ పడి వారితో కూడా వచ్చి నడివీదిలో చంపడం జరిగింది. గంగాధరరెడ్డికి ముగ్గురు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నాడు. ఈ రోజు వారి కుటుంబం వీధిలో పడింది. చిత్తూరు జిల్లాలో కిరాయి హంతకులను తీసుకొచ్చి చంప్పడం జరిగింది ఎక్కడ కూడా జరగలేదు. లూటీలు చేశారు. ఇంత జరిగినా కాని కనీసం ఒక ఖండన కూడా జరగలేదు. పరిటాల రవీంద్రని చంపివేస్తే అదే మన హౌస్‌లీడర్ ముఖ్యమంత్రిగారి కుమారుడిని తీసుకొచ్చి ఎఫ్ఐఆర్‌లో పెట్టడం జరిగింది. క్యాబినెట్ మంత్రి జె.సి. దివాకరరెడ్డిగారిని, ఒక పోలీస్ అధికారిని తీసుకొచ్చి ఎఫ్ఐఆర్‌లో పెట్టడం జరిగింది. కాంగ్రేస్ పార్టీ నేషనల్ పార్టీ, మేము కిరాయి హంతకులు చంపారని చెబితే మా పార్టీకి సంబంధించిన ఎంఎల్ఏలు అందరు అయ్యా మనం శాంతియుతంగా పోవాలి, న్యాయసమ్మతంగా పోవాలి, ఎలాంటి చిన్నగొడవ కూడా పడకూడదని కిరణ్‌కుమార్‌రెడ్డిగారి దగ్గర నుంచి మా ఇన్‌చార్జ్ మంత్రి రఘువీరారెడ్డి గారి నుంచి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే ప్రాంతీయ పార్టీఅయితే దేశ వ్యాప్తంగా తీసుకొని వెళ్లి చెప్పేది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నారాయణస్వామిగారు ఈ ప్రశ్నకి ఉపప్రశ్న , ఏది రిలెవెంటో అడగండి. మీరు ఏదన్నా ఆరోపణ చేయాలంటే మీరు నోటీస్ ఇవ్వాలి. కావున ప్రశ్నకు సంబంధించిన ఉపప్రశ్నలు, రెలెవెంట్ అయినవి అదే అడగండి మీరు.

శ్రీ కె.నారాయణస్వామి: అధ్యక్షా, ఇంత దారుణమైన హత్య జరిగితే హోం మంత్రిగారు ఇది అప్పంబట్టుకు సంబంధించినది వారు చెప్పడం చాలా శోచనీయంగా వుంది. తమిళనాడుకు సంబంధించిన వాళ్లు, వారు సారాయి వ్యాపారం చేసేవారు. వారికి డబ్బు ఇచ్చి తీసుకొనివచ్చి ఈ విధంగా కిరాతంగా చంపడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సెల్వం బయటే ఉన్నాడు. వారు మళ్లీ ఒక ప్లాన్ వేసుకున్నారు. కాంగ్రెస్ గవర్నమెంటు వచ్చినా సత్యవేడు నియోజకవర్గం ప్రజలు అంతా భయభ్రాంతులై ఉన్నారు. రేపు బెయిల్పై వస్తే మళ్లీ ఎవరిని చంపుతారో, కేవలం డబ్బులతో కిరాయి హంతకులను తీసుకొచ్చి చంపడం సాంప్రదాయాన్ని స్వస్తి చెప్పి మా అందరికి రక్షణ కల్పించాలని మీద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మొత్తం 13 మంది నిందితులు పిచ్చటూరు, అప్పంబట్టు గ్రామాలకు చెందినవారు. ఒక నిందుతుడు తమిళనాడుకు చెందిన కిరాయి హంతకుడుగా గుర్తించడం జరిగింది. 12 మంది ని అరెస్టు చేశాము, సెల్వం అనే వ్యక్తి కొరకై ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్, 2 ఎస్.ఐ.లు, 4గురు హెడ్ కాన్సి స్టేబుల్సుతో ఒక స్పెషల్ టీమ్ గత నెల రోజుల నుంచి అతనియొక్క సమాచారం కొరకు పర్యటిస్తుంది. ఆతన్ని సాధ్యమైనంత త్వరగా అరెస్టు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాము. అతని అరెస్టు అయితే పూర్తిగా నిందుతుల్ని అరెస్టు చేసినట్టు అవుతుంది. కేసు పూర్వపరాలు అన్నీ తేటతెల్లమయినాయి. చట్టపరమైన చర్యలు వారిపైన తీసుకోవడం జరుగుతుంది. ఎక్స్గ్రేషియో విషయం ఇది పోలీసు శాఖకు సంబంధించిన విషయం కాదు. ఎక్స్గ్రేషియో ముఖ్యమంత్రిగారు లేక ప్రభుత్వం మొత్తం లేక రెవెన్యూ డిపార్టుమెంటు ఆలోచించవలసిన అవసరం వున్నది. అయినప్ప టికి శాఖ తరుపున ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలియచేయడానికి ఏర్పాటు చేస్తున్నాను.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:అధ్యక్షా, ఇప్పుడు నారాయణస్వామిగారు క్లియర్గా చెప్పారు. అలాంటి సర్పంచి ఆయనతోటి ఓడిపోయిన అతను తెలుగుదేశం పార్టీ సభ్యుడు అవునా? కాదా? ఆయన తెలుగుదేశం పార్టీ మండలి అధ్యక్షుడు అవునా? కాదా? నాగులాపురం మార్కెట్ కమిటి చైర్మన్గా తెలుగుదేశం పార్టీ వాళ్ల నియమించారా? లేదా? ఆయనకు 4,5 కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ స్థలం ఇస్తున్నట్లు జి.ఒ. ఇచ్చారా? లేదా? నారాయణస్వామిగారు చెప్పినట్లుగా కాంగ్రె స్ పార్టీ వాళ్లను తెలుగుదేశం పార్టీ వాళ్ల చంపించినారని క్లియర్గా చెప్పారు. దాంట్లో తప్పు ఏమి ఉంది. దానికి నోటీసు ఇవ్వాలా? ఆ జరిగిన ఇన్సిడెంటు -- He is the Mandal President and Doraivelu belongs to Telugudesam Party. తమిళనాడు నుంచి తీసుకొచ్చి దారుణంగా మర్డర్ చేయించారు కాబట్టి వాళ్ల ఇద్దరి మీద గట్టి చర్యలు తీసుకోవాలి, మంత్రిగారు అరెస్టు చేశామని చెప్పారు. వాళ్ల కుటుంబానికి ఎక్స్గ్రేషియో ఇవ్వాలని అంటే ముఖ్యమంత్రిగారు చేయాలని అంటున్నారు. ఒ.కె. చిత్తూరు జిల్లాలో ఎప్పుడు లేని విధంగా ఈస్టరన్ పార్ట్సులో కిరాయి గుండాలు తీసుకొచ్చి చంపించే సాంప్రదాయాన్ని తెలుగుదేశం పార్టీ వాళ్ల ప్రవేశపెట్టారో, లేదా చెప్పమని చెప్పండి. వాళ్ల మాత్రం మొత్తం లేస్తున్నారు (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) ఇది ఎప్పుడు కూడా లేదు.చిత్తూరు జిల్లాలో ఆ సాంప్రదాయాన్ని తమిళనాడు నుంచి తీసుకొచ్చి చంపించవలసిన అవసరం ఏమి వచ్చింది. అతను బాగా పని చేసిన వ్యక్తి. ఆయన తెలుగుదేశం పార్టీ అవునా ? కాదా? చెప్పమనండి మంత్రిగారిని.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఎవరు ఏ పార్టీ వారైనా నేరం చేసిన నిందితులను చట్ట ప్రకారం వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. అయినప్పటికి వారి పూర్వపరాలు, వారి చరిత్ర అన్ని కూడా మేము గణనంలోకి తీసుకుంటాము. సభ్యుల కోరిక

మేరకు దొరైవేలిరెడ్డిగారు తెలుగుదేశం పార్టీ, గంగాధరరెడ్డి కాంగ్రేస్ పార్టీలో ఉన్న మాట వాస్తవం వారి పూర్వపరాల పరంగా. ఇవి అన్ని వాళ్లఅందరికి తెలిసిందే. సభకు తెలిసిందే ఈ విషయాలు పరిగణలోకి తీసుకున్నప్పటికి నేరం చేసినట్టి వాళ్లను నిందుతులను గుర్తించి వారి పైన చట్ట పరంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనాసరే వారి పైన చట్ట ప్రకారం యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అందరు సహకరించాలని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ ఎన్.అమర్ నాథ్ రెడ్డి (పుంగనూరు)ః అధ్యక్షా, పిచ్చాపురం గ్రామ సర్పంచ్ గంగాధరం హత్యను ఖండిస్తున్నాము. 1991లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అప్పంబట్లలో తెలుగుదేశం కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఆ కేసులో ప్రధాన ముద్దాయి గంగాధరం . దొరైవేలు రెడ్డి తండ్రిని కట్టివేసి కొట్టి చంపిన సంఘటనలో ఈయన ప్రధాన వ్యక్తి. చనిపోయిన గంగాధరం ఇంకా అక్రమ రవాణా కాని ఎన్నో కేసులలో వివాదాస్పదంగా ఉన్న మాట వాస్తవము. ఆరోపణ ఉంది. కాని హత్యను నిరూపించవలసిన అవసరం ఉంది. ఈ రోజు దొరైవేలు రెడ్డి సరండర్ అయ్యాడు. నిందితులందరిని సరండర్ చేయడం జరిగింది. మాకు పోలీస్ డిపార్ట్మెంట్ మీద, జ్యుడిషియల్ మీద నమ్మకం ఉంది. హత్య జరిగిన తరువాత నిందితుడిగా పేర్కొంటున్న అతనికి ఉన్న పొలాలన్నిటికీ నీళ్లు ఎండగట్టి పంట అంతా నష్టం చేసినా నోరు మెదపలేదు. జెసిబిలతో వాళ్ల ఇల్లు పడగొట్టి పెట్రోల్ పోసి అగ్గి పెడితే కూడా మేము గమ్మున ఉన్నాము. మా పార్టీ పరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా పోస్ట్పోన్ చేయడం జరిగింది. ఈ రోజు కేసు న్యాయస్థానంలో ఉంది. న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. దీనిని అడ్డం పెట్టుకొని లబ్ధి పొందాలని చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబుగారి మనిషి అని చెప్పడం, దీని ద్వారా లబ్ధి పొందాలంటే తప్పు. మన ఇంట్లో మనం కాపురం చేయలేక పోయి, తొమ్మిది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండబట్టి , మేము కాపురం చేయలేకపోయామంటే దానిలో ఏమాత్రం అర్థం ఉందో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. నారాయణ స్వామిః గౌరవ సభ్యులు అమర్నాథ్ రెడ్డిగారు చాలా చక్కగా తప్పుడు సమాచారాన్ని చెప్పారు. ఆయన అంత చక్కగా చెప్పినందుకు నేను ఆయనను చాలా బాగా మెచ్చుకుంటున్నాను. హత్య జరిగిన రోజు నుండి ముప్పై రోజుల వరకు అక్కడ చిన్న సంఘటన కూడా జరగలేదు. చిన్నవారు కూడా దౌర్జన్యం చేసిన సంఘటనలు లేవు. 1989లో అప్పంబట్లలో వాళ్ల మండ లంలో జరిగిన దానిలో ఫస్ట్ ముద్దాయి గంగాధర్ రెడ్డి అని చెప్పడం వారి జ్ఞానాన్ని మెచ్చుకుంటునాను. ఆ రోజు ఎమ్పిగారి ఎలక్షన్. అప్పంబట్ల నుండి పిచ్చటూర్ వరకు రెండు కిలో మీటర్లు దూరం ఉంది. అప్పంబట్లలో వాళ్లు దౌర్జన్యాలు చేస్తారు. వారి పరిస్థితికి సంబంధించి కమిటీ వేయండి. దీనిలో ఎలాంటి చిన్న లోపం ఉన్నా ఈ సభకు రిజైన్ చేస్తాను. ఏదో మాట్లాడి ప్రజలను మెప్పించాలని ఆలోచనతో ఇలాంటి తప్పుడు విషయాలు చెప్పకూడదు. అమర్ నాథ్ రెడ్డి గారు చెప్పినట్లు అప్పం బట్టు వాళ్లు పిచ్చటూరుకు వచ్చి దౌర్జన్యం జరిగింది వాస్తవము. గలాటా జరిగింది వాస్తవము. అతను గలాటా చేయడం వాస్తవము. ఇద్దరు చనిపోయింది వాస్తవము. గంగాధరంను కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వాడిని అన్యాయంగా ........

/అంతరాయం/

దీని మీద కమిటీ వేయండి. చంద్రబాబుగారి నాయకత్వంలో కమిటీ వేయండి. మా ఆవేదన అర్థం చేసుకోండి. దీని మీద కమిటీ వేయండి. పొరపాటు ఉంటే నేను రిజైన్ చేస్తాను. గంగాధర్ రెడ్డిని ఫస్టు ముద్దాయిగా పెట్టారు. అదే కేసు వాళ్లందరూ కలిసి కాంప్రమైజ్ చేశారు. కేసును కొట్టివేయడం జరిగింది. ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఎక్కడ చిన్న ఇన్సిడెంట్ జరిగినా ఏమి చెప్పినా నేను పనిష్మెంట్ తీసుకుంటాను. పెట్రోల్ను పోశారని, ఇళ్లు ముట్టడించారని చెప్పడం మంచిది కాదు. పోలీస్ డిపార్ట్మెంట్ ఉంది. దొరై వాల్ రెడ్డి నూటికి పది రూపాయలు వడ్డీతో జనాన్ని పీడించే వ్యక్తి ఆయన.

మిస్టర్ స్పీకర్: కమిటీ అడిగారు. Let the Government reply on that. ప్రభుత్వం జవాబు వినండి. మీరు అడుగుతారు, అక్కడ వారు చెప్పారు. కమిటీ కావాలని సభ్యులు అడిగారు.

/అంతరాయం/

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. వారు అడిగినది కాని, చెప్పినవి కాని ఈ ప్రశ్నకు సంబంధం లేదు. ఈ ప్రశ్న ద్వారా మిగతావి ఉత్పన్నం కావు. అందుచేత సమాధానం పూర్వపరాలు, గత చరిత్రలు చెప్పడం ఇది డిబేటు కావాలని కోరుకోవడం తప్ప ఇంకొకటి కాదు. నేరస్థులు ఎవరు ఉన్నా , మర్డర్ జరిగినా, రిటాయిలేషన్‌గా జరిగినా ఇన్సిడెంటులో కాని అందరి నిందితులను చట్టపరంగా శిక్షించడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాబట్టి ఈ ప్రశ్నలో వేరే సమాధానం అవసరం లేదు.

## మెదక్‌లో కొత్తగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .180-బి(2737 – ఇ)**

సర్వశ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్), కె.ధర్మశ్రీ (మాడ్గుల), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. మెదక్ పట్టణంలో మహిళల కోసం కొత్త డిగ్రీ కళాశాలను ప్రారంభించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో వుంది?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.శశిధర్ రెడ్డి: అధ్యక్షా, ఇది పూర్తిగా రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సంబంధించింది. మంత్రిగారు దీని గురించి సీరియస్‌గా తీసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని డిగ్రీ కళాశాలలున్నాయి? ఆంధ్రలో ఎన్ని ఉన్నాయి? రాయలసీమలో, తెలంగాణాలో, హైదరాబాదు పట్టణంలో ఎన్ని ఉన్నాయి? ప్రతి సంవత్సరం మెదక్ పట్టణంలో ని డిగ్రీ కళాశాలలో 5000 అప్లికేషన్సు వస్తాయి. అందులో 2500 గర్ల్స్ అప్లికేషన్సు వస్తాయి. కాని అందులో సీట్లు మాత్రం 700 మాత్రమే ఉన్నాయి. వాటిలో 200 సీట్లు మాత్రమే మహిళలకు ఇవ్వవలసి వస్తుంది. జనాభాలో 52 శాతం మహిళలు అయితే దానికి కరెక్టుగా ప్రపోర్షనేట్‌గా వుమెన్ డిగ్రీ కళాశాలలు కొత్తగా స్థాపించే అవకాశం ఉందా, లేదా? ప్రతి సంవత్సరం జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత అయ్యే వారి శాతం రోజు రోజుకు పెరుగుతున్నందున దానికి అనుగుణంగా, డిగ్రీ కళాశాలలో మహిళలకు సమానంగా సీట్లు దొరకడం లేదు. దీని వల్ల గవర్నమెంటులో సీట్సు దొరకక ప్రయివేటు డిగ్రీ కళాశాలలకు పోలేక చదువు పూర్తిగా మానుకోవలసిని పరిస్థితి ఏర్పడింది. మిడిల్ క్లాస్, లోయర్ మిడిల్ క్లాస్, పేదలు హయ్యెస్టు ఫీజులు కట్టలేక డిగ్రీ చదువుకోలేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా మెదక్ పట్టణంలో, 1995లో మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాల్ పట్టణంలో డిగ్రీ కళాశాలలను ఆ రోజు శాంక్షన్ చేశారు.

ఉ.11.00

శ్రీ పి. శశిధర్ రెడ్డిః  అధ్యక్షా,  ఆ కాలేజీకి కార్పస్ ఫండ్ కట్టలేదనే నెపంతో ఇంతవరకు స్టార్ట్ చేయని సరిస్థితి వుంది. సంగారెడ్డి పట్టణంలో మహిళా  డిగ్రీ కళాశాల వుంది. కాని మెదక్, సిద్దిపేటలలో మహిళా డిగ్రీ కాలేజీలు లేవు కాబట్టి మహిళలు మెదక్ నుండి, సిద్దిపేట నుండి సంగారెడ్డి వెళ్లాలంటే దాదాపు వంద నుంచి 170 కిలోమీటర్లు వెళ్లాల్సుంటుంది.దానివల్ల  ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.  జనాభాలో  52 శాతం మేరకు వున్న మహిళల కోసం మనం  అనేక చర్యలు తీసుకోవలసి వుంది కాబట్టి మా మెదక్ పట్టణంలో  ప్రత్యేకంగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని  గత 10, 15 సంవత్సరాలుగా కోరడం జరుగుతున్నది. కాబట్టి కనీసం ఇప్పటికైనా  ప్రత్యేకంగా ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకునే దిశగా ఆలోచన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట) ః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో విద్యాసంస్థలు చాలా తక్కువగా వున్నందువల్ల మహిళల లిటరసీ రేటు కూడా చాలా తక్కువగా వుంది. మహిళల లిటరసీ రేటును పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌ. మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా మా మెదక్ జిల్లాలో మహిళా  డిగ్రీ కళాశాల ఒక్క సంగారెడ్డి పట్టణంలో మాత్రమే వుంది.  జూనియర్ కాలేజీలు కూడా  అన్ని నియోజకవర్గాలలోనూ కనీసం  మండలానికొకటి చొప్పున కూడా లేదు.  కోఎడ్యుకేషన్ కాలేజీ వున్నప్పటికి రూరల్ ఏరియాస్‌లోని తలిదండ్రులు ఆ కళాశాలలో చదివించడం వల్ల ప్రాబ్లం వస్తున్నాయని  అంతగా ఇష్టపడడం లేదు ఎన్నో సంవత్సరాలుగా మెదక్ పట్టణంలో ప్రత్యేకంగా మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వున్నప్పటికీమెదక్ పట్టణం ఇంతవరకు మహిళాడిగ్రీ కళాశాలకు నోచుకోలేదు. జిల్లాలోని సంగారెడ్డి పట్టణంలో మాత్రమే  మహిళా డిగ్రీకాలేజీ  వుంది కాబట్టి మెదక్ పట్టణంలో మహిళల కొరకు  ప్రతేకంగా ఒక మహిళ కళాశాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావుః అధ్యక్షా,  గౌ.సభ్యులు  శశిధర్ రెడ్డి గారు అడినట్లుగా రాష్ట్రంలో మొత్తం 1295 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. అందులో  తెలంగాణా ప్రాంతంలో67, ఆంధ్ర ప్రాంతంలో57, రాయలసీమ ప్రాంతంలో 54 వున్నాయి. అదేవిధంగా ఎయిడెడ్ కళాశాలలు తెలంగాణాలో 53, ఆంధ్రలో 93, రాయలసీమలో 33 వున్నాయి. ప్రైవేట్ కళాశాలలు 421 తెలంగాణాలో, 367 ఆంధ్రలో, 150 రాయలసీమలో వున్నాయి. వీటిలో లేడీస్ కాలేజీలు మొత్తం 183 వున్నాయి. కో ఎడ్యుకేషన్ కాలేజీలు 1102 వున్నాయి. పోతే  కొత్త కాలేజీల ఏర్పాటు విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. మెదక్ జిల్లాకు సంబంధించి మొత్తం 24 కాలేజీలున్నాయి. అందులో గవర్నమెంటు డిగ్రీ కాలేజీలు ఏడు కాగా ఒకటి కో  ఎడ్యుకేషన్ కాలేజీ. సిద్దిపేటలో  మాత్రం ప్రభుత్వ పరంగా ఒక లేడీస్ కాలేజీ వున్నది.  ప్రైవేట్ కాలేజీలు రెండున్నాయి. మెదక్ పట్టణంలో వున్న కో ఎడ్యుకేషన్  కాలేజీలో 1038 మంది బాయ్స్, గర్ల్స్ 675 మంది కలిపి ఒకే కాలేజీలో చదువుతున్నారు. మెదక్ టౌన్‌కు సంబంధించి కో ఎడ్యుకేషన్ కాలేజీ ఒకటి ,  రెండు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కాలేజీలు  కలిపి మొత్తం మూడు కాలేజీలున్నాయి. కొత్తగా కాలేజీలు ఇవ్వవలసిన అవసరం లేదు.  అయితే  ప్రైవేట్ పరంగా  పరంగా పెట్టుకోవడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే వున్న కాలేజీలలోనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పూర్తిగా డెవలప్ చేసి  లెక్చరర్ల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసుకుంటూ  ప్రస్తుతమున్న కాలేజీలకు అన్ని హంగులను సమకూర్చేంత వరకు కొత్త కాలేజీలు అవసరం లేదని భావిస్తున్నాము. అయితే  ట్రైబల్ ఏరియాస్‌లోనూ అదేవిధంగా వెనుకబడిన ప్రాంతాల్లోనూ  కాలేజీలు ఏర్పాటు చేయడానికి  ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఈ సభ ద్వారా తెలియపరుస్తున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డిః అధ్యక్షా,  పోయిన ప్రభుత్వం అన్నీ ప్రైవేటైజ్ చేస్తున్నదని మనం చేసిన విమర్శల వెల్లువలోనే తెలుగుదేశం ప్రభుత్వం కొట్టుకుపోయింది. గతంలో ఏ విమర్శ అయితే మనం చేశామో ఇప్పుడు అదే పని మనం చేయడం కరెక్ట్

కాదు. ముఖ్యంగా ఈ ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను కట్టాలనే ఆలోచనలో వున్నప్పటికీ ప్రభుత్వ పరమైన కాలేజీల ఏర్పాటుకు బదులు ప్రైవేట్ కళాశాలల ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పడం సమంజసంగా లేదు. ముఖ్యంగా ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుకునే స్తోమతు ఈ నాడు తెలంగాణా ప్రాంతంలోని రూరల్ ఏరియా ప్రజలకు లేదు కాబట్టి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రస్తుతమున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మహిళలకు సీట్లు దొరకడం లేదు కాబట్టిమెదక్ జిల్లాలోని మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటు విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి నుండి సరియైన సమాధానం రాలేదు. మెదక్ టౌన్‌లో ఎక్స్ క్లూజివ్‌గా మహిళల కోసం ఒక డిగ్రీ కాలేజీ పెట్టమని అడుగుతున్నాము. అందులో హిందూస్ తదితర అన్ని వర్గాల వారి కొరకు ప్రత్యేకంగా ఒక మహిళా కాలేజీ ఏర్పాటు చేయవలసిన అవసరముంది. ఎందుకంటే ప్రస్తుతమున్న సంగారెడ్డి మహిళా కాలేజీలో అందరికీ సీట్లు దొరకడం లేదు కాబట్టి మెదక్ పట్టణంలో ఒక కాలేజీ ఏర్పాటు చేయవలసిన అవసరముందని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వారు చెప్పిన విషయాన్ని పునరాలోచన చేయండి.

శ్రీ పి. వెంకటే శ్వర రావుః అధ్యక్షా, ప్రస్తుతమున్న పరిస్థితిని గమనించి వారి సూచనను ఎగ్జామిన్ చేస్తాము.

## నక్షత్ర పు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము –1)

## జీరో అవర్

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్)ః అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం, పేదల అభ్యున్నతి కోసం రెండు వేల కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకు నుండి తీసుకొచ్చి వెలుగు ద్వారా పేదల, నిరుపేదల సముద్ధరణ కోసం ఖర్చుపెట్టడానికి నిర్దేశించింది. కాని, ఈనాడు చూస్తుంటే లక్షల మంది వెలుగు, డ్వాక్రా మహిళలను ప్రభుత్వం పేదల కోసం నిర్దేశించిన డబ్బును ఖర్చుపెట్టి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ సభ .. అంటే ఈరోజుదాన్ని పునరంకిత సభ అంటున్నారు లెండి....... అధ్యక్షా, జనాన్ని ఆ సభకు తరలించడానికి ఈ డబ్బును దుర్వినియోగం చేశారు. దీనిలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గారు వెరైటి చూపించారు. ఈనాడు చూస్తుంటే కలెక్టర్లు జిల్లాల్లో ఏ విధంగా పనిచేస్తున్నారు అధ్యక్షా? వీళ్లు సెట్ కాన్ఫరెన్స్ పెట్టి పి.డి, డి.ఆర్.డి.ఎ, పి.డి. వెలుగు మరియు వెలుగు సంబంధించిన డిపియం, ఎపియం కమ్యూనిటీ క్వార్డినేటర్స్‌ను మరియు యం.పి.డి.ఒలకు ఇన్స్‌ట్రక్షన్స్ ఇచ్చి ఎక్కడా కూడా ఈ విషయం లీక్ కాకూడదని కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఈ జనాన్ని ఈ సభకు తరలించడం ద్వారా ప్రభుత్వం దుర్వినియోగానికి పాల్పడింది. కరీంనగర్ జిల్లాలోని వేములవాడ, పెగడపల్లి, చొప్పదండి, బెజ్జంకి, హుజూరాబాద్, సిరిసిల్ల, హుస్నాబాద్ తదితర ప్రాంతాల నుండి స్వశక్తి వారిని సదస్సులు అంటూ దాదాపు 5 వేల మందిని వంద ఆర్‌టిసి బస్సులలో అధికారులు నగరానికి తీసుకొచ్చారు. నగరంలో బోయిన్‌పల్లి మార్కెట్ సమీపంలో ఉన్న ఆర్‌టిసి కాలనీలోని జయలక్ష్మి గార్డెన్స్‌లో వారిని కాసేపు కూర్చోబెట్టి అంతా అక్కడ ఇచ్చిన భోజన పాకెట్లు తీసుకొని ఎవరు వచ్చిన బస్సులో వారిని ఎక్కి కూర్చోమని అన్నారు. ఇది ఏమిటని అడగ్గా సోనియా గాంధి మీటింగ్‌కని చెప్పారు. స్వశక్తి సంఘాల మీటింగ్ అన్నారు కదా....అంటే అవన్నీ తరువాత మనం ఊరు వెళ్లాక చూసుకోవచ్చు కాని ఇప్పుడు మాత్రం సోనియా గాంధి మీటింగ్‌కి వెళ్లాలి పదండి అంటూ పురమాయించారు. తమకు అసలు సోనియా గాంధి సభ

అని చెప్పలేదని చొప్పదండికి చెందిన నర్సమ్మ, బెజ్జంకి చెందిన అనసూయ, వేముల వాడ నుండి వచ్చిన లక్ష్మి తదితర మహిళలు ఈనాడు పత్రికల వారికి వివరించారు. అది ఏమంటే, అధికారులు ఆదేశించారు కాబట్టి చెయ్యాలని చెప్పారు.

(కాంగ్రెస్ మరియు తెలంగాణ రాష్ట్రసమితి సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు, మీరు సీనియర్ సభ్యులు, పేపర్ క్లిప్పింగ్స్ తీసుకొచ్చి జీరో అవర్‌లో చదవకూడదని మీకు తెలియదా?

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, అయిపోవచ్చింది...........

అధ్యక్షా, ఈనాడు అధికారులు ఎంత నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే, ఈ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. అధ్యక్షా, ఈనాడు వెలుగు సమావేశం కేవలం కాగితాలకే పరిమితం చేసేసి ఈ రోజు సభాస్థలికి వారిని తీసకొచ్చారు. పాపం...... సార్.... ఆ బస్సులకు అంటించిన వెలుగు పోస్టర్స్ కాని పాంప్లెట్స్ గాని సైన్ బోర్డ్స్ కాని ఇంకా తీసెయ్యలేదు. అదే విధంగా అవి అక్కడే ఉన్నాయి. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ రోజు దాదాపు మూడు వందల బస్సులు, ముప్పై లక్షల రూపాయలు వెచ్చించి కేవలం జిల్లా పేరు మీద ఈ డబ్బును ఖర్చు పెట్టారు. అధ్యక్షా, హైదరాబాదులోని పల్లవి గార్డెన్స్‌లో నామమాత్రంగా వంద మంది మహిళలను కూర్చోబెట్టి వీడియో తీయించి శిక్షణ ఇచ్చినట్లు రుజువులు సృష్టించి అనంతరం సోనియా సభకు ఆ జనాన్ని తరలించారు.
ఉ 11.10

ఈరోజు ఇంకొక విషయం చెప్పాలి సార్. హైదరాబాదుకు డ్వాక్రా సదస్సు పేరిట సోనియాగాంధీ పాల్గొంటున్న బహిరంగ సభకు మహిళలను భారీ సంఖ్యలో తెలంగాణా జిల్లాల నుంచి తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళకు అందిస్తున్న వివిధ్న పథకాలను వివరించేందుకంటూ అధికారులు భారీ సంఖ్యలో జనాన్ని తరలించారు. వెలుగు ఆధ్వర్యంలో జరిగే సదస్సులో పాల్గొనేందుకు మహిళలు వచ్చారని అధికారులు చెబుతున్నారు. నిన్న అధికారులు ఏమి చెప్పారంటే– దానికి దీనికి లింకు లేదు, మేము వన్‌డే సదస్సు పెట్టాం, ఆ సదస్సుకు వీళ్లు వచ్చారు, వీళ్లు వెళ్లాలనుకుంటే ఆ సభకు కూడా వెళ్లడం జరుగుతుంది, సభకు వెళ్లాలంటే వెళుతారు, సదస్సులో చాలా మంది ఇక్కడే వుంటారన్నారు. సోనియాగాంధీ మీటింగుకు వచ్చామని కొంతమంది మహిళలు చెప్పారు. మరి ఇక్కడికి వచ్చారేమని అడిగితే .........

MR. SPEAKER : Janardhan Reddy Garu, You have made your point now. It is Zero Hour, you have read out the Paper cuttings. Kindly express your opinion. Please don't waste your time by reading the Paper cuttings.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, సోనియాగాంధీ మీటింగు వచ్చామని కొంతమంది మహిళలు చెప్పారు. ఇక్కడికెందుకు వచ్చారని అడిగితే అన్నం చేయడానికి అని చెప్పారు. ఇప్పుడు ఎక్కడికెళుతున్నారంటే, మీటింగు ఎక్కడో వుందట, అక్కడికి తీసుకుళుతున్నారని ఈటెన్ టి.వి., మీడియాకు కూడా చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వీళ్లు ఈనాడు అధికార దుర్వినియోగం చేశారు. ఈరోజు నేను సూటిగా అడుగుతున్నాను, ఈ అధికార దుర్వినియోగం, నిధుల దుర్వినియోగాన్ని నేను నిరూపిస్తాను, నిరూపించకపోతే నేను రాజీనామా చేస్తాను, నిరూపిస్తే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా? మంత్రి రాజీనామా చేస్తారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రతి దానికీ ఛాలెంజ్ చేయడం ఏమిటండీ? ఇది జీరో అవర్ .

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం .

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు డా.ఎన్. జనార్థన్ రెడ్డి ఇంకా ఏదో చెప్పడానికి మైకు లేకుండా ప్రయత్నం చేస్తున్నారు.)

మిష్టర్ స్పీకర్ ః జీరో అవర్‌లో ఇంతకంటె ఎక్కువ రిప్లై రాదు కాదు. Now, do you want them to accept your challenge? What is that you are trying to prove? In Zero Hour you have raised the issue. The Minister has made a note of it. Beyond that what more you want? Every hour should not be converted into some kind of argument. You have already made your point very clear . Government has made a note of it. Minister has gone on record. Laxmana Murthy garu, మీరు మాట్లాడండి.

శ్రీ కె. లక్ష్మణమూర్తి ః అధ్యక్షా, ఇది విజయనగరం జిల్లా, కొత్తవలస కు సంబంధించిన సమస్య .

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. ఎన్. జనార్థన్ రెడ్డి మైకు లేకుండా ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తున్నారు.)

మిష్టర్ స్పీకర్ ః సోషల్ వెల్ఫేర్ మినిష్టర్‌గారూ, జనార్థన్ రెడ్డిగారు లేవలెత్తిన ఇష్యూ మీద చెప్పండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం వాస్తవం కాదు గాని నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. లక్ష్మణమూర్తి ః అధ్యక్షా, ఇది విజయనగరం జిల్లా, కొత్తవలస కు సంబంధించిన సమస్య . 1997 వ సంవత్సరంలో వీరసాగరం చెరువుకు గండిపడి దాదాపు 217 ఇళ్లు కొట్టుకపోయాయి. అందులో పది మంది కూడా చనిపోవడం జరిగింది. 1998లో అప్పటి ముఖ్యమంత్రిగారు విజయనగరం కు వచ్చిన సందర్భంలో 95 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే ఒక ప్రైవేటు వ్యక్తి పట్టాలు ఇచ్చిన భూమి నాదంటూ కోర్టుకెళితే వారికి స్టే ఇవ్వడం జరిగింది. వాస్తవం ఏమంటే వేణుగోపాలపురంకు చెందిన అలివేలమ్మ అనే మహిళ 145 ఎకరాల భూమి దేవాదాయానికి దానం చేసింది. అయితే ఇప్పుడు ఇంకొకరు ఆ భూమి నాదని చెప్పి కబ్జా చేస్తూ నిరుపేదలకు ఇచ్చిన రెండు సెంట్ల భూమిని కూడా కలుపుకుని కబ్జా చేస్తున్నారు. ఈ సందర్భంలో డిపార్టుమెంటు పరంగా కలెక్టర్, ఆర్‌డిఓ, అటువైపు ప్రైవేటు వ్యక్తి రంగాచారి కోర్టుకెళితే, స్టేటస్‌కో పాటించాలని కోర్టు ఉత్తర్వులు ఇస్తే దానికి భిన్నంగా రంగాచారి ఆ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి అమ్ముకోవడానికి ప్రయత్నం చేసినపుడు అక్కడ వున్న నిర్వాసితులు ఆ భూమిలో దిగి గుడిసెలు వేసుకున్నారు. ఈవివాదం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు ఇచ్చిన భూమి కబ్జాకు గురువుతోంది కాబట్టి, సుమారు పదిహేను ఎకరాలు, దాని మీద దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని అన్ని పేపర్లు కూడా వ్రాశాయి. .....

మిష్టర్ స్పీకం ః ఇది జీరో అవర్, ఇంతసేపు మాట్లాడితే ఎలా? మీదగ్గర వున్న పేపర్స్ పంపించండి,

(సభ్యులు కె. లక్ష్మణమూర్తి తన దగ్గర వున్న పేపర్స్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రవీంద్ర (బూరుగుపూడి) ః అధ్యక్షా, ఈ విషయం ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించినది. శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి దాదాపు ఒక కోటి రూపాయలు స్వాహా జరిగిన విషయంపై మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 2001 సంవత్సరంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో ఎంసిఏ గ్రూపును డిస్టెన్స్ ఎడ్యుకేషన్ క్రింద పెట్టి అప్పటి డైరెక్టర్ రామ్‌ప్రసాద్‌రావు గారి ఆధ్వర్యంలో ఇన్‌ఫర్మాటిక్స్ అనే సింగపూర్ సంస్థకు ఈ విషయాన్ని అప్పజెప్పడం జరిగింది. కాని ఈ రామ్‌ప్రసాద్‌రావు గారు యూనివర్శిటీ అఫిలియేషన్‌కు సంబంధించి ఒక్కొక్క స్టడీ సెంటరు నుంచి రూ. 50వేల చొప్పున రూ. 80లక్షలు వసూలు చేసి, యూనివర్శిటికి చెల్లించవలసిన ఈ డబ్బును స్వాహా చేశారు. అదే విధంగా ఇన్‌ఫర్మాటిక్స్‌కు సంబంధించి ఒక్కొక్క అప్లికేషన్‌కు రూ. 300 లు చొప్పున మొత్తం రూ. 24 లక్షలు కూడా స్వాహా చేయడం జరిగింది. అఫిలియేషన్‌కు సంబంధించిన డబ్బును యూనివర్శిటీ కి జమ చేయకుండా అతను సొంతంగా వాడుకోవడం జరిగింది. అలాగే యూనివర్శిటీ కి చెందిన అడ్వర్టయిజ్‌మెంట్స్ విషయంలో వివిధ పత్రికలలో ప్రచురణార్థం పాలకమండలిని గాని వేరే వాళ్లను గాని అడగకుండా రూ. 24 లక్షలు కమిషన్స్ తీసుకును స్వాహా చేయడం జరిగింది. ఈవిధంగా అధికారుల ద్వారా దుర్వినియోగం చూసి అప్పటి యుజిసి ఛైర్మన్ ఒక లేఖ కూడా వ్రాయడం జరిగింది. కాని ఆ లేఖను వైస్ ఛాన్సలర్ బుట్టదాఖలు చేసి ప్రక్కన పడేయడం జరిగింది. ఈ సందర్భంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఎఐఎస్‌ఎఫ్) వాళ్లు నిరాహార దీక్ష చేసి రామ్‌ప్రసాదరావుగారిని డిస్‌మిస్ చేయాలని, ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరితే ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ వేయడం జరిగింది. కాని పాలక మండలి దీనిపై ఒక నిర్ణయం తీసుకుని న్యాయ విచారణ జరపాలని కూడా తీర్మానం చేయడం జరిగింది. ...........

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, దాన్ని పరిశీలన చేస్తాం .

మిష్టర్ స్పీకర్ ః రవీంద్ర గారూ, మీదగ్గర వున్న ఇన్ఫర్మేషన్ పాస్ ఆన్ చేయండి.

(సభ్యులు శ్రీ సిహెచ్. రవీంద్ర తన దగ్గర వున్న సమాచారాన్ని గౌరవ సభాపతికి సమర్పించారు.)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): This issue is regarding the Value Added Tax which has replaced the Andhra Pradesh Value Added Tax Bill of 2003. The basic aim behind this Bill was to make the system of tax simple and uniform and prevent un-healthy tax competition among the States. But such an important Bill was passed on 11th March without any discussion. I don't want to go into the reason for that. Because of no discussion taken place, it has created among the traders a confusion and a lot of apprehension and also distress. Yesterday, 5000 Pharmaceutical Stores were closed registering their protest.

In this VAT two categories have been made. The basic rates of tax are 4% and 12.5% and they will cover 550 commodities. About 270 commodities will be covered by 4% and 46 items of natural and un-processed products in the unorganised sector covered by 12.5%. What happened Sir, though the basic aim behind was uniformity, the same is not in existence in actual practice. I will give an example - Tea leaves in the State of Andhra Pradesh. It is in the category of 12.5% tax. It is 4% in Karnataka. Kerala has also 4%. The annual turn-over in AP is 5 lakhs and in Kerala it is 10 lakhs. Sir, there is a lot of confusion in this VAT. Such an important Bill was passed without discussion.

Through you, I humbly request the Chief Minister to please call for a meeting of all Political Parties and Floor Leaders so that we can have a discussion and see that this VAT is implemented uniformly in the entire country effectively and successfully without traders being thrown in a state of confusion.

SRI KONATHALA RAMAKRISHNA: I have noted Sir.

SRI AKBARUDDIN OWAISI: We can have a short discussion.

MR. SPEAKER: Don't compel beyond regulation.

SRI KONATHALA RAMAKRISHNA: We have informed all the Members on that day to have a discussion. But the House could not discuss it. With your permission, if the Members want, we will have a meeting of all Legislators in the Assembly itself. We welcome it.
ఉ.11.20

శ్రీ ఎల్ . రాజారావు (పాడేరు): అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్.సి., ఎస్.టి. న్యాయవాదులకు కేటాయించిన పోస్టలలో వారిని నియమించకపోవటంవలన వారికి జరిగిన అన్యాయంగురించి తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. అధ్యక్షా, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.187 ప్రకారం ఎస్.సి.లకు 15%, ఎస్.టి.లకు 7% ప్రకారం న్యాయాధికారి పోస్టలను భర్తీచేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. అయితే 32 ప్రభుత్వ ప్లీడర్ పోస్టలలో ఎస్.సి.లను 3 పోస్టలలో మాత్రమే భర్తీచేయగా, ఎస్.టి.లకు ఒక పోస్ట్ మాత్రమే కేటాయించారు. అదేవిధంగా 60 ఎ.జి.పి. పోస్టలలో ఎస్.సి.లకు 9 పోస్టలు కేటాయించవలసిన ఉండగా 5 పోస్టలు మాత్రమే ఎస్.సి.లతో భర్తీచేశారు. ఎస్.టి.లను 5 పోస్టలలో భర్తీచేయవలసి ఉండగా 2 పోస్టలలో మాత్రమే భర్తీచేశారు. అదేవిధంగా 40 స్టాండింగ్ కమిటి కౌన్సిల్ పోస్టలలో ఎస్.సి.లకు ఒక పోస్ట్ మాత్రమే కేటాయించగా ఎస్.టి.లకు ఒక్క పోస్ట్ కూడా కేటాయించలేదు. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 187 ప్రకారం ఎస్.సి.లకు 15%, ఎస్.టి.లకు 7% రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎందుకు భర్తీచేయలేదో దర్యాప్తుచేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్.సి., ఎస్.టి. న్యాయవాదులతో ఈ పోస్టలను అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు భర్తీచేస్తారా? ఇం దుకు బాధ్యులైన హైకోర్ట్ అడ్వకేట్ జనరల్‌ను బాధ్యతలనుండి తప్పించాలని తమద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ఇందుకు సంబంధించిన మెమొరాండంను తమద్వారా ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను, తెలియచేస్తాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, ఇది పవర్ మినిష్టర్‌కు సంబంధించినది. గ్రామీణ ప్రాంతాల్లో 7 గంటలు కరెంట్ రావటంలేదు. 4 గంటలు ఒకసారి, 3 గంటలు ఒకసారి ఇస్తున్నారు. దీనివలన రైతులకు ఇబ్బంది ఏర్పడుతుంది. మధ్యాహ్నంపూట కనీసం ఒక గంట అయినా కరెంట్ రావటంలేదు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో సంజన కోఆపరేటివ్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ అనే సంస్థ ఉన్నది. మెదక్ మరియు ఆందోల్ నియోజకవర్గాలకు సంబంధించి అందులో పొడుపాకు, నార్సింగి, పాపన్నపేట, మిన్‌పూర్, పొడిచెనపల్లి అనే 5 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో మధ్యాహ్నం పూట ఒక గంట కరెంట్ సప్లై ఇస్తే కనీసం పశువులకు త్రాగటానికి నీరు పవర్ మోటార్స్‌ద్వారా అందించవచ్చు. ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియేట్, డిగ్రీ ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి. కనుక రాత్రివేళల్లో అనగా ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు కంపల్సరీగా కరెంట్ ఉండేట్లు చూడాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను. తగిన చర్యల కోసం ఆదేశిస్తాము.

శ్రీ ఇ. రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి): ఇది పంచాయితీరాజ్‌శాఖా మంత్రిగారికి సంబంధించిన సమస్య. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్‌శాఖలో ఒక ఇ.ఎన్.సి., 6 సి.ఇ. పోస్ట్‌లు ఉన్నాయి. అందులో 6 సి.ఇ. పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను నింపవలసినదిగా అక్టోబర్, 2004లో ప్రభుత్వానికి, సంబంధిత మంత్రిగారికి తెలియచేయటం జరిగింది. ఈరోజువరకు నింపకుండా జాప్యం చేయటం జరిగింది. C.E., World Bank Projects, vacant from 1st August, C.E., R.W.S., vacant from 1st September, C.E., Panchayat Raj, vacant from 1st October, C.E., H.R.D., vacant from 1st November, C.E., Quality Control & Vigilence, vacant from 1st November, Project Director, State Water Supply and Sanitation is vancant for the last one year. రెగ్యులర్‌గా వచ్చే సి.ఇ. వేకెన్సీస్‌ను నింపని కారణంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారినుండి మన రాష్ట్రానికి రావలసిన నిధులు చాలా కోల్పోతున్నాము. ఉదాహరణకు చిన్న రాష్ట్రమైన జార్ఖండ్‌లో పి.ఎమ్.జి.ఎస్.వై. రోడ్లు పూర్తయ్యాయి. మన రాష్ట్రంలో అవి ఇంకా శాంక్షనింగ్ స్టేజ్‌లో ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌వంటి చిన్న రాష్ట్రం వరల్డ్‌బ్యాంక్‌నుండి వందల కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధిచేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో రెగ్యులర్ సి.ఇ. ఇవ్వకపోయినందున, పర్స్యుయెన్స్ లేనందున ఈ డబ్బును కోల్పోతున్నాము. ముఖ్యంగా రూరల్ రోడ్స్ విషయానికి వస్తే రూ.106 కోట్లతో నాబార్డ్ నిధుల శాంక్షన్‌కోసం బొంబాయికి పంపించాము. సంబంధిత రెగ్యులర్ సి.ఇ. లేనందువల్ల, పర్స్యుయెన్స్ లేనందువల్ల శాంక్షన్ రాలేదు. మార్చ్ 15 నాడు మీటింగ్ ఉన్నది. పర్స్యుయెన్స్ లేనందువల్ల అది కూడా జాప్యం అవుతున్నది. ముఖ్యంగా గమనించవలసినదేమంటే ఆర్.డబ్ల్యు.ఎస్. సి.ఇ. రెగ్యులర్ పోస్ట్, ఇ.ఇ.ని ఎస్.ఇ.గా ప్రమోట్‌చేసి మూడు పోస్ట్‌లకు ఇన్‌ఛార్జ్‌లను ఇచ్చి నడిపిస్తున్నారు. జాయింట్ సెక్రటరి, ఆర్.డబ్ల్యు.ఎస్., క్వాలిటి కంట్రోల్‌లను ఇన్‌ఛార్జ్‌లతో నడిపిస్తున్నారు. ఎండాకాలం ముందుగానే వస్తోంది. తెలంగాణాకు చాలా అన్యాయం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్: పంచాయితీరాజ్‌శాఖలోని ఖాళీలనుగురించి మాట్లాడుతున్నారు. మీరు చెప్పింది సరిపోతుంది. You please pass on that information. I will forward it to the government. You made your point clear. Now, Minster for Roads & Buildings.

శ్రీ జె. రామ్మోహనరావు: నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీమతి జి. చరిత (నందికొట్కూరు) : నేను ప్రస్తావించబోయే విషయం ఆరోగ్యశాఖా మంత్రిగారికి సంబంధించినది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రిగారు యూజర్ ఛార్జెస్‌ను రద్దుపరచి వైద్యరంగం పేదలకు చేరువలోకి వెళ్లటానికి ఎంతో కృషిచేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలందరికీ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో 40,000 జనాభాగల మా నందికొట్కూర్ నియోజకవర్గంలో అప్పటి ఆరోగ్యశాఖామంత్రిగారు 1988లో 25 పడకల హాస్పటల్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయటం జరిగింది. పేరుకు 25 పడకల ఆసుపత్రేగాని సౌకర్యాల విషయంలో అది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకంటే తక్కువ. పట్టణానికి దూరం గా ఉండటంవలన ఈ హాస్పటల్‌గురించి ఎవరూ పట్టించుకోవటంలేదు. 1993లో అప్పటి రోడ్డు రవాణాశాఖామంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు ఈ హాస్పటల్‌ను ప్రారంభించారు. ఈరోజువరకు ఈ హాస్పటల్ 5 పడకల హాస్పటల్‌గానే మిగిలిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకంటే తక్కువగా మందులు వస్తున్నాయి. మూడు నెలలకు రూ.50,000 విలువచేసే మందులు అక్కడ వస్తుంటే మా నందికొట్కూరు హాస్పటల్‌కు మాత్రం రూ.35,000 విలువైన మందులు మాత్రమే ఇస్తున్నారు.
ఉ.11.30

అధ్యక్షా, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు స్పెషల్ కోటా క్రింద ఇచ్చే ఐదు వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదు. ప్రతి రోజు 200 నుండి 250 మంది వరకూ అవుట్ పేషెంట్స్ వస్తున్నా అనేక సమస్యలు వున్నాయి. హాస్పిటల్స్‌లో ప్రస్తుతం సిబ్బంది కొరత తీవ్రంగా వుంది. మందుల కొరత వలన రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లేడీ డాక్టరు పోస్టు గత రెండు సంవత్సరముల నుండీ ఖాళీగా వుంది. ప్రతి నెలా దాదాపు 80 నుండి 100 వరకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ జరుగుతున్నాయి.

ప్రస్తుతం డాక్టర్లు లేనందు వలన ఆపరేషన్స్ జరగడం లేదు. దీనిని బట్టి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా వుందో మనకు అర్థమవుతుంది.

నందికొట్కూరు హాస్పిటల్‌ను వైద్య విధాన పరిషత్‌లో చేర్చుటకు గత మూడు సంవత్సరముల క్రిందనే ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. సెప్టెంబరు 12, 2001లో హాస్పిటల్‌ను వైద్య విధాన పరిషత్‌లో చేర్చడం కొరకు జీవో నెంబరు 355ను జారీ చేశారు. జీవో ప్రకారం హాస్పిటల్‌ను ముప్ఫయి పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి, అలాగే సిబ్బందిని పెంచి మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాని ఈనాటి వరకూ ఈ హాస్పిటల్ ఎటువంటి సౌకర్యములకూ నోచుకోలేదు. దీని వలన ముఖ్యంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇన్‌ఫర్‌మేషన్‌ను పాసాన్ చేయండి, if you have any information. You send those demands to me.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : గౌరవ సభ్యురాలు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి, డిపార్టుమెంట్‌కు ఈ విషయం తెలియజేసి తగిన చర్యలకు ఆదేశించడం జరుగుతుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, ఇది కార్మిక శాఖామాత్యులకు సంబంధించిన అంశం. మన రాష్ట్రంలో దాదాపు ఏడున్నర లక్షల మంది బీడీ కార్మికులు వున్నారు. గత వంద సంవత్సరాల కాలంలో ఈ బీడీ పరిశ్రమ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఈనాడు తీవ్ర ఇబ్బందులకు గురై, చాలా మందికి ఉపాధి లేక, ఉపాధి రక్షణ లేక, చేతినిండా పని లేక జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఈనాడు వుంది. గత ఐదు సంవత్సరములుగా వేతన సవరణ జరగక పోవడం వలన వారి భవిష్యత్తు అగమ్యగోచరముగా మారుతుంది. గత ఐదు సంవత్సరాలలో వున్నటువంటి తెలుగు దేశం ప్రభుత్వం దృష్టికి బీడీ కార్మికులు తమ సమస్యలను తీసుకువచ్చినప్పటికీ కూడా వారు స్పందించక పోవడం వలన, యాజమాన్యంతో కుమ్మక్కై నందు వలన వారి సమస్యలు రోజు, రోజుకూ జటిలం అవుతూ ఈనాడు పెద్ద సమస్యగా మారింది. వారందరూ కూడా రాష్ట్ర వ్యాప్తముగా ఆందోళన చేశారు. అదే విధంగా గత శాసన సభలో కూడా చర్చ రూపంలో అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ కూడా వారి సమస్య తీరలేదు. అందుకని వారి యొక్క సమస్యలను నేటి ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలనే ఆలోచనతో మార్చి 12వ తారీఖున నిజామాబాద్ నుండి దాదాపు వందా యాభై మంది పాదయాత్ర చేసుకుంటూ ఈనాడు రాష్ట్ర రాజధానికి చేరుకోవడం జరిగింది. అందులో దాదాపు వంద మంది మహిళలు వున్నారు. వారి సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. బీడీ కార్మికులలో దాదాపు 95 శాతం మంది మహిళలు వున్నారు. వీరికి వెయ్యి బీడీలకు సరిపోయేటటువంటి తునికాకును యాజమాన్యం సప్లయ్ చేయవలసి వుండగా నాసిరకమైన తునికాకును వారికి సప్లయ్ చేయడం మూలాన, వారికి తునికాకు సరిపోవడం లేదు. అందుకని వారు ధర కట్టించుకొని మరీ తునికాకును తీసుకొని ఈ బీడీలను తయారు చేయడం జరుగుతుంది. ఇది చాలా దారుణమైన దోపిడీ అని కూడా తెలియజేస్తున్నాను. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి జరగవలసిన వేతన సవరణ గత ఐదు సంవత్సరములుగా జరగక పోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చాలీచాలని వేతనాలతో పని చేయవలసిన పరిస్థితి వస్తుంది. అదే విధంగా పాత వేతన ఒప్పందము మార్చి 31, 2000 నాటికి ముగిసింది. ఏప్రియల్ 1 నుండి కొత్త వేతన ఒప్పందము జరుగవలసి వున్నా కూడా వారికి సరైన వేతనాలు అందడం లేదు. కాబట్టి వారు ముఖ్యంగా యాజమాన్యాల వైఖరి, మొండి వైఖరి, కార్మిక శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో వారు ఇబ్బంది పడే పరిస్థితి వుంది. కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లేబర్ అధికారులు, కార్మిక మంత్రుల సమక్షములో కార్మిక సంఘాలకు, బీడీ యాజమాన్యాలకు మధ్య చర్చలు జరిగినప్పటికీ కూడా ఆ చర్చలు ఫలించక యాజమాన్యం తప్పించుకోవడం జరిగింది. ఆవిధంగా కార్మికుల యొక్క శ్రమను సొమ్ముగా మార్చుకోవడం జరిగింది. అదే విధంగా ఈనాడు గ్రామాలలో కరువు పరిస్థితి

వుంది. కాబట్టి రైతు కూలీలు కూడా ఈ బీడీ పరిశ్రమ పైన మొగ్గు చూపుతూ వుండడం వలన ఈ పరిశ్రమ పైన విపరీతమైన పోటీ వుంది. ఈ బీడీ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం వుంది. వారు పాదయాత్రలు చేస్తూ ఇంత దూరం రావడం జరిగింది. వారి సమస్యలను సభ దృష్టికి తీసుకొని రానివ్వండి. వీరికి నెలకు ఇరవై ఆరు రోజుల పాటు పని కల్పించవలసిన యాజమాన్యం కేవలం పదిహేను రోజులు మాత్రమే పని కల్పిస్తుంది. మిగతా సగం వడ్డీ క్రింద వారిని పని చేయిస్తున్నారు. యాజమాన్యాలు తమ లాభాల గురించి ఆలోచన చేస్తున్నారు గాని బీడీ కార్మికుల యొక్క సమస్యలను పట్టించుకోవడం లేదు. ఒక్క నిమిషం అధ్యక్షా.

MR. SPEAKER : Last point, what is your demand?

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, వీరికి ఐదారు నెలలుగా బట్వారీ ఇవ్వడం లేదు. యాజమాన్యాల యొక్క దయాదాక్షిణ్యాలతో వీరు బతకవలసిన పని వుంది. లక్షలాది మంది కార్మికులు ఆధారపడిన, జీవనాధారం కొనసాగిస్తున్నా కూడా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. కాబట్టి ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం వుంది. ప్రతి ఐదు సంవత్సరములకూ వేతన చట్టం ఏదైతే వుందో, జీవో కాలపరిమితి దాటింది కాబట్టి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER : Your point is well taken. If you have any further information, you send it to me. నేను గవర్నమెంట్‌కు ఫార్‌వర్డ్ చేస్తాను. This is zero hour.

శ్రీ జి. వినోద్ : సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను.

MR. SPEAKER : What is your demand? మీ డిమాండ్ ఏమిటో చెప్పమని అంటున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, నిజామాబాద్ నుండి గత మూడు రోజులుగా నడుచుకుంటూ వస్తున్నారు. వారి సమస్యలను సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ముఖ్యంగా నేను నిజామాబాద్ జిల్లా వాసిని. బీడీ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి కార్మికుల ఉపాధి రక్షణకు, వేతనాల పెంపుదలకు, వెయ్యి బీడీలకు సరిపడే ముడిసరుకును అందజేయాలని, నాణ్యమైన తునికాకును అందించాలని కోరుతున్నాను. అంతేకాకుండా వీరికి ఇళ్లను మంజూరు చేసినప్పటికీ కూడా కేంద్రం అధికారులు చిన్న,చిన్న సమస్యలతో వారి ఇళ్లు శాంక్షన్ చేయడంలో జాప్యం చేస్తున్నారు. వారికి వెంటనే ఇళ్లను శాంక్షన్ చేయించాలి. అదే విధంగా ప్రభుత్వానికి నయాపైసా ఖర్చు పెట్టనవసరం లేదు. కాబట్టి యాజమాన్యంతో మాట్లాడి వీరి యొక్క సమస్యలను తీర్చవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

SRI G.VINOD: I have heard as to what the Hon'ble Member has said. It is under active consideration. I will interact with the people and share their views. Whatever issues the Hon'ble Member has mentioned, they are under active consideration.

ఉ.11.40

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారి (మూడవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI N.RAGHUVEERA REDDY(ON BEHALF OF THE CHIEF MINISTER): Speaker Sir, with your permission and on behalf of Chief Minister I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **VI (6)** – ఆబ్కారీ పరిపాలన

అభ్యర్థన నెం. **X (10)** – హోం పాలన

అభ్యర్థన నెం. **VII (7)** – వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం. **V (5)** – రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయం

అభ్యర్థన నెం. **VIII (8)** – రవాణా

(ప్రతిపాదించబడినవి)

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR AGRICULTURE, (SRI N. RAGHUVEERA REDDY): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 143,94,13,000/- under Demand No.VI (6) - Excise Administration".

MINISTER FOR HOME, JAILS AND FIRE SERVICES (SRI K.JANA REDDY): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1494,98,80,000/- under Demand No.X (10) - Home Administration".

MINISTER FOR COMMERCIAL TAXES, (SRI KONTHALA RAMAKRISHNA) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 216,97,43,000/- under Demand No.VII (7) - Commercial Taxes Administration".

MINISTER FOR REVENUE, RELIEF AND REHABILITATION (SRI DHARAMANA PRASAD RAO): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 727,64,80,000/- under Demand No.V (5) - Revenue, Registration and Relief".

MINISTER FOR TRANSPORT, (SRI S.SANTOSH REDDY): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 73,83,50,000/- under Demand No.VIII (8) - Transport Administration".

MR.SPEAKER: Demands moved. Cut Motion Nos.1016 to 1202 are deemed to have been moved. Now, tea break for ten minutes.

(Then the House adjourned for a tea break at 11.41 p.m.)

*టీ విరామం అనంతరం సభ తిరిగి **12-03** గంటలకు ప్రారంభమైనది)*

*(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు కరవు పై చర్చ. ఈ డిస్కషన్ అయిన తరువాత we can go for reply.

## లఘుచర్చ

## దుర్భిక్ష పరిస్థితి మరియు వ్యవసాయ కూలీల వలస గురించి

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్రంలో వరుసగా 5 వ సంవత్సరం కూడా తీవ్రమైన కరవు కోరలలో చిక్కుకు పోవడంతోబాటు ఈరోజు రాష్ట్ర గ్రామీణ వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నం అవుతోంది. ప్రస్తుతం వేసవి కాలం ఇంకా పూర్తిగా రాలేదు. అప్పుడే ప్రజల గొంతులు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ప్రజలు దాహార్తితో తల్లడిల్లుతున్నారు. ఈరోజు పట్టణ ప్రాంతాలలో కార్పొరేట్ కంపెనీలు మంచినీటి వ్యాపారం చేస్తుంటే, ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో కూడా మేము తీసిపోలేదని చెప్పి గ్రామ పంచాయితీలలో మంచినీటి వ్యాపారం పెద్దఎత్తున జరుగుతోంది. చెంబుడు నీళ్ల కోసం కడివెడు రక్తం అమ్ముకునే రోజులు గ్రామీణ ప్రాంతాలలో కనిపిస్తున్నాయి. చేయడానికి పని లేని కారణంగా లక్షలాదిమంది ప్రజలు పొట్ట చేతబట్టుకుని పట్టణాలకు వలసలు వెళుతున్నారు. ఈ వలసల కారణంగా పట్టణాలలో, నగరాలలో తాగునీళ్ల దొరకని పరిస్థితి మన కళ్ల ముందు కనపడుతోంది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి 23 జిల్లాల్లో 1128 మండలాలు ఉంటే అందులో రాష్ట్ర ప్రభుత్వం 802 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. ప్రభుత్వ నివేదిక ఆధారంగా 3038 లక్షల మంది కరవు బారిన పడినట్లు ఆ 3.38 కోట్ల ప్రజలకు మనం కరవు సహాయక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ప్రభుత్వం చెప్పింది. విచారకరం ఏమంటే మన రాష్ట్ర ప్రభుత్వం 802 కరవు మండలాలు ప్రకటిస్తే అందులో కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార పథకం క్రింద జాతీయ పనికి ఆహార పథకం క్రింద ఆదిలాబాదు, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, ఖమ్మం, వరంగల్, అనంతపూర్, కడప ఈ 8 జిల్లాలనే తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో 1128 మండలాలు ఉంటే ఈ పథకం క్రింద 92 మండలాలను తీసుకోవడం జరిగింది. ఆ 92 మండలాల్లో 270 గ్రామాలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పరిధిలో కితీసుకోవడం చాలా విచారకరం. సోనియా గాంధీ గారు నిన్న హైదరాబాదులో పబ్లిక్ మీటింగ్‌లో చెప్పడం జరిగింది. మన్‌మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గారు వచ్చి ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారని చెప్పారు. ఈ ప్రభుత్వం కూడా చెబుతోంది మేము కాబట్టి మన్‌మోహన్ సింగ్ గారు వచ్చారు మన రాష్ట్రానికి వచ్చి ఈ జాతీయ స్థాయిలో పథకం ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభించారని చెప్పి జపం చేస్తున్నారు. మరో దిక్కు ఎన్ని గ్రామాలు తీసుకున్నాము., ఎన్ని మండలాలు తీసుకున్నాము, ఎన్ని జిల్లాలు తీసుకున్నాము కేంద్ర ప్రభుత్వం ఈ సహాయక చర్యలలో ఏ రకంగా మన రాష్ట్రంలో సహాయం చేయడానికి ఆదుకుంటున్నది అన్న విషయం ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రజలకు విశ్వాసం కల్పించడానికిగత సంవత్సరం 14 న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజక వర్గం ఆలూరు గ్రామంలో ప్రధాన మంత్రి మన్‌మోహన్ సింగ్‌ప్రారంభించిన జాతీయ పనికి ఆహార పథకం ప్రజలలో విశ్వాసం కల్గించలేకపోతోంది. స్వయంగా ఆలూరు గ్రామంలో కూడా ఈ పథకం పనులు అంతంతమాత్రంగా ఉంది అని చెప్పి ఈ రోజు పత్రికలలో వచ్చింది. అంటే మిగిలిన ప్రాంతాలలో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కరవు కోరలలో చిక్కుకుని ఉన్న ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడాని మన ప్రధానమంత్రి రెండు సార్లు మన రాష్ట్రానికి వచ్చి రెండు జిల్లాల్లో పర్యటన చేశారు. అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లా ఈ రెండు జిల్లాలు పరామర్శించారు. అదే విధంగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకుంటామని ప్రచారం చేశారు. ప్రధాన మంత్రి గారు రు.50 వేలు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఇస్తామని చెప్పారు. రాష్ట్ర భ్రుత్వం ఇచ్చే రు.1.50 లక్షలు కాకుండా మరో రు.50 వేలు ప్రధానమంత్రి నిధి నుంచి ఇస్తామని ఆ రోజు ప్రచారం చేశారు. కొంతమంది రైతులకు ఆ రోజు మాత్రం చెక్స్ ఇప్పించారు. ప్రధాన మంత్రి గారు పర్యటించి వెళ్లిన రెండు జిల్లాలో వారు వచ్చి వెళ్లిన తరువాత ఎంతమంది చనిపోయారో ఆలోచన చేయాలి. ఒక్క మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో 250 మంది రైతులు చనిపోయారు. ప్రధాన మంత్రి గారు వచ్చి వెళ్లిన తరువాత కూడా రైతులు చనిపోవలసిన అవసరం లేదు. కేంద్ర పభుత్వం, రాష్ట్రప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పిన తరువాత కూడా 250 మంది చనిపోయారు అంటే ఆలోచన చేయాలని కోరుతున్నాను. మహబూబ్ నగర్ జిల్లాలో 192 మంది చనిపోయారు. రంగారెడ్డి జిల్లాలో ప్రధాన మంత్రి వచ్చివెళ్లిన తరువాత 121 మంది రైతులు చనిపోయారు. 140 మంది కర్నూలు జిల్లాలో చనిపోయారు. ఈ సహాయం ఎంతమందికి దొరికింది? మహబూబ్‌నగర్ జిల్లాలో 13 మందికి, రంగారెడ్డి జిల్లాలో 15 మందికి, కర్నూలు జిల్లాలో 36 మందికి దొరికింది. ప్రధాన మంత్రి వచ్చి వెళ్లిన తరువాత రు.50 వేలు ఇస్తామని చెప్పిన తరువాత రైతులు ఆత్మహత్య చేసుకుంటే అన్నిరకాలుగా ఆదుకుంటామని చెప్పిన తరువాత కూడా ఆత్మహత్య చేసుకుంటే ఏ రకంగా రైతులలో ఆత్మవిశ్వాసం గకలిగిస్తాము అన్న విషయం మనం ఆలోచన చేయాలి. అది రాజకీయపరమైన దృకృథంతో కాకుండా రాజకీయాలకు అతీతంగా మానవతా దృకృథంతో

రైతాంగాన్ని ఆదుకోవడం కోసం గ్రామీణ ప్రజలను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

మ.12.10

ఈనాడు రాష్ట్రంలో రోజురోజుకు కరువు తీవ్రం అవుతోంది. కరువు కరాళ నృత్యంతో అనంతపురం ఎడారి అవుతోంది. కరువు గాథలతో కరువు జిల్లా పాలమూరు కన్నీరు పెడుతోంది. జీవనది పారుతున్న కృష్ణా జిల్లా , నాగార్జునసాగర్ నెలకొని వున్న నల్గొండ జిల్లా , అభివృద్ధిలో ముందున్న నిజామాబాదు జిల్లా , చారిత్రక ప్రాధాన్యత గల రాయలసీమకు ముఖద్వారంగా వున్న కర్నూలు జిల్లా కరువు కోరలలో చిక్కుకొని నలుగుతున్నాయి. క రువు రావడానికి కారణం ప్రభుత్వం అనడంలేదు. ప్రకృతి కారణంగా కరువు వచ్చింది. ఈ కరువు జిల్లాలను ఆదుకోవడం కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని చెప్పడం కోసమే చెబుంతున్నాను. రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో కరువు కారణంగా వలసలు తీవ్రతరం అయినాయి. రాష్ట్రం అంతటా కరువు వస్తే కృష్ణా జిల్లాకు చాలామంది రైతు కూలీలు వెళ్లి ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనేవారు. అటువంటిది రాష్ట్రంలోనే మొట్టమొదటిగా , ఎంతోమంది వలసవాదులకు ఆశ్రయం కల్పించిన ధాన్యాగారమైన కృష్ణా జిల్లాలో రెండవ పంటకు నీరు అందని పరిస్థితి వుంది. సాగునీటి సంగతి అటుంచండి, త్రాగునీరు కృష్ణా జిల్లాలో గగనమైంది. ధాన్యాగారమైన కృష్ణా జిల్లాలోని కైకలూరు, కలిదిండి, నాగాయలంక, కొత్తూరు మండలాల నుండి యితర ప్రాంతాలకు ప్రజలు వలస వెళ్లిన పరిస్థితి కనబడుతోంది. కూలీల జిల్లాగా పేరుపొందిన మహబూబ్‌నగర్ జిల్లాలో వలసల తీవ్రత ఆందోళనకరంగా వుంది. 1500 గ్రామాలకు సంబంధించిన సీరియస్ యిస్యూ, ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని కోరుతున్నాను. వలసల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని 1500 గ్రామాలు ఖాళీ అయి అక్కడ స్మశాన వాతావరణం నెలకొని వుంది. పాలమూర్ జిల్లా నుండి ప్రతి నిముషం ఒక వ్యక్తి హైదరాబాదుకు వలస వస్తున్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లాలోని కొత్తూరు, సి.దర్గా మొదలైన గ్రామాల నుండి సగానికి సగంమంది వలస వచ్చారు అధ్యక్షా. దోన్ నియోజకవర్గం నుండి 1500 మంది జనాభా వలస వచ్చారు. స్వయంగా మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలేరు నియోజకవర్గం నుండి వేలాది మంది వలసపోయే పరిస్థితి వుంది. చాలా విచారకరం . ఈనాడు రైతుకూలీలే కాకుండా పది ఎకరాల పొలం వున్న రైతులు కూడా వలస పోతున్న పరిస్థితులు వున్నాయి. పశుగ్రాసం లేక పశువులను కబేళాలకు పంపించి, వారు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. పనులు చేయలేని వృద్ధులు, చిన్న పిల్లలను ఇండ్లలో వదిలి ఆడ, మగ అంతా తట్ట బుట్ట సర్దుకొని వలసలు పోతున్నారు. ఈ విషయాలన్నీ కరువు తీవ్రత ఎంతవుందనేది ఆలోచన చేయడం కోసం చెబుతున్నాను. మరొక వైపు భూగర్భ జలాలు అడుగంటాయి. బోరు బావులు ఎండిపోతున్నాయి. చెరువుల సంగతి చెప్పనక్కరలేదు. గ్రామ ప్రజలు చుక్క నీటి కోసం ఎదురుతెన్నులు చూసే పరిస్థితి. త్రాగునీరు లేదు, సాగునీరు లేదు. ప్రజలు త్రాగడానికి నేరు దారి లేదు. 70 శాతం మంది ప్రజలు మహరాష్ట్ర, కర్నాటక, గుజరాత్ , మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు వలసలు పోతున్న సమాచారం చూస్తున్నాము. ఆశ్చర్యం ఏమంటే, ఆర్‌టిసి వారు గ్రామీణ ప్రాంతాల నుండి, సూర్యాపేట్ మొదలైన ప్రదేశాల నుండి, కరీంనగర్ జిల్లా నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ' కరువు స్పెషల్' బస్సులలో యితర రాష్ట్రాలకు జనాలను తీసుకువెడుతున్నారు. ఈ రకంగా ఆర్‌టిసికి లాభం అవుతూ వుంది. ప్రజలు కరువుకు గురి అవుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లే ఆర్‌టిసి బస్సులు, రైళ్లు కిటకిటలాడే పరిస్థితి వుంది. ఏ రైల్వే ప్లాట్‌ఫారం చూసినా, ఏ ఆర్‌టిసి బస్ స్టేషన్ చూసినా వలసపోయే ఆడ, మగ కూలీలతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పుడు మార్చ్‌లో వున్నాము. ఫిబ్రవరి, మార్చ్ మాసాలలోనే కరువు తీవ్రత ఈ రకంగా వుంటే , ఏప్రిల్ , మే నెలల్లో ఎంత విపరీతంగా వుంటుందో ఒకసారి మనమందరం ఆలోచన చేయవలసి వున్నది. ప్రభుత్వం ప్రకటించిన ఉపాధి హామీ పథకాలకు, కరువు పీడిత ప్రజలకు పొంతన లేదు. కరువు పీడిత జనుల సంఖ్యకు, ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉపాధి హామీ పథకాలకు, నిధులకు బ్యాలెన్స్ చేసి చూడవలసి వున్నది. ఈనాడు కేటాయించిన నిధులు అరకొరగా వున్నాయి. కరువు పీడితులు అపరిమితంగా వున్నారు. రెండింటి మధ్య భారీ వ్యత్యాసం వుంది. గ్రామాల్లో

చేయడానికి పనులు లేక వలసలు ఉధృతం అవుతున్నాయనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈనాడు యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక పనులను వర్తింపచేయవలసిన అవసరం వుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( బెల్ )

ఉపాధి కార్యక్రమాలు మొదలుపెట్టనట్లయితే వలసలు మరింత తీవ్రమవుతాయనే విషయం ఈయొక్క ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈసారి అయినన్ని ఆకలి చావులు గతంలో లేవు. ఆకలి చావులు యింకా పెరిగే ప్రమాదం వుంది . ప్రభుత్వం యిప్పటికైనా నిద్రమత్తు వదలవలసిన అవసరం వుంది . కరువు తీవ్రతను గుర్తించి ప్రభుత్వం నిద్ర లేస్తే తప్ప సహాయక పనుల్లో ప్రగతి కానరాదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. 'పల్లె కన్నీరు పెడుతోంది' అనేపాట ఎన్నికల పాటగా గ్రామాల్లో పాపులర్ అయింది. సినిమా పాటను ఎన్నికల పాటగా పెట్టారు ' పల్లె కన్నీరు పెడుతోంది ' అని. అంతకంటే దారుణ పరిస్థితులు నెలకొన్నందున పల్లె ప్రజలు నిజంగా కన్నీరు పెడుతున్నారు. కన్నీరు పెట్టడానికి కూడా వారి కళ్లలో నీరు లేదు. పల్లె జీవనం కళతప్పి పోయింది. పల్లెల్లో తెల్లవారుతుందా లేక వారి బ్రతుకులు తెల్లవారతాయా అన్న చందంగా గ్రామీణ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. గ్రామీణ వృత్తుల పరిస్థితి కూడా దారుణంగా వుంది. చేనేత, గీత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, వీరిని అడిగే నాథుడు లేడు. గొర్రెల కాపరుల పరిస్థితి యిబ్బందికరంగా వుంది. చెరువులు ఎండడం వల్ల మత్స్యకారులకు చేయడానికి పనిలేదు. సునామీ వచ్చిపోయి అప్పుడే రెండు నెలలు అయింది. ఇంతవరకు ఒక్క మత్స్య కారునికి కూడా వల యివ్వలేదు. బోట్లు పోయిన వారికి బోట్లు యివ్వలేదు. ఇంకా టెండర్ల ప్రాసెసింగ్‌లోనే వున్నారు. సునామీ తరువాత మత్స్యకారుల, పల్లెకారుల పరిస్థితి ఈ రకంగా వుంది. మన రాష్ట్రానికి కరువు కొత్త కాదు. అనేక సంవత్సరాలుగా కరువు వస్తూ వుంది. గత అనేక సంవత్సరాలుగా కరువు చూశాము. ఈ రకంగా ప్రజలను, వారి కష్టాలను, వారి మానాన వారిని వదిలి చేతులు ఎత్తి వ్యవహరించే పరిస్థితి గతంలో లేదు. ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత రెండవ బడ్జెట్‌పై చర్చిస్తున్నాము. మన రాష్ట్రాన్ని కష్ట కాలంలో ఆదుకోవడం కోసం కేంద్రం ఏరకంగా సహాయం చేస్తుందనే విషయం నిర్మాణాత్మకంగా మన ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఒకవైపున తీవ్రంగా కరువు తాండవం చేస్తోంది. మనకు యిచ్చిన కేంద్రం సహాయం ఏమూలకు సరిపోతుంది? కేంద్రంలోను, మన రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు వున్నందున కేంద్రం వద్ద మనకు పరపతి వుంది కదా. అయినా మన రాష్ట్రానికి సంబంధించిన కరువు సహాయక చర్యలు ఏమేరకు వున్నాయనేది మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. వాజ్‌పాయి గారు కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు ఈ రాష్ట్రాన్ని ఆదుకోవడం కోసం ఏయే శాఖలకు ఎన్నెన్ని నిధులు యిచ్చారో, ఈ రెండు బడ్జెట్‌ల కాలంలో కేంద్రం నుండి ఎన్నెన్ని నిధులు యిచ్చారో గణాంకాల ఆధారంగా బేరీజు వేసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైనసలహా యిస్తున్నాను. ఇది విమర్శించడం కోసం చెప్పడం లేదు. రెండు బడ్జెట్‌లు అయినాయి. యన్‌డిఎ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి కష్టకాలంలో ఏ రకం సహాయం చేసింది? రాష్ట్రంలో, కేంద్రంలో ఈ పార్టీ అధికారానికి వచ్చిన తరువాత ఏ రకమైన సహాయం చేసిందనేది ప్రభుత్వ లెక్కలు వున్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్స్ లెక్కలు వున్నాయి. వాటిని చూసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా వాజ్‌పాయి అధికారంలో వున్నప్పుడు మన రాష్ట్రంలో నిర్మాణ రంగంలో వున్న కార్మికులకు, గ్రామీణ కార్మికులకు , గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన కోసం ' ప్రధానమంత్రి సడక్ యోజన, జాతీయ రహదారి స్వర్ణచతుర్భుజి,పనికి ఆహార పథకం, స్వజల ధార 'మొదలైన కార్యక్రమాల ద్వారా పేద ప్రజల కోసం, రైతు కూలీల కోసం కేంద్రం నుండి ఏ రకంగా నిధులు తెచ్చామో ఒక సారి ఆలోచన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, తమకు తెలుసు. గౌరవ రోశయ్యగారు సభలోనే వున్నారు. గతంలో, కేంద్రం మన ప్రభుత్వానికి అత్యధిక సహాయం చేస్తోందని, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఏమి చేస్తున్నారని, కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు లెటర్స్ వ్రాసినట్లుగా పేపర్లలో వచ్చింది. గతంలో అత్యధిక సహాయం పొంది వున్నాము. ఈనాడు కరువు విలయ తాండవం చేస్తూ వుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేంద్రం నుండి కరువు సహాయక చర్యల కోసం నిధులను రాబట్టలేకపోతున్నారని అడుగుతున్నాను.

( బెల్ )

మిస్టర్ స్పీకర్: త్వరగా ముగించండి కిషన్ రెడ్డిగారూ.
మ.12.20

శ్రీ జి. కిషన్‌రెడ్డి :-ఈ రోజు ప్రధానమంత్రి సడక్ యోజన యొక్క ఫోర్త్ ఫేజ్ నిధులు మన ప్రభుత్వం దగ్గరకు వచ్చాయి. అయితే టెండర్లు ఇంకా ఫైనలైజ్ చేయకపోవడం వల్ల డబ్బులు మిగిలిపోతున్నాయి. కాబట్టి ప్రధానమంత్రి సడక్ యోజన పథకానికి సంబంధించిన పనులు ఏవయితే ఉన్నాయో వాటిని కరవు ప్రాంతాల్లో చేపట్టినట్లయితే ప్రజలకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుందని చెప్పి నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదే విధంగా ఈ రోజున మన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని 1200 కోట్ల రూ.ల ఆర్థిక సహాయం, 22 లక్షల మె.ట. బియ్యాన్ని అడిగింది. ఆ బియ్యం ఎప్పుడు వస్తాయి? అసలు ఇచ్చే ఆలోచన కేంద్రానికి ఉందా? మీకేమైనా సమాచారం ఉందా? కేంద్రం నుండి రావలసిన సహాయం సకాలంలో కనుక అందకపోతే మరిన్ని వలసలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, ఆ సహాయాన్ని వెంటనే తీసుకుని రావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటికే కేంద్ర బృందం రెండు సార్లు మన రాష్ట్రానికి వచ్చింది. వచ్చినప్పటికీ, రాష్ట్రానికి ఇచ్చింది ఏమీ లేదు. చాలా తక్కువ సహాయం చేశారు. ఇప్పుడు కరవు చాలా తీవ్రంగా ఉంది. మరొక్కసారి కేంద్ర బృందం వస్తుందా? దాని కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? కేంద్ర ప్రభుత్వ సహాయం కనుక సకాలంలో అందకపోతే, ఇంకా అనేక గ్రామాలను ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రోజున వ్యవసాయ కూలీలే కాదు, రైతులు కూడా అధిక సంఖ్యలో వలసలు పోతున్నారు. ఆ విధంగా ఇతర రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు వలస పోయిన వారు మధ్యదళారీల చేతుల్లో పడి శ్రమదోపిడికి గురవుతున్నారు. అనేక రకాలుగా వేధింపులకు గురవుతున్నారు. వయస్సులో ఉన్న అమ్మాయిలను అనేక రకాల ఇబ్బందుకు గురి చేస్తున్నారు. పేపర్లో చూస్తున్నాము. కరవు జిల్లాలు అయిన మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలకు చెందిన స్త్రీలు వలస వెళ్లి అనేక రకాల అవమానాలకు, వేధింపులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. దానిని ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో చూడవలసిన అవసరం ఉంది. వలసలకు వెళ్లిన కూలీలు, రైతులు ఈ రోజు 12 గంటలపాటు పనిచేస్తున్నారు. అయినా వారికి 50 రూ.లు కూడా దొరకని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ కనిపిస్తోంది.

కాబట్టి నేను కొన్ని నిర్మాణాత్మకమైన డిమాండ్లను మీ ద్వారా ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను.

మండలాల వారీగా గాని, గ్రామాల వారీగా గాని కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు యుద్ధ ప్రాతిపదికపై మార్చి నెలాఖరు లోపల ఒక కాంప్రహెన్సివ్ యాక్షన్ ప్లాన్ లేదా కంటింజెన్స్ ప్లాన్ తయారుచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కరవు సహాయక చర్యల అమలు కోసం ఏదయితే ప్లాన్ తయారుచేస్తున్నారో, దాని కోసం మండల స్థాయి ఆఫీసర్స్‌తో కూడిన ఒక కోఆర్డినేషన్ కమిటీని వేసి, ప్రతి వారం ఒకసారి సమావేశం నిర్వహించి, ఆ కమిటీ ద్వారా సహాయ కార్యక్రమాలు గాని, ఉపాధి సౌకర్యాలు గాని, అభివృద్ధి కార్యక్రమాలు గాని సమీక్షించి, అమలుచేసే విధంగా మండల స్థాయిలో ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

కరవు సహాయక కార్యక్రమాల అమలును ఎప్పటికప్పుడు సమీక్షించి, అవి సక్రమంగా అమలు జరగడానికి కావలసినటువంటి సహాయం తీసుకోవడం కోసం అన్ని స్థాయిల్లో మీరు అఖిల పక్ష కమిటీలను వేసి, కరవు సహాయక కార్యక్రమాలు చేపట్టవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వేలాది మంది ఆకలి చావులకు గురవుతున్నారు. కాబట్టి కరవు తీవ్రత అధికంగా ఉన్న గ్రామాల్లో, ఉపాధి లేనటువంటి గ్రామాల్లో ఉచిత ఆహార కేంద్రాలను ఏర్పాటు చేసి, అందులో రెవిన్యూ మరియు పౌరసరఫరాల శాఖలకు భాగస్వామం కల్పించి, సమాయత్తం చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా ఈ ఉచిత ఆహార కేంద్రాల నిర్వహణలో ఎన్.జి.ఓ.లను, వ్యాపారస్థులను, అన్ని రాజకీయపార్టీలను భాగస్వామ్యం చేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

మనకు రెవిన్యూ రికార్డులుంటాయి. పేపర్లో వస్తున్న రికార్డులుంటాయి. అదే మాదరిగా, ప్రభుత్వం రాష్ట్రంలోని ఏయే గ్రామాల నుండి ఎంతెంత మంది వలస వెళ్లారు, ఎక్కడెక్కడికి వెళ్లారు అనే సంపూర్ణ వివరాలు తమ వద్ద ఉంచుకునేందుకు ఒక సర్వే చేయవలసిన అవసరం ఉంది. ఏ మండలానికి ఆ మండలం, ఏ గ్రామానికి ఆ గ్రామానికి సర్వే చేయాలి. ఆ రకంగా సర్వే చేసినట్లయితే, భవిష్యత్తులో మనం కరవు సహాయక చర్యలు చేపట్టడంలో, అక్కడ ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టడంలో మనకు ఆ సర్వే రికార్డు ఉపయోగపడుతుంది. కాబట్టి ఆ సర్వే చేయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కేంద్రం నుండి మనకు ఇంతవరకు తగిన స్థాయిలో కరవు సహాయం అందలేదు. మన రాష్ట్రం నుండి కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారు నాకు తెలిసినంతవరకు ఈ పది నెలల్లో ఈ విషయంలో చేసింది ఏమీ లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్రమైన కరవు నెలకొని ఉన్న దృష్ట్యా, మన ఎం.పి.లను, మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వం సమావేశపరిచి, కేంద్రం నుండి నిధులను రప్పించే విషయమై, వారి ద్వారా కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా కరవు సహాయ కార్యక్రమాలు సక్రమంగా ప్రజలకు అందే విధంగా చూసేందుకు నిత్యావసర వస్తువుల సరఫరా విభాగం కూడా సక్రమంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకోవాలి. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి, ప్రజలను ఆదుకోవడానికి గాను ప్రభుత్వం ఆ శాఖను అలర్ట్ చేయాలి. ధరల స్థిరీకరణ విషయంలో ఈ శాఖ అప్రమత్తంగా ఉండేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అదే విధంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో తాగునీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంది. భూగర్భ జలాలు ఎండిపోయాయి. ఎక్కడయితే భూగర్భ జలాలు ఉన్నాయో, అక్కడ బోర్‌వెల్స్ వేసుకోవడం కోసం ప్రభుత్వం అక్కడ పాడైపోయిన బోర్లను మరమ్మతు చేయడం కాని, రీఛార్జ్ చేయడం కాని చేయాలి.

3 లక్షల 75 వేల మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు ఇంతవరకు మెస్ ఛార్జీలు చెల్లించలేదు. కరవు తీవ్రత దృష్ట్యా, కరవు ప్రాంతాలకు చెందిన ఈ విద్యార్థులకు వెంటనే మెస్ ఛార్జీలు కాని, స్కాలర్‌షిప్స్ గాని మంజూరు చేసి, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.

పశుగ్రాసం లేక అనేక పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. పశువులకు గ్రాసం లేని కారణంగా రైతులు కూడా వాటిని వదిలేసుకుంటున్నారు. కాబట్టి అవసరమయితే ఇతర రాష్ట్రాల నుండి పశుగ్రాసాన్ని దిగుమతి చేసుకోవలసిందిగా సూచిస్తున్నాను. ఈరోజు అగ్రికల్చర్ మినిస్టర్‌గారు చెప్పారు--పశుగ్రాసానికి సంబంధించిన విత్తనాలను సరఫరా చేస్తున్నామని, దాని నుండి కొంత ఫలితం వస్తున్నదని చెప్పారు. అదే విధంగా పశుగ్రాసాన్ని కూడా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

సామూహిక పశు సంరక్షణ కేంద్రాలను వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఆ కేంద్రాల్లో పశువులకు పశుగ్రాసం కాని, తాగేందుకు నీళ్లు కాని ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇందులో పశు సంవర్థక శాఖను కూడా భాగస్వామి చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా కరవు ప్రాంతాల్లోని రైతుల నుండి కోఆపరేటివ్ బ్యాంకులు కాని, షెడ్యూల్డ్ బ్యాంకులు కాని బలవంతంగా రుణాల వసూళ్లకు పాల్పడుతున్నాయి. అనేక రకాలుగా రైతుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు. కరవు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రకటించిన 802 మండలాల్లోని రైతుల నుండి కాని, చేతి వృత్తుల వారి నుండి కాని నిర్బంధపు వసూళ్లకు పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను.

ఈరోజున గిరిజన గ్రామాల గురించి, వన్య ప్రాంతాల గురించి మనమందరం ఆలోచించాలి. లంబాడ తండాలను మనం ఎప్పుడూ నిర్లక్ష్యం చేస్తుంటాము. కాబట్టి ఆ లంబాడ తండాల విషయంలో, వన్య ప్రాంతాల విషయంలో శ్రద్ధ వహించి, అక్కడ నివసించే గిరిజనులకు ఉపాధి కల్పించే విధంగా కరవు సహాయక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ మహానగరంలో కూడా మంచి నీటి కొరత చాలా తీవ్రంగా ఉంది. ఈరోజున అనేక గ్రామీణ ప్రాంతాలనుండి ఉపాధి దొరక్క హైదరాబాద్ నగరానికి వలస వస్తున్నారు. దాంతో నగరంలో కూడా మంచి నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది. గతంలో ఈ విధమైన నీటి ఎద్దడి ఏర్పడితే, ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరిగింది కరవుకు సంబంధించి. ఈరోజు వరకు వాటర్ వర్క్స్ అధికారుల వద్ద మంచి నీటి ఎద్దడిని తట్టుకునే వీలుగా యాక్షన్ ప్లాన్ తయారుచేయలేదు. కలెక్టరును కూడా అడిగాను. హైదరాబాద్‌లోని అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. కాని ఇంతవరకు మంచి నీటి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టలేదు. కాబట్టి గ్రామీణ ప్రాంతాల నుండి హైదరాబాద్ నగరానికి వచ్చే వారితోపాటు, ఈ నగరంలో నివసించే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కృష్ణా వాటర్‌ను హైదరాబాద్‌కు తరలించే ప్రాజెక్టులో భాగమైన ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ ఇంకా పూర్తి కాలేదు. ఫస్ట్ ఫేజ్‌లోని ఫస్ట్ స్టేజ్ మాత్రమే పూర్తయింది. ఫస్ట్ ఫేజ్‌లోని సెకండ్ స్టేజ్‌తోపాటు, సెకండ్ ఫేజ్‌ను కూడా పూర్తి చేయవలసి ఉంది. సెకండ్ ఫేజ్ గురించి బడ్జెట్‌లో కేటాయింపులు చూపారు కాని, అది ఎప్పుడు వస్తుందో చెప్పలేము. కాబట్టి హైదరాబాద్ నగరానికి సంబంధించి డ్రికింగ్ వాటర్ సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

ఈరోజున గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర కరవు ఉన్న కారణంగా రక్షిత మంచి నీటిని సరఫరా చేయలేకపోవడంతో, గ్రామీణ ప్రజానీకం డీ–హైడ్రేషన్ బారిన పడి, అనేక ఆరోగ్యపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి కరవు ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు హెల్త్ డిపార్టుమెంట్‌ను కూడా ఈరోజున ప్రభుత్వం అలర్ట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ముగిస్తున్నాను.

Mr. Speaker : Now the reply by the Minister for Revenue. Before you begin, on behalf of the House, I would wish Sri Devender Goud, a very happy birthday.
మ.12.30

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలో ఉండే కరువు పరిస్థితుల మీద వివిధ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు కేశవ్ గారు, శ్రీమతి అరుణ కుమారి గారు, కిషన్ రెడ్డి గారు, మందడి సత్యనారాయణ రెడ్డి గారు, సిపిఎం, సిపిఐ సభ్యులు అందరూ

అనేక విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రధానమైన ప్రతిపక్షం 10 నెలల క్రితం వరకూ అధికారంలో ఉన్న పార్టీ. వారి 9 సంవత్సరాల పాలనలో వారు అధికారంలో ఉండి 4 సంవత్సరాల పాటు కరువును ఎదుర్కొన్నారు. కరువు వచ్చిందంటే అది ఏదో ఒక ప్రభుత్వానికి, పార్టీకి ఆపాదించలేము. కరువు అనేది ప్రకృతి వైపరీత్యం కాబట్టి దానిని ఎవరికీ ఆపాదించలేము, నిందించలేము. కరువును ఎదుర్కొనడానికి ఆ ప్రభుత్వాలు చేసిన కృషిలో లోపాలేవైనా ఉంటే వాటిని చర్చించాలి. అలాంటి సందర్భంలో గతంలో 4 సంవత్సరాలలో కరువును ఎదుర్కొన్న అనుభవాలను వారు చెబుతారని ఆశించాను నేను. అదేమీ జరగలేదు. పత్రికలలో వచ్చిన విషయాలను, రకరకాల మోటివ్సుతో వస్తున్న వార్తలను చదివి వినిపించి తూతూ మంత్రంగా చెప్పి, నాకు సహకరించలేకపోయారనే ఆవేదన నాకుంది.

తప్పకుండా సభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తాను. చాలా కష్టాలలో ఉన్నారు ఆంధ్రప్రదేశ్ రైతాంగం, రైతు కూలీలు. ఇతర కాయకష్టం చేసుకుంటున్న వర్గాల వారు, ముఖ్యంగా చేతి వృత్తుల వారు అందరూను. నా అభిప్రాయం ఒక్కటే. కరువు బారిన పడిన ఏ ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వాలు గాని, కేంద్ర ప్రభుత్వం గాని చేసే సహాయాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చలేమని అందరికీ తెలుసు. మనందరం రూరల్ బ్యాక్‌గ్రౌండు నుంచి వచ్చిన వారమే. కాని కొంత వరకూ నిలదొక్కుకోవడానికి కొంత రాష్ట్ర ప్రభుత్వం నుంచి, కొంత కేంద్ర ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది కాబట్టి ఈ ఆవేదనను అర్థం చేసుకోగలను. నేను బాధపడేది ఏమిటంటే, గత నాలుగు సంవత్సరాలు కరువు వచ్చినపుడు, ఇంకా ఈ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని ఒక పక్క వాతావరణ శాస్త్రజ్ఞులు ఈ దేశంలో వస్తున్న పరిణామాల గురించి హెచ్చరిస్తున్నారు. అడవులు తగ్గిపోవడం, అనేక ప్రాంతాలలో నీటి కొరకు కొట్లాటలు జరుగుతున్నాయి. ముందు జాగ్రత్తగా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోడానికి చక్కని కార్యక్రమం గతంలో తీసుకుని వుండివుంటే బాగుండేది. 9 సంవత్సరాలు పరిపాలించారు. 9 సంవత్సరాలనేది చిన్న సమయం కాదు. 9 మాసాల క్రితం వచ్చిన ప్రభుత్వం గురించి నేను ప్రస్తావించడం లేదు. 9 సంవత్సరాలలో యాభైవేల కోట్ల రూపాయల నిధులు అప్పు తెచ్చుకుని ఇలాంటి విషయాల గురించి ఆలోచన చేయకపోవడం ఈనాడు కష్టాలకు దారి తీసిందని అందరూ గమనించాలి.

ఈనాడు పెద్ద మనసుతో పాత కాలం మనిషి సత్యనారాయణ రెడ్డి గారు జరుగుతున్న వాస్తవాలను అంగీకరించగలిగే పెద్ద మనసు ఉంది కాబట్టి ఈ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఆయన ప్రసంగించినపుడు ఒక మాట చెప్పేడు. ఈ ప్రభుత్వం శాశ్వత కరువు నివారణ కోసం చేపడుతున్న చర్యలను నేను అభినందిస్తున్నానని అన్నారు. నేను నిజంగా సంతోషిస్తున్నాను. నిజాయితీగా ఒక మాట చెప్పగలిగినందుకు మరింత విశ్వాసం పెరిగింది నాకు. ఈ దిశగా ప్రజలందరూ ఆలోచిస్తారని నమ్మకం ఉంది. ఆలోచిస్తే మరింత ఉత్సాహం పెరిగి ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోగలుగుతామనే నమ్మకం ఉన్నాను. చాలా సంతోషం. వారికి అభినందనలు.

ఇంకొక విషయం గమనించాను. నాకు చాలా సంతోషం వేసింది. గతంలో ఏ సభలో ఎప్పుడు చర్చ జరిగినా ఎవరో ఒక సభ్యుడు ఈ కార్యక్రమంలో కొందరు తినేస్తున్నారని, బీదల పేరు మీద ఉన్నవి వేరే వారి చేతులలోకి పోతున్నాయని, మెషినరీ వాడుతున్నారని చెప్పేవారు. కాని ఇప్పుడు ఎవరూ అటువంటి ఆరోపణలు చేయలేదు. నిజానికి మేము అనుకున్న ప్రయత్నం ఫలించిందని, మేము తీసుకున్న జాగ్రత్తలు సరైన దిశలో వెడుతున్నాయని, యంత్రాంగం కూడా సర్దుకున్నారని అర్థం అయింది. ఇది మాకు సంతృప్తిని కలిగించిందని మనవి చేస్తున్నాను. చాలా సందర్భాలలో గత 4 సంవత్సరాల నుంచి చూశాను. కరువు మీద ఎప్పుడు చర్చ వచ్చినా ప్రతి రోజు ఏదో వర్గం వారు బియ్యం తినేస్తున్నారని, బీదలకు సంబంధించి దొంగలు కాజేస్తున్నారని చెప్పేరే కాని బీద వాడికి సక్రమంగా బియ్యం అందేయని ఏనాడైనా ఒక్క వార్త గాని, ఒక్క వ్యక్తి గాని, పార్టీ గాని చెప్పిన సందర్భం రాలేదు. నిజానికి ఈ నాడు ఇంతమంది చర్చించినపుడు ఈ మాట రాలేదని అంటే నిజానికి సరైన దిశ వైపు మేము ప్రయాణిస్తున్నామని నేను జ్ఞాపకం చేస్తున్నాను.

ఇంకొక విషయం గమనించేది ఉన్నది. బీదలకు సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ఎవరు దోపిడీ చేసినా, ఎవరు కాజేసినా బీదలు క్షమించరని 10 మాసాల క్రితం రుజువయింది. ఈనాడు ఈ కార్యక్రమంలో ఉన్న యంత్రాంగానికి అందరు రాజకీయ పార్టీలకు చెందిన సభ్యుల ద్వారా పిలుపునిస్తున్నాను. ప్రభుత్వం అటువంటిది చేయనివ్వదని, దీని వెనుక ప్రమాదం గురించి ప్రజలకున్న అవగాహన చాలా పెద్దదని రుజువయిందని మీ ద్వారా సభలో ఉన్న వారికే కాక ఇతరులకు, ఈ కార్యక్రమంలో ఇన్వాల్వు అయిన యంత్రాంగం, ఇతర వ్యక్తులకు మనవి చేస్తున్నాను. చేపట్టిన కార్యక్రమాల గురించి చర్చిద్దాము. ఈ కార్యక్రమం ద్వారా ఏ వర్గాలకు సహాయం అందించాలనేది ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తుంది. మొట్టమొదట ఈ కార్యక్రమానికి గైడ్‌లైన్సు రూపొందించినపుడు, అధికారులతో చర్చించినపుడు గాని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎక్కడైనా బీదలకు సంబంధించిన గింజలు కాని, ఆహార ధాన్యాలు గాని, ఇతర నిధులు గాని ఎవరైనా కాజేస్తే దానిని క్షమించమని అన్ని స్థాయిలలో యంత్రాంగానికి సంబంధించిన వర్గాలకు గట్టిగా ఆదేశించడం జరిగింది. దాని ఫలితం కనిపించింది. ఒక్క ఆరోపణ కూడా రాలేదని, ఒక్క ఆరోపణ కూడా ప్రభుత్వ దృష్టికి రాలేదని, మేము సరైన దిశలోనే వెడుతున్నామన్న కాన్ఫిడెన్సు నాకు వచ్చింది. ఈ దిశలో కొనసాగుతామని మనవి చేస్తున్నాను.

నేను ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. కేశవ రావు గారు మాట్లాడుతూ చెప్పారు. కరువు వస్తూ వుంటుంది, పోతూ వుంటుంది అది నిత్యకృత్యమైపోయిందని, ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రమాదం కనిపిస్తోందని, సరైన కార్యక్రమంతో దీనిని ఎదుర్కోవాలని ఆయన అన్నారు. నేను వారితో ఏకీభవిస్తాను. కరువు ఇకముందు కూడా ఉండే ప్రమాదం కనిపిస్తోంది. దీనిని ఎట్లా ఎదుర్కొంటాము? వారికి కొంచెం బియ్యం ఇస్తే సరిపోతుందా? అది కరెక్టు అప్రోచ్ కాదు. కరువు బారిన పడుతున్న వారిని ఎలా ఆదుకుంటాము? ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కరెక్టు. ఈనాడు ఈ ప్రభుత్వం తీసుకున్న శాశ్వత చర్యలను ఎందుకు అప్రీషియేట్ చేయలేకపోతున్నారు? మీకు ఒక ఆవేదన ఉండవచ్చు, నాకు తెలుసు. 9 సంవత్సరాల పరిపాలన చేసి యాభై వేల కోట్ల రూపాయల నిధులు అప్పు దొరికితే ఇవి చేయలేకపోయాము అనే ఆవేదన మీకు ఉండాలి. అప్పుడు ఎలెక్టు అయిన ప్రభుత్వంలో మేము అటువైపున ఉన్నపుడు చూశాము. అనేక సందర్భాలలో మిమ్మల్ని బ్రతిమలాడుకున్నాం. మమ్మల్ని గెంటివేశారు. ఇది తప్ప మార్గం లేదని చెప్పాము. ఎంతో చెప్పడానికి ప్రయత్నం చేశాము. మీరు అదన్నారు, ఇదన్నారు. మీరు చెప్పినట్లు గ్రౌండు వాటరు పెరిగి వుంటే 1400 అడుగులు ఎందుకు పోవలసి వచ్చింది? మీరు అన్నారు ఎక్కడ బోరు వేసినా ఇప్పుడు నీరు లేదని. ఆనాడు మీరు చెప్పారు, నీరు పొంగిపొర్లుతోందని. గొయ్యి తీస్తే నీరు పొంగిందని. బోర్లు ఎండిపోయాయని ఇప్పుడు చెబుతున్నారు. ఇప్పుడేం చేయాలి? అర్జంటుగా చేయాల్సిన కార్యక్రమం ఏమిటి?

ఉ.12 .40

దయాకర రావుగారూ కొద్దిగా వినండి . ఇందులో సారం తెలుసుకోండి . ఈ రోజు టేకప్ చేసిన ప్రాజెక్టులు ఆత్రంగా, ఆవేశంతో ఈ సభానాయకుడు చేసిన ప్రయత్నం కాదు . 5 సంవత్సరాలు గొంతు ఎండిపోయేట్లుగా, కండ్లకు రక్తం పడ్డట్లుగా అటువైపు నుండి మాట్లాడాము . ఎన్నో సందర్భాలలో నచ్చచెప్పడానికి, మాట్లాడడానికి ప్రయత్నం చేశాము . అధికారం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకోడానికి చేసిన కార్యక్రమం గానీ ఆషామాషీ పని కాదు . దానికి కావలసిన రు . 46 వేల కోట్లు నిధులు సమీకరించడం సామాన్యమైన విషయం కాదు . మాకు తెలుసు . 26 ప్రాజెక్టులు ఎజండాలో ఎట్లా చేస్తారు అని ఆశ్చర్యపోతారు . అది సాధ్యమా అనుకుంటారు . ఇంత తపన ఉండడానికి కారణం అటువైపు నుండి చేసిన మా ప్రాయత్నాలు ఎన్నోవిధాలుగా నమ్మజెప్పే మాటలు పక్కన పెడితే, దానికి మాకు అధికారం ప్రజలు ఇచ్చారు కనుక టేకప్ చేసే కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము . అన్నింటికీ అడ్డుపుల్లలు పెట్టే మీకు ఇప్పటికైనా ఆలోచన రాలేదా ? ఇది జరిగిపోతే మన కొంప మునిగిపోతుంది . ఎప్పుడైనా రాజకీయంగా ఎదుర్కుంటే, మీ నియోజకవర్గాలలో పరిస్థితి చూడండి, ఏవో కొద్దిగా గింజలు ఇచ్చి విత్తనాలు ఇస్తే ఇంకేదో కార్యక్రమం చేసినా, ఏమీ పనికి

రాదు . దీనికి పరిష్కారం మన రాష్ట్రంలో వృథాగా సముద్రంలో పోతున్న 2 వేల టిఎంసి నదీజలాలను నిలబెడితే, ఏ గవర్నమెంట్ అయినా నిలబడగలుగుతుంది , రానున్న సంవత్సరాలలో కరువు అనేది భావి తరాలకు కరువు లేని పరిస్థితి వుటుంది . అందుకే ఈ నాడయినా రియలైజ్ కావాలి . అంగీకరించకుండా ఉండే కారణం మాకు అర్థం కావడంలేదు . దయచేసి అప్పటికైనా వాస్తవదృష్టితో ఆలోచించి అంగీకరించండి . గౌరవ ప్రతిపక్ష నాయకులకు ఆవేదనగా ..........

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, ఉదయం 8 . 30 నుండి 9 . 30 వరకు క్వశ్చన్ అవర్ జరగకుండా డిస్కస్ చేస్తున్నాము . సభాకాలం వృధా అవుతున్నది, మనం ఏ విధంగా పోతున్నాము అని మీద్వారా ఈ సభకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను . కరువు గురించి ఈ సభలో ఇందాకటి నుండి మాట్లాడినవే మాట్లాడుతున్నారు . గౌరవ మంత్రిగారు కరువు ఎదుర్కోడానికి, ప్రజలను ఆదుకోడానికి ఈ విధంగా మాట్లాడుతున్నారంటే చాలా దారుణం . మీకు సమయం ఉంది మాట్లాడుకోవచ్చు . రాజశేఖర రెడ్డిగారు నవ్వుతున్నారు, చాలా ఆనందంగా వున్నారు . కరువుతో ప్రజలు అక్కడ బాధపడుతుంటే, మనకు ఇక్కడ నవ్వులు, ఆనందం, ఇవన్నీ చూస్తుంటే, చాలా దారుణంగా ఉంటుంది . మీరు ఆలోచించండి . ఈ విధంగా ఎదురుదాడి చేస్తుంటే, మేము వాకౌట్ చేస్తాము . ఎదురుదాడి చేస్తే ప్రజలే నిర్ణయిస్తారు . మీరు ఏమచేస్తారో చెబితే సజెషన్స్ ఇస్తాము . అది కాకుండా ఎంత సమయం అయినా ఎదురుదాడి, గత 9 సంవత్సరాల నుండి ఏమి జరిగింది అనేదానిని గురించి మాట్లాడుతున్నారు, ఇంకా దానిని గురించి మాట్లాడితే క్షమించే పరిస్థితి లేదు . దయచేసి సబ్జక్టుకు రమ్మని మీరైనా రూలింగ్ ఇవ్వండి . మమ్ములను గమ్మున కూర్చోమంటే కూర్చుంటాము లేకుంటే వాకౌట్ చేస్తాము . అనాలోచితంగా మూడు రోజులు కరువు గురించి మాట్లాడాము . విచిత్రం ఏమిటంటే, అపోజిషన్ పార్టీ ఎప్పుడూ, సబ్జక్టు డీవియేట్ చేయడానికి, రాజకీయదాడులు చేయడానికి ప్రయత్నం చేస్తే, రూలింగ్‌పార్టీ సబ్జక్టుకు రావాలని అనుకుంటుంది . ఈ హౌస్‌లో రూలింగ్ పార్టీ సబ్జక్టుకు పోకుండా, గత చరిత్ర, ఎదురుదాడులకు పోతున్నారు . ఇదేవిధంగా ఆనందపడాలని అనుకుంటే...... రోశయ్యగారు పడవచ్చుగానీ, రేపు మళ్లీ ప్రజల దగ్గరకు పోవాలి, అది గుర్తు పెట్టుకుని, సబ్జక్టు డీవియేట్ కాకుండా, మీకంటే ఎదురుదాడి చేయాలంటే, ఇంకా చేయగలము . సభా సమయం వృధాచేయడం, ఎదురుదాడి ప్రజల సమస్యలకు పరిష్కారం కాదు . విజ్ఞతతో ఆలోచించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా గడిచిన శాసనసభలో ఈనాటి ప్రతిపక్ష నాయకుడు, ఆ నాడు సభా నాయకుడు . ఆఖరు శాసనసభలో ఒకసారి రికార్డులు పరిశీలించమనండి . 9 సంవత్సరాల నుండి కరువుకు ఏమి సమాధానం చెబుతున్నారు . మీ చేతిలో అధికారం ఉండగా వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసిన తరువాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కరువుకు కారణం అని చెప్పారు . మీరు గత 9 మాసాల నుండే కాంగ్రెస్‌కు ఆపాదించాలని చూస్తున్నారు . రెండు విషయాలు చెప్పడానికి 10 నిముషాలు సమయం తీసుకుంటే బాధ కలుగుతున్నది . మీరు మోటివ్ కావడంవలన రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా వస్తున్న కరువు శాశ్వత నివారణకు మీ సహకారం వస్తుంది అనే ఆలోచనతో చెబుతున్నాను . 10 నిముషాలు వినడానికి ఓపిక లేకపోతే, ఎట్లా ? తప్పనిసరిగా కరువుకు సంబంధించి రెండు రకాల కార్యక్రమాలు తీసుకోవాలి, ఒకటి శాశ్వతం అయతే రెండవది తాత్కాలికం, అయితే తాత్కాలిక పనుల వలన రాష్ట్రంలో కరువు తుడిచివేసే కార్యక్రమం జరగదు . సంపూర్ణమైన అవగాహనతో ఈ విషయం చెబుతున్నాను . శాశ్వతమైన కార్యక్రమం తప్పనిసరిగా చేపట్టాలి, దానికి ప్రయారిటీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము, ఆ కార్యక్రమం ప్రారంభం అయింది . మీరు ఏదో ఆపాదించవచ్చు . కానీ హృదయపూర్వకంగా ఆలోచన చేయండి . ఎందుకు మహబూబ్ నగర్ జిల్లాలో సెంటు భూమి కూడా సాగులోకి తేలేకపోయాము . దేనిద్వారా మహబాబ్ నగర్ జిల్లాలో కరువును అధిగమించాలని అనుకుంటున్నాము ? రాష్ట్రంలో పరిస్థితి ఒకసారి గమనించితే మనకు ఉన్న క్యాచ్‌మెంట్ ఏరియా చూస్తే, మన రాష్ట్రంలో పడిన వర్షాలు చూస్తే, సుమారు 2 వేల టిఎంసి సముద్రంలోకి పోతున్నది .

ఎస్యూర్డ్ వాటర్‌ను పూర్తిగా మనం వాడుకుంటే తప్ప ఈ కరువును పూర్తిగా ఎదుర్కోలేము అనే అభిప్రాయం స్పష్టంగా ఉంది. ఇది అన్ని వర్గాలు అంగీకరించాయి. అదే కార్యక్రమం ప్రారంభించాము. ఈ 5 సంవత్సరాలలో రిజల్ట్స్ వస్తుంది అనుకుంటున్నాము. శాశ్వతంగా కరువును ఎదుర్కోగలము అనే నమ్మకం కలుగుతుంది. అనేక మాటలు చెప్పారు. ప్రాజెక్టులు ంటే నవ్వారు. ఆ స్టేజి వచ్చిన తరువాత నిధులు లేవు, ఎవరు ఇస్తారు అన్నారు. లేని నిధులు ఇచ్చే అవకాశం ఉన్నపుడు, టెక్నికల్‌గా ఏదో అన్నారు. టెండర్లు పిలవలేదు. చెల్లింపు కార్యక్రమాలు, తినేస్తున్నారు అని అంటున్నారు. అసలు మీ స్ట్రాటజీ ఏమిటి ? ఈ మొత్తం కార్యక్రమం తీసుకుంటే ఈ ప్రభుత్వం ప్రతిష్ఠ పెరుగుతుంది కనుక ధనం తినేస్తున్నారు అని విషయం డైల్యూట్ చేస్తునారు. అంత అమాయకంగా ప్రజలు ఉన్నారా ? అంత వీలుగా పరిస్థితులు ఉన్నాయా ? తప్పకుండా విజయవంతం అవుతామనే నమ్మకం మాకుంది.

మనకు లభ్యత ఉన్న వాటర్‌లో కూడా 41 శాతం ఆవిరిగా మారుతున్నది. 10 శాతం భూగర్భ జలాలకు చేరే అవకాశం ఉంది. ఉన్న నీరు చాలా పెద్ద మొత్తం సముద్రంలో కలుస్తున్నది. దీనికి ఒక్క మార్గం తప్ప శాశ్వత కరువుకు వేరే మార్గం లేదు. అడవులు చూస్తే, తరిగిపోతూ, రుతుపవనాలను ఎట్రాక్ట్ చేసే పరిస్థితి లేదు. దానిని రెక్టిఫై చేసే పరిస్థితి లేదు. కాబట్టి శాశ్వతంగా కరువును ఎదుర్కోడానికి సమగ్రమైన కార్యక్రమం చేపట్టవలసి ఉంది. చాలామంది చూశారు, అవగాహన లేదు, బాధ్యత లేదు కరువు గురించి పంటబట్టించుకోవడంలేదు అని చెబుతున్నారు. కరువు గురించి ప్రభుత్వానికి క్లారిటీ ఉంది. కరువు ఎదుర్కోడానికి, భావితరాలకు సరైన వనరులు కల్పించేదానికి ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేదు. ఎన్ని విమర్శలు చేసినా, ఎన్ని ఆపాదించినా తప్పుదోవపట్టేది లేదు. సరైన దిశలో ప్రభుత్వం ప్రయాణం చేస్తుంది దానిపై ఎటువంటి అనుమానం లేదు. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో రుతుపవనాలు చూసుంటే చాలా అన్యాయంగా ఉంది. కోస్తా జిల్లాల్లో 21 శాతం మైనస్ వచ్చింది. తెలంగాణా జిల్లాల్లో 28 శాతం మైనస్ వచ్చింది. రాయలసీమలో 30 శాతం మైనస్, ఇన్ని సంవత్సరాలుగా కరువు కంటిన్యూగా రావడం, వాస్తవంగా ప్రకాశం జిల్లాలో 36 శాతం మైనస్, కరీంనగర్ జిల్లా తీసుకుంటే 49 శాతం మైనస్ గ్రౌండ్ వాటర్ పరిస్థితి చాలా అన్యాయంగా ఉంది, దీనిని ఎవరికీ ఆపాదించలేము, తప్పు పట్టే అవకాశం లేదు. ఈ రకంగా రాష్ట్రంలో రైన్‌ఫాల్ ఉన్న పరిస్థితిలో మీరు చెప్పిన అన్నింటికీ అంగీకరించాము. నీళ్లు దొరకడంలేదు. చాలా ప్రాంతాలలో ఇబ్బంది ఉంది. పశువులకు సరైన నీరు లేదు. ట్రాన్స్‌పోర్టేషన్ చేయాల్సిన అవసరం ఉంది. కరువు ప్రాంతాలకు కూడా నీరు ట్రాన్స్‌పోర్టేషన్ చేయాల్సిన అవసరం ఉంది. పశుగ్రాసం లేదు. ఇవన్నీ అంగీకరిస్తున్నాము.

మ.12.50

ఇవన్నీ ఉత్పన్నమయ్యాయంటే వాతావరణ పరిస్థితుల వల్ల ఉత్పన్నమయ్యాయి కాని ఒక ప్రభుత్వం మీదనో, ప్రతినిధి మీదనో మనం ఆపాదించడానికి అవకాశం లేదు. అట్లాగే, ఈ రాష్ట్రంలో 802 మండలాలను కరువు మండడలాలుగా ప్రకటించడం జరిగింది. ఇంకా కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించమని అనేక మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని ఎక్కడకు వెళ్లినా మా జిల్లాలో ఇంకా కరువు మండలాలను ప్రకటించాలని అడుగుతున్నారు. కరువు మండలాలను ప్రకటించడానికి మనం కొన్ని నార్మ్స్ పెట్టుకున్నాము.

కరువును గుర్తించడానికి మనం పెట్టుకున్న ఆ నార్మ్స్‌ను మీరే తయారు చేసారు. ఎ.వి.ఎస్.రెడ్డి కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని మీ ప్రభుత్వం లోనే ఆ నార్మ్స్ తయారు చేసారు కాని ఇప్పుడు మేమేదో కొత్తగా చేసింది కాదు. ఆ నార్మ్స్ ప్రకారంగా మేము క్రాప్ సెటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ కాని, రెయిన్ ఫాల్ కాని ఇంకా కొన్ని అంశాలు పారామీటర్లుగా చేసుకుంటున్నాము. ఎక్కడైనా ఇంకా సివియరిటీ వుంటే టెక్నికాలిటీస్‌లోకి వెళ్లకుండా లిబరల్‌గా చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించడం జరుగుతుంది. నార్త్ ఈస్ట్ మాన్‌సూన్ రిజల్ట్స్ వచ్చిన తరువాత, క్రాప్ సెటింగ్ ఎక్స్‌పరిమెంట్స్

ఫలితాలు వచ్చిన తరువాత కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించవలసి వస్తే వాటిని ఆ 802కు జోడించడం జరుగుతుంది.

అట్లానే 802 మండలాలలో రంగారెడ్డి, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, అనంతపురం, కర్నూలు, నల్గొండ జిల్లాలలో అత్యధికంగా కరువు మండలాలు కనిపిస్తున్నాయి. చివరికి ధాన్యాగారాలుగా పేరు పొందిన గోదవరి జిల్లాలో కూడా వున్న మొత్తం 106 మండలాలలో 43 మండలాలు ఈ పారా మీటర్ల క్రింకు వచ్చాయి. వాటిని కరువు మండలాలుగా ప్రకటించవలసి రావడం చాలా బాధాకరమైన విషయం. అటువంటి ఆ జిల్లాలలో కూడా కరువు తాండవిస్తోంది.

ఈ సందర్భంగా నేను చెప్పేది, తక్షణ సహాయం క్రింద ఉపాధి కల్పించడం, త్రాగునీరు కల్పించడం – ఈ రెండూ చాలా ముఖ్యమైన విషయాలుగా తీసుకున్నాము. త్రాగునీటికి సంబంధించి సభ్యులకు మొన్ననే చెప్పాను, ఈ రోజు కూడా చెబుతున్నాను. త్రాగునీటికి అత్యంత ప్రయారిటీని ఇచ్చాము. అందరు జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన రెవ్యూలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశం ఏమిటంటే, మీ దగ్గర వున్న నిధులు ఏ నాడు అయిపోతూ వుంటాయో, మాకు తెలియజేయండి, మీకు అవసరమైన నిధులను కేటాయిస్తామని చెప్పారు.

బోర్‌వెల్స్ వెయ్యడంలో గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోయాయి అందుచేత మీకు వీలున్నంత వరకు, అవసరమైతే ప్రైవేటు బోర్‌వెల్స్‌ను లీజుకు తీసుకుని, ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటిని పంపించండి, ఎంత డబ్బయినా మంచి నీటికి వెచ్చించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందనే విషయాన్ని అందరు కలెక్టర్లకూ స్పష్టంగా చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్లను మేము అడుగుతున్నాము. గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌పోర్టేషన్ కోసం వెనుకంజ వేయవలసిన అవసరం లేదు. వారికి మంచినీటిని ఏ విధంగానైనా సరే పంపించే కార్యక్రమాలను చేపట్టండని చెబుతున్నాము. బోర్‌వెల్స్ వేస్తే వచ్చే ప్రాబ్లమ్ ఏమిటంటే, ఈ రోజు బోర్‌వెల్ వేస్తే, 3 మాసాలకే గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోతున్న కారణంగా అవి నిలబడడం లేదు.

ఒకసారి బోర్‌వెల్ వేసిన తరువాత ఆ ప్రాంతాన్ని పట్టించుకోకపోతే కూడా ఇబ్బంది అవుతుంది. అందువల్ల ఎక్కడ నీరు వుంటే ఆ ప్రాంతంలో బోర్‌వెల్ వేసి అక్కడ నుంచి రవాణా ద్వారా నీటిని పంపించమని చెప్పాము, ఇప్పటి వరకూ ఆ కార్యక్రమం బాగానే జరుగుతోంది. ఈ రోజు 450 గ్రామాలలో రవాణా ద్వారా త్రాగునీరు ఇస్తున్నాము. నీటి సరఫరాకు పట్టణ ప్రాంతాలలో రు.38.9 కోట్లను ఇవ్వడం జరిగింది. గ్రామీణ నీటి సరఫరాకు రు.172.68 కోట్లను మంజూరు చేసాము. 645 టాంకర్లను తీసుకుని వినియోగిస్తున్నాము. గ్రామాలలో 2,74,677 బోర్‌వెల్స్ పనిచేస్తూ వుండగా, 15,286 బోర్‌వెల్స్‌లో నీరు లభించడం లేదని జిల్లా కలెక్టర్లు ఫిర్యాదులు చేయడం జరిగింది.

పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే, 45,805 బోర్‌వెల్స్ పనిచేస్తూ వుండగా, 1,523 బోర్‌వెల్స్ ఫెయిల్ అయ్యాయి. బోర్‌వెల్స్ పడకపోతే వెంటనే ప్రైవేటు బోర్‌వెల్స్‌ను తీసుకుని, మంచి నీటిని రవాణా ద్వారా సరఫరా చేయమని చెప్పాము. మనకు రాష్ట్రంలో మొత్తం 37,552 రక్షిత మంచి నీటి పథకాలు వున్నాయి. ఇవన్నీ పనిచేస్తున్నాయని మాకు సమాచారం వచ్చింది. నెల్లూరు జిల్లాలో పవర్ కట్ ఇబ్బంది వుంది, విద్యుత్ బిల్స్ కట్టకపోవడం వల్ల విద్యుత్ సర్వీసును కట్ చేసారని గౌరవ సభ్యులు చెప్పారు. మేము జిల్లా కలెక్టర్లను అడిగాము. ఒక్క స్కీమ్‌కు కూడా అటువంటి ఇబ్బంది లేదు, దానికి కావలసిన ఏర్పాట్లు చేసాము, అన్నీ చక్కగా పనిచేస్తున్నాయని వారు మాకు తెలిపారు.

పశుగ్రాసానికి సంబంధించి రు.6.3 కోట్ల మొత్తాన్ని పశు సంవర్ధక శాఖకు ఇప్పటికే ఇచ్చాము. 4,296 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని, విత్తనాలను ఇప్పటికే సరఫరా చేసాము. ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్,

రంగారెడ్డి, మెదక్, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో పశువుల సంక్షేమానికి రు.28.39 లక్షలను మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలోని 22 జిల్లాలలో ఎస్.జె.ఆర్.వై. పథకం క్రింద 105 లక్షల పనిదినాలు పేదలను కల్పించడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఫిబ్రవరి నెలాఖరు నాటికి 4,63,558 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని విడుదల చేయడం జరిగింది. మొత్తం 23 జిల్లాలలో నగదు చెల్లింపు ద్వారా ఉపాధి కల్పించడానికి రు.3309 లక్షలను విడుదల చేసాము. జిల్లాల వారీగా ఆ వివరాలను సమర్పించడం జరిగింది, కావాలంటే మళ్లీ చదువుతాను.

అట్లాగే 9,15 లక్షల పెన్షన్స్ ఇప్పటికే వివిధ క్యాటగిరీల క్రింద మంజూరు చేసాము. 32,270 అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా సుమారుగా 11,61,720 మందికి ఇప్పటి వరకూ పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతోంది. పంపిణీ కోసం రు.5 కోట్లను సహాయక బడ్జెట్‌లో ఇచ్చాము. కడప, అనంతపురం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలో రు.12.21 కోట్లను, 1,63,412 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. అందువల్ల 3.12 లక్షల పనిదినాలను కల్పించాలని ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది. అంతే కాకుండా ప్రభుత్వ పరంగా శాశ్వత సహాయాన్ని కూడా కల్పించాలని చూస్తున్నాము.

మన రాష్ట్రంలో ఆత్మహత్యలను గురించి కొంత మంది సభ్యులు ప్రస్తావించారు. ఆత్మహత్యలకు మేమేమీ చింతించడం లేదు. ఆత్మహత్యలు జరుగుతున్న విషయాన్ని మేము దాచిపెట్టుకునే ప్రయత్నం ఏమీ చేయడం లేదు. ఇప్పుడు మీరే చెబుతున్నారు ఆత్మహత్యల గురించి. రకరకాలైన మాటలు చెబుతున్నారు. ఆత్మహత్యలు వుంటాయి. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఈ రాష్ట్రంలో నెలకొని వున్నపుడు ఆత్మహత్యలు ఎందుకు వుండవని అనుకుంటున్నారు ? ఈ పరిస్థితులకు కారణభూతమైన అంతర్జాతీయ సమస్యలు కొన్ని వున్నాయి, జాతీయ సమస్యలు కొన్ని వున్నాయి, రాష్ట్ర ప్రభుత్వమే కారణమైన సమస్యలు కొన్ని వున్నాయి.

అంతర్జాతీయ సమస్యలకు మనం ఏమీ చేయలేము. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నపుడు వాటికి మన రైతాంగం కూడా బలైపోయారు. జాతీయంగా వచ్చిన సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొన్ని సందర్భాలలో ఎదుర్కోలేదు. అందుకని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయవలసిన పని వుంటే దానిని వెంటనే చేయాలి. అందుకనే ఆనాడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు రు.1200 కోట్ల మేరకు విద్యుత్ బకాయిలను రైతాంగానికి రద్దు చేయడం జరిగింది. అప్పుడు మీరంతా అపహాస్యం చేసారు. మేము ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామని అన్నాము. ఎందుకలా అన్నాము ? అంతర్జాతీయంగా వచ్చిన సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు, జాతీయంగా వచ్చిన సమస్యలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివారణోపాయలను కనుగొనలేదు కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వుండే అంశానికి సంబంధించి రు.300 కోట్లు కాని, రు.400 కోట్లు కాని అడిషనల్ బర్డెన్ అయినా, ముఖ్యమంత్రిగారు చేస్తామని అన్నారు కాబట్టే చేయడం జరిగింది.

అది గ్రౌండ్‌లో తీసుకున్న నిర్ణయం కాదు. ప్రజలు మాకు అధికారమిస్తే మేము చేసి తీరుతామని చెప్పడం జరిగింది, ఆ ప్రకారంగానే ఇస్తున్నాము. మీరు ప్రతి రోజూ ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామని అన్నారు కాని ఇవ్వడం లేదని అంటున్నారు. నిజం మీకూ తెలుసు కాని ప్రజలను మభ్య పెట్టడానికి చూస్తున్నారు. కేవలం 7 శాతం మందికి మాత్రమే అందడం లేదు. వారు మినహా మిగిలిన రైతాంగంలో ప్రతి రైతూ మా ఈ నిర్ణయం వల్ల సంతోషిస్తున్నారని మనవి చేస్తున్నాను. అందువల్ల మీరు ఏమి చెప్పినా భయపడము. రైతాంగం కాని వారికి మీరు ఏమి చెప్పినా వారి తలకెక్కకపోవచ్చు. కాని ఉచితంగా విద్యుత్‌ను పొందని 7 శాతం మంది మినహా మిగిలిన 93 శాతం మంది ఎంజాయ్ చేస్తున్నారు. అందువల్ల మీరు ఏమి చెప్పుకున్నా మాకు భయం లేదు.

ఈవాళ రైతాంగానికి సంబంధించి మేము అనేకమైన నిర్ణయాలను తీసుకున్నామంటే ఎందుకు తీసుకున్నాము ? కేవలం వడ్డీ రేటును తగ్గించే నిర్ణయానికి సంబంధించి ఈ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత పెద్దగా గొంతు విప్పి మాట్లాడిన సందర్భం లేదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

రిజర్వ్ బ్యాంక్‌ను ఒప్పించి కాని, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి కాని, గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు వడ్డీ రేట్లను తగ్గించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎ.సి.కార్లలో తిరుతున్న వారికి మీరు 5 శాతానికి, ఇంకా అవసరమైతే 0 శాతం వడ్డీకి రుణాలనిచ్చారు. రైతాంగానికి ఇచ్చిన రుణంపై 12 శాతం, 14 శాతం వడ్డీ ఎందుకు వసూలు చేస్తున్నారు మీరని అడిగిన వ్యక్తి ఎవరైనా ఈ దేశంలో వున్నారంటే, అది మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారే. దాని ఫలితంగా, కేంద్రంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్న ఫలితంగా ఈ రోజు రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లను 8 శాతానికి తగ్గించింది. ఈ విషయాన్ని మీరు ఎందుకు హర్షించలేదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్‌ఫెసిలిటీని పెంచాలనే ప్రయత్నంలో ఇక్కడ నుంచి చాలా గట్టిగా మాట్లాడడం వల్ల ఈ రోజు ఈ రాష్ట్రంలో రు.3000 కోట్లు అడిషనల్‌గా ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ ఇవ్వడం జరిగింది.

మ.1.00

రైతాంగం అంతా కష్టాల్లో ఉందని ఈ సభలో మారటోరియం బిల్లును తేవడం జరిగింది.రిజర్వ్‌బ్యాంక్ చేత రీషెడ్యూల్ చేయించడం జరిగింది. రిజర్వ్‌బ్యాంక్‌తో మారటోరియం ప్రకటించడం జరిగింది. సహకార బ్యాంకుల్లో 5 శాతం రుణాలు ఇప్పించగలిగామన్న విషయం కేవలం కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని, కరువుబారిన పడిన రైతులను ఆదుకోవాలని చేశాము. రైతు ఆత్మహత్యలు ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. మేము కాదని దబాయించడం లేదు. ఒక రైతును ఆత్మహత్యకు పురికొల్పే పరిస్థితులు ఏనాడు మొదలవుతుందో చెప్పమనండి. ఆనాడు కష్టాల్లో ఉన్న రైతుకి ఎప్పుడయినా, కాన్ఫిడెన్స్‌ని క్రియేట్ చేసారా? అటువంటి మాట ఒక్కసారైనా మాట్లాడారా? వ్యవసాయం దండగ అంటే, ఏ రైతు అయినా బ్రతుకుతారా? 8 కోట్ల ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలో నాయకుడిగా వ్యవసాయం దండగ, వ్యవసాయంలో ఫ్యూచర్ లేదనే మాట చెబితే, ఏ రైతయినా ఆత్మహత్య చేసుకోకుండా ఉంటారా? నేను ఇక్కడున్న వ్యక్తికీ, అక్కడున్న వ్యక్తికీ తేడా చెబుతున్నాను. రాజశేఖరరెడ్డిగారు ఊరూరూ , వాడ వాడకు తిరిగారని చెప్పారు. తప్పేమిటి? దిగజారిన రైతుకు కాన్ఫిడెన్స్ తేవడానికి , ధైర్యంగా ఇతనయినా, మన వైపు చూస్తారనీ, మాట్లాడుతారనీ ఆశ కల్పిస్తు అన్నారు. దానికి వారెందుకు హర్షించరు. వారంతా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఒకాయన అంటారు, చనిపోతున్న రైతును ' తిన్నది అరగకుండా ఉన్నందుకు చనిపోతున్నారని' ఒక కేంద్ర మంత్రి అంటారు. ఏ విధంగా మాట్లాడారో చూడమంటున్నాను. ఒక మంత్రిగారంటారు, ఆ కుటుంబం అంతా చనిపోతేనే ఆత్మహత్య క్రిందకు పరిగణించాలంటారు. ఇటువంటి మాటలు ఏ రైతాంగానికయినా కాన్ఫిడెన్స్‌ని ఇచ్చేవా? కాన్ఫిడెన్స్ మాటలు ఒకటయినా చెప్పారా? ఏ పార్టీ అయినా, ఒక ప్రభుత్వమయినా, కాన్ఫిడెన్స్ కలిగించే పని చేయాలి. మేము చేసామా, లేదా? సదరు పని చేయాలని కొన్ని చర్యలు చేపట్టామా, లేదా? వారెందుకు దీనిని హర్షించడం లేదని అడుగుతున్నాను. వారెందుకు అప్పుడు చేయలేదని అంటున్నాను. ఆనాడూ కేంద్ర ప్రభుత్వం ఉంది, ఆనాడు రిజర్వ్‌బ్యాంక్ ఉంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఉంది. వారి చెప్పు చేతల్లోనే నడిచే పరిస్థితిలో ఉండె. ఈవిషయాల గురించి ఎందుకు ఆలోచించలేదు. వారు కేవలం 2 శాతం ప్రజలకు సంబంధించిన విషయాల మీద కాన్‌సన్‌ట్రేట్ చేశారు. 63 శాతం ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం అత్యంత ప్రియారిటి క్రింద తీసుకుంది. డెఫనెట్‌గా రిజల్ట్స్ వస్తున్నాయి. ఆ నమ్మకం ఉంది. దీర్ఘకాలికంగా వారు బియ్యం తీసుకువచ్చారు. కాదనడం లేదు. పని కావాలని వచ్చి చేసుకున్నారు. మిషనరితో పని చేయించారు. మిగతాది వారి కార్యకర్తలంతా పంచుకున్నారు. కాబట్టి దాని కారణమే వారు ఇప్పుడు అటువైపు కూర్చున్నారు. బియ్యం మేము తెచ్చామని

చంకలు ఎగరేసుకుంటూ చెప్పారు. అది వారి కార్యకర్తలకు పనికి వచ్చింది తప్ప పేదవారికి చేరలేదు. నిజానికి 45 లక్షల ప్యాకేజ్ బియ్యం ఈ రోజు వరకూ వచ్చేది. మా అప్రోచ్‌కి, వారి అప్రోచ్‌కి తేడా ఉంది. ఎంత ఖర్చు అని కాదు. కొన్ని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. త్రాగడానికి నీరు సరిపోకపోతే కేంద్ర ప్రభుత్వం ఎలా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఈ రోజు 6 లక్షల బియ్యం గింజలు ఉన్నాయి. ఎప్పుడు అవసరమయితే అప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి తేగలముఅనే నమ్మకం మాకుంది. రు.1200 కోట్లు, 20 లక్షల టన్నుల బియ్యం అడిగాము. ఇవన్నీ ప్రయత్నం చేస్తాము. ఏ కుటుంబంలో అయినా, ఎక్కడయినా ఆకలికి చనిపోతున్నారంట, దీనిని ఫేస్ చేయడానికి సరిపోయే కార్యక్రమం చేపట్టమని అధికారులకు మనవిచేస్తున్నాము. ఏ గ్రామంలో ఎటువంటి పని కావాలో, వారి దృష్టికి వస్తే, సంబంధిత కలెక్టర్‌కో, మా దృష్టికో తీసుకురమ్మంటున్నాను. అన్నీ గ్రామాల్లో చేసే కార్యక్రమాలు చూస్తాము. ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉండే అందరికీ, ఎక్కడయినా, పని పూర్తి కావాలనే కాకుండా ఉపాధి కల్పించడం ద్వారా సహాయం అందుతుందనే కార్యక్రమాన్ని తప్పకుండా చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. క్లారిఫికేషన్స్ అడగకుండా, దీనిలో ఉండే వాస్తవాలు గమనించి ఈ ప్రభుత్వానికి సహకరించాలని సాయిశక్తులా చేస్తున్న ప్రయత్నానికి ఒక వైపు మోటివేట్ కావాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం అడ్డుకుంటే, తప్పకుండా శాశ్వతంగా ఒక చెడ్డ పేరు , దురభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉంది. దీర్ఘకాలిక చర్యలు ప్రభుత్వం మార్పు చేసుకోవలసి వస్తే, అనుభవం ద్వారా తెలుసుకునేది ఏమయినా ఉంటే, సరిదిద్దడానికి , బీద రైతాంగాన్ని ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మేము ఏమో ఇబ్బంది పడడం లేదు. ఈనాటి పరిస్థితులకు మేము కారణం కాదు. ఏదయినా, పరిస్థితి ఉంటే, దానికి వారే జవాబు చెప్పాలి. 9 సంవత్సరాల కాలంలో రు.50 వేల కోట్లు అప్పు తెచ్చారంటే, దానికి ఈ పరిస్థితులకు పరోక్షంగా కారకులు కాదా అనేది వారినే గుండె మీద చేతులు వేసుకొని చెప్పమనండి. ఏమయినా వారి అనుభవాలలో మిగిలినవి ఉంటే చెప్పదలిస్తే సేకరించి చేయడానికి అవకాశం ఉన్నది ఏదయినా క్లారిఫికేషన్‌లో అడగవచ్చు, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః క్రిటిసైజ్ చేయడం కాదు. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట రెఫర్ చేస్తే, ఆయన స్పీచ్‌లో చెప్పారు. షుమారు రు.1200 కోట్లయితే, రు.17.88 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. రు.22.50 లక్షలడిగితే, రు.2.20 లక్షలిచ్చారు. అగ్రికల్చర్ లాసెస్ రు.878 కోట్లు చూపించారు.ఈ రోజు జిల్లాలో ఎక్కడా డబ్బులు లేవు. మేము అంతా ఇస్తున్నామని అన్నారు. రు.321 కోట్లు రిలీజు చేస్తే, రు.270 కోట్లు అయింది. షుమారు రు.51 కోట్లు మాత్రమే ఉంది. డ్రింకింగ్ వాటర్ ఇష్యూ సీరియస్‌గా ఉంది. రెఫర్ చేశారు. క్రితంసారి 59 మున్సిపాలిటీస్ రెఫర్ చేశారు. 8,000 గ్రామాలలో మంచినీరు లేకుండా 15,500 బోర్లు ఎండిపోతే, లాస్ట్ టైమ్‌కన్నా సీరియస్ కరువును చూపుతూ, చేపట్టిన చర్యలు చాలా దారుణంగా ఉన్నాయి. వారు ఇచ్చిన సమాచారంలో రు.3.38 కోట్ల మందికి సంబంధించి 802 మండలాలలో కరువు ఉందన్నారు. ఈ రోజు వరకూ చూస్తే, ఎంత మందికి ఉపాధి కల్పించారంటే, 1.5 కోట్ల మ్యాన్‌డేస్ క్రియేట్ చేశారు. 3.38 కోట్ల మంది డ్రౌట్‌కి గురయితే, ఇంతవరకూ క్రియేట్ చేసింది ఈ కరువు ప్రోగ్రామ్‌కి సంబంధించి 1.5 కోట్లు. 3 లక్షల మందికి ప్రధాన మంత్రి ఇక్కడికి వచ్చి పోతూ ప్రోగ్రామ్ లాంచ్ చేశారు. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ గురించి మూడు లక్షల మందికి ఉపాధి కల్పించారు. అంటే మూడు లక్షల మ్యాన్‌డేస్. దానిని వారు జస్టిఫై చేసుకుంటున్నారా? 3.38 కోట్ల మంది కరువుతోబాధ పడితే 1.8 లక్షల మంది మ్యాన్ డేస్ అంటే, ముగ్గురు వ్యక్తులకు ఒక మ్యాన్ డే అన్నమాట. ఆ విధంగా క్రియేట్ చేసి పనులు చేశామని చెబుతున్నారు. నేను చెప్పిన ఫిగర్స్ కాదు. పేపర్లలో చెప్పినవి ఇంకా దారుణంగా ఉన్నాయి. అవన్నీ కూడా మాట్లాడదాము. కనీసం వారిచ్చిన ఫిగర్స్‌లో కరువు తీవ్రంగా ఉందని ఒప్పుకుంటున్నారు. వారేదో చేశామంటున్నారు. ఏమి చేశారని అడుగుతున్నాను? ఒక్కసారి చూసినట్లయితే, వారు ఫిగర్స్ వినిపించారు. వర్షపాతం ఏ జిల్లాల్లో ఉందో చెప్పారు. ఇప్పటివరకూ చూస్తే, కరీంనగర్ 49 శాతానికి తక్కువ వర్షపాతం ఉందన్నారు. అక్కడ నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ లేదు. మహబూబ్‌నగర్‌లో దాదాపు 40 శాతం వర్షపాతం ఉంది ఇంతవరకూ అక్కడ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఎక్కడా చేయలేదు. ఒక్కరికీ ఉపాధి ఇవ్వలేదు.

మ.1.10

ఇవి నేను తెచ్చిన ఫిగర్స్ కావు. మీరు ఇచ్చినవే. మీరు ఏవిధంగా సమర్థించుకొంటారో చెప్పాలి. మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో ఒక్క పని దినం కూడా కల్పించలేదు. ఊళ్లకు, ఊళ్లు ఖాళీ అయిపోతున్నాయి. కృష్ణా జిల్లాలో నాలుగు లక్షల మంది వలస వెళ్లిపోయారు. ఒక మంత్రి నియోజకవర్గంలో 60వేల మంది వలస వెళ్లారు. 'దళిత వాడలో ఆకలి కేకలు, అడుక్కొని అంత్యక్రియలు చేశారు. దళిత వాడల్లో ఈ పరిస్థితి ఉంది. 'కరువుతో సగం ఊళ్ల ఖాళీ, ప్రజా ప్రతినిధులకు తప్పని వలస' అన్న క్యాప్షన్స్‌తో పత్రికల్లో వార్తలు వచ్చాయి.

(అంతరాయం)

మేము కూడా సర్వే చేయించాము. కర్నూలు జిల్లాలో ఇంకా లక్షలాది మంది వలస వెళుతున్నారు. వలసలు వెళే, ప్రజలతో ట్రెయిన్స్ నిండుతున్నాయి. కరువులో తిండి దొరక్క, ఎర్రమన్ను తిని, నాలుగు రోజులు ఏమీ చేయాలో తెలియక ఒక వ్యక్తి చనిపోతే ఏమనాలి. రాష్ట్ర ప్రజానీకం ఎంతటి దారుణమైన పరిస్థితుల్లో ఉందో మీరు అర్థం చేసుకోవాలి. ఊరికే మీరు కేకలు వేయ వద్దు. నవ్వ వద్దు. ముఖ్యమంత్రి గారి జిల్లా అయిన 'కడపలోగడపలు ఖాళీ', కరువుతో ప్రజలు ఎక్కడెక్కడికో వెళ్లడం జరుగుతోంది. పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయంటే, అన్నమో రాజశేఖరా అంటున్నారు. ఎక్కడ చూసినా భయంకరమైన పరిస్థితులు తాండవిస్తున్నాయి. ఆకలి కోరల్లో ముగ్గురు దళితుల మృతి. తెలంగాణాలోని చాలా జిల్లాల్లో 'ముంబాయి యాత్రా స్పెషల్ ' అని బస్సులకు పేర్లు పెట్టుకొన్నారు. భయంకరమైన కరువులో, పనులు లేక ముంబాయికి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి వచ్చింది. నిన్న ఒకాయన నా దగ్గరకు వచ్చి తన గోడు చెప్పుకొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పని లేకపోతే నేరుగా హైదరాబాద్ వచ్చి, రెండు రోజులపాటు తిరిగినా ఎక్కడా పని దొరక లేదు. గతంలో కరువు వస్తే, టౌన్లకు వస్తే కనీసం పని దొరికేది, నేడు ఆ పరిస్థితులు కూడా లేవు. మన రాష్ట్రం నుండి రాజస్థాన్ వరకు పనుల నిమిత్తం వెళ్లే పరిస్థితి వచ్చింది. వేరే రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితులు వచ్చాయి. మీ జిల్లాలోని ఆరేపల్లి, నిజాం సాగర్ గ్రామాల్లో వెయ్యి మంది వలస వెళ్లారు. ఊళ్లకి ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. ఇళ్లకు తాళాలు కనిపిస్తున్నాయి. ఇలా జరగడం మీకు అనందమా? మీరు ' తొమ్మిది సంవత్సరాలు' అని మా పాలన సమయాన్ని చెప్పి తప్పించుకోవచ్చు. కానీ, ఇలా ప్రతి రోజూ తప్పించుకోలేరని తెలియజేస్తున్నాను. మీరు శాశ్వతంగా ఏదో చేయబోతున్నామని, అంత వరకు బ్రతకండి అంటున్నారు. తరువాత, చూస్తామనే పరిస్థితికి మీరు వస్తున్నారు. మీరు శాశ్వతంగా చేసే ప్రాజెక్టులు ఏ ఉద్దేశంతో చేస్తున్నారు, అంతా అవినీతి కంపు కొడుతోంది. ఈ విషయాలు కూడా డిస్కస్ చేద్దాము. మాకు అభ్యంతరం లేదు. టెండర్ల విషయాలపై ఇక్కడ చర్చ జరపాల్సిన అవసరం ఉంది. దీనికి కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జిల్లాలకు జిల్లాలకు ఖాళి అవుతున్నాయి. ఇప్పుడు మార్చి నెలలో ఉన్నాము. ఏప్రియల్, మే మాసాలు వస్తాయి, కరువు పనులను ముమ్మరం చేయాలి. అడ్మినిస్ట్రేషన్ ఇంకా సెట్ కాలేదు. మేము ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ తీసుకొని, కొంత వరకు కరువు పనులను ముమ్మరం చేస్తనారని ఆశించాము. కానీ, సమస్యలను సాల్వ్ చేయలేక ఎదురుదాడికి దిగుతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని తెలియజేస్తున్నాను. మీ జిల్లాలోని ఆరేపల్లిలో ఒక సర్వే చేయించాను. మీకు ఏమైనా అబ్జక్షన్ ఉంటే, మనకు హాలిడేస్ వస్తున్నాయి, అందర్ని పది టీమ్స్‌గా వేయండి,అన్నిజిల్లాలకు వెళదాము, కరువు పనులు ఎలా జయగుతున్నాయో, మళ్లీ ఇక్కడ చర్చిద్దాము. ఆ రోజు మేము చెప్పింది తప్పంటే మీరు ఏ పనిష్మెంట్ ఇచ్చినా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

కరువులో రాజకీయాలు చేయడం మంచిది కాదు. కరువుపై సూచనలు ఇస్తుంటే ఎదురుదాడి చేయడం మంచిది కాదు. కరువు మీ వల్లే వచ్చిందని నేను అనడం లేదు. నాలుగైదు సంవత్సరాలుగా వచ్చింది. ప్రజలు అవస్థ పడుతున్నారు. కరువు వచ్చిన తరువాత, కరువు నివారణ చర్యల్లో పూర్తిగా విఫలమయ్యారు. మీరు పట్టించుకోవడం లేదు. ప్రజలను వారి దారిన వారిని వదిలిపెట్టారు. పనికి ఆహార పథకం క్రింద తెచ్చిన బియ్యం దుర్వినియోగం అయిందని అంటున్నారు. ఈ రోజు

సక్రమంగా బియ్యాన్ని తీసుకు వచ్చి ప్రజలను ఆదుకోవాలన్న ఆలోచన లేదు. ఇది బాధాకరమైన విషయం. ఆ రోజు అడ్డ పడ్డారు. చాలా పనులు చేశారు. మీకొక హామీ ఇస్తున్నాము. మేము మీతో ఉంటాము. కేంద్రం నుండి, డబ్బు తేవాలన్నా, బియ్యం సహాయం కావాలన్న, మీరు ఎక్కడకి రమ్మంటే అక్కడకి రావడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రజలను ఆదుకొందాము, ప్రజలు కష్టాల్లో ఉంటే రాజకీయాలు చేయవద్దని తెలియజేస్తున్నాను. మీరు సమర్థించుకొంటున్నారు.

ఆకలి చావులే కానీయండీ, ఆత్మహత్యలే కానీయండి 2609 మంది చనిపోయారు. కనీసం వీరిని ఆదుకోడానికి మీరేం చేశారు. ఇంతవరకు ఆర్థిక సహాయం ఇవ్వలేదు. లేని పోని ఇబ్బందులను కల్గించే పరిస్థితికి వచ్చారు. గిట్టుబాటు ధరలు ఇవ్వడంలో విఫలమయ్యారు. రైతులను ఆదుకొంటామని చెపుతూ, ఆదుకోవడం లేదు. 1150కోట్ల రూపాయల కరెంటు బిల్స్‌ని మాఫీ చేసి, సమస్య పరిష్కారమైపోయిందని అంటున్నారు. ఇది కరెక్టు కాదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. ప్రత్తిలో రెండు వేల కోట్ల రూపాయల మేర రైతులకు నష్టం వచ్చింది. పోయిన సంవత్సరం రూ.2700ల చొప్పున వస్తే, ఈ రోజు రూ.1500 నుండి 1600లు కూడా రాలేదు. దీనికి సమాధానం ఏమి చెపుతారు. మిరపకాయలు పూర్తిగా అమ్ముకొనే పరిస్థితి లేదు. ఇదే పరిస్థితి ఉంటే, రైతులు రూ.700కోట్లు మిర్చీలో నష్టపోయే పరిస్థితి వస్తుంది.

ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ విషయానికి వస్తే, పోయిన సంవత్సరం 150 టి.ఎమ్.సి.ల నీరు కృష్ణా నదిలోకి వచ్చింది. అంతకు ముందు సంవత్సరం 250 టి.ఎమ్.సి.ల నీరు వచ్చింది. ఈ సంవత్సరం 520 టి.ఎమ్.సి.ల నీరు వచ్చినా, మీరు వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా చేయలేదు. నాగార్జునసాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్, కృష్ణా డెల్టా ప్రాంతాల చివరి భూములు ఎండిపోయి, దెబ్బతినే పరిస్థితి వచ్చింది. దీని వల్ల రైతాంగం నష్టపోతున్నారని తెలియజేస్తున్నాను.

విద్యుత్ విషయంలో గొప్పగా చెప్పుకొంటున్నారు. మేము 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నప్పుడు, మీరు 12 గంటల పాటు ఇవ్వాలని ఆందోళన చేశారు. కానీ మీరు కనీసం 9 గంటల పాటు కూడా విద్యుత్ సరఫరా చేయడం లేదు అనవసర రాజకీయాలకు వెళ్ల వద్దని తెలియజేస్తున్నాను. ఇలా మీరు ఎదురు దాడి చేయడం మంచిది కాదు. మేము ఏమి చేశామో ప్రజలకు తెలుసు. మేము డిబేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. మీరు ఇక్కడ కూర్చొని ఆలోచించడం కాదు. పోయిన సంవత్సరం 8వేల బోర్లు ఎండిపోతే, ఈ సంవత్సరం 15వేల బోర్లు ఎండిపోయాయి. జిల్లాకి పది కోట్ల రూపాయలు మీరు ఇవాలి. లేకపోతే చాలా ఇబ్బంది వస్తుందని తెలియజేస్తున్నాను. త్రాగునీటికి గాను రూ.230 కోట్లు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ఉపాధి కల్పన నిమిత్తం, ఉన్న డబ్బుని కూడా ఖర్చు చేయడం లేదు. దీనిని స్పీడప్ చేయాలి. మీరు చాలా దారుణంగా ఖర్చు చేస్తున్నారు.

నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమంలో రూ.122.14 కోట్లు వీరికి వచ్చింది. ఫుడ్ గ్రెయిన్స్ 1లక్ష25వేల413 మెట్రిక్ టన్నులు వచ్చాయి. 27.2.2005 నాటి సమాచారం ఇది. మొత్తం కలిసి రూ.225కోట్లు మీ దగ్గర ఉన్నాయి. మీరు 24394 పనులు మంజూరు చేశారు. అంటే రూ.208 కోట్ల విలువ గల పనులు చేశారు. మీరు గ్రౌండ్ చేసింది 3705. రూ.43 కోట్లకు గాను, రూ.3కోట్ల12లక్షలతో మీరు ఉపాధి కల్పించింది, కేవలం మూడు లక్షల పనిదినాలు మాత్రమే. ఎందుకు ఇంత డిలే చేశారో మంత్రి గారు చెప్పాలి. ఇంకా మిగిలిపోయిన జిల్లాలు చాలా ఉన్నాయి. అన్ని జిల్లాలలకు రూ. మూడు వందల కోట్లు మేర అదనంగా ఖర్చు చేయకపోతే కష్టమౌతుంది. ఇంకా మూడు, నాలుగు నెలలు పనులు కావాలి. ఇంకా మూడు వందల కోట్ల రూపాయలు సాంక్షన్ చేయాలని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్‌చేస్తున్నాను.

మ. 1.20

ఇదే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ పంపేందుకు మీరు ఒక తీర్మానం ప్రవేశపెట్టండి. మన అంతా దానిని పాస్ చేద్దాం . కేంద్రాన్ని మీరు 22 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం అడిగారు. మీరు 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు ఇచ్చారు. ఇంకా 20 లక్షల మెట్రిక్ టన్నులకు అవసరం ఉంది. అవసరం అయితే ఆల్ పార్టీ డెలిగేషన్ వేస్తే తప్పకుండా అందరం కలసి వెళ్లి కేంద్రం నుంచి తెచ్చుకుని రాష్ట్రాన్ని ఆదుకుందామని మీకు తెలియజేస్తున్నాను.

పింఛన్లు గత సంవత్సరం 20 లక్షలు ఇచ్చాము. ఆ విధంగా ఫింఛన్లు సమస్య చాలా ఉంది. యువకులు అంతా బయటకు వెళ్లి పోతున్నారు. వృద్ధులు మాత్రమే ఇక్కడ ఉంటున్నారు. వారికి 10 కె.జిల బియ్యం తో బాటు పింఛన్లు ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అదే విధంగా ఫాడర్ గురించి, గడ్డికి అయితే మీ దగ్గర డబ్బు లేదు. ఆ విధంగా మీరు ఇచ్చిన ఆన్సర్‌లోనే ఉంది. ఒక జిల్లాకు రూ. 30 లక్షలు, 40 లక్షలు బకాయిలు ఉన్నాయి. ఇంకా డబ్బులు కావలసిన అవసరం ఉంది. పశు గ్రాసం కోసం రూ 50 కోట్లు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని మేము డిమాండు చేస్తున్నాము.

అదే విధంగా ఈ రోజు కరువు మండలాలుగా ఏవైతే డిక్లేర్ చేశారో , అ కరువు మండలాలలో ఎక్కడా కూడా ఫోర్సుబుల్‌గా లోన్ కలెక్షన్ చేయవద్దు. పంప్‌సెట్స్‌కు కరెంటు కనెక్షన్స్ అవి ఇల్లీగల్‌గా ఉన్నాయని కరెంటు డిస్కనెక్టు చేస్తున్నారు. ఆ విధంగా చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా పౌష్టికాహారం విషయంలో, మహిళలకు , పిల్లలకు డబ్బులు ఇవ్వవలసి ఉంది. ఆ కార్యక్రమానికి మీ వద్ద డబ్బులు లేవు. దానికి రూ. 10 కోట్లు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము.

అదే విధంగా పవర్ విషయంలో చాలా సమస్య ఉంది. 4,5 గంటలు కూడా పవర్ రావడం లేదు. మీరు 12 గంటలు ఇస్తామని చెప్పారు. కనీసం 9 గంటలు క్వాలిటీ పవర్ ఇవ్వాలని రిక్వెస్టు చేస్తున్నాను. ఇన్‌ట్రస్ట్ గురించి మీరు 6 శాతం ఇస్తాం అని, పావలా వడ్డీకి ఇస్తామని చెప్పారు. మీరు ఇవ్వడం లేదు. 3 శాతం కూడా మీరు ఇవ్వడం లేదు. కరువు సమస్య చాలా తీవ్రంగా ఉంది. కరువు మండలాలలో కనీసం 3 శాతం వడ్డీకి ఇవ్వండని నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. అదే విధంగా చేతి వృత్తుల వారి గురించి చూసినట్లయితే వారు చాలా అవస్థలు పడుతున్నారు. నేను అడిగేది ఒకటే, ఎవరైతే చేనేత కార్మికులు ఉన్నారో వారు మరీ దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారు. చాలా బాధలు పడుతున్నారు. ఇప్పటికే ఆకలి చావులు చాలా ఉన్నాయి. ఇంకా అవి పెరిగే అవకాశం ఉంది. ఆర్టిజెన్స్ కోసం స్పెషల్ ప్రోగ్రాం ఇచ్చి వారిని ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. విద్యార్థులు అంతా కూడా ఫీజులు కట్టుకోలేని పరిస్థితి ఉంది. ఫీజులను మాఫీ చేయాలని నేను కోరుతున్నాను. ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నది ఏమంటే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి కరువు చాలా భయంకరంగా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం ఆ రోజు బకాయిలను రెఫర్ చేశాము. ఆ బకాయిలను రైట్ ఆఫ్ చేయవలసిందిగాను, మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చివరగా ఆత్మహత్యలకు సబంధించి నేను చెబుతున్నాను. ఆకలి చావులు, ఆత్మహత్యలు ఇవి ఈ రోజు కొత్తగా వచ్చినవి కాదు. మీరు ఆ విధంగా చనిపోయిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి, మీరు ఇచ్చేదీ కలిపి రూ. 2 లక్షలు ఇస్తామని ఒప్పుకున్నారు. మీరు దానిని వెరిఫై చేయండి. మేము ఎంతమంది ఉన్నారనేది, వారి పేర్లు ఇస్తాము దాని మీద మీరు వెరిఫై చేసి తగు విధంగా స్పందించి వారికి మీరు ఇస్తామన్న విధంగా డబ్బులు ఇవ్వండి. వ్యవసాయానికి సంబంధించింది కాదని చెప్పి మాట దాటవేయకండి. ఆత్మ హత్యలు చేసుకున్న కుటుంబాల వారికి డబ్బులు ఇచ్చి , కరువు కాలంలో వారిని ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని నేను డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, జనరల్‌గా మంత్రి గారు చెప్పిన తర్వాత వారు అడగడం, మంత్రిగారు రిప్లై చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వ పక్షంలోగానీ, ప్రతిపక్షంలో వారు గానీ మంత్రి గారిని క్లారిఫికేషన్స్ అడగడం సంప్రదాయం . ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా క్లారిఫికేషన్స్ ఏమడిగారో నాకు అర్థం కావడం లేదు. ఏమైనా వారు మరొక 25 నిమిషాలు ప్రసంగం చేశారు. అలాగే మిగిలినటువంటి వారు కూడా చేసేట్లయితే ఇక దానికి ముగింపు అనేది ఉండదు. సరే ఏదైనా ఛైర్‌కే వదలి పెడుతున్నాను. మీరు సభను నడిపించండి. వారు ఒక మాట చెప్పారు. డ్రింకింగ్ వాటర్ కూడా మీరు ఇవ్వలేదు. మీ దగ్గర డబ్బులు లేవు అని. వారిని నేను సూటిగా ఒక్కటే అడుగుతున్నాను. జ్ఞాపకం తెచ్చుకుని చెప్పమని కోరుతున్నాను. గత సంవత్సరం గానీ అంతకు ముందు కానీ డ్రింకింగ్ వాటర్ కావాలంటే, ఏ జిల్లాలో అయినా మీరు ట్రాన్స్‌పోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చిన చోట బిల్లులు ఇచ్చిన పాపానపోయారా? మేము డబ్బు ఇచ్చిన తర్వాత ఏవిధంగా ఖర్చు చేసారని ి కలెక్టరును అడిగితే వారు ఆ ఇచ్చిన డబ్బు అంతా పాత బకాయిలకు పోయాయి. ఇక కొత్త బకాయిలు ఇవ్వమని అంటున్నారు. ఇదీ పద్ధతి. మీరు మీ ఇష్టం అయితే, మీతో ఏ జిల్లాలో ఎంత బకాయి మీరు పెట్టారో మీకు వివరించడానికి మేము తయారుగా ఉన్నాము. రూ. కోట్లుకోట్లు బాకీ మీరు పడ్డారు. ఈ రోజు మేము వారి బాకీలు కడుతూపోతూ ఉంటే , మీరు ఈ రోజు డబ్బు రిలీజ్ చేయలేదు అనడం ఏం మాట? బాకీ మీరు చేశారు . బాకీ మీరు చేసినా, మేము చేసినా గవర్నమెంటుకు బాకీ బాకీయేకదా? గవర్నమెంట్ బాకీగా తీర్మానం చేయాలి. బాకీలకు మేము ఇచ్చిన డబ్బు ఇస్తున్నాం . డ్రింకింగ్ వాటర్ ట్రాన్స్‌పోర్టరుల బాకీలు ఉన్నాయని. పాత బాకీలకింద కడతామని అధికారులు అంటున్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా తగినటువంటి డ్రింకింగ్ వాటర్ కార్యక్రమాలను చేయడానికి మేము వెనుకంజ వేయకుండా అవసరాలను ప్రొవైడ్ చేస్తామనే మాట మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఉంటే వారు గవర్నమెంట్ ఇచ్చిన రికార్డు సరిగా చూస్తారేమోన న్న ఆలోచన నాకు ఉండేది. కానీ ఇంతకు ముందు ఆయన మాటలు విన్న తర్వాత - In the last Annexure - "Progress on National Food for Work Programme - number of man-days generated 3.12 lakhs" అని ఉంది. అది ఒక్కటే పట్టుకుని ఊకదంపుడు ఉపన్యాసం చేశారు. మిగిలిన మాన్ డేస్ విషయంలో వారు చెప్పారు. వారు మిగిలిన కార్యక్రమాల గురించి చెప్పడం పూర్తిగా మానుకున్నారు. ఇదే స్టేట్‌మెంట్‌లో మినిస్టరు గారి స్టేట్‌మెంట్‌లో వేజ్ కాంపొనెంట్‌లో చెప్పారు. రూ. 33 వేల కోట్లు ఇచ్చారు. వారు మాన్ డేస్ రూ. 100 మార్చుకుంటే 33 లక్షల మాన్‌డేస్ అవుతాయి. ఎస్‌జీఆర్‌వైకి సంబంధించి స్పెషల్ కాంపొనెంట్ ఉన్నది. స్టేట్‌మెంట్ లిస్ట్‌లో 105.98 లక్షల మాన్ డేస్ ఉన్నాయి. ఇవన్నీ కలిసి 148 లక్షల మానే డేస్ ఉన్నాయి. ఇంతకు ముందున్న మాన్ డేస్ ఇవ్వాళ ఉన్న మాన్ డేస్ రూ. 40 , 50 లకు అంతకంటే ఎక్కువ రూ. 60 ఉంటుంది. ఇక్కడ ఉన్నది అంటే రూ. 100 అనే లెక్క ఉంది. అది చూసినా ఎక్కువే అవుతుంది. వాళ్లు ఇంతకు ముందు మినిమం రేటు ఇవ్వని పాపాన పోయారు. అంటే 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా చేసిన వారు కనీసం ఈ మేరకు అయినా చూసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఏదో ఒక దానిని పర్టిక్యులర్ ప్రోగ్రామ్‌ను పట్టుకుని ఆ ఒక్క ప్రోగ్రామే మేము టోటల్‌గా చేస్తున్నట్లు చూపించే పద్ధతి సరికాదు. వారు సరిగా చదువుకునే కార్యక్రమం చేయలేదు. ఇంతకు ముందు వారు ఏమి చదివారో ? 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా వారు మినిమం వేజ్ ఇవ్వలేదు. ఎంతవరకూ దానిని చదివారో, ఇంతకు ముందు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఎలా పని చేశారో తెలియదు. 9 సంవత్సరాలూ నిజంగా మీరు మంచి పరిపాలన చేసి ఉంటే, ఇప్పుడు అక్కడ కూర్చోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చేది? అక్కడ ఎందుకు కూర్చుంటారు? మంచి పరిపాలన చేసిన వారు ఇక్కడే ఉండే వారు. మంచి పరిపాలన చేసిన జ్యోతి బసు గారు 20, 30 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్నట్లూ మీరూ ఉండే వారు. ............

( అంతరాయం )

ఇప్పటికీ ఇంకా ఏదో విధంగా ప్రజలను మోసం చేసి , మసిబూసి మారేడు కాయను చేసే విధంగా వారు ప్రయత్నం చేస్తున్నారు. మాట వచ్చేప్పటికి ఎదురు దాడికి దిగుతారు. (అంతరాయం ) మాటకు ఎదురు దాడి చేస్తారు.

( అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు వాడిన పదాన్ని వారు ఏమి మాట్లాడారో, ఎంత అర్థవిహీనంగా , అనాగరికమైన పదం వాడారో ఆ పదాన్ని కండిషనల్‌గా సభకు అప్పాలజీ చెప్పి కూర్చోమనండి. లేకపోతే ఏ విధంగా వారు సభలో మాట్లాడవలసిన భాష ఏమిటో తెలిపి సభకు గౌరవం వచ్చేలా చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. వారి పదాల మీద కంట్రోల్ ఉండాలి. అలాంటి వాక్కులు లేవా ? సభా నాయకుడు మాట్లాడుతూ ఉంటే ఏవిధంగా ఏమిటి మాట్లాడాలి?
మ.1.30

సభానాయకుడు మాట్లాడతావుంటే, ఏం మాటలు అధ్యక్షా, అందరికి వినపడుతుంది. ఏం మాట్లాడాడో వినపడుతుంది. అది నాలుక అయితే కదా, అధ్యక్షా, మీరు నేమ్ చేసి సభ నడపమని కోరుతున్నాను, దయచేసి ఒక చాన్సు ఇవ్వండి, అపొలిజి చెప్పి నోరు జారాను తప్పు,నాకు ఇది అలవాటు అయిపోయింది అని చెప్పి కూర్చోబెడితే కూర్చో బెట్టండి, లేకపోతే నేమ్ చేసి పంపించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారు మీరు మాట్లాడే కంటే మొదలు ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు even though you are not given opportunity మీరు కామెంటు చేస్తూ వచ్చారు. In the din, what you have commented, most of them did not hear. But some of them have heard which is objectionable. కొందరు సభ్యులు విన్నారు. They feel it is objectionable. లాస్టు టైమ్ ఇదే చెప్పాను నేను ఈ రోజు మార్నింగ్ కూడా I was very clear. When a Member is speaking do not intercept specially the Leader of the House and the Leader of the Opposition. ఈ విధంగా ఇంటర్‌ఫియరెన్సు కాని అది తప్పు more so, using unparliamentary words will not be tolerated.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను ఎలాంటి అన్‌పార్లమెంటరీ వర్డు వాడలేదు. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షనాయకుడు గురించి సింగల్‌వర్డులో మాట్లాడతావున్నారు. అది, చెప్పాను కానీ అ గౌరవంగా మాట్లాడలేదు. ముఖ్యమంత్రిగారు ఏమి అన్నారు జ్యోతిబాసు లాగా 20 ఏండ్లు ఉండేవారు అంటే , ఆ 20 ఏండ్లు ఏలుకోండిలే అని చెప్పాను. అంతే. ప్రొద్దున ఆర్ అండ్ బి మినిష్టర్ ఏమిఏమి మాట్లాడిండు? ప్రక్కన కూర్చొన్న రోశయ్యకు వినపడలేదా? సర్, ఇది నేను ఒక్క మాట అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. చదువుకున్న వాడ్ని, సంస్కారం ఉన్నవాడ్ని, 20 సంవత్సరాలుగా ఈ సభలో ఉన్నవాడిని, ఎందుకు రోశయ్య ......................................................(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సభలో సంస్కారవంతంగా ఉన్నటువంటివారిని సంస్కారం లేని వారు నీచంగా అనటువంటి మాట ఆపాదించవలసిన దుర్గతి, దుష్కర్మ, ఆ పరిస్థితిలో లేము. వారు వాడిన పదాన్ని వాడడానకి నాగరికత నాకు అడ్డం వస్తుంది . నేను రిపీట్ చేయడానికి తయారుగా లేను. కాని శాసన సభలో ఎంతమంది విన్నారో అడగండి, ఇది గౌరవనీయులైన జనార్దనరెడ్డిగారికి పరిపాటిగా మారిపోయింది. ఇదివరిలో కూడా ఇలాగే శాసన సభలో నోరుజారి మాట్లాడి , మీరు సరిదిద్దుకోండని ఫోర్సు చేయకుండా ప్రార్దిస్తే కూడా సరిదిద్దుకోకుండా మోరాయించితూ, బయటకు పంపించే దాకా ఆయన వ్యవహారంచేశారు. ఈ రోజు కూడా వారు మాట్లాడినటువంటి మాట అపసవ్యం అయినటువంటి మాట, శాసన సభలో సభా నాయకులే కాదు.

ఏ సభ్యుడు మాట్లాడుతున్నా మరొక సభ్యుడు ఆ మాట మాట్లాడకూడనటువంటి మాట. దయచేసి అన్ కండిషనల్‌గా నోరు జారాను నేను విత్‌డ్రా చేసుకుంటాను అని చెప్పమనండి. మేము సర్దు కుంటాము లేకపోతే సభా గౌరవానికి భంగం

కల్గుతుంది. ఈ సభ బజారుగా మారిపోవడానికి తమరు అనుమతించకూడదు. విత్‌డ్రా చేసుకోని పక్షంలో మెంబరుని బయటకు పంపించాలి.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను ఏమి అనలేదు. వాళ్లు వూహించుకుంటున్నారు. నాకు అర్ధం కావడం లేదు. నేను ఒక్క మాట కూడా ముఖ్యమంత్రిగారిగురించి చెడ్డగా నేను మాట్లాడ లేదని చె బుతున్నాను. ఆత్మసాక్షిగా చెబుతున్నాను. అనవసరంగా వాళ్లు ఆ ప్రక్కన కూర్చొన్న మల్‌రెడ్డి రంగారెడ్డిగారికి ఏమి వినపడ్డదో, ఏమి వూహించుకున్నారో, రోశయ్యగారికి చెప్పినట్టున్నారు. రోశయ్యగారు ఏమి వూహించుకున్నారో ఏమి మాట్లాడుతున్నారో తెలియదు.

(అంతరాయం)

MR.SPEAKER: Janardhana Reddy Garu, please take your seat. I am pointing it to you and to some other Members either this side or this side, even though mike facility is not given, you are talking non-stop. This is not good. This is a bad practice. I am pointing to you also Janardhana Reddy Garu. When they are speaking, one should not begin running commentary. This has to be maintained. As you have said that you have not expressed anything unparliamentary and your conscience is very clear, we accept that.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను గౌరవ ప్రతిపక్షనాయకులుగారికి కేవలం సత్యదూరాలు చెప్పి ఏదో విధంగా గడచిన 9 సంవత్సరాలుగా ఆయన పరిపాలన లాగా మేము అయితే పరిపాలన చేయడానికి సిద్ధంగాలేము. నేను ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతున్నాను. ఇంతకుముందే రోశయ్యగారు చెప్పిన మేరకు, నిన్న ప్రకాశం జిల్లాలో,జిల్లాకు సంబంధించిన రెవ్యూ జరిగింది.ప్రకాశం జిల్లాకు సంబంధించిన రెవ్యూలో వారి పార్టీకి సంబంధించిన బలరామ్‌గారు ఉన్నారు కనుక్కోండి, 2 సంవత్సరాల క్రితానికి సంబంధించిన వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ చార్జెస్ ఒక్కొక్క మున్సిపాలిటిలో రు. 50, రు. 70 లక్షలు బకాయిలు ఉన్న విషయం వాస్తవం కాదా? మార్కాపురం మున్సిపాలిటిలో 80 లక్షలరూపాయలు 2 సంవత్సరాల క్రితం బకాయి ఉన్న విషయం వాస్తవం కాదా? అక్కడే కాదు, అన్ని జిల్లాల పరిస్థితి ఇదే. ఇవాళ కరీంనగర్ జిల్లాలో రెవ్యూ జరుగుతుంది, దానికి సంబంధించి ఎంత ఎంత బకాయిలు ఉన్నాయి,ఎట్లా మేము ఇచ్చినవి ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారు అనేది ఇప్పుడు తెలుస్తుంది మొత్తం మీద ఈ సంవత్సరానికి సంబంధించి 321 కోట్ల రూపాయలు ఇప్పటికే రిలీజ్ చేశాము. ఇందులో 270 కోట్ల రూపాయలు ఫిబ్రవరి ఆఖరుకే ఖర్చు చేసుకొని, 270 కోట్ల రూపాయల ఖర్చు అయినది, దీనివల్ల మ్యాండేట్ క్రియేట్ చేసినా డైరక్టుగా మ్యాండేట్ 142 లక్షలు, రూరల్ వాటర్‌కు సంబంధించి 136 కోట్ల రూపాయలు ఖర్చు 172 కోట్ల రూపాయల రిలీజ్, అర్బన్ వాటర్ సప్లయికు సంబంధించి 38 కోట్ల రూపాయలు రిలీజ్, 33 కోట్ల రూపాయలు ఖర్చు, వీటిల్లో కూడా మ్యాండేట్సు తప్పనిసరిగా జనరేట్ అవుతాయి ఇది కాకుండ కొన్ని వేల కోట్ల రూపాయలు మిగిలిన కార్యక్రమాల పనులు జరుగుతున్నాయి. వీటికి సంబంధించి కూడా మ్యాండేట్ రిలీజ్ అవుతున్నాయి హౌసింగ్‌కు సంబంధించి వీరు ఎప్పుడు కూడా కట్టనటువంటి పెద్ద ప్రోగ్రాము జరుగుతోంది. ఈ ఒక్క సంవత్సరంలో 6 1/2లక్షల ఇల్లు కడుతున్నాము. వీటివల్ల మ్యాండేట్ డెవలప్ కాదా? ఇరిగేషన్ చాలా పెద్ద ఎత్తున కార్యక్రమం చేయాలనే ప్రయత్నం చేస్తే వీరి పుణ్యామా అని చెప్పి ఈ నెల ఆఖరు వరకు మొదలు కావడానికి అవకాశం రాలేదు. ఈ నెల్లో కోర్టులో అన్ని ప్రాబ్లమ్స్ పరిష్కరించాము. తరువాత వీరి పుణ్యామా అని 3,4 మాసాలు ఆలస్యం అయినది ఇప్పటికి కూడా ఏదైనా కొత్తగా అధికారంలోకి వచ్చాము. వారు చేసిన అన్నీ రకాలైన ఇబ్బందుల నుంచి బయటపడాలి. The heritage which has been given by them is a bad heritage. గవర్నమెంటుని నాశనం చేసే హెర్టేజ్ అటువంటి హెర్టేజ్ నుంచి మేము బయటపడి, కొంతకాకపోతే కొంతైనా మేలైన పద్ధతిలో పోయే ప్రయత్నం మేము చేస్తావుంటే, కొంత అయినా, మీరు అయితే సంతోషపడరు మాకు తెలుసు. మీకు ఒకే భయం పట్టుకున్నది.

ప.1.40

తాము 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఇంత పెద్దయెత్తున శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలు చేయటానికి అవకాశం వచ్చినప్పటికీ ఎటువంటి అలోచన చేయలేదనే ఆలోచన మీకు ఇప్పుడు వచ్చింది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: స్పీకర్‌ని అడ్రెస్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆయనకు ఏమైనా ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? ఎందుకు అట్లా లేస్తాడో అర్ధంకాదు. ఈవిధమైన సత్యదూరమైన విషయాలు సభకు, ప్రపంచానికి చెప్పే ప్రయత్నాలు చేయవద్దని చెబుతున్నాను. మేము చేసే కార్యక్రమాలు ఇంకా ఎక్కువ చేయమని అడగండి. డ్రింకింగ్ వాటర్‌కు, ఎం ప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు ఇంకా ఎక్కువ ఖర్చుచేసే ప్రయత్నాలు చేయమని చెప్పండి. అంతేగాని సత్యదూరమైన విషయాలు సభద్వారా ప్రచారం చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దీనిపైన ఇంకా చర్చ పెట్టాలనుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఇప్పటికే 1.40 అయినది. మీరు ఈవిధంగా అటు, ఇటు అవకాశం ఇస్తూ చర్చపెడితే మాకేమీ అభ్యంతరం లేదు. మరలా సాయంత్రం చర్చిద్దాము. ఈరోజు మార్నింగ్ కూడా మనవిచేశాను. మాకు ఇబ్బందిగా ఉన్నది. మరలా ఆఫీస్ పనులు చేసుకోవాలి. ఈవెనింగ్ సెషన్ ఉన్నది. 4.30కి మరల ఇక్కడకు రావాలి. అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు ప్రతిదానికీ క్లారిఫికేషన్ అడుగుతూ, జవాబులు చెప్పుకుంటూ పోతుంటే సరిపోతుంది. క్లారిఫికేషన్స్, ఆన్సర్, రీక్లారిఫికేషన్స్, మరలా ఆన్సర్, మరలా రీరీక్లారిఫికేషన్స్, రీరీఆన్సర్స్ మరలమరలా చెప్పాలనటం చాలా విచిత్రం. మీరు కనుక చర్చను కొనసాగించాలనుకుంటే మరల రేపు కూడా చర్చపెట్టండి మాకెటువంటి అభ్యంతరం లేదు.

MR. SPEAKER: Government version has come out. వారు మాట్లాడినా, మీరు మాట్లాడినా ఫైనల్‌గా మినిష్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమేమి ఉన్నాయో అవన్నీ వివరంగా సభముందు పెట్టారు. Whatever they can do అనేది ఇప్పుడు వారి స్పీచ్‌లో చెప్పారు. Government has nothing more to add beyond they have to do. దీనిపైన if you are not satisfied, you are free to express your opinion.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు నేను మాట్లాడినప్పుడు విని ఉంటే ఆ మాదిరిగా మాట్లాడేవారు కాదు. ఒకసారి ఇంటికి వెళ్లి నేను ఏమి మాట్లాడానో చూసుకుంటే అప్పుడు వారికే అర్థమౌతుంది. నేను ఈ రెండు ఫిగర్స్ కోట్ చేశాను. ఫుడ్ ఎస్యూరెన్స్ ప్రోగ్రామ్‌క్రింద rice utilization as on 04-03-05, ఈ ఇన్ఫర్మేషన్ ఇస్తూ మీరు ఎన్ని వర్క్స్ స్టార్ట్ చేశారు, ఎన్ని కంప్లీట్‌చేశారు, ఎన్ని మ్యాన్ డేస్ క్రియేట్ చేశారు అనేది నేను చెప్పాను. 105.98 మ్యాన్ డేస్ మీరు క్రియేట్ చేశారు. ముఖ్యమంత్రిగారూ, మీరు ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలి. ఈ ప్రోగ్రామ్‌క్రింద ఖమ్మం జిల్లాలో ఒక్క మ్యాన్ డే కూడా మీరు క్రియేట్ చేయలేకపోయారు. ఒక్క పని, ఒక్క మనిషికి కూడా మీరు ఉపాథిని కల్పించలేకపోయారు. రంగారెడ్డి జిల్లాలో .24 అంటే 24,000 మందికి ఈ ప్రోగ్రామ్‌క్రింద ఉపాథి కల్పించారు. అదేమాదిరిగా ఇంకోప్రక్క వెస్ట్‌గోదావరిలో .20 వేలమందికి మ్యాన్ డేస్ క్రియేట్ చేయగలిగారు. మీరు ఇచ్చిన రిపోర్ట్‌మీదే నేను చెబుతున్నాను. నేను వేరే రిపోర్ట్ క్రియేట్ చేయటంలేదు. మీ మంత్రిగారు ఇచ్చిన రిపోర్ట్‌పైనే చెబుతున్నాను. 3,12,000 మందికి నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో ఉపాథి కల్పించారు. కడపలో, మీయొక్క జిల్లాలో 2,45,000 మందికి మ్యాన్ డేస్ క్రియేట్ చేయగలిగారు. రాష్ట్రం

అంతా 87,000 చేశారు. ఈ రెండు ఫిగర్స్ చెప్పటమేకాకుండా 3,35,00,000 మంది కరువు బాధితులు ఉన్నారని మీరు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌లోనే చెప్పారు. మీరు క్రియేట్ చేసింది 3,35,00,000 మందికే. 3 లక్షలకు ఇక్కడ, అక్కడ 1 కోటి 5 లక్షలకు అంటే మొత్తం దాదాపు 1 కోటి 8 లక్షలు. మీరే రూ.100 ఇస్తున్నామని చెబుతున్నారు. దాంట్లో ఒక్కొక్కరికీ ఎంత భాగం వస్తుందో మీరే ఆలోచించాలి. రూ.33 ఒక వ్యక్తికి ఇచ్చారు. కరువు ఇంత తీవ్రంగా ఉన్నప్పుడు పర్ హెడ్ రూ.33 ఖర్చుపెట్టి ఇంకా ట్రాన్స్‌పోర్టేషన్‌లో, బోర్లు వేయటంలో కూడా ఉపాధి కల్పించామని, పశువులకు గడ్డి తెచ్చామని చెబుతూ దాంతో ఉపాధి వస్తుందని మాట్లాడుతూ నన్ను మీరు "ఏమి చదువుకున్నావు" అని అంటున్నారు. అంత ఫ్రస్ట్రేషన్ మీకు ఎం దుకు వచ్చిందో నాకు అర్ధంకావటంలేదు. మీరు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు. ఆ ఫ్రస్ట్రేషన్ మీ మైండ్‌లో పనిచేస్తుంది. నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఏవిధంగా పనిచేశానో దేశం మొత్తానికి తెలుసు. ప్రజలే ఎనలైజ్ చేసుకుంటారు. అందుకనే నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఎన్నోసార్లు ఈ అసెంబ్లీలో, ఇదే శాసనసభలో చాలాసార్లు చర్చ జరిగింది. ఎప్పుడు అసెంబ్లీలో చర్చ జరిగినా మనం అదనంగా నిధులు ఇచ్చాము. రోశయ్యగారు అప్పుడు అసెంబ్లీలో లేరు. గడచిన కరువుకాలం అంతా మీరు ఎనలైజ్ చేయండి. అట్లా చేసుకుని మేము ఎంత ఖర్చుపెట్టామో చూడండి. కరువు వచ్చిన ప్రతిసారీ అదనంగా నిధులు ఇచ్చి పనులు చేశాము. అప్పులు ఉన్నాయని మీరు అంటున్నారు. అప్పులు కేంద్రంలోగాని, రాష్ట్రంలోగాని ఉంటాయి. దానిని ఇష్యూచేసి మాట్లాడటం సరి కాదు.

రోశయ్యగారివద్ద డబ్బులు చాలా ఉన్నాయి. ఈరోజు పేపర్లో చూశాము. ఎక్కడా ఖర్చుపెట్టలేదు. రోశయ్యగారు గల్లాపెట్టె చాలా టైట్‌గా పెట్టారు. దాంట్లో ఎంతో చాకచక్యం, సమర్థత చూపించారు. చాలా సంతోషం. భారతదేశ చరిత్రలో ఎప్పుడూ ఈ మాదిరిగా జరిగి ఉండదు. ఎక్కడా డబ్బు రిలీజ్ కాలేదు కాబట్టే రూ.2,000 కోట్ల మిగులు నిధులు ఉన్నాయి. సగంవరకు మీరు మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఇస్తున్నారు. వారు పనులు చేయటంలేదు. మిగిలినవి కూడా ఇవ్వమంటున్నారు. ముందు ఈ కరువు బారినపడిన ప్రజలందరినీ ఆదుకోవాలని కోరుకుంటున్నాను. నేను చాలా స్పెసిఫిక్‌గా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను ఇంతకుముందు సుమారు 11 డిమాండ్స్ కోరాను. ఆ డిమాండ్స్‌పై ప్రభుత్వం ఖచ్చితంగా స్పందించాలి. అదనంగా నిధులు ఇవ్వాలి తప్ప మాటలు చెప్పి తప్పించుకోకూడదని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈరోజుకి వరుసగా మూడు రోజులు కరువుకు సంబంధించి అనేక విషయాలు స్టేట్‌మెంట్ రూపంగా ఇచ్చిన తరువాత రెవెన్యూ మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నేను అనేది ఏమంటే, ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత తమరు కూడా క్లారిఫై చేశారు. ప్రభుత్వం మొత్తం విషయాలు చెప్పింది, మీరు ఆలోచించి మీ స్టాండ్ ఏమిటో చెప్పాలని తమరు చెప్పారు. మంత్రిగారు క్రొత్తగా డబ్బు తీసుకురాకుండా ఉన్న డబ్బుతోనే మెరుగ్గా ఏవిధంగా చేయవచ్చునో చెబుతాను. ఉదాహరణకు వృద్ధాప్యపు పెన్షన్లు ఇస్తున్నారు. 6 మాసాలకు, 5 మాసాలకు ఒకసారి ఇస్తున్నారు. కరువుకు సంబంధించి వీటినైనా రెగ్యులర్‌గా ఇప్పించే ఏర్పాటుచేయండి. కరువు ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలా వచ్చేట్లు చూడండి. ఈ పెన్షన్లు రూ.25 పెంచి రూ.100 చేశారు. రూ.25 పెంచవలసిన అవసరం లేదు. కాని వృద్ధాప్యపు పెన్షన్లు ఇచ్చే ప్రతిఒక్కరికీ కేంద్రప్రభుత్వంనుండి మనకు వచ్చే బియ్యంలో సుమారు 10 కిలోల బియ్యం ఇవ్వండి. అట్లాచేస్తే ప్రభుత్వం వైపునుండి కొంతవరకు ఉపాధి ఇచ్చినవారము అవుతాము. ఇవి తీసుకునే కుటుంబాలలో 100% డిజర్వింగ్ కుటుంబాలే ఉన్నాయి. ఈ విషయం కూడా పరిశీలించాలి.
మ.1.50

అధ్యక్షా, ఇకపోతే పశువులకు, గొర్రెలకు, మేకలకు త్రాగునీటి కొరకు చాలా ఇబ్బంది వుంది. గతంలో రెండు సంవత్సరాల క్రితం నీటికోసం తొట్లు కట్టించడం జరిగింది. అవి చాలా ప్రయోజన కరంగా వున్నాయి. అలాంటివి అదనంగా కట్టించాల్సిన అవసరముంది. కరువుకు సంబంధించి అంచనా వేయడానికి MRO, MPDO మరియు అగ్రికల్చర్ ఆఫీసర్లను వేశారు. ఈ రోజు ఎం ఆర్ ఒ ఆఫీసులలో ఒక టైపిస్ట్ తప్ప ఎవరూ లేరు. అందువల్ల దీనికోసం ఎం ఎల్ ఎలతోఒక కమిటీని వేసి

రెవ్యూ చేయించడం వల్ల ప్రయోజనం వుంటుంది. ఇక వడ్డెరలకు సంబంధించి వారికి కూడా పని కల్పించవలసిన అవసరముంది. ఇక మంచినీటికి సంబంధించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేయవలసిన అవసరముంది. ఇక అన్ని వర్గాలకు సంబంధించిన విద్యార్థుల స్కాలర్ షిప్పులకు సంబంధించి కాని, ఫీజు రాయితీలకు సంబంధించి కాని సకాలంలో చెల్లించడం ద్వారా డ్రాపవుట్స్‌ను నివారించవలసిన అవసరముంది. ఇందుకోసం ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టుకొని చేయవలసిన అవసరముంది. ఇక కరువు పెన్షన్లను ఇప్పుడున్న వాటికి అదనంగా ఇచ్చేలా చూడండి. కరువు బియ్యానికి సంబంధించి పది కిలోల కూపన్లను సక్రమంగా ఇవ్వడం లేదు. ఇలాంటి వాటినన్నిటిని నేను చెప్పినట్లు ఒక కమిటీని వేసి ఎప్పటికప్పుడు రెవ్యూ చేయవలసిన అవసరముంది. ఇక ఈ సంవత్సరం వర్షాభావం వుంది. అయినప్పటికీ పంటలు బాగానేపండాయి. న్యాయంగా ఇట్లా జరగకూడదు. కాని ప్రకృతి కరుణించింది. అయితే రైతుల పంటలను మార్కెట్ చేయడంలో ప్రభుత్వం యొక్క ప్రత్యక్ష చర్యలుండాలి. రైతులు తమ పంటలను అమ్ముకోవడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వలసలు పోతున్నారు. ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. వీటన్నిటిపై కూడా దృష్టి పెట్టవలసిన అవసరముంది. అదే విధంగా ఈ కరువుకు సంబంధించి నివారణ కోసం శాశ్వత మరియు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవలసిన అవసరముంది. వీటన్నిటినీ కేవలం అధికారుల మీదనే వదిలిపెట్టకుండా ఒక కమిటీ ద్వారా సక్రమంగా అమలయ్యేట్లు ఆలోచన చేయవలసిన అవసరముంది.

శ్రీ జి.దేముడు (చింతపల్లి): అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ముఖ్యంగా మంచినీటి సమస్య గురించి. మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదని మంత్రి గారు చెప్పారు. కాని మంత్రి గారు చెప్పినట్లు వాస్తవ పరిస్థితి లేదు. నా నియోజకవర్గంలో మండలానికి ఒక బోర్ చొప్పున బోర్ వేయమని మంత్రి గారు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు చెప్పినా, డి డి ఆర్ సి లో తీర్మానం చేసి పంపినా తగిన చర్యలు తీసుకోలేదు. లెక్కల్లో మాత్రం ఐదారు బోర్లు వేసినట్లున్నా ఒక బోర్ మాత్రమే పనిచేస్తున్నది పని చేయని బోర్లను రిపేర్ చేయడానికి అవసరమైన బోర్ మెకానిక్‌లు అందుబాటులో లేనందువల్ల మంచి నీటి సమస్య అలాగే వుంది. కాబట్టి తక్షణమే బోర్ మెకానిక్స్ ద్వారా పని చేయని బోర్లకు రిపేర్లు చేయించాలి. ఇక ఈ కరువు పనులకు సంబంధించి మట్టి పనులతో పాటు సిమెంటు పనులు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇక కరువు మండలాలుగా గుర్తించే విషయంలో వర్షపాతం లెక్కించడానికి మండలంలో ఏదో ఒక చోట పడ్డ వర్షపాతాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకోకుండా మండలం మొత్తంలో పడ్డ వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, through you I would like to ask the Hon'ble Minister. What is the summer contingency plan for the H.M.W.S & S.B to tackle the drinking water problem in the peak summer and what are the details? Will the Government extend the drought pension scheme in the entire drought declared mandals to the destitute persons and old men and women in the Twin Cities? Will they open more Anganwadai centres in the slums and poor localities in the Twin Cities for coverage of more children under special nutrition programme in those areas? The Central Government has released 2.2 lakh M.T of Rice, which is only 10% of what the State Government requested. Similarly, the cash assistance is Rs. 18 crores under the National Calamity Contingency Fund to mitigate the drought and it is also 1 ½% of what the State Government demanded. What are the steps taken by the State Government to exert pressure on the Central Government to release more funds under National Calamity Contingency Fund? Lastly, under the National Food For Work Programme launched by the Hon'ble Prime Minister from Chevella 8 districts are covered. Is the State Government going to extend the scheme to the remaining Telangana districts and other districts of Rayalaseema and Coastal Andhra?

శ్రీ జి కిషన్ రెడ్డి: అఖిలపక్షం వేయమని మేమడిగిన విషయంలో ప్రభుత్వం పాజిటివ్‌గా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా సామూహిక పశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే విషయం కూడా ఆలోచించాలి. కేంద్రం సహకారం కోరడంలో ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి. వేసవి రోజుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

అమలు చేయాలి. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్‌షిప్పులను వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో వర్షపాతం 49 శాతం మైనస్‌లో వుంది . ఇంతకు ముందు చంద్రబాబు గారు మాట్లాడిన విషయాలు చూస్తుంటే " నీకు ఆకలి కాకుండా మందిస్తా నీ చద్ది నాకు ఇస్తే" అన్నట్లుగా వుంది. గతంలోవారు అధికారంలో వున్నప్పుడు కరీంనగర్ జిల్లాకు ఆరు కోట్ల రూపాయలిచ్చారు. అందులో ఒకటిన్నర కోట్ల రూపాయలు ఇంకా బకాయిలున్నాయి. 50 వేలు, 60 వేలు అలాంటి చిన్న చిన్న మొత్తాలున్న బకాయిలను ఇంకా తీర్చవలసి వుంది. ఇక కరీంనగర్ జిల్లా కుగోదావరి నది నీళ్లు 85 అడుగుల లోతులో పోతాయి కాబట్టి నీళ్లన్నీ గోదావరిలోకే పోయి జిల్లాలోని మడుగులన్నీ ఎండిపోయి పశువులకు కూడా త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి వుంది. అదే విధంగా రజక వృత్తి చేసుకునే వాళ్లకు మడుగుల్లో నీళ్లు లేకపోవడం వల్ల వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి పశువులకు త్రాగేందుకు నీటి తొట్లను నిర్మించవలసిన అవసరముంది. అదేవిధంగా రజకులకు కూడా అవసరమైన చిన్న చిన్న మడుగులను ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అదేవిధంగా ఈ జాతీయ పనికి ఆహార పథకంను మా జిల్లాలో కూడా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ 2.00

శ్రీ కె. నగేష్ (ఆలేరు)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలో వంద లంబాడీ తండాలున్నాయి. అక్కడ ఇప్పటి వరకు కనీసం జిఎల్ఎస్ఆర్ లేని తండాలు కూడా వున్నాయి. అలాంటి చోట్ల కూడా ప్రజలకు మంచినీరందించే కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ క్రింద గాని, కరువు క్రింద గాని చేపట్టే పనులలో క్యూబిక్ రేటు పెంచాలి. ఎందుకుంటే ఒకటిన్నర, రెండు మీటర్ల వరకు నీరు అడుగంటుకపోయింది. సార్, ఈ విషయం నేను మాత్రమే చెబుతున్నాను, ఎవరూ చెప్పలేదు. గడ్డపార పట్టి తీస్తే మట్టి వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి రూ. 28, 29 లకు బదులు దాన్ని పెంచవలసిన అవసరం వుంది. గత ప్రభుత్వంలో రూ. 50 నుంచి 58 ల వరకు ఇచ్చారు . అలా పెంచినపుడు మాత్రమే ప్రజలు వలసలు పోకుండా ఇక్కడే వుండి పని చేసుకుంటారు. ఫుడ్ ఫర్ వర్క్ కూపన్స్ అన్నీ కూడా ఆడిటింగ్ చేయడం వల్ల లేట్ అయింది, ఆవిధంగా చేయడం మంచి పద్ధతే. ఇందులో ప్రభుత్వ తప్పేమీ లేదు. క్యూబిక్ రేట్స్ పెంచితే తప్ప వలసలు ఆగే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయమేమంటే, డ్రౌట్ డిక్లేర్ చేసేటపుడు మనం రెయిన్‌ఫాల్ మీద ఆధారపడి చెప్పే విషయాలు కరెక్ట్‌గా లేవు. చాలా వరకు మండల్ హెడ్‌క్వార్టర్స్‌లో పడిన వర్షాన్ని దృష్టిలో పెట్టుకునే నిర్ణయం తీసుకుంటున్నారు. అలా గాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. ఇది కరెక్ట్ సీజన్ కాబట్టి స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటు వాళ్లకు చెప్పినట్లయితే ఖచ్చితంగా అది చేయడానికి అవకాశం వుంటుంది. మా జిల్లాలో నా నియోజకవర్గంలోని ఆరు మండలాలు తప్ప మొత్తం మండలాలను డిక్లేర్ చేశారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేయడానికి క్రాప్ కటింగ్‌ను పరిగణలోకి తీసుకుంటామంటున్నారు, కాని క్రాపే లేకపోతే క్రాప్ కటింగ్ ఎలా చేస్తారు? కావున మనం దీన్ని ఖచ్చితంగా అమెండ్ చేసుకోవలసిన అవసరం వుంది. కమిషనర్ ఆశితోష్ మిశ్రా గారు ఇక్కడే వున్నారు కాబట్టి చెబుతున్నాను. పవర్ విషయంలో నాణ్యమైన కరెంటును ఇవ్వాలని కోరుతున్నాను. ఒక్క పది, పదిహేను రోజులు నాణ్యమైన కరెంటు ఇస్తే నా నియోజకవర్గంలో పంటలు చేతికొస్తాయి. ............

•శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి (అద్దంకి): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న సాయంత్రం ప్రకాశం జిల్లా లెజిస్లేటర్స్ అందరితో మీటింగు పెట్టారు. ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు, అదే విధంగా రెవెన్యూ మినిస్టర్‌గారు ఈరోజు ఇక్కడ వున్నారు. ముఖ్యమంత్రిగారు నిన్న ఒక విషయం అడిగారు. మర్కాపురం మున్సిపాలిటీలో దాదాపు రూ. 65 లక్షలు బాకీ వున్న విషయం వాస్తవమే., అది డిస్‌కషన్‌కు కూడా వచ్చింది. అయితే కొంచెం మిస్‌లీడింగ్ గా వుంది. దాని కోసం క్లారిఫై చేయాలనుకుంటున్నాను. మర్కాపురం మున్సిపాలిటీలో వున్నటువంటి ఒక ఉద్యోగస్తుడు రూ. 1.20 కోట్లు ఫ్రాడ్ చేసి డ్రా చేసుకుని వెళ్లిపోవడం జరిగింది. రూ. 65 లక్షలు చెల్లించలేకపోవడానికి కారణం అది. ఈవిధంగా ఎవరు చేశారని కలెక్టర్‌ను అడిగితే, జూలకంటి శ్రీనివాసరెడ్డి అని చెబితే అక్కడ వున్నటువంటి ముఖ్యమంత్రిగారు, అందరమూ కూడా నవ్వుకున్నాం . మంత్రిగారు కూడా అక్కడే వున్నారు, వారిని చెప్పమనండి. ఆయన పేరు చెప్పటం ఆరోజు కలెక్టర్‌గారిని అడిగితే కలెక్టర్‌గారు ఆ పేరు తీసుకోవడం జరిగింది. అందరికీ ఆశ్చర్యం వేసింది, ఇదేమిటి అతను అక్కడికి కూడా వెళ్లాడా? అనుకున్నాం . నిజానికి ఫ్రాడ్ చేసిన వ్యక్తి పేరు శివరామ్‌రెడ్డి, అది ఇప్పుడు క్లారిఫై చేస్తున్నాను. రూ. 1.20కోట్లు ఫ్రాడ్ చేశాడు, అది ఇప్పుడు కోర్టులో వున్నట్లుంది. ఈ మధ్య జరిగిన సంఘటన ఇది. అందువల్ల ఆ డబ్బు ఇవ్వలేకపోయారు.

శ్రీ కె. రోశయ్య : మార్కాపురంలో ఆయన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, స్పెషలాఫీసర్‌గా వుండి ఫ్రాడ్ చేసిన మాట కరెక్టే . అసలు జిల్లాకు ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఇచ్చిన డబ్బు లెక్కలు చూసినపుడు చాలా వ్యత్యాసం వచ్చింది. మా లెక్కల ప్రకారం రూ. 1.94 కోట్లు వుండాలి, ఏమైందని కలెక్టర్‌గారితో అంటే, అయ్యా రెండు సంవత్సరాల నుంచి బాకీలున్నాయి, ట్రాన్స్‌పోర్టేషన్ బిల్లులు పే చేశామని చెప్పారు. మీరు చెప్పింది నిజమే . మార్కాపురంకు సంబంధించింది కాదు, జిల్లా మొత్తానికి సంబంధించిన బాకీ మేము చెల్లించాం, అందువల్ల డబ్బు తక్కువ వుందనే మాట చెప్పారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్ల దగ్గర రూ. 36 కోట్ల ఫండ్స్ అవైలబుల్‌గా వున్నాయి. ఇంకొక రూ. 24 కోట్లు ఇమ్మీడియేట్‌గా అవైలబుల్‌గా వుంది. అది కూడా ఈ మార్చి లోపల ఎక్కడ అవసరమైతే అక్కడ విడుదల చేస్తాం, మార్చి తర్వాత ఇతర నిధులు లభ్యంగా వుంటాయి కాబట్టి త్రాగునీటికి సంబంధించి నిధుల సమస్య ఉత్పన్నం కాదు. సభ్యులు ఇచ్చిన అవసరమైన సూచనలపై జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరుగుతుంది. ఇందులో సమస్య లేదు.

అలాగే పెన్షన్స్‌కు సంబంధించి మాట్లాడుతూ వాటిని ప్రతి నెలా అందించమని అడిగారు. తప్పనిసరిగా దాన్ని గేరప్ చేసి ప్రతి నెలా వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం . అలాగే తొట్లు కట్టించమని అడిగారు. జిల్లాల వారీగా ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తున్నారు . ఇప్పుడు ఏఏ జిల్లాలలో ఇటువంటి పరిస్థితులున్నాయో పరిశీలించి అవసరమైన మేరకు తొట్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరుగుతుంది. అలాగే సహాయ చర్యలకు సంబంధించి అన్ని రకాలుగా గేరప్ చేయడానికి పెద్దలు ఇచ్చిన సూచనలను తీసుకోవడం జరుగుతుంది. మ్యాన్ డేస్ ను ఇన్‌క్రీజ్ చేయాలని అడిగారు, ఆ ప్రోగ్రాముకు సంబంధించి ముఖ్యమంత్రిగారే క్లారిటీ ఇచ్చారు. దీనివరకే చూడకూడదని చెబుతున్నాం, అన్ని ప్రోగ్రామ్స్‌ను గేరప్ అయ్యాయి. అన్ని విధాలుగా పని చేస్తూ, అన్ని రకాలుగా యాక్టివిటీస్ టేకప్ చేస్తూ సహాయం చేసే కార్యక్రమం గేరప్ అయింది. కొత్త వర్క్స్ టేకప్ చేయడానికి అవకాశం లేదు కాబట్టి ఎక్కడైనా సభ్యులు చెప్పినటువంటి పరిస్థితులుంటే అప్పటికపుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించి చర్యలు తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

•

హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌కు గ్రాంట్ నిధులు విడుదల చేయడం లేదు. వాళ్లు తమ ఓన్ ఫండ్స్‌తో కార్యక్రమాలు చేసుకుంటున్నారు. మిడ్ డే మీల్స్ ఆది వారాలు, సమ్మర్ హాలిడేస్‌లో కూడా కంటిన్యూ చేయాలని బిజెపి సభ్యులు కోరారు. తప్పని సరిగా గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని కన్సిడర్ చేసి ఈ మిడ్ డే మీల్స్‌ను సమ్మర్ హాలిడేస్ లో కూడా కంటిన్యూ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, ఆ కార్యక్రమం చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. జిల్లాలలో అన్ని పార్టీల సభ్యులతో సమావేశాలు జరుగుతున్నాయి . ఈ విషయాన్ని ఎక్కువగా చర్చించడానికి, రెవ్యూ చేయడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. చిన్న చిన్న విషయాలు ఏవైనా వుంటే, ఏ ప్రాంతానికి చెందినవైనా సరే, అక్కడ చర్చకు వస్తాయి, సంబంధిత అధికారులతో డిస్కస్ చేయడం జరుగుతుంది. వారికి వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా అన్ని రకాలైన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వపరంగా ప్రయత్నాలు చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో ఆయా పార్టీలకు చెందిన కొంతమంది సభ్యులు ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్స్ అడుగుతామంటూ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు. )

MR. SPEAKER : No clarifications. The issue is closed. ప్రభుత్వపరంగా ఏమేమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పారు. That issue is closed. If you are not satisfied, register your protest. I have to close it. They(TDP) want to register their protest. Chandra Babu garu, if you are only on protest, please be brief.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలో కరువు చాలా తీవ్రంగా వుంది. దాని మీద మేము రెండు, మూడు రోజుల నుంచి చర్చిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించే పరిస్థితిలో లేదు. మేము అడిగిన డిమాండ్స్ మీద ఎటువంటి సమాధానం లేనందుకు ప్రొటెస్టు చేస్తున్నాం . 59 మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాలలో సమస్య వుందని త్రాగు నీటి కోసం మేము రూ. 230 కోట్లు అడిగితే రూ. 24 కోట్లు మాత్రమే ఇస్తున్నారు, ఇది ఏ మాత్రం చాలదు. గ్రామీణ ప్రాంతాలలో గాని, పట్టణ ప్రాంతాలలో గాని తాగునీటికి నిధులు ఇవ్వని దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాం . రాష్ట్రంలో ఉపాధి కల్పన లేక ఇతర ప్రాంతాలకు ప్రజలు వలస పోతున్నారు. మేము ఈ విషయం మీద ఎంత గట్టిగా చెప్పినా ప్రభుత్వానికి లెక్క లేకుండా పోయింది . రూ. 300 కోట్లు, 20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కోసం అడిగాం . అవసరమైతే అందరమూ కలిసి కేంద్రానికి రెకమెండ్ చేద్దాం, ఇక్కడొక తీర్మానం పాస్ చేద్దాం, మేము పూర్తిగా సహకరిస్తామని చెప్పినా విననందుకు నిరసన తెలుపుతున్నాం . కరువు పింఛన్లు అడుగుతున్నాం, కనీసం పది కేజీల బియ్యమైనా ఇవ్వమని అడుగుతున్నాం, అది కూడా ఇచ్చే పరిస్థితులో లేరు, దానికి మా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాం .

(ఈ దశలో ముఖ్యమంత్రి మరియు అధికార పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు లేచి హౌస్ నుంచి బయటకు వెళ్లిపోవడం జరిగింది)

రాష్ట్రంలో కరువు ఇంత తీవ్రంగా వుంటే వాళ్లు దాన్ని ఎంత నాన్‌సీరియస్‌గా తీసుకుంటున్నారో అర్థం అవుతోంది. దాని గురించి నేను మాట్లాడను. నోరులేని పశువులు చాలా అవస్థలు పడుతున్నాయి. వాటికి గడ్డి లేదు, నీరూ లేదు. దానికి సంబంధించి రూ. 50 కోట్లు ఇమ్మని అడిగాము, ఇవ్వకుండా బయటకు వెళ్లారు. కనీసం పశువుల క్యాంపులు ఏర్పాటు చేయమన్నాం, దానికి కూడా ఒప్పుకోలేదు. కొంతమంది పిల్లలు తిండిలేకుండా ఇబ్బందులు పడుతున్నారు, న్యూట్రీటియస్ ఫుడ్ కోసం డబ్బులు ఇవ్వమన్నాం, అది కూడా ఇవ్వలేదు. Forcible collections చేయవద్దని చెప్పాం, అది కూడా చేస్తున్నారు, తొమ్మిది గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇవ్వమని అడిగాం, అది కూడా ఇవ్వడం లేదు, వీటన్నింటికీ మా పార్టీ తరపున నిరసన వ్యక్తం

చేస్తున్నాం . 3శాతం రేటాఫ్ ఇంట్రెస్ట్ అంటే పావులా వడ్డీ గురించి చెప్పారు, ఆవిధంగా ఇవ్వమన్నాం, అది కూడా ఇవ్వడం లేదు, దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాం . ఆర్టిజాన్స్–చేతివృత్తులవారున్నారు, ముఖ్యంగా చేనేత కార్మికులెవరైతే వున్నారో వారి బతుకులు చాలా దుర్భరంగా వున్నాయి.

మ.2.10

చేనేత కార్మికుల బ్రతుకులు చాలా దుర్భరంగా , భయంకరంగా ఉన్నాయి. ఆకలి చావులు జరుగుతున్నాయి. స్పెషల్ ప్యాకేజి ఇవ్వని దానికి నిరసనగా , విద్యార్థుల ఫీజులు మాఫీ చేయని దానికి, ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో కరెంటు బకాయిలు మాఫీ చేయనిదానికి, ఆత్మహత్యలు, ఆకలి చావులకు డబ్బులు ఇవ్వని దానికి, ఈ ప్రభుత్వం కరువును హ్యాండిల్ చేయడంలో విఫలం అయినందుకు, ఏ మాత్రం పట్టించుకోనందుకు నిరసనగా, ఇంకా రెండు మూడు నెలలు రైతులు, రైతు కూలీలు బాధపడే పరిస్థితి వచ్చిందనే దానికి , ఈ విషయంలో మీ యొక్క మొండి వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

/తెలుగుదేశం సభ్యులు వాకౌట్ చేశారు/

శ్రీ జి.కిషన్ రెడ్డిః కరువుకు సంబంధించి, వలసలు నివారించడానికి యాక్షన్ ప్లాన్ ప్రకటించలేదు. కరువు తీవ్రతను ప్రభుత్వం గుర్తించలేదు. అనేక డిమాండ్స్, అఖిల పక్షం కమిటీలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మెస్ ఛార్జీలు అంగీకరించలేదు. అన్ని డిమాండ్స్ అంగీకరించలేదు. కాబట్టి బిజెపి పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

/బిజెపి పక్ష సభ్యులు వాకౌట్ చేశారు /

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కరువు చర్చను కూడా రాజకీయం చేస్తున్నారు. ఏదో సూచనలు ఇస్తారు, మరింత ఎఫెక్టివ్‌గా తీసుకోవడానికి ఉపయోగ పడుతుందని అనుకుంటే ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం దీనిని కూడా రాజకీయ వేదికగా మార్చాలని ప్రయత్నం చేసింది. ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం హయాంలో ఉన్న బకాయిలను ఇప్పుడు తీర్చాము. ఆ జిల్లాలో నిన్నటికి నిన్న రు.4 కోట్లు ఇస్తే బకాయిలు చెల్లించే కార్యక్రమం జరిగింది. రు.2.17 కోట్లు అవైలబుల్‌గా ఉన్నాయి. ఇది కేవలం వారి వైఫల్యం చాటిచెప్పినట్లుగా జరిగింది. ఈ రోజు జరిగిన చర్చలో మంచి అంశాలను తీసుకోవడం జరుగుతుంది. తెలుగుదేశం వాదనలు కేవలం దురుద్దేశపూరితమైనవి తప్ప ఎలాంటి వాస్తవం లేదు. బీద వాళ్లకు సంబంధించి చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. డ్రింకింగ్ వాటర్‌కు నిధులు అవైలబుల్‌గా ఉన్నాయి. ఇతర ప్రాంతాలలో మాన్ డేస్ పెంచడానికి అన్ని సహాయక కార్యక్రమాలకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. సరైన దిశగా ఈ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House adjourned at 2.13 p.m. to meet again at 4.30 p.m.)

**(The House Re-assembled at 4-30 PM with Hon'ble Speaker in the Chair)**

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXX** **(30)** – సహకారం
అభ్యర్థన నెం. **XXVII** **(27)** – వ్యవసాయం
అభ్యర్థన నెం. **XXVIII** **(28)** – పశుసంవర్థక మరియు మత్స్య పరిశ్రమ
అభ్యర్థన నెం. **XXXVIII** **(38)** – పౌరసరఫరాల నిర్వహణ

(కొనసాగింపు)

MR. SPEAKER : Now, discussion on Demands. సుబ్బారాయుడు గారూ, మనం డిమాండ్స్‌లో వున్నాము. డిమాండ్స్‌లో ఇనీషియేషన్, వైండింగ్ అప్ వుండదనే విషయం మీకు కూడా తెలుసు. It will there only in the Budget and discussion Appropriation Bill. రిప్లయ్ తరువాత any clarification, I will give you. Subbarayudu garu, I am again enlightening you. నేను మరలా అవగాహన పరచడానికి డిమాండ్స్‌లో ఎప్పుడూ ఇనీషియేషన్, వైండింగ్ అప్ అనేది వుండదు. డిమాండ్స్‌లో వుండదు.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం ): అధ్యక్షా, అసెంబ్లీ ప్రాక్టీసెస్‌లో మనం ప్రతి డిమాండ్ మీద ఇనీషియేషన్ చేస్తున్నాము, వైండింగ్ అప్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో ఎప్పుడూ కూడా ఇనీషియేషన్, వైండింగ్ అప్ వుండదు. Initiation and Winding up are only on Budget and on the Appropriation Bill.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, తమరు లేరు. I want to bring to your notice. Last three days back ఇదే డిమాండ్స్ పైన డిస్కషన్ జరిగినప్పుడు, ఇనీషియేషన్ చేయవలసినటువంటి టిడిపి., వారు ఎవరూ లేకుండా పోతే ఇక్కడ నుండి అంటే అధికార పక్షం నుండి మాట్లాడవలసి వచ్చింది. సరే, మళ్లీ ఆలస్యంగా వచ్చినప్పుడు మాట్లాడారు. చివరిలో మీరు మాట్లాడండి అని వారికి అవకాశం ఇచ్చారు. ఎంత సమయమైనా ఈ రోజున అయిపోవాలని అన్నారు. Mood of the Houseని బట్టి పోవాలని చెప్పి మిత్రులు శ్రీ పి. కేశవ్ గారు అన్నారు. అప్పుడు entire mood of the house కంప్లీట్ చేయాలని అన్నారు. వారు మాట్లాడడానికి ఎవరూ రెడీగా లేరో, ఇంకొకటో జరిగింది.

( అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : ఒక్క నిమిషం అధ్యక్షా. తెలుగు దేశం పార్టీ నుండి ఇచ్చిన స్పీకర్స్‌లో మనోహర్ గారు వైండింగ్ అప్ చేస్తారని ఇచ్చారు. మనోహర్ గారు వైండింగ్ అప్ చేస్తారని ఇచ్చిన తరువాత మనోహర్ గారిని ప్యానెల్ స్పీకర్ గారు రిక్వెస్ట్ చేశారు. As requested so many times మీరు వైండింగ్ అప్ చేయండి రఘువీరారెడ్డి గారు చెప్పినట్లు అని అన్నారు. మీరు కనుక ఇప్పుడు వైండింగ్ అప్ చేయకపోతే క్లోజ్ చేసి రిప్లయ్‌సికి వెళ్లిపోతామని చెప్పారు. కాని so many requests ఛైర్ నుండి చేసిన తరువాత కూడా they have not come forward. Treating that ...మీరెవరూ మాట్లాడడానికి ఇష్టం లేదనుకునేటట్లుగా రిప్లయ్స్ ఇవ్వాలనే దాని మీద ఆ రోజున స్పీకర్ గారు చెప్పారు.

MR. SPEAKER : మీరు ఐదు నిమిషాలని అన్నారు. But I will give you ten minutes.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, నేను సబ్జెక్ట్ చెబుతాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, ఈ రోజున అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నటువంటి కోఆపరేటివ్, అగ్రికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్, సివిల్ సప్లయిస్ డిమాండ్స్ మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు అభినందనలు తెలియపరుస్తున్నాను. ఈ రోజు ఉదయం డ్రౌట్ పైన డిస్కషన్ జరిగింది. ఈనాడు మనకున్న సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ముఖ్యంగా ఈ డిమాండ్స్‌ను మనం ఎంత వరకు సరైనటువంటి రీతిలో నిర్వహించగలుగుతాము? ఏదైతే ప్రధానంగా అగ్రికల్చర్ విషయంలో మనం ఎంత వరకు ప్రభుత్వ పరంగా ముందుకు వెళతామనేటటువంటి విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళితే, ఎంత త్వరితగతిన రాష్ట్రంలో సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం వుంటుందని మీ ద్వారా ముందుగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎన్నికల సమయంలో అనేక రకమైనటువంటి హామీలను ఈనాడు వున్న నూతన ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఆనాడు వ్యవసాయానికి అభివృద్ధి రేటు ఆరు శాతం సాధిస్తామని చెప్పడం జరిగింది. బిందు సేద్యానికి, తుంపర సేద్యానికి తొంభై శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పడం జరిగింది. వ్యవసాయదారులకు మార్కెటింగ్ సెస్‌ను నాలుగు శాతం నుండి రెండు శాతానికి తగ్గిస్తామని చెప్పడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, క్రిమి సంహారక మందులు, పురుగు మందులు ఇస్తామని చెప్పడం జరిగింది. వ్యవసాయ రంగానికి ఇచ్చిన రుణాలపై ఆరు శాతం ప్రభుత్వ సబ్సిడీ ఇస్తామని చెప్పడం జరిగింది. సహకార రంగానికి ఇచ్చినటువంటి రుణాలు ఏవైతే పెండింగ్‌లో వున్నాయో, వాటిన్నింటినీ కూడా వన్ టైం సెటిల్‌మెంట్ చేస్తామని ఆనాడు చెప్పడం జరిగింది. సూక్ష్మ నీటి పారుదల పథకం సాయంతో 5.5 లక్షల హెక్టార్లకు నీరు అందించడానికి వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో ఒక వెయ్యి అరవై కోట్ల రూపాయలను కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మినిష్టరు గారు చెబుతూ వరి దిగుబడిని హెక్టారుకు 2,980 కిలోల నుండి 4,000 కిలోల వరకు పెంచుతామని చెప్పడం జరిగింది. చెరకు దిగుబడిని హెక్టారుకు 80 మెట్రిక్ టన్నుల నుండి 110 మెట్రిక్ టన్నులకు మూడు సంవత్సరముల లోపల తీసుకువస్తామని ఆ రోజున చెప్పడం జరిగింది. ప్రత్యేక తోటల పెంపకానికి ఒక బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. కూరగాయలు, పండ్ల వినియోగానికి అనుగుణంగా మల్చడానికి, శుద్ధి చేయడానకి ఈ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో సపరేట్‌గా వాటికి కూడా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎవరైనా రైతు సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నట్లయితే వారికి ఒక లక్షా యాభై వేల రూపాయలు ఇస్తామని ఆ రోజున చెప్పడం జరిగింది. అదే విధంగా అధికారంలోకి వచ్చిన తరువాత మెరుగైన వ్యవసాయ పద్ధతుల ద్వారా టెక్నాలజీ కమీషన్‌ను ఏర్పాటు చేసి ప్రొడక్షన్‌ను నలభై శాతం పెంపు చేసే దానికి కృషి చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటు చెల్లింపులపై మారిటోరియం ప్రకటించారు. అదే విధంగా ఒక లక్షా యాభై వేల రూపాయల ప్యాకేజీని ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి, గౌరవ ప్రధాన మంత్రి గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు యాభై వేల రూపాయలను అదనంగా ఇచ్చి రెండు లక్షల రూపాయల వరకూ ఇస్తామని చెప్పడం జరిగింది. హెల్ప్ లైన్ ద్వారా ఆత్మహత్యా పరిస్థితి వున్నదని ఫోన్ ద్వారా చెప్పినా, వారికి వెంటనే ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వివిధ సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటనలను ఒకసారి చదువుతాను అధ్యక్షా. ఎవరైనా ఆత్మహత్య చేసుకొని, ప్రాణాలు తీసుకుంటే దానికి యంఆర్వో., ది బాధ్యత. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మూడు వేల మంది వరకూ ఆత్మహత్యలు చేసుకున్న రైతులు వున్నారు. ఆ లెక్కలు ఆరా తీయమని ముఖ్యమంత్రి గారు ఆనాడు ఆదేశించారు. ఉచిత విద్యుత్‌ను అన్ని వర్గాల వారికి ఇస్తామని అన్నారు. రైతన్నలు ఆత్మహత్యలు వద్దు, ఒక్క ఫోన్ చేయండి చాలు, మీరు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి కొనసాగితే ...

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : సుబ్బారాయుడు గారూ, మీరు కొనసాగించండి. You have loosing the time.

శ్రీ కె. సుబ్బారాయుడు : వినండి, నేను ఏమీ కామెంట్ చేయడం లేదు. మీరన్న విషయాలను ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే మనమంతా మనుషులమే. మీరు కూడా మానవులే. రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి కొనసాగితే అది నా పాలనకు మాయని మచ్చ అని ఎవరు అన్నారు? గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు అన్నారు.

సా. 4.40

అధ్యక్షా, 24 మే 31న రాజశేఖర రెడ్డి గారు అన్నారు. రైతులకు లెటర్ రాసారు. అదే విధంగా తల్లిదండ్రులు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని రోశయ్య గారు పోస్టర్స్ వేయించారు.

(ఇంటరప్షన్స్)

రైతుల ఆత్మహత్యల మీద న్యాయవిచారణ, పావలా వడీకే రైతు రుణాలు ఇన్ని చెప్పిన తరువాత వ్యవసాయ బడ్జెట్ చూస్తే గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం నలభై కోట్ల రూపాయలు తగ్గించిన మాట వాస్తవమా కాదా? గత సంవత్సరం రు.933 కోట్లు అగ్రికల్చర్ బడ్జెట్ క్రింద ఇస్తే ఈ సంవత్సరం రు. 893 కోట్లు ఇచ్చారు. ఇది టోటల్‌గా మన బడ్జెట్‌లో కేవలం 2.85 శాతం అన్న విషయాన్ని గమనించాలి. అదే విధంగా ఎన్నికల ప్రణాళికలో వ్యవసాయ రంగంలో 6 శాతం అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. కాని ఈరోజున -5.56 శాతానికి అభివృద్ధి పడిపోయింది. అది వాస్తవమా కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. నేను వారిచ్చిన సమాచారాన్ని బట్టి చెబుతున్నాను. 2002-03 వ సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రమారమి 50 మి.మి వర్షపాతం అధికంగా వచ్చింది. అంటే 8 శాతం అధికంగా వచ్చింది. దానిగురించి వచ్చినటువంటి అడ్వాంటేజ్ చెబుతున్నాను. 2004-05 వ సంవత్సరంలో వర్షాలు చాలా విస్తారంగా కురవడం మూలంగా రెండు లక్షల 58 వేల హెక్టార్ల పంట అదనంగా సాగు అయ్యాయి. టోటల్ సాగులో 5 శాతం అన్నమాట. అదే విధంగా ఒక విచారకరమైన విషయం ఏమిటంటే, శ్రీశైలం ప్రాజెక్టులో గత పది సంవత్సరాలలో ఏనాడు లేని విధంగా మొత్తం ఒక దశలో రిజర్వాయర్ పూర్తిగా 885 అడుగులు నిండి నీటితో కళకళలాడిన మాట వాస్తవమా, కాదా? నేను మొన్నటి వరకు సామెతలు నమ్మేవాడిని కాదు. దేవుడు వరమిస్తే, పూజారి అడ్డుకున్నాడంట. ఏదో పెద్దలు మామూలుగా చెప్పారు కాని, ఇది ఆచరణలో సాధ్యం కాదని అనుకునేవాడిని. ఈరోజు మొట్టమొదటి సారిగా నమ్ముతున్నాను. దేవుడు మనకి వరం ఇచ్చాడు, మన ప్రాజెక్టులకు చక్కగా నీరు వచ్చింది. కాని, ప్రాజెక్టులలో నీరు కాలువలలోకి ప్రవహించడానికి గౌరవ ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు అడ్డుకోవడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. లాస్ట్ ఇయర్ నీటి మట్టం చూస్తే 531 అడుగులుంది. మేమున్నప్పుడు 505 అడుగులుంది. 1.3.2000 కి శ్రీశైలం 840 అడుగులుంటే, క్రిందటి సంవత్సరం 1.3.2004 నాటికి 774 అడుగులుంది. 1.3.2005 రోజున సాగర్ 505.70 అడుగులుంది. లాస్ట్ ఇయర్ అదే రోజున 502 అడుగులుంది. గత పది సంవత్సరాలలో శ్రీశైలంలో ఎప్పుడూ ఇంత నీరు రాలేదు. 1994 నుండి 2003 వరకు మేము అధికారంలో ఉన్నాము. అన్ని సంవత్సరాలలో కూడా కృష్ణా డెల్టాకు జూన్ మొదటి పక్షంలో నీరు విడుదల చేసాము. నాగార్జున సాగర్ కు జూలైకి రెండవ పక్షంలో నీరు విడుదల చెయ్యడం జరిగింది. ఈరోజున రిజర్వాయర్‌లో సరిపడ నీరు ఉంది. కృష్ణా డెల్టాకి సాగర్ డెల్టాకి లేట్ చెయ్యడానికి కారణం ఏమిటి? మీరు నీటిని ఇన్ టైంలో రిలీజ్ చెయ్యలేకపోవడం మూలంగా మనకు వచ్చినటువంటి ప్రొడక్షన్ బాగా తగ్గిందని తెలియపరుస్తున్నాను. మన స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన ఎకనామిక్ సర్వే 2003-04 ఖరీఫ్ పంట కాలంలో ఆహార ధాన్యాలు 42 లక్షల 3 వేల హెక్టార్లలో సాగు చెయ్యగా 2004-05 ఖరీఫ్ పంట కాలంలో 38 లక్షల 91 హెక్టార్లలో సాగు అయ్యింది. అలాగే 2003-04 కన్నా 2004-05 లో నాలుగు లక్షల పన్నెండు వేల హెక్టర్లలో సాగు తగ్గినటువంటి విషయం వాస్తవమా, కాదా? ఆ విధంగా 9.6 శాతం సాగు తగ్గిందనే మాట వాస్తవమా, కాదా?

అధ్యక్షా, క్రిందటి సంవత్సరం ఖరీఫ్ కాలంలో వరి పంట 21 లక్షల 9 వేల హెక్టార్లలో వేస్తే ఈ సంవత్సరం 20 లక్షల 90 వేల హెక్టార్లకే పరిమితమైన విషయం వాస్తవమా కాదా? అదే విధంగా నార్మల్‌గా రబీ పంట కాలంలో ఆహార ధాన్యాలు 25 లక్షల 77 వేల హెక్టార్లు కాగా, ఈ సంవత్సరం రబీ పంట 21 లక్షల 90 వేల హెక్టార్లలో సాగు అయిన విషయం వాస్తవమా కాదా? అంటే 15 శాతం రబీ పంటలో ఆహార ధాన్యాల పంటలు తగ్గినటువంటి విషయం వాస్తవమా, కాదా? నార్మల్‌గా రబీ కాలంలో వరి పంట పది లక్షల డబ్బె ఆరు వేల హెక్టార్లలో సాగు అయితే, ఈ సంవత్సరం 8 లక్షల 36 వేల హెక్టార్లలో సాగు అయిన విషయం

వాస్తవమా, కాదా? అనగా రెండు లక్షల నలభై వేల హెక్టార్లు అంటే, వరిలో 22 శాతం తగ్గినటువంటి విషయం వాస్తవమా, కాదా? 2003-04 ఖరీఫ్ పంట కాలంలో ఆహార ధాన్యాలు 86 లక్షల 49 వేల టన్నులు ఉత్పత్తి అయితే , 2004-05 ఖరీఫ్ పంట కాలంలో 77 లక్షల 80 వేల టన్నులు ఉత్పత్తి అయ్యింది. అంటే పది శాతం ప్రొడక్షన్ తగ్గినటువంటి మాట వాస్తవమా, కాదా? వరి ధాన్యం 2003-04 ఖరీఫ్ కాలంలో 58 లక్షల రెండు వేల టన్నులు ఉత్పత్తి చేస్తే 2004-05 సంవత్సరంలో 56 లక్షల 97 వేల టన్నులంటే 2.5 శాతం తగ్గినటువంటి విషయం వాస్తవమా, కాదా? రిజర్వాయర్‌లో కావలసినంత నీరు ఉండి కూడా నీటి యాజమాన్యం వద్ద సరైన మేనేజ్‌మెంట్ లేక ...

(బెల్)

సార్, ఇది ప్రధానమైనటువంటి డిమాండ్ . ఉన్నటువంటి విషయాలను తెలియపరుస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని ఒక్క మాట కూడా అనలేదు.

మిస్టర్ స్పీకర్: మీ అభిప్రాయాల్ని చెప్పండి. తొందరగా పూర్తి చెయ్యండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, శ్రీశైలం రిజర్వాయర్ కనీస స్థాయికి నీటి మట్టాన్ని 854 అడుగుల నీరు ఇస్తామని జి.ఒ. నెం . 170 ఇష్యూ చేసారు. ఇది కొత్త ప్రాంతీయ విధానానికి రాజశేఖర రెడ్డి గారు తెర లేపినట్లు అవుతుందని తెలియపరుస్తున్నాను. అదే విధంగా కృష్ణా జిల్లాకి సంబంధించి మంత్రి గారు చెప్పారు. మరో మూడేళ్ల వరకు డెల్టాలో రెండవ పంటకి నీరిచ్చే ప్రసక్తి లేదని అన్నారు. పులిచింతల నిర్మాణం అయితే తప్ప కృష్ణా జిల్లాలో రెండవ పంటకు నీరిచ్చే ప్రసక్తే లేదని కృష్ణా జిల్లాకు సంబంధించిన మంత్రి గారు అన్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, మీ ద్వారా వారిని అడుగుతున్న విషయం ఏమిటంటే, గత నాలుగైదు సంవత్సరాలుగా డెల్టా క్రింద రెండవ పంటకు నీరు ఎప్పుడిచ్చారో చెప్పమనండి. నాలుగు సంవత్సరాలలో ఎప్పుడైనా రెండవ పంటకు నీరిచ్చిన సంధర్బం ఉందా?

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి అన్ని తెలిసే మాట్లాడుతున్నారు. రెండవ పంట అనవసరం. అసలు మొదటి పంటకు ఎప్పుడైనా ఇచ్చారా, చెప్పమనండి. ఈ సంవత్సరం ఇంత నీరు పెట్టుకొని రిజర్వాయర్‌లో మొదటి పంటకు ఎప్పుడిచ్చారు, రెండవ పంట అంటున్నారు కాని. శ్రీశైలం రిజర్వాయర్‌లో 850 అడుగులు నీరున్నప్పటికీ ఇవ్వకపోవడం వల్ల కృష్ణా జిల్లా ప్రాంత రైతులకు అన్యాయం చెయ్యడమే తప్ప మరొకటి కాదు. ముఖ్యంగా ఈరోజున కృష్ణా డెల్టాకు రెండవ క్రాప్‌కి నీరు ఇవ్వకపోవడం మూలంగా 21 లక్షల టన్నుల ధాన్యానికి నష్టం జరిగింది. దాని విలువ సుమారు ఇరవై వేల కోట్లు. వీటన్నింటి కోసం వ్యవసాయోత్పత్తుల మీద 5.63 తగ్గుదల కనిపించింది. ఈ తగ్గుదలకి కారణం వాటర్ మేనేజ్‌మెంట్ లోపం మూలంగా ఆ విధంగా జరిగింది. వ్యవసాయ కూలీలు పని లేకుండా వలసలు పోతున్నారు. కృష్ణా జిల్లాలో కూడా ఈరోజున కూలీలు ఇతర జిల్లాలకి, దేశాలకి వలస వెళ్లినటువంటి హీనమైన పరిస్థితి మొట్టమొదటి సారిగా మీ ప్రభుత్వంలో జరిగింది. అదే విధంగా ఎన్నికల ముందు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రెండు పంటలని, మొదటి పంటకే నీళ్లు లేవు, రెండు పంటలు ఎలాగున్నా! గతంలో వర్షాలు పడకపోతే, దాన్ని కూడా రాజకీయం చేసారు. ఎక్కడికక్కడ రైతులను రెచ్చగొట్టారు.
సా 4.50

1960 జూన్ 15 వ తేదీన జారీ చేసిన జి.ఓ ప్రకారం శ్రీశైలం జలాశయంలో కనీస నీటిమట్టం 834 అడుగులు ఉందని ఆ రోజు చెప్పడం జరిగింది. ఆ జి.ఓను మార్పు చేసి మళ్లీ అదే ఇక్కడ చెప్పారు. అదే విధంగా నీటి లెవల్ తక్కువ ఉన్నప్పటికీ

సాధ్యమైనంతగా before last year కానీ అంతకు ముందు కానీ వీలైనంత ఎక్కువ ప్రాంతాలకు రెండవ పంటకు నీరు ఇచ్చే విధంగా ప్రయత్నం చేశాము. రైతులను ఆదుకున్నాము. రైతులకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. 150 టి.ఎమ్.సి లు ఉన్నప్పుడు కూడా రెండవ పంటకు నీరు ఇచ్చి పంటలు పండించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. అంతకన్నా ఎక్కువ నీరు పెట్టుకుని కూడా ఈరోజు రెండవ పంటకు నీరు ఇవ్వము అని ఎందుకు చెబుతున్నారో మాకు అర్థం కావడం లేదు.

ఎరువులు, పురుగు మందుల విషయానికి వస్తే ముఖ్యంగా ఎరువుల విషయం మనం చూసినప్పుడు రాష్ట్రం మొత్తం మీద రబీలో 9.50 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంది. మీరు వినాలి. చాలా ఇంపార్టెంట్. కానీ మీరు 6.64 లక్షల టన్నులు మాత్రమే సప్లయ్ చేశారు. దీని వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం ఏమంటే మన రాష్ట్రానికి రావలసిన కోటాను నిలిపివేసి హర్యానా, బీహార్, జార్ఖండ్‌లలో ఎన్నికలు జరుగుతున్నాయని మనకు రావలసిన కోటా అంతా అక్కడ డంప్ చేయడం జరిగింది. దీనికి యు.పి.ఎ ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఒరిజినల్‌గా ఒక బస్తా యూరియా ధర రు.250.80 లకు విక్రయించవలసి ఉండగా ఈనాడు మార్కెట్‌లో బస్తాకు రు.300 లు 325 లు పెట్టినా దొరకడం లేదు. నేనే కాదు. ఇక్కడ చాలామంది రైతులు ఉన్నారు. వారిని అడగండి చెబుతారు. ఎన్నికలు వస్తున్నాయని గతంలో ఎన్నడూ లేని విధంగా ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా నకిలీ ఎరువులు పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి వస్తున్నాయి. జింక్ సల్ఫేట్ విషయంలో మనం చూసినట్లయితే మా ప్రభుత్వం అధికారంలో ఉండగా వెనుకబడిన ప్రాంతాలైన అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో జింక్ సల్ఫేట్, జిప్సం 90 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరిగింది. దానిని ఈ రోజు 50 శాతం తగ్గించిన విషయం వాస్తవం ఔనా, కాదా? కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పాలి. మీ జిల్లా కూడా ఉంది ఇందులో.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:-సుబ్బారాయుడు గారు కన్‌క్లూడ్ చేయండి. మొదలు 5 నిముషాలు అన్నారు. 10, 20 నిముషాలు అయిపోయింది.

శ్రీ కె. సుబ్బారాయుడు:- కొంచెం సహకరించండి. నేను ఎక్కడా డీవియేట్ కావడం లేదు. రైతుల ఆత్మహత్యలు అధ్యక్షా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 9 నెలల కాలంలో274 అంటే రోజుకు సగటున 8 నుంచి 9 ఆత్మహత్యలు. అంటే మే 14 నుంచి ఫిబ్రవరి 19 వరకు జరిగాయి. మా లెక్కల ప్రకారం 2227 మంది ఆత్మహత్య చేసుకున్నారు. గతంలో ఇప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అప్పుడు లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. తెలుగు దేశం పార్టీ హయాములో మూడు వేలు జరిగాయి అన్నారు. మేము కాదన్నాము. వెరిఫై చేయమన్నాము. లెక్కలన్నీ తీయమన్నారు. ఎన్ని లెక్కలు వేసినా కానీ తేలింది లేదు. ఏదో విధంగా నెంబరు పెంచడానికి అన్ని రకాలుగా తంటాలు పడ్డారు. కానీ నెంబరు పెరగలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు రు.1.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము అన్నారు. 1.7.98 నుంచి వర్తింప చేస్తాము అన్నారు. 13.5.2004 వరకు మూడు వేల మందికి వర్తింప చేస్తాము అన్నారు. వారందరికీ ప్యాకేజీ ఇస్తామని పదే పదే స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆత్మహత్యలు చేసుకున్న వారికే కాక ఆత్మహత్యలకు పాల్పడే వారికి కూడా ఆత్మహత్య చేసుకోకుండా నివారించడానికి 'హెల్ప్‌లైన్' లో వారికి కూడా రు.1.50 లు ప్యాకేజీ ఇస్తామని ప్రకటించారు. ఈ రెండు చర్యలతోబాటు మొట్టమొదటి సారి మన రాష్ట్రానికి పర్యటనకు వచ్చిన గౌరవ ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్ గారు ఆత్మహత్యల విషయం తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించే రు.1.50 లక్షల సహాయమే కాక మరో రు.50 వేలు కేంద్రం ఇస్తుంది అని చెప్పి ఆ విధంగా రు.2.00 లక్షలు చేశారు. ఎక్స్ గ్రేషియా ఇంతవరకూ ఇవ్వలేదు. అసలు ఎన్ని ఆత్మహత్యలు జరిగాయి? ఎంత మందికి ఎక్స్‌గ్రేషియా చెల్లించారు? మంత్రి గారు ఎప్పుడైనా రెవ్యూ చేశారా, లేదా అన్నది కూడా చెప్పాలి. మంత్రి గారు ఎప్పుడూ రెవ్యూ చేసిన పాపాన పోలేదు. రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వ లెక్కలలో పొంతన లేదు. జూన్

నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అప్పటి వరకు జరిగిన రైతుల ఆత్మహత్యల వివరాలు తెలుగు దేశం పార్టీ స్పీకరు గారి ద్వారా ప్రభుత్వానికి అందజేశాము.

మిస్టర్ స్పీకర్:– పూర్తి చేయండి. రెండు నిముషాలలో కంప్లీట్ చేయకపోతే మైకు ఆపుచేసేస్తాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:– జూన్ నెల వరకు ఎంతమంది చనిపోయారు అన్నది అడ్రసులతో సహా మీ ద్వారా ప్రభుత్వానికి అందించాము. దానికి సమాధానం లేదు. ప్రభుత్వం స్పందించ లేదు. తరువాత టిడిపి మరోసారి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల వివరాలను ఛీఫ్ సెక్రటరీ గారికి లిస్ట్ ఇవ్వడం జరిగింది. అక్కడ నుంచీ కూడా స్పందన లేదు. ఉదాహరణకు – మా జిల్లా వెస్ట్ గోదావరిలో 29 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఆరుగురికి మాత్రమే రు.1.50 లు ప్యాకేజీ ఇచ్చారు. వారిలో ఒక్కరికే అదనంగా రు.50 వేలు సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్ ఇచ్చారు. అన్ని జిల్లాల్లో అదే పరిస్థితి. మరి మిగిలిన వారి సంగతి ఏమిటి? అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన రు.1.50 లక్షల ప్యాకేజీలో రు.50 వేలు రైతులు చేసిన అప్పుల బాకీ చెల్లించడానికి కేటాయించగా మిగతా లక్ష రూపాయలు స్థానిక ఎమ్.ఆర్.ఓ తో జాయింట్ ఎకౌంట్ క్రింద డిపాజిట్ చేసి రైతు కుటుంబానికి అందిస్తాము అన్నారు. ఎమ్.ఆర్.ఓ పేరిట జాయింట్ ఎకౌంట్ తెరవాలని తీసుకున్న నిర్ణయం అవినీతికి ఆస్కారం కలిగించింది. అధికారులు వేసే సవాలక్ష ప్రశ్నలకు వారు సమాధానం చెప్పలేక చస్తున్నారు. నేను డైరెక్టుగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ప్రభుత్వం ప్రకటించిన రు.1.50 లక్షల ప్యాకేజీ ఎంతమందికి ఇచ్చారు? ఆ ప్యాకేజీలో భాగంగా లక్ష రూపాయల డిపాజిట్‌లలో ఎన్ని కుటుంబాలు ఏ మేరకు వినియోగించుకున్నారో లెక్కలు చెప్పాలి. ప్రభుత్వం ప్రకటించిన హెల్ప్‌లైన్ ఎంతమంది ఆశించారో చెప్పలేదు. ఆశించిన వారిలో ఎంతమందికి సహాయం అందించారో చెప్పలేదు. సహాయం అందక ఎంతమంది చనిపోయారు? వీటి వివరాలు ప్రభుత్వం అందించాలి. ఆత్మహత్యల సంఖ్యపై పొంతన లేని వ్యాఖ్య లు ఉన్నాయి. 19.9.2004 న వ్యవసాయ శాఖ కమిషనర్ గారు పత్రికల వారితో మాట్లాడుతూ 1998 జులై 1 నుంచి 2004 మే, 13 వరకు టి.డి.పి హయాములో 551 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని చెప్పడం జరిగింది. అంటే 72 నెలల కాలంలో 551 మంది రైతులు చనిపోయారు అని అధికారికంగా ప్రకటించారు. వారికి రు.8.26 కోట్లు చెల్లించారు అని తెలియజేశారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మే 14 నుంచి సెప్టెంబర్ 13 వరకు 391 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా అందులో 285 కేసుల్లో రు.4.72 కోట్లు చెల్లించింది అని తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య 912 అని ఇందులో రైతుల కేసులు 447 అని అక్టోబరు 13 న వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరా రెడ్డి గారు చెప్పారు. అంటే సెప్టెంబరు 13 నుంచి అక్టోబరు 12 వరకు నెల రోజులలో 391 నుంచి 912 అంటే నెల రోజులలోనే 521 మంది ఆత్మహత్య చేసుకున్నారు అని గౌరవ మంత్రి గారు ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్:– Thank you Subbarayudi garu. Next Sunitha Laxma Reddy. మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కె. సుబ్బరాయుడు:– ఇదేమిట సర్? మీరు నాకు అవకాశం ఇవ్వాలి. మధ్యలో ఆపేస్తే ఎలా? మీరు అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:– మొదలు మీరు 5 నిముషాలు అన్నారు. ఆ తరువాత 10 నిముషాలు అన్నారు. అరగంట అయింది. I am sorry. నేను ఇవ్వలేను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- అధ్యక్షా, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పౌరసరఫరాల పద్దుల మీద నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ,ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. సుబ్బారాయుడు:- సర్, సర్ ---

మిస్టర్ స్పీకర్:- సుబ్బారాయుడు గారూ మీరు సీనియర్ మెంబర్. మీరు మళ్లీ క్లారిఫికేషన్స్‌లో అడగండి. ఇప్పటికి అరగంట టైమ్ తీసుకున్నారు. కూర్చోండి. You will not be allowed.

(అంతరాయం)

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- నవమాసాల నవ్య ప్రభుత్వం నాణ్యమైన పరిపాలనకు నిదర్శనం.

(అంతరాయం)

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు:- సర్ మీరు అర్థం చేసుకోవాలి. కొంచెం టైమ్ ఇవ్వండి. నేను ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్:- మీకు టైమ్ ఇచ్చినా కంప్లీట్ చేయడం లేదు. మీరు 5 నిముషాలు అన్నారు. 10 నిముషాలు తీసుకున్నారు. అరగంట అయింది. మీరు రెండు నిముషాలలో ముగించకపోతే మైకు కటాఫ్ అవుతుంది.

సా. 5.00

అధ్యక్షా, 2003 సంవత్సరంలో సెంట్రల్ మినిస్టర్ శరద్ పవార్ గారు పార్లమెంట్‌లో ఎనౌన్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 1999 నుండి 2003 వరకు 299 మంది రైతులు చనిపోయినట్లుగా వారు చెప్పారు. మరొక విషయం ఏమంటే అక్రమ కనెక్షన్స్ పేరిట కొన్ని వ్యవసాయ కనెక్షన్స్‌ను తొలగించడం వల్ల ఆ తీగలు పట్టుకొని కొందరు రైతులు చనిపోయారు. ' ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లుగా ' చనిపోయిన రైతుల కుటుంబాలకు డబ్బు యివ్వడం లేదు కాని 'ఎవరైనా చచ్చిపోతారేమో, మాకు చెప్పండి. మేము డబ్బు యిస్తాము ' అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం ? ఏకసభ్య కమిషన్ చెప్పింది 1064 మంది చనిపోయినట్లుగా.

మిస్టర్ స్పీకర్: మీరు క్లారిఫికేషన్స్ సందర్భంగా అడగండి సుబ్బారాయుడు గారూ .

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, విత్తనాల సబ్సిడీ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. ముందు 90 శాతం సబ్సిడీ యిస్తామని యిప్పుడు 50 శాతం మాత్రమే సబ్సిడీ యిస్తున్నారు. రుణాల విషయంలో కోఆపరేటివ్ వ్యవస్థ రుణాలు రు. 1400 కోట్లు రిషెడ్యూల్ చేయడానికి అవకాశం వుంది. కానీ ప్రభుత్వం చెల్లించవలసిన రు.250 కో ట్లు చెల్లించకపోవడం వల్ల ఆ రుణాలు రాకుండా పోయాయి. పావలా వడ్డీ అని చెప్పారు. పావలా వడ్డీకి ఏ ఒక్క రైతుకు రుణం దొరకడం లేదు. 2005-06 సంవత్సరపు బడ్జెట్‌లో పావలా వడ్డీ రుణం కోసం ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. గౌరవ మంత్రివర్యులు ఆనాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు మైక్రో యిరిగేషన్ గురించి మాట్లాడారు. ఈ సిస్టమ్స్ రైతులకు డైరెక్టుగా యివ్వండని, పది శాతం డబ్బుతో వారు చేసుకుంటారని ఆనాడన్నారు. ఈనాడు 20 శాతానికి పెంచారు. అధ్యక్షా, అదే విధంగా మేఘమధనం . వర్షాల సంగతి ఎలా వున్నా ఏప్రిల్ నెలకల్లా తీవ్రంగా ఎండలు వస్తున్నాయి. మాకు సునామీ వచ్చింది. అన్ని ప్రాంతాలలో ఎండలు తీవ్రంగా వున్నాయి. అదే విధంగా గిట్టుబాటు ధరల విషయం చూస్తే ప్రత్తికి క్వింటాల్ ధర ఈనాడు రు.

1600 నుండి రు. 1700 వరకు వుంది. అధ్యక్షా, గత సంవత్సరం ప్రత్తిని ఏ ధరకు అమ్మారో తమకు తెలుసు. గత సంవత్సరం రు. 2000 నుండి రు.2500 వరకు క్వింటాల్ పత్తికి ధర వచ్చింది. ఈనాడు ప్రత్తిలోనే రు. 1800 కోట్ల 90 లక్షలు నష్టపోయారు. మిర్చిని ఆనాడు మార్క్‌ఫెడ్ ద్వారా రు. 2700కి కొనిపించాము. ఈనాడు కేవలం ప్రభుత్వ విధానం వల్లనే గతసంవత్సరం కంటే ఈ సంవత్సరం మిర్చికి రు. 1400 తక్కువ ధర వచ్చిన విషయం మీ ద్వారా తెలియపరుస్తున్నాము. నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు సునామీ వల్ల మత్స్యకారులు ఎంతో నష్టపోయారు. సునామీ అంటే మన తాతలకు, తండ్రులకు తెలియని విషయం . మనం కూడా సునామీ వచ్చిన తరువాతనే మొట్టమొదటిసారిగా పేరు విన్నాము. సైక్లోన్, ఉప్పెనలను గురించి తెలుసే గాని సునామీ గురించి తెలియదు. సునామీ వల్ల మన రాష్ట్రంలో 105 మంది చనిపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు సునామీ పీడిత ప్రాంతాలన్నింటికి వచ్చి చూసినందుకు చాలా సంతోషం . వారు ఆనాడు చెప్పారు, సునామీ వల్ల పడవలు, నావలు, తెప్పలు, నెట్స్, బోట్స్, ఫైబర్ బోట్స్, యితర పనిముట్లు కోల్పోయిన మత్స్యకారులకు నిరంతర సహాయం అందిస్తామని. శాసనసభను ప్రారంభించిన రెండవ రోజు సునామీలో ప్రాణాలను కోల్పోయిన వారికి సంతాపం తెలిపే సందర్భంలో ముఖ్యమంత్రి చాలా క్లియర్‌గా చెప్పారు. అన్ని రకాలుగా సునామీ బాధితులను ఆదుకుంటామని వారు చెప్పడం జరిగింది. సంతాప తీర్మానంగా 25 శాతం అప్పు, 75 శాతం సబ్సిడీతో పరికరాలను అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఫీల్డ్‌లో జరుగుతున్నది ఏమంటే 50 శాతం సబ్సిడీ, 25 శాతం వెలుగు పథకం డబ్బు, 25 శాతం లోన్‌గా యిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్ సందర్భంగా అడగండి. ఈ అంశంతో ముగించండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అసెంబ్లీలో 25 శాతం అప్పు, 75 శాతం సబ్సిడీ అన్నారు. 50 శాతం సెంట్రల్ గవర్నమెంట్ డబ్బు, 25 శాతం వేరియస్ ఫండ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన డబ్బు, 25 శాతం లోన్ డబ్బు అన్నారు. కానీ ఫీల్డ్ లో ఫిఫ్టీ ఫిఫ్టీ గా వుంది. నేను వారికి సెంట్ పర్సెంట్ సబ్సిడీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఫిషర్‌మెన్ కమ్యూనిటీని యస్‌సి జాబితాలో చేర్చవలసిందిగా వారు ఎప్పటినుండో కోరుతున్నారు. వారు చదువు, తెలివితేటలు లేనివారు. వారిని యస్‌సి జాబితాలో చేర్చవలసిందిగా, వారి న్యాయపరమైన కోర్కెను తీర్చవలసిందిగా కోరుతున్నాను. ఎన్నికలకు ముందు వ్యవసాయానికి సంబంధించి అధిక ప్రాధాన్యత యిస్తామని, వ్యవసాయోత్పత్తులు పెంచుతామని హామీ యిచ్చారు. కానీ వ్యవసాయోత్పత్తులు 5.56 శాతానికి పడిపోతే ఈ రైతుప్రభుత్వం ఏమి చేస్తోంది ? వ్యవసాయ మంత్రి, ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ఏమయినాయి? వ్యవసాయోత్పత్తులు పెంచడానికి ఖచ్చితంగా ప్రత్యేక చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా, వ్యవసాయం, సహకారం, మత్స్య, పశు సంవర్ధక, పౌరసరఫరాల శాఖల డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, ఒక్క విషయం .

మిస్టర్ స్పీకర్: టేక్ యువర్ సీట్.

( ఇంటరప్షన్స్ )

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా, నవమాసాల మా నవ్య ప్రభుత్వం అనన్యమైన పాలనకు నిదర్శనం . చితికిపోయిన రైతన్నపై దాతృత్వం, ఇందిరమ్మ పాలనే మాకు ఆదర్శం .

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కృషి చేస్తుందని చెప్పడానికి నేను ఎంతో గర్విస్తున్నాను. వ్యవసాయ శాఖకు దాదాపు రు. 1000 కోట్లు కేటాయించడం మూలాన రైతులంతా చాలా ఆనందంతో వున్నారు ఈనాడు. గత ప్రభుత్వానికి ఎందుకోగాని రైతులన్నా, వ్యవసాయం అన్నా అంత యిష్టం వుండేది కాదు. వారికి ఈనాడు మాట్లాడే అర్హత కూడా లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వారికి రైతులు ఎప్పుడు గుర్తు వచ్చేవారంటే రైతు జన్మభూమి పెట్టి ఆనాడు రైతులకు ఏదో చేశామనే భ్రమ కల్పించేవారే తప్ప చేసింది మాత్రం శూన్యమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రైతుల కోసం తెచ్చిన అప్పులను ఖర్చు చేయలేని నికృష్ట పరిస్థితిలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం వుండేది అధ్యక్షా. ఆ విధంగా అనుత్పాదక వ్యయంతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి , ఖజానాకు చిల్లు పెట్టి ఖాళీ కుండను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అప్పగించింది. వారి ప్రభుత్వ నిర్వాకం ఆ విధంగా వుంది.

*అప్పుల కుప్పలే కదా గత ప్రభుత్వ ఘనకార్యం,*
*అప్పుల కుప్పలే కదా గత ప్రభుత్వ ఘనకార్యం,*
*నిప్పులాంటి నిజాలు వింటే ఎందుకు ఆక్రోశం?*
*నిజం ఒప్పుకోవడం సజ్జనుల లక్షణం*
*పొరబాటు గ్రహిస్తే క్షమిస్తారు వారిని జనం .*

ఇంత జరిగినా వారికి కనువిప్పు కలుగలేదు అధ్యక్షా. 1995 నుండి 2004 వరకు పరిశీలిస్తే నాబార్డ్ ద్వారా దాదాపు రు. 48.53 కోట్లు అప్పుగా తెచ్చి దానితో 13931 పథకాలు పూర్తి చేయాలని భావించారు.
సా.5.10

కాని వారు ఖర్చు పెట్టింది కేవలం రూ.3086 కోట్లు. మరి పని పూర్తి చేయవలసిన పథకాలు 6486. అంటే వాళ్లు కేవలం 63.5 శాతం మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన డబ్బును దారి మళ్లించడం జరిగింది. ఆనాడు వారు తెచ్చిన అప్పులన్నింటిని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు పెట్టి ఉన్నట్లయితే, ఈనాడు రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఆనాడు వారు ఏమన్నారు? వ్యవసాయం అంటే ఏలినాటి శని అని, వ్యవసాయం వట్టి దండుగ అని అన్నారు. అంటే రైతులపైన వారికి ఉన్న నిర్లక్ష్య భావం, రైతుల పట్ల ఆనాటి ప్రభుత్వ వైఖరి దీంతో మనకు స్పష్టమవుతుంది. కాని రైతులు మాత్రం వ్యవసాయం కాదు ఏలినాటి శని, ఏలుతున్న వారే మాకు శని అని భావించి, వారిని ఓడించి, కాంగ్రెస్ పార్టీని, రైతుబంధువు అయిన మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిని బలపరిచి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని, పాత బకాయిలను మాఫీ చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఆ విధంగా మన ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్‌కు సంబంధించిన ఫైలుపై తన మొదటి సంతకం చేసి, అన్న మాటను నిలబెట్టుకుని, రైతుల పక్షాన మేము ఉన్నామనే విధంగా రైతులకు మనోధైర్యం ఇవ్వడం అయింది. అదే విధంగా రూ.1400 కోట్ల పాత బకాయిలను కూడా మాఫీ చేయడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలోని రైతులందరు కూడా చాల సంతోషంగా ఉన్నారు. **" ఉచిత విద్యుత్‌పై రైతుల హర్షం, పాత బకాయిల మాఫీ వారికి వరాల వర్షం. ఆత్మహత్యలు చేసుకున్న రైతన్న కుటుంబాలకు ఊరట, ఏ ప్రభుత్వం సాటి రాదు రాజన్న ముంగిట".** ఆ విధంగా రైతులు చాలా సంతోషంగా, ఆనందంగా ఉన్నారు. అయితే ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. మరి తొమ్మిది సంవత్సరాల వారి దుష్టపరిపాలన, దుర్వాసనలు అంత సులువుగా పోవు. కొంత సమయం పడుతుంది. అదే విధంగా ఈ సంవత్సరం దాదాపు 2500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ వారు ప్రచారం

చేస్తున్నారు. ఈరోజు పొద్దునే రెవిన్యూ మినిస్టర్‌గారు కూడా చెప్పడం జరిగింది. ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని దాచిపెట్టవలసిన పని లేదని వారు చెప్పారు. అయితే రైతులు ఈనాడు ఏ పరిస్థితుల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఆత్మహత్యలు చేసుకుంటున్న దానికి కారణాలేమిటి అనే విషయాన్ని ఒక్కనాడు కూడా గత ప్రభుత్వం ఆలోచించలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించమని మేము ఆనాటి ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు తీసుకుని వస్తే, ఎక్స్‌గ్రేషియా కోసమే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నిర్లక్ష్య వైఖరిని గత ప్రభుత్వం అవలంభించిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో రైతుల ఆత్మహత్యలకు కారణాలను తెలుసుకుని, వారి సంక్షేమానికి తీసుకోవలసిన చర్యల గురించి క్యాబినెట్ సబ్ కమిటీని ఒక దానిని ఏర్పాటు చేయడం రైతుల పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధిని చాటిచెపుతుంది. ఈ సబ్ కమిటీ ఆత్మహత్యలపై అధ్యయనం చేసి, 2004 సం. జూలై నెలలో ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు ప్రకారం రైతు కమీషన్ కూడా ఏర్పాటు చేయడం అయింది. దాని ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతున్నది. ఆ విధంగా 1900 మంది ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 1,50,000 లు, కేంద్రం నుండి వచ్చే రూ. 50 వేలు ఇచ్చి, మేము మీ వెంట ఉన్నామని రైతులకు మనోధైర్యాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, అప్పులతో బాధపడుతున్న రైతుల పక్షాన నిలబడ్డామని చెప్పుకోవడానికి గాను గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రయివేట్ మనీలెండర్స్‌పై ఆరు నెలల కొరకు మారటోరియం విధిస్తూ ఒక బిల్లును పాస్ చేసుకోవడమయింది. అదే విధంగా కమర్షియల్ బ్యాంకుల రుణాలపై రెండు సంవత్సరాల వరకు మారటోరియం విధించడమయింది. అయితే ఇన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ, ఇంకా చేయవలసింది ఉంటుంది. అయినప్పటికీ రైతులకు సరైన సలహాలు, సూచనలు ఇచ్చి, వారు సరైన పంటలు వేసుకుని, అదిక దిగుబడులు పొందే విధంగా చూడవలసిన బాధ్యత వ్యవసాయాధికారులపైన కూడా ఉంటుంది. అయితే వ్యవసాయాధికారుల పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేస్తామని మొన్ననే గౌ.వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా చెప్పడం అయింది. కాబట్టి ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకుని వచ్చి ఖాళీగా ఉన్న వ్యవసాయాధికారుల పోస్టులను భర్తీ చేయవలసిందిగా మరొక్కసారి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాలుగు కోట్ల రూ.ల ఖర్చుతో 320 ఎ.డి. డివిజన్లో విత్తన గ్రామాలను ఎంపిక చేస్తామని ప్రకటించడం నిజంగా చాలా ఆనందించవలసిన విషయము. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు ఈ కొత్త ప్రయోగశాలలు చాలా అవసరము. మన రైతుల పెట్టుబడులను తగ్గించి, దిగుబడులు పెంచే విధంగా వ్యవసాయ రంగంలో ప్రయోగాలు చేయడానికి ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయానికి ఈ సంవత్సరం అదనంగా 5 కోట్ల రూ.లను కేటాయించడం నిజంగా హర్షించదగ్గ విషయం.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని జిల్లాల్లో వ్యవసాయ పరిశోధనా శాలలను ఏర్పాటు చేయడం కూడా నిజంగా సంతోషించదగ్గ విషయము. ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలోని నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ఈ సంవత్సరం రెండు పరిశోధనా శాలలను ఏర్పాటు చేయబోతున్నందుకు నేను ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అదే విధంగా మెదక్ జిల్లాలో మా నర్సాపూర్‌లో కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురికాబడిన వ్యవసాయ శాఖ పడిలేచిన కెరటం మాదిరిగా కొత్త పుంతలు తొక్కుతున్నది. ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు వ్యవసాయ శాస్త్రవేత్తలను పంపి, ఆయా ప్రాంతాలను పరిశీలించి, ఆయా ప్రాంతాలకు అనువుగా ఉండే పంటలను గుర్తించి, వ్యవసాయ పరిశోధన శాలల ఫలితాలను అక్కడి రైతులకు అందించాలని, ఆ విధంగా రైతుల వెన్నంటి ఈ ప్రభుత్వం ఉన్నదని ప్రభుత్వం ఇచ్చే భరోసా, రైతాంగానికి వేయి ఏనుగుల బలాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. ఒకటి, ఆర్థిక పరమైన ఇబ్బందులు అయితే, ఇంకొకటి, నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందులు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి ఫలించిందని చెప్పవచ్చు. నకిలీ విత్తనాల నిరోధ చట్టాన్ని ప్రభుత్వం తేవడానికి ఎంతో కసరత్తు చేస్తోంది. భారీ శిక్షలు, జరిమానాలతో తీసుకుని వచ్చే కొత్త చట్టం రైతుల చేతిలో కొరడాలాగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ చట్టాన్ని అమలుచేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాల ఆవశ్యకత చాలా ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఇవి నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఆగ్రో సంస్థను, విత్తన ఉత్పత్తి కేంద్రాలను గత ప్రభుత్వం మూసివేసింది. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటి పునరుద్దరణకు ప్రయత్నం చేయడం నిజంగా శుభపరిణామని నేను భావిస్తున్నాను.

ప్రస్తుతం రాష్ట్రంలో కరవు చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వం దాదాపు 800 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. సరైన పంటలు లేక, రావలసిన దిగుబడులు రాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి పంటల బీమా పథకాన్ని వర్తింప చేయవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే ఈ బీమా పథకాన్ని వర్తింప చేసేటప్పుడు మండలాన్ని యూనిట్‌గా కాకుండా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నట్లయితే, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఈ ప్రభుత్వం కూడా మూడు జిల్లాల్లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక పైలట్ పథకాన్ని అమలుచేయాలని ఆలోచిస్తున్నది. కాబట్టి ఆ పథకాన్ని మిగిలిన అన్ని జిల్లాలకు కూడా వర్తింప చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కిసాన్ క్రెడిట్ కార్డ్సు ఇస్తున్నారు. కాని ఇంకా ఎక్కువ శాతంలో వాటిని ఇవ్వవలసిన అవసరం ఉందని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

రైతులు పండించిన పంటలకు మద్ధతు ధర ప్రకటించి, వారి ధాన్యాన్ని ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా కాని, మార్క్‌ఫెడ్ వంటి సంస్థల ద్వారా కాని కొనుగోలు చేయించి, ప్రతి నియోజకవర్గంలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీని వల్ల దళారీల వ్యవస్థ రూపుమాపబడి, రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

అదే విధంగా నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి మండల హెడ్ క్వార్టర్స్‌లో వీటి అమ్మక కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.
సా.5.20

అదే విధంగా కరెంటు సప్లయిని నిరవధికంగా 7 గంటల పాటు ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ విధంగా చేయాల్సిందిగా మనవి చేస్తున్నాను. సెరికల్చర్, హార్టీ కల్చర్‌లను డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే డ్రిప్‌ని తెస్తామని గత ప్రభుత్వం ప్రచారం చేసింది తప్ప ఇంప్లిమెంటేషనులో చాలా జాప్యం జరుగుతోంది. వెంటనే తగు చర్యలు తీసుకుని డ్రిప్‌ను ఏర్పాటు చేయాలి.

బీడువారిన పొలాలలో హరితానికి వైఎస్ తపస్సు, విపక్షాల కెందుకో రైతు అంటే అక్కసు,

రైతు బాగుపడితే గల్లంతవుతుంది మీ అడ్రసు, వెర్రి కేకలతో మార్చలేరు ప్రజల మనసు -- అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పశుసంవర్థక శాఖ, మత్స్య శాఖల గురించి ఆలోచించినట్లయితే గత ప్రభుత్వ హయాములో ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వ కారణం? సర్వస్వం తిరోగమన పయనం. రోజు రోజుకు పశు సంపద తగ్గిపోతోంది. పశువులకు గ్రామాలలో వైద్యం చేయించుకోడానికి సరైన సదుపాయాలు లేని పరిస్థితి ఉంది. గ్రామాలలో మండలానికి ఒక డాక్టరు ఉండటం వల్ల వైద్యం సరిగా అందడం లేదు. డాక్టర్సును ఏర్పాటు చేసి, ఇంకా ఎక్కువ శాతం వెటర్నరీ హాస్పిటల్సును పెంచాల్సిన అవసరం ఉంది.

పశు సంవర్థక శాఖలో పోస్టులు అంతంత మాత్రంగా ఉన్నాయంటే, గత ప్రభుత్వంలో దాదాపు 529 మంది అటెండర్లను రద్దు చేయడం జరిగింది. మనకు తెలుసు, గ్రామ ప్రాంతాలలో అటెండర్లే డాక్టర్లుగా వ్యవహరిస్తూ వైద్యం అందిస్తున్నారు. దానితోబాటు దాదాపు 440 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 969 మంది పోస్టులను త్వరలోనే భర్తీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మందుల విషయానికి వస్తే చాలీచాలని మందులతో రైతులు తమ పశువులకు వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉంది. బయట నుంచి మందులు కొనుక్కుని వైద్యం చేయించుకుంటున్నారు. కారణం ఏమిటంటే, 5 సంవత్సరాల క్రితం మందుల కోసం పశువుల వైద్యానికి సంబంధించి రూ.8.25 కోట్లు ఎలొకేట్ చేస్తే, 2003-04 నాటికి గత ప్రభుత్వం సగానికి సగం రూ.4.5 కోట్లకు కుదించడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. ఈ మందుల కోసం రూ.9 నుంచి 10 కోట్లు కేటాయిస్తే పశువులకు వైద్య సౌకర్యం అందుతుంది. పశువులకు వాక్సిన్ కూడా చాలా అవసరం. వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం హైదరాబాదు, సామర్లకోటలలో వేక్సిన్ స్టోరేజీ కోసం రూ.11.50 కోట్లతో శీతల గిడ్డంగులను నిర్మించడం ఈ శాఖకు నిజంగా ఒక మైలు రాయి వంటిది. తిరుపతిలో వెటర్నరీ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నందుకు నా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా మొబైల్ వెటర్నరీ హాస్పిటల్సును ఏర్పాటు చేసి, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వాటిని ఏర్పాటు చేయడం నిజంగా అక్కడ ఉన్న పశు సంపదను రక్షించుకోవడానికి ఉపయోగపడుతుంది. రైతు ఆర్థిక పరిస్థితులను అధిగమించాలంటే ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ ను అందించవలసిన అవసరం ఉంది. అందుకోసం అయ్యే ఖర్చును తగ్గించి అందుబాటులోకి తీసుకు రావాలని మీ ద్వారా కోరుతున్నాను. షీప్ యూనిట్సును ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను. పౌల్ట్రీని డెవలప్ చేయాలి. ఈ పౌల్ట్రీ ద్వారా నిరుద్యోగ యువకులకు ఉపాధిని కల్పించినట్లవుతుంది. దీనిని ఎంకరేజ్ చేసి, మార్కెట్ ఫెసిలిటీని కల్పించాలి. ఈ శాఖకు దాదాపు రూ.202 కోట్లు కేటాయించడం ప్రభుత్వానికి పశు సంపదపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది.

మత్స్య శాఖకు సంబంధించి, సునామీ వల్ల తీర ప్రాంత మత్స్య కారులకు చాలా నష్టం కలిగింది. ఈ ప్రభుత్వం, వారికి పునరావాసం కొరకు కృషి చేసింది. తీర ప్రాంత మత్స్య కారులకు గత ప్రభుత్వం, వారు వినియోగించే డీసిల్‌పై వెయ్యి లీటర్లకు సబ్సిడీ ఇచ్చింది. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక 3 వేల లీటర్లకు సబ్సిడీ పెంచి వారికి అండగా నిలిచింది. ప్రభుత్వం మహిళలకు అత్యున్నత స్థానం కల్పిస్తోంది. మత్స్యకారుల మహిళలకు చేపలు అమ్ముకోడానికి రూ.44 లక్షలతో ఐస్‌బాక్సులను సరఫరా చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయం. మత్స్యకారులకు ఇళ్లు నిర్మించాలి. అలాగే ఈ అంశానికి ప్రాధాన్యత నివ్వాలని కోరుతున్నాను. తీర ప్రాంతాలలో ఉండటం వల్ల వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నందున వారికి ఎక్కువ ఇళ్లు కట్టించి, ఇళ్ల శాతం పెంచి, మంజూరు చేయాలని కోరుతున్నాను. మత్స్యకారుల జీవితాలు నిప్పులతో చెలగాటం. వేటకు వెడితే తిరిగి వస్తారో రారో అనే భయంతో ఆడవారు ఎదురుచూసే పరిస్థితి. కాబట్టి వారికి బీమా పథకాన్ని మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ పథకం ఎక్కువ మంది మత్స్యకారులకు అందించడానికి చర్యలు తీసుకోవాలి.

అలాగే సహకార రంగానికి వస్తే, 'సహకారం'లో 'సహ' తీసి వేసి 'కారం' మాత్రమే మిగిల్చింది గత ప్రభుత్వం. సహకారాన్ని స్వాహాకారం చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సహాయం చేయడం జరిగింది. ఈ నిర్వాకం చేత ఆప్కాబ్

వంటి పెద్ద సంస్థలలో దాదాపు రూ.1200 కోట్లు లెక్క తేలని అంశంగా ఉంది. సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, రైతుకు పూర్తిగా ఉపయోగపడని సంస్థగా దీనిని తెలుగుదేశం ప్రభుత్వం తయారు చేసింది. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చేక 9 నెలల్లో నష్టాలలో ఉన్న 9 డిసిసిబి లకు రూ.195.66 కోట్లను షేర్ క్యాపిటల్‌గా నిర్ణయించడం గొప్ప విషయంగా భావిస్తున్నాను. సహకారం రంగాన్ని ప్రక్షాళన చేస్తే తప్ప దానికి పూర్వ వైభవం వచ్చే అవకాశం లేదు. తెలుగుదేశం వారు తమ ఇష్టం వచ్చినట్లు తమ అనుయాయులకు పిఏసిఎస్‌లలో ఉద్యోగాలిచ్చి, భారీగా జీతాలు ఇవ్వడం వల్ల సొసైటీలు దివాళా తీశాయి. ఒక కుటుంబంలో సభ్యుల పేర్లతో రుణాలు ఇప్పించారు. బినామీ పేర్లతో అప్పులు తీసుకుని, తిరిగి కట్టక కోఆపరేటివ్ సెక్టారును నష్టాలలోకి నెట్టిన ఘనత వారికి దక్కుతుంది. రైతుల కోరికలు తీర్చే కల్పవృక్షం కోఆపరేటివ్ సెక్టారు కనుక దానిని కాపాడవలసిన అవసరం ఉంది. సాధ్యమైనంత త్వరగా ఈ సహకార రంగానికి ఎన్నికలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

పౌరసరఫరాలు అనగానే మనకు రేషన్ కార్డులు గుర్తుకు వస్తాయి. గ్రామాలలో మేము తిరిగినపుడు ఈ రేషన్ కార్డులే మొట్టమొదటి సమస్యగా ఎదురవుతోంది. పౌరసరఫరాల వ్యవస్థ స్టార్టు అయి 25 సంవత్సరాలు దాటినా ఇంకా ప్రజలు ఈ రేషను కార్డుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి, దురవస్థ ఉంది. గత ప్రభుత్వ హయాములో అర్హులైన వారు అంటూ వారి కార్యకర్తలకు తెల్ల రేషను కార్డులు ఇవ్వడం జరిగింది. అలాగే కొందరికి గులాబీ కార్డులు ఇస్తే ఇంకా కొందరికి అసలు కార్డులే ఇవ్వలేదు. 8.7 శాతం మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ కార్డులు పొందలేని పరిస్థితి ఉంది. బోగస్ కార్డులు వెంటనే ఏరివేసి, నిజమైన లబ్ధిదారులకు వీటిని అందించవలసిన అవసరం ఉంది. తెల్ల రేషను కార్డులకు గరిష్ట ఆదాయ పరిమితి రూ.12 వేల నుంచి రూ.20 వేలకు పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా రేషను కార్డులలో అప్పుడున్న పెద్ద వారి పేర్లు మాత్రమే ఇన్‌క్లూడ్ చేయడం జరుగుతోంది. కుటుంబంలో పెళ్లి అయిన తర్వాత వచ్చే వారికి, కొత్తగా పుట్టిన బిడ్డలకు పేర్లు చేర్చడం లేదు. ఆ ఇబ్బంది ఉంది కాబట్టి అందరి పేర్లు ఇన్‌క్లూడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎక్కువ ఫెయిర్ ప్రైస్ షాపులను కూడా పెంచాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇవి మేజర్ గ్రామ పంచాయితీలలో ఉండటం వల్ల హామ్లెట్స్‌లో వుండే వారికి ఇబ్బంది కలుగుతోంది . వారికి కూడా అందుబాటులో ఉండే విధంగా వీటిని ఏర్పాటు చేయాలి.

సా 5 . 30

అదేవిధంగా సివిల్ సప్లయి గోడౌన్స్ లేనిచోట నిర్మించవలసిన అవసరం ఉంది . పౌరసరఫరాలకు అనుబంధంగా ఉన్న జిల్లా వినియోగదారుల ఫోరంను మరింత పటిష్టపరచాలని కోరుకుంటూ ఈ శాఖకు రు . 550 కోట్లు కేటాయించడం హర్షదాయకంగా భావిస్తున్నాను . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అందరికీ న్యాయం జరిగేవిధంగా పరిపాలన అందిస్తున్నందుకు నేను సంతోషం వ్యక్తం చేస్తూ, నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, 2004 ఎన్నికల తరువాత డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో 65 శాతం ప్రజలు నివసించే గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతుకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం రైతే ప్రధానంగా పెట్టుకుని , మొట్టమొదటి ప్రయారిటీ రైతే అనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్న మాట గత 9 సంవత్సరాల పరిపాలన రుజువు చేసింది . వ్యవసాయ రంగంలో ప్రధానమయినది పరపతి . రైతుకు పరపతి చాలా ప్రధానమైనది . ఎంతోమంది ఈ రోజు మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు దారితీయడానికి కారణం సరైన పరపతి గత 5, 6 సంవత్సరాలుగా రైతుకు దొరకక రైతు అప్పుల పాలై అప్పులవాడు పట్టి పీడిస్తుంటే, అవమానాన్ని భరించలేక., భారతదేశంలోనే ఆంధ్రదేశంలో ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్న మాట మనం చూస్తున్నాము . దీనికి ప్రధాన కారణం అయిన ప్రతిపక్షం ఏదైతే కాంగ్రెస్‌పార్టీ

ఎప్పటినుండో, స్వాతంత్ర్యం అనంతరం కూడా భారతదేశంలో జవహర్‌లాల్ నెహ్రూ హయాము నుండి గ్రామీణ ప్రాంతానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు కూడా అదే పంథాలో, అదే బాటలో నడుస్తున్న విషయం గమనిస్తున్నాము. ఏదైతే ప్రాధాన్యతా రంగమైన వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వ్యవస్థ గ్రామీణ వ్యవస్థ ఛిన్నాభిన్నం చేసినవారు, కాంగ్రెస్‌పార్టీ ఏదైతే ప్రాధాన్యతా రంగంగా ప్రయారిటీ అని చెబుతున్న దానిని డైల్యూట్ చేయడానికి చెప్పిన అబద్ధం చెప్పకుండా చెబుతున్న మాట మనం చూస్తునే ఉన్నాము. వాటి జోలికి నేను వెళ్లదలచలేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరపతి రంగాన్ని పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాలలో రైతు అప్పులలో కూరుకుపోయి, తీర్చలేని పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వపరంగా వెంటనే రైతుకు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతో ప్రైవేటు రుణాలపై మారిటోరియం విధించాము. కానీ తెలుగుదేశం వారు పదే పదే ప్రైవేటు రుణాలపై మారిటోరియం విధించారు గానీ సహకార రంగంలో మారిటోరియం ప్రకటించలేదనే మాట మాట్లాడుతున్నారు. వారికి తెలుసు, లోనింగ్ సిస్టం అనేది పూర్తిగా మన సబ్జక్టు కాదు, ఇది ఆర్‌బి ఐ, నాబార్డులతో లింక్ అయి వున్నది. దానికి నాబార్డు నుండి క్లియర్‌గా గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆర్‌బి ఐ క్లియరెన్స్ లేకుండా ఏమీ చేయలేము. రైతుల బాధలను గమనించి దీనికి ప్రైవేటు రుణాలపై మారిటోరియం విధించి దానితో వూరుకోకుండా కేంద్రప్రభుత్వంతో, మన ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో మాట్లాడి శ్రీ మన్మోహన్ సింగ్‌గారిని మొట్టమొదట ఆంధ్రరాష్ట్రానికి తెచ్చి గ్రామీణ ప్రాంతాలు చూపించి ఆయనచేత కమర్షియల్ బ్యాంకులకు ఆదేశాలు ఇప్పించి మీరు గ్రామీణ ప్రాంతాలలో రైతు ఇంటిదగ్గరకే వెళ్లి ప్రతి గ్రామానికి 100 మందికి రుణాలు ఇవ్వాలనే ప్రధానమంత్రిగారి ఆదేశం మేరకు ఈ రాష్ట్రంలో 8 లక్షల మందికి ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కొత్త రైతులకు రుణాలు ఇవ్వడం, కమర్షియల్ బ్యాంకులు రీ షెడ్యూలు చేయడం, ఇంతకుముందు ఆంధ్రరాష్ట్రంలో గానీ, భారతదేశంలో గాని ఎక్కడయినా జరిగిందా అని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వమే చేపట్టింది. ఇటువంటిది ఏనాడూ లేదు. అలాగే ఈ వేదిక ద్వారా, ఈ శాసనసభ ద్వారా రాష్ట్ర రైతులను ఆదుకోడానికి ముందుకు వచ్చిన కమర్షియల్ బ్యాంకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చేయక తప్పదు. ఆపదలో వున్న రైతులను ఆదుకోవడం కోసం వారు చేసిన ప్రయత్నాన్ని మనం అభినందించక తప్పదు. ఈ సంవత్సరం రాష్ట్రంలో రు. 9255 కోట్లు క్రెడిట్ ఇస్తే, సహకార రంగంలో రు 1645 కోట్లు రుణాలు రైతులకు ఇచ్చిన పరిస్థితి ఉంది. ఈ 9 మాసాల నుండి ఇప్పుడు మాట్లాడిన ప్రధాన ప్రతిపక్షం నుండి బుక్ ఎడ్‌జస్ట్‌మెంట్ తప్ప లోన్స్ ఎప్పుడయినా ఇచ్చారా ? ఆ ప్రక్రియ ఏదో ఇప్పుడే ప్రారంభం అయినట్లు గత 10, 15 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో కమర్షియల్‌లో గానీ, సహకారం రంగంలో గానీ బుక్ ఎడ్‌జస్ట్‌మెంట్, ఇంటరెస్ట్ కట్టుకుని బుక్ ఎడ్‌జస్ట్‌మెంట్ జరుగుతున్నటు, దానిని ఈ సంవత్సరమే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సహకార రంగంలో బుక్ ఎడ్‌జస్ట్‌మెంట్ జరుగుతుంది అనడం ఎంతవరకు సమంజసం ? ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. బుక్ ఎడ్‌జస్ట్‌మెంట్ అనేది కొత్తగా ప్రారంభం అయిన ప్రక్రియ కాదు. గత 20 సంవత్సరాలుగా ఇదే నడుస్తున్నది. ఆ రోజు మీరు ఉన్నపుడు అదే జరిగింది, ఇంతకుముందు మేము ఉన్నపుడు అదే జరిగింది. దానిని వేలిత్తి చూపించి రు 16 వేల కోట్ల రుణాలు చెప్పారు, రు 9 వేల కోట్లు ఇచ్చారు అని చెప్పడం అనేది ఎంతవరకు బాధ్యతగా ఉంటుందనేది నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా, సహకార రంగంలో రైతును ఆదుకోడానికి ఇంటరెస్ట్ రిలీఫ్ రూపంలో గానీ, రిలీఫ్ 2002-03 సంవత్సరంలో రిలీఫ్ రూపంలో వాళ్లు చేసింది దగ్గర దగ్గర రు 298 కోట్లు. మార్కెటింగ్ వ్యవసాయం నుండి ఇచ్చారు కానీ, మేము అధికారంలోకి వచ్చిన తరువాత, వచ్చేనాటికి రాష్ట్రంలో 9 బ్యాంకులు డిసిసిబి లు, సెక్షన్ 11 క్రింద పోయాయి, ఎవరి పుణ్యం అయినా గానీ, నాబార్డు నుండి రీ ఫైనాన్స్ లేకుండా, ఆ 9 జిల్లాల రైతులకు అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితిలో రు 217 కోట్లు బ్యాంక్స్ ఫైనాన్స్ షేర్ క్యాపిటల్ సప్పోర్ట్ ఇచ్చి సెక్షన్ 11 నుండి బయటకు తేవడానికి మేము ప్రయత్నం చేశాము. కానీ వారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో రెవ్యూ చేసి అప్పటికి 3 బ్యాంకులు సెక్షన్ 11 క్రింద వెళ్లాయి అంటే ఆ మూడు బ్యాంకులను క్లోజ్ చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నారు.

రైతే ప్రధానం అని చెప్పుకున్న పరిస్థితిలో రు 217 కోట్లు చాలా ఎక్కువే అయినా సపోర్ట్ చేసి 9 బ్యాంకులను సెక్షన్ 11 నుండి బయటకు తేవడానికి మేము చేసిన ప్రయత్నం రాష్ట్రం మొత్తం మీద సహకార రంగంలో ఉన్న యూనియన్లు, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద సహాయం, సహకార రంగానికి అందిన పరిస్థితి లేదని చెప్పిన పరిస్థితి ఉంది. దానిని గురించి వాళ్లు ఒక మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం.

సా.5.40

ఇంటరెస్ట్ రిబేట్ ఒక్క పైసా కూడా బడ్జెట్‌లో ఏర్పాటు చేయలేదని అన్నారు. కాని వాస్తవంగా రు.65 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. కాని అదే ఫైనల్ కాదు. కాని నేను అడుగుతున్నాను, ఏ సంవత్సరమైనా సరే ఇంటరెస్ట్ రిలీఫ్ కోసం కాని, సబ్సిడీ కోసం కాని మీ 9 సంవత్సరాల పరిపాలనలో బడ్జెట్‌లో ఒక్క రూపాయి అయినా కేటాయించారా ? ఎన్నికల ప్రణాళికలో 6 శాతం సబ్సిడీ సహకార రుణాలకు ఇస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఏదైతే చెప్పారో, దానికి అనుగుణంగా మా పార్టీ అధికారంలోకి రావడం తోనే చర్యలు చేపట్టడం ప్రారంభించింది. అంతటితో వదిలిపెట్టకుండా ఆప్కాబ్, డి.సి.సి.బి.లను సమావేశపరచి మీరు ఎంత తగ్గించుకుంటారో చెప్పమని ముఖ్యమంత్రి గారు అడిగారు.

ఆప్కాబ్ హాఫ్ శాతం, డి.సి.సి.బి. హాఫ్ శాతం తగ్గించుకుంటామని చెబితే, 12 శాతం వున్న వడ్డీని 11 శాతానికి తగ్గించి, ప్రభుత్వ పరంగా 6 శాతం సబ్సిడీ ఇచ్చి, కేవలం 5 శాతానికే రైతుకు రుణాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం భారతదేశంలోనే ఎక్కడైనా వుందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, వారు 1995లో సహకార రంగానికి ఎన్నికలు జరిపారు. మొట్టమొదట 3 సంవత్సరాలు కాల పరిమితి వుండగా, దానిని వారు 5 సంవత్సరాలకు పెంచారు. ఆ తరువాత ప్రతి 6 మాసాలకూ ఎక్స్‌టెన్షన్ ఇచ్చుకుంటూ పోయారు. గత అసెంబ్లీలో కాని, అంతకు ముందు అసెంబ్లీలో కాని సహకారం రంగంలో మీరు ఎక్స్‌టెన్షన్లు ఇచ్చుకుంటూ పోతున్నందువల్ల, ఎన్నికలు జరపనందు వల్ల మొత్తం సహకారం రంగం అవినీతి మయమైపోయి వ్యవసాయదారుడికి అత్యంత ప్రధానమైన సహకార రంగం, పరపతి వ్యవస్థ కుప్పకూలిపోతున్నాయని మేము అసెంబ్లీలో గొంతు చించుకున్నాము, గొడవ చేసాము. అయినా సరే దానిని పట్టించుకోకుండా ఈ రంగానికి ఎన్నికలు జరపనివ్వకుండా దానిని ఎక్స్‌టెండ్ చేసుకుంటూ వచ్చారు.

కాని మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలు తప్పకుండా వెంటనే జరపాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ఇమ్మీడియట్‌గా రీస్ట్రక్చరింగ్ ప్రాసెస్ పూర్తి చేసుకుని ఎన్నికలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలకు కావలసిన చట్టాల సవరణలను ఆర్డినెన్స్ ద్వారా పూర్తి చేసుకుని, అసెంబ్లీలో బిల్లు పెట్టుకుని దానిని చట్టం చేసి సహకారం రంగంలో ఎన్నికలకు ముందుకు వెళదామని కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం వుంది.

అట్లాగే శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, కడప, రంగారెడ్డి, అనంతపురం, మహ బూబ్‌నగర్, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఐ.సి.డి.పి. ప్రాజక్ట్ తీసుకురావడం జరిగింది. అట్లాగే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ గురించి రైతులకు గిట్టుబాటు ధరల గురించి చెప్పారు. ప్రత్తి గురించి రఘువీరారెడ్డి గారు చెప్పారు. మిర్చిని ఎప్పుడూ కొననంత విధంగా రు.90 కోట్లతో గత సంవత్సరం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్‌లో, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లాస్ రానంతగా రు.60 కోట్ల నష్టాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం భరించేందుకు ముందుకు వచ్చింది.

ఈ రకంగా రైతు ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వం కాబట్టే ప్రధాన రంగమైన పరపతి రంగంలో విప్లవాత్మకమైన చర్యలను చేపట్టడం జరిగింది. మా దగ్గరేమీ మంత్రదండం లేదు. మీలాగ స్కీమ్స్ అమలు చేస్తామని ప్రజల మీద పన్నులు వేసి, ఆ తరువాత ఆ స్కీమ్స్‌ను తీసివేసి, పన్నులను కంటిన్యూ చేయలేదు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినా, విద్యుత్ బకాయిలను రద్దు చేసినా, రు.545 కోట్లు సహకార రంగానికి సబ్సిడీ ఇచ్చినా ఒక్క రూపాయి కూడా మేము పన్ను వేయలేదు. మా దగ్గర మంత్రదండం వుందని మీరేమైనా అనుకున్నారేమో నాకు తెలియదు కాని, ఈ 9 మాసాలలో ఏమి చేసారని ప్రతి రోజూ అడుగుతున్నారు. మీ 9 సంవత్సరాల పరిపాలనలో కుక్కలు చింపిన విస్తరిగా, చిన్నాభిన్నం చేసిన సహకార వ్యవస్థను మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సరి దిద్ది, సక్రమంగా రోడ్డు మీద పెట్టి ముందుకు తీసుకువెళ్లడానికి మాకు వున్న పరిస్థితులలో ఉపక్రమించాము.

అధ్యక్షా, వారినే చెప్పమనండి, మేము ప్రజల మీద ఒక్క రూపాయి పన్ను వేశామా ? మీరు వున్నపుడు పెట్టిన టాక్స్‌ల ప్యాటర్న్నే మేము కొనసాగిస్తూ ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము కాబట్టి సాధ్యమైతే దయచేసి మీరందరూ సహకరించండి. అంతే కాని ఊరికే గొడవ చెయ్యకండి. అధ్యక్షా, ఈ రోజు చూశాము కదా, ఇంత ప్రధానమైన అగ్రికల్చర్ డిమాండ్ మీద వారు ఇచ్చిన సలహాలు ఏమిటి ? ఈ రాష్ట్రాన్ని 9 సంవత్సరాల పాటు పరిపాలించిన అనుభవం వుంది కాబట్టి వారిని అగ్రికల్చర్ డిమాండ్స్ మీద ఏమి సలహాలిచ్చారో చెప్పమనండి.

ఈ డిమాండ్ మీద 9 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వేదవ్యాస్ గారు కాంగ్రెస్ నుంచి, నరేందర్ రెడ్డి గారు తెలుగుదేశం నుంచి, సత్యనారాయణ రెడ్డి గారు టి.ఆర్.ఎస్. నుంచి, వెంకటరావు గారు కాంగ్రెస్ నుంచి, వెంకటనరసయ్య గారు సి.పి.ఎం. నుంచి, వెంకటేశ్వర్లు గారు సి.పి.ఐ. నుంచి, కిషన్‌రెడ్డి గారు బి.జె.పి. నుంచి, శిల్పామోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ నుంచి, సుబ్బారాయుడు గారు టి.డి.పి. నుంచి, సునీతా లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ నుంచి మాట్లాడారు.

కమ్యూనిస్టులు ప్రధానంగా రీస్ట్రక్చరింగ్ విషయంలో ఒకసారి పునరాలోచన చేయమని అడిగారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఈ రంగంలో ఇంత కన్నా గత్యంతరం లేదు. ఇంతకు ముందు ఒకసారి సహకార రంగం రీస్ట్రక్చరింగ్ అయింది. కాని ఇది రెండవసారి. గత ప్రభుత్వం కూడా రీస్ట్రక్చరింగ్ ప్రాసెస్‌లో ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ రిపోర్టు ఆధారంగా కాని, ఇప్పుడున్న క్యాబినెట్ సబ్ కమిటీ అనేకమందితో చర్చలు చేసిన సందర్భంగా కాని, ప్రస్తుతం వున్న పరిస్థితులలో ఈ రంగంలో రీస్ట్రక్చరింగ్ చేయక తప్పలేదు. అది మాకు సంతోషమూ కాదు, వాటిని తగ్గించుకోవాలనేది ప్రభుత్వ విధానమూ కాదు.

క్యాబినెట్ సబ్ కమిటీలో 6 గైడ్‌లైన్స్ పెట్టుకుంటే, వాటి ప్రకారం సుమారు 700 వరకూ వయబుల్ సొసైటీలు వచ్చాయి. వైద్యనాథన్ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తే, ఆయన వయబుల్ సొసైటీల లిస్ట్‌లో 2 గైడ్‌లైన్స్ తీసుకున్నారు. మళ్లీ వారి సూచనలను క్యాబినెట్ సబ్ కమిటీలో పెట్టాము. వైద్యనాథన్ గారి కమిటీ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటే సుమారు 250 సొసైటీలు పెరగడానికి అవకాశం వుంటుంది. పూర్తిగా సొసైటీలను తగ్గించుకోవడం మా ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. పెరిగితే పెరిగాయి. వైద్యనాథన్ గారి కమిటీ గైడ్‌లైన్స్ తీసుకుందామని అనుకున్నాము. అందువల్ల మళ్లీ వయబుల్ సొసైటీల సంఖ్య 946 వరకూ పెరుగుతుంది. వాటిని దృష్టిలో పెట్టుకోవడం వల్ల రీస్ట్రక్చరింగ్ తప్పనిసరి అయింది. అది సంతోషంగా చేస్తున్నది మాత్రం కాదు. గౌరవ సభ్యులు దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

ఏదైతే ఎలక్షన్ మానిఫెస్టోలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ గురించి చెప్పడం జరిగిందో, దానిని దృష్టిలో పెట్టుకుని మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే 2 సార్లు రెవ్యూ మీటింగ్స్ పెట్టారు, రేపు సాయంత్రం మళ్లీ 4 గంటలకు ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక రెవ్యూ మీటింగ్ పెడుతున్నారు.

అట్లాగే కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. విల్‌ఫుల్ డిఫాల్టర్స్ నుంచి మీరు గట్టిగా బకాయిలను వసూలు చేయమని చెప్పారు. బకాయిలను గట్టిగా వసూలు చేస్తే మళ్లీ వారే శాసన సభలో రైతుల నుంచి వసూలు చేస్తున్నారని అనే పరిస్థితి వస్తుంది. అదేమి దురదృష్టమో, కమర్షియల్ బ్యాంకులలో అయితే కరెక్ట్‌గా కడతారు, సహకార రంగంలో వసూలుకు వెళితే కట్టకపోగా మళ్లీ కొత్త రుణాలను ఇవ్వమంటారు. ఈ రంగంలో మనం ముందుకు వెళ్లాలంటే, సహకార వ్యవస్థ బలోపేతంగా వుండాలంటే రుణాలు తీసుకున్న వారు సకాలంలో ఖచ్చితంగా రీ–పేమెంట్ వుంటే బాగుంటుంది. లేనట్లయితే లోనింగ్ ప్రక్రియ సక్రమంగా జరగదు. అర్బన్ బ్యాంకులను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ఎలక్షన్లను దృష్టిలో వుంచుకుని, ఈ ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీలకు సంబంధించిన ప్రాసెస్‌ను ఆల్‌మోస్ట్ కంప్లీట్ చేసాము.

సా.5.50

ఈ క్యాబినెట్ సబ్ కమిటి అర్బన్ బ్యాంక్స్‌ని త్వరలో స్ట్రెంగ్తెన్ చేయడానికి స్టడీ చేస్తుంది. గౌరవసభ్యులను ఈ సహకార రంగానికి సహకరించి త్వరలో వచ్చే ఎన్నికలకు సహకరించి ఇచ్చిన డిమాండ్‌ను పాస్ చేసి కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని బడ్జెట్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అసెంబ్లీ ప్రారంభమయి నెల రోజుల పైన అయింది. అగ్రికల్చర్ డిమాండ్ మీద చర్చ ప్రారంభమయింది. అనేక డిమాండ్స్ గిలిటన్ అవుతాయనే బాధ . ఈ రోజు రాష్ట్రానికి లైఫ్ లైన్‌గా ఉన్న అగ్రికల్చర్ డిమాండ్ మీద నేను వారంతా మాట్లాడతారని ఆశించాను. ముఖ్యమైన వారుంటారు, గత 9 సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వారు మంచి సూచనలు చేస్తారని అనుకున్నాను. దురదృష్టవశాత్తు చాలా మంది లేకపోవడం జరిగింది. దీని గురించి ఏమీ కామెంట్ చేయదలచుకోలేదు. వారికి ఈ రంగంలో ఉన్న ప్రాధాన్యత గతంలో కూడా చెప్పారు., ఇప్పుడూ చెబుతున్నారు. దీని మీద ఇప్పుడు 10 మంది మాట్లాడారు. ఈ చర్చలో భాగస్వామ్యం వహించిన వారందరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చాలా మంచి సూచనలు చేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఉన్న 30 కోట్ల జనాభాకు అందులో మూడింట ఒకటవ వంతు కూడా రెండు పూటలా గంజి లేని పరిస్థితి ఉన్న రోజులవి. స్వర్గీయ ఇందిరాగాంధి చొరవతో గ్రీన్ రెవల్యూషన్‌ని తీసుకువచ్చి, స్వామినాథన్ అనే ఒక యువ సైంటిస్ట్ వెన్నుతట్టి అంతకుముందున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుండి ఏర్పాటు చేసుకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఉపయోగించుకొని ఈ రోజు 102 కోట్ల జనాభా రెండు పూటలా కాదు, మూడు పూటలా సరిపడా ఇంకా మిగులుగా మన గోడౌన్లలో ఉన్న ధాన్యాన్ని పంచుకోగలుగుతున్నామంటే, స్వర్గీయ ఇందిరాగాంధిని స్మరించుకోనే బాధ్యత మన మీద ఉందని గుర్తు చేస్తున్నాను. దీనికి సహకరించినవారికీ, అన్నింటికి మించి కష్టపడి పని చేసిన రైతాంగానికి ఈ ఘనత దక్కుతుంది.

ఈ రోజు, వ్యవసాయం చూసినట్లయితే, గత కొంత కాలంగా నిర్లక్ష్యం చేయబడింది. ఈ రోజు గ్రామాలలో వ్యవసాయం మీద ఆధారపడిన రైతు కుటుంబాల ఆర్ధిక పరిస్థితి చతికిలపడింది. మరొక్కసారి ప్రాధాన్యత ఇవ్వాలన్న మాటతో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు, సి.ఎల్.పి నాయకుడిగా మొన్న ఎన్నికలలోకానీ, తరువాత కానీ ఈ రోజు కానీ, రైతులూ వ్యవసాయమే మా ప్రాధాన్యతఅనే మాటతో ఉన్నారు. ఈ రాష్ట్రంలోనే కాదు, అందరూ అనుకున్నారు. మన్‌మోహన్ సింగ్‌గారు ప్రధాన మంత్రి అయిన తరువాత వ్యవసాయానికి ఏ మాత్రమూ ప్రాధాన్యత ఇవ్వరూ అనుకున్నారు. అటువంటి ఈ రాష్ట్రం నుండి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం నుండి వెళ్లిన వైబ్రేషన్స్ ఈనాడు ఢిల్లీలో కూడా దేశం అంతా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రతిఒక్కరూ అంటున్నా, చేస్తున్నా, ప్రధాన మంత్రి కూడా ఆ మాట మాట్లాడుతున్న విషయాన్ని మర్చిపోవడానికి వీలు లేదు.

ముందుగా నేను రోశయ్యగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గత ఆర్థిక సంవత్సరంలో రు.285 కోట్లు కేటాయిస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాధాన్యత గుర్తు పెట్టుకొని దానికి రు.320 కోట్లు అంటే దాదాపు రు.40 కోట్లు అదనంగా వ్యవసాయానికి ఇప్పుడు ప్రస్తుతం జరుగుతున్న సీజన్‌కి రోశయ్యగారు కేటాయించారు. అంతేకాకుండా, వచ్చే సంవత్సరానికి దానిని రు.333 కోట్లకు పెంచడం జరిగింది. దాదాపు రు.50 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ఎక్కువ చేయడం జరిగింది. నేను సభాపూర్వకంగా అష్యూర్ చేసేదేమంటే, రు.48 కోట్లే కాదు, అవసరమయితే రు.100 కోట్లు అయినా, రాబోయే సంవత్సరంలో ఎక్కువ చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి.

వర్షపాతం గురించి సుబ్బారాయుడుగారు మాట్లాడారు. నేనూ, వారు 1989 నుండి కలిసి ఉన్నాము, వారు నాకు మంచి మిత్రులు. వారి ఆఫీస్‌లో ఇచ్చిన ఫిగర్స్ ఇక్కడ చదవవద్దని వారిని తమ ద్వారా కోరుతున్నాను. వారు మంత్రిగా చేశారు. మిత్రుడిగా వారికి ఇచ్చే సలహా ఏమంటే, ఏదో అంకెలని కాదు, పచ్చ కామెర్లతో తయారుచేసిన అంకెలు తీసుకువచ్చి అసెంబ్లీలో చదవవద్దని అంటున్నాను. సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ క్రితం సంవత్సరం –4 శాతం రైన్ ఫాల్ ఉంటే, ఈ సంవత్సరం –23 శాతం. పోయిన సంవత్సరం నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్ –9 శాతం ఉంటే, ఈ సంవత్సరం –12 శాతం ఉంది. వారు అంకెలు తారుమారు చేసి ఏదో బ్రహ్మాండంగా వర్షాలు కురిసినట్లు చెప్పారు. ప్రొడక్టివిటి గురించి అడిగారు. అవును, ప్రొడక్టివిటి పెంచాలనేది ప్రధానంగా తీసుకున్నాము. గత సంవత్సరం వరికి సంబంధించి ఖరీఫ్ వివరాలు మాత్రమే నా వద్ద ఉంది. రబీలోని ఫైనల్ ఫిగర్స్ రావలసి ఉంది. 2,700 కిలోలు పర్ హెక్టార్ అయితే, ఈసంవత్సరం 372 కిలోలు పెరిగింది. రబీలో గత సంవత్సరం 3,594 కిలోలు ఉంటే ఈ సంవత్సరం 3,770 కిలోలు ఆశిస్తున్నాము. కందిపప్పు 418 కిలోల నుండి 640 కిలోలకి, వేరుశనగ 482 నుండి 674 కిలోలు, సన్‌ఫ్లవర్ 633 కిలోల నుండి 637 కిలోలకు, పత్తి 384 కిలోల నుండి 407 కిలోలు ఈ విధంగా ప్రొడక్టివిటి పెంచడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఫర్టిలైజర్స్ గురించి చెప్పారు. గత సంవత్సరం 18.53 లక్షల మెట్రిక్ టన్నులు ఈ రాష్ట్రంలో అందుబాటులో ఉంటే, ఈ సంవత్సరం 20.64 లక్షల టన్నుల ఎరువులు కూడా ఇక్కడ ఉంచడం జరిగింది.

సా.6.00

గత సంవత్సరం కంటే 12% విస్తీర్ణం తగ్గింది. మొత్తం ప్రొడక్షన్‌లో తగ్గింది కేవలం రెండు శాతమే. That means to say, productivity పెరిగిందన్న విషయాన్ని దీని ద్వారా గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఇందాక అప్పుల గురించి అడిగారు. మా ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పారు. గత సంవత్సరం ఖరీఫ్ మరియు రబీ కి రూ.7500 కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం మొత్తం ఖరీఫ్, రబీ కలిసి రూ.9500కోట్ల రూపాయలు కేటాయించాము. అంటే రెండు వేల కోట్ల రూపాయలు, కేవలం ఒక్క సంవత్సరంలోనే, ఎక్కువగా పంట ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలియజేస్తున్నాను. దీనికి గాను ప్రత్యేకమైన శ్రద్ధ ముఖ్యమంత్రి గారు తీసుకొన్నారు. రెవెన్యూ, అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ప్రతిఒక్కరు రైతులను చైతన్యవంతులను చేసి, బ్యాంకులకు వెళ్లడం ద్వారా, ఒకే సంవత్సరం రెండు వేల కోట్ల రూపాయలకు ఇప్పించడం జరిగింది. ఈ ఋణాలు అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ రాబోయే రోజుల్లో ఇప్పించాలన్నది మా ప్రయత్నం. సన్న చిన్నకారు రైతులకు, టెనెంట్ ఫార్మర్సకి బ్యాంకులు అప్పు ఇచ్చే పరిస్థితి చాలా తక్కువగా ఉంది. దీన్ని గత సంవత్సరం ఎక్కువగా చేశామని చెప్పడం కాద, 2520 ఆరెంజ్ రైతు మిత్ర గ్రూపులు ఉన్నాయోవారిని మోటివేట్ చేసి బ్యాంకర్లను అప్రమత్తం చేసి రూ.13.76 కోట్లు వారికి ఇప్పించడం జరిగింది. దీంట్లో కౌలుదార్లు కూడా ఉన్నారు. First time కౌలుదార్లకు బ్యాంకుల ద్వారా పంట ఋణాలు ఇప్పించే ప్రోగ్రాం, ఈ సంవత్సరమే ప్రారంభమైందని తెలియజేస్తున్నాను. రెండు లక్షల ఆరెంజ్ గ్రూప్స్ ఏవైతే ఉన్నాయో, ఇంకా కొన్ని అస్థవ్యస్థంగా ఉన్నాయి. అవసరమైతే రీ ఆర్గనైజ్ చేసి, ప్రతి ఒక్క చిన్న, సన్నకారు రైతులకు రాబోయే రోజుల్లో అప్పు ఇప్పించాలనే ఆలోచన ఉంది. క్రాప్ ఇన్‌స్యూరెన్స్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ రైతుకి అనువైనదిగా లేదు. రాష్ట్ర

ప్రభుత్వం నుండి ఏ విధంగా ఉండాలి, త్రెషోల్డ్ ఈల్డ్ ఎట్లా ఉండాలి, దీని ప్రీమియం ఎట్లా ఉండాలి, ఏ విధంగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి అన్న అంశాలను ఇది వరకే కేంద్ర ప్రభుత్వానికి అనేక సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వచ్చే ఖరీఫ్ నాటికి మూడు జిల్లాలు గ్రామ స్థాయిని యూనిట్‌గా తీసుకోమని కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని కోరారు. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. మూడు జిల్లాలు కాదు మరో రెండు మూడు జిల్లాలు ఇవ్వమంటే వారు ఒప్పుకొన్నారు. వచ్చే ఖరీఫ్‌కి ఈ పంటల భీమ పథకాన్ని గ్రామాన్ని యూనిట్‌గా, కనీసం 5 జిల్లాలు తక్కువ కాకుండా ఈ రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. దానికి కావాల్సిన ఖర్చుని వారు అడిగారు. ఈ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొంటే, మా దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని అన్నారు. దానికి కావాల్సిన ఖర్చు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎంత ఖర్చు అయినా ఇవ్వడానికి మేము తయారుగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ అన్నది ఈ రోజు రైతులను ఇబ్బంది కల్గిస్తున్నది. నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను కర్బ్ చేయడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. Let me not go into details. But, ఒకటైతే, by and large వరంగల్‌లో 25 వేల ఎకరాలు, రెండు ఎకరాలు ఒక ఎకరం అని కాకుండా మినహాయిస్తే, రాష్ట్రం మొత్తం మీద ఈ నకిలీ విత్తనాలు ఎక్కడా పెద్దగా కనిపించలేదు. Still we take responsibility ఏ గ్రామంలోనైనా జరగడానికి వీలు లేదు. రాబోయే రోజులలో ఇంకా దీన్ని ఏ విధంగా కర్బ్ చేయాలా అని ప్రయత్నం చేస్తున్నాము. ఈవిషయాలు మీకు తెలియనివి కావు. I am very happy to announce. గుంటూరులో నకిలీ మిర్చీ విత్తనాలను అమ్ముతున్న వ్యాపారిని పి.డి.యాక్టు క్రింద అరస్టు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు హై కోర్టు దాన్ని తప్పు పట్టింది. నేను కోర్టుని ఏమీ అనలేను. కానీ ఉన్న చట్టాలు సరిగా లేవు. ఇప్పుడు ఉన్న విత్తన చట్టం రైతుకి అనుకూలంగా లేదు. మా కమీషనర్ గారు ఎక్కడైతే నకిలీ అని నాసి రకము విత్తనాలు అని తేలాయో అక్కడకి టెక్నికల్ ఎక్సపర్ట్స్‌పోయి శాంపిల్స్ తీసుకు వచ్చారు. వారిపై పెనాల్టీ విధించినా, కోర్టుకి వెళ్లి స్టే తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో నకిలి విత్తనాల బెడద నుండి కాపాడాలని కొత్త చట్టాన్ని తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దీన్ని చూసి చాలా బాగుందని చెప్పారు. వారికి రెండు ఆప్షన్స్ ఉన్నాయి. కేంద్రం మనలను ఆధారంగా చేసుకొని దేశం మొత్తం మీద చట్టం తీసుకురావడం, లేదా మన చట్టాన్ని మనమే ఇక్కడే చేసుకోనే విధంగా అప్రూవల్ ఇవ్వడం తప్ప వేరే గత్యంతరం లేదు. అయినా, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ రబీ కాలంలో రాష్ట్రంలో ఎక్కడ ఏ ఒక్క సంఘటన జరగలేదు. నకిలీ పురుగు మందులను అరికట్టడానికి గాను అగ్రికల్చర్ ఆఫీసర్లును అప్రమత్తం చేశాము. వారు మండల స్థాయిలో ఉన్న షాపులను నియంత్రించాల్సి ఉంది. వీరు సక్రమంగా చేయకపోతే, వీరిపైన చర్యలుతీసుకొంటామని చెప్పడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల బాగా కంట్రోల్ అయిందని మనవి చేస్తున్నాను. విత్తనాలకు సంబంధించి 15,20 సంవత్సరాల క్రితం ఉన్న ఈ సీడ్ విలేజీ కాన్సెప్టని మళ్లీ రివైవ్ చేశాము. 323 గ్రామాల్లో ప్రస్తుతం నడుస్తున్న రబిలో ప్రారంభించాము. 65వేల క్వింటాళ్ల విత్తనాలను ప్రొడ్యూస్ చేస్తున్నాము. వచ్చ ఖరీఫ్‌కి మండలం ఒక విలేజ్ తక్కువ కాకుండా, 1100 మండలాలలో రెండున్నర లక్షల విత్తనాలు, రైతుద్వారానే తయారు చేయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 27 సీడ్ ఫామ్‌లు ఏవైతే ఉన్నాయో అవి పూర్తిగా మూత పడ్డాయి వాటిని రివైవ్ చేస్తాము. సీడ్ విలేజీ రివైవ్ చేయడానికి నాలుగు కోట్ల డబ్బు ఇవ్వడం జరిగింది. అది రివైవ్ చేస్తే యూనివర్శిటీ వారికి చెప్పడం జరిగింది. వారు మంచి సీడ్ ఇవ్వాలి. బ్రీడర్ సీడ్‌గా తీసుకువెళ్లి ఐక సర్టిఫైడ్ సీడ్‌ని రైతుల ద్వారా ప్రొడ్యూస్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. రసాయనిక ఎరువులు, రసాయనిక క్రిమిసంహారక మందులు విపరీతంగా వాడుతున్నాము. ఈస్ట్, వెస్ట్ గోదావరిల్లో భూములు రాబోయే రోజుల్లో పనికి వస్తాయో, రావో అన్న భయంకరమైన పరిస్థితి ఉంది. క్రిమిసంహారక మందులు గుంటూరు, వరంగల్‌లో తీసుకొన్నా, కర్నూలులో కూడా విపరీతంగా వాడుతున్నారు. పెస్టిసైడ్స్ రెసిడ్యూస్ వల్ల పండించిన మిర్చిబయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. వాటిని డైవర్ట్ చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. పొలంబడి అనే కార్యక్రమాన్ని తీసుకొని, వచ్చే ఖరీఫ్‌లో మండలాన్ని ఒక విలేజీగా తీసుకొని ఇన్‌పుట్స్, ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన అన్ని సౌకర్యాలు ఇచ్చి, రైతులు తనిఖీ చేయాలి. దాని ద్వారా మూడు ఫలితాలు సాధించాలని అనుకొంటున్నాము.

సా. 6.10

ఒకటి రైతు పెట్టుబడి తగ్గించాలి. కనీసం ఎకరానికి ఒక రూ. 500 తగ్గిస్తే , కనీసం ఒక బస్తా ధాన్యం ఎక్కువగా పండించగలిగే అవకాశం కలిగించగలిగితే, నాణ్యత పెంచగలిగితే ఒక్క సారి రైతు పరిస్థితి మారిపోతుందనే ప్రయత్నాలలో మేము ఉన్నాం. రెండు వేల యూనిట్స్ ఇవ్వాలని ఏర్పాటు చేసుకున్నాము. మెకనైజేషన్ గురించి కూడా ఆలోచన చేయాలి. ఈ రోజు రైతు మిత్ర గ్రూప్స్‌లో ఇన్‌ఫ్రాక్ట్రక్చర్ ఉపయోగించుకుని ప్రతి రైతూ మెకనైజేషన్ కొనగలిగే పరిస్థితి ఉండదు. అది ప్రతి రైతుకూ సాధ్యం కాదు. రైతు మిత్ర ప్రభ ద్వారా, రాజీవ్ యువ శక్తి ద్వారా ప్రతి గ్రామానికి కనీసం ఒక మెకనైజేషన్ వారికి అందుబాటులోకి తేవాలన్న ఆలోచన మాకు ఉంది. అందువల్ల వచ్చే సంవత్సరం రబీ, ఖరీఫ్ పంటకు 1100 మండలాలలో గ్రామం ఒక మండంగా ఈ కార్యక్రమం ఇంప్లిమెంట్ చేయాలనుకుంటున్నాము. రూ. 120 కోట్లు ఈ మెకనైజేషన్ ఇచ్చి ఖరీఫ్ నాటికి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేయాలనుకున్నాం. దానివల్ల ఉత్పత్తి చేసేటు వంటి కాస్ట్ తగ్గే అవకాశాలు ఉన్నాయి. అంతేగాకుండా ఇంతవరకూ నాకు అర్థం కాని ఒకటి ఉంది. గతంలో అంటే దాదాపు 20 సంవత్సరాలుగా అగ్రికల్చర్ ఆఫీసర్సుకు , అందులో ఉన్న ఇతరులకు కనీసం ఒక శిక్షణ కూడా ఇచ్చిన పాపాన వారు పోలేదు. అందువల్ల గత రెండు నెలలుగా రాష్ట్రంలో ఉన్న ఎఇఓ నుంచి జెడిఎ వరకూ అక్కడ ఉన్న వారందరికీ 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మేము నిర్వహించడం జరిగింది. రీజినల్ కాన్ఫరెన్సులు కూడా జరిగాయి. ఆ శిక్షణ పూర్తి అయింది. రాబోయే రోజులలో ఖరీఫ్, రబీ కాలంలో ఖచ్చితంగా ఈ శిక్షణను ఇవ్వాలన్న నిర్ణయం మేము తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు యూనివర్సిటీలు ఉన్నాయి. అందులో అగ్రికల్చర్‌పై రీసర్చ్ బాగా జరుగుతున్నది . కానీ వారు ఇచ్చిన ఐసిఆర్ రిపోర్టు ప్రకారం, ఈ రోజు యూనివర్సిటీలో రీసెర్చ్ స్టేషన్‌లో ఏదయితే రీసర్చ్ ఫలితాలు వచ్చాయో అవి 30 శాతం కూడా రైతులకు అందడం లేదు. ల్యాబ్ టు ల్యాండ్, ల్యాండ్ టు ల్యాబ్ అనే కాన్సెప్ట్ సక్సెస్ చేయాలని, పొలాల బడి కార్యక్రమం గానీ, మిగిలిన కార్యక్రమాలు గానీ ఒక్కొక్క ఏరియా ఎడిఇ పరిధిలో ముగ్గురు సైంటిస్ట్‌లు, రైతులతో, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి పని చేసే విధంగా చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రధానమైన నాలుగు క్రాప్స్, వేరుశెనగ, వరి, ప్రత్తి వంటి పంటనలకై ఈ రీసర్చ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. బయో ఫర్టిలైజేషన్‌ను మనం ప్రమోట్ చేయడానికి గాను, ఎక్కడయితే అవి కుక్కగొడుగుల్లా బయలు దేరాయో వాటిని నియంత్రించడం చేయాలని అనుకున్నాం . ఆ విధమైన నియంత్రణ ద్వారా బయో ఫర్టిలైజర్సుకు బిల్లు తీసుకు రావడానికి గాను మేము ప్రయత్నం చేస్తున్నాం . చాలా మంది సభ్యులు చాలా సూచనలు చేశారు. ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఈ ప్రొడక్షన్‌నూ, ప్రొడక్టివిటీనీ పెంచడానికి నేను ఇదివరకు ఒకటి అనుకున్నాను. కనీసం రూ 500 ఎకరం పెట్టుబడి తగ్గాలి, కనీసం రూ. 500 ప్రొడక్షను పెరగాలి అని. రెండున్నర కోట్ల ఎకరాలు మనం సాగు చేస్తున్నాం . రబీ, ఖరీఫ్ రెండూ కలిపి ఒక్కసారి విజయవంతం అయితే రూ. రెండున్నర వేల కోట్ల రైతులకు ఈ రోజు అదనంగా ఆదాయం వస్తుంది.

మీరు సలహాలు ఇచ్చారు. కాటన్, ఎమ్‌ఓయు గురించి ఆందోళన చెందుతున్నారు. అది వాస్తవం . ఎమ్‌ఓయు సరిగా ఇంప్లిమెంట్ కాని పరిస్థితి ఈ రోజు మనకు ఉంది. అందుకోసం ఒక చట్టం చేయవలసిందిగా ఈ చట్టం గురించి కేంద్ర ప్రభుత్వానికి చెప్పాం. ఆ చట్టం కావాలని అది కేంద్రం నుండి రావాలనే ఆశిద్దాము. అందుకు ప్రయత్నం కూడా చేస్తున్నాం. కానీ చట్టం అయినా కాకపోయినా, ఎమ్‌ఓయు గురించి ఏమి చేయాలి ఏమిటి అన్నదానికి మీ అందరి సలహాలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ ఆత్మహత్యలగురించి మాట్లాడారు. ఇంతవరకు అవి ఎన్ని జరిగాయి, ఏమిటని అడిగారు. డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసేంతవరకూ అధికారికంగా వచ్చినటువంటి ఆత్మహత్యల సంఖ్య 1369. మరి మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతవరకూ 756 దీనిలో వచ్చిన రిపోర్టులో ఉన్నాయి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

దాదాపు రూ. 29 కోట్లు ఈ ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు , డబ్బులు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. గతంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అవి బయటకు రాకుండా చేయాలని చాలా జాగ్రత్త పడే పరిస్థితి వారికి ఉండేది. ఆత్మహత్య అంటే వినడానికి బాధే . ఎవరికైనా బాధే. మీకైనా, మాకైనా ఎవరికైనా బాధే. కానీ గతంలో వాస్తవాలను మీరు ఒప్పుకోలేకపోయారు, జీర్ణం చేసుకోలేకపోయారు. అందువల్ల ఈ రైతుల ఆత్మహత్యలు జరిగినా డిస్ట్రిక్ట్ వైజ్ ఎడిషన్‌లోనో, టౌన్ ఎడిషన్‌లోనో, డివిజన్ ఎడిషన్‌లోనో ఒక అంగుళమో, అర అంగుళమో దానికి సంబంధించిన వార్త వచ్చేది. పత్రికల వారికి కూడా ఆనాడు తెలుసు , ఎంత రాసినా ఆ ప్రభుత్వం పట్టించుకోదు అని. అది వాస్తవం . కానీ ఈ రోజు ఈ వార్తలు మెయిన్ పేపర్లో ఒక సెపరేట్ కాలం పెట్టి వేస్తున్నారు. కారణం ఏమైనా ఈ రోజు ప్రభుత్వం ఈ విషయమై బాధ్యత తీసుకున్నది. ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాల వారిని ఆదుకోవడానికి , వార్త ప్రభుత్వం దృష్టికి పోవాలని వారు ఆ విధంగా మా దృష్టికి, నోటీసుకు తీసుకు వస్తున్నారని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ సంఖ్యకు సంబంధించి డిస్ప్యూట్ ఉంటే, అది చెప్పదలచుకుంటే మీరు ఆ విషయాన్ని కలెక్టరుకు అయినా చెప్పండి. వెరిఫై చేయిస్తామని చెబుతున్నాను. అందుకు గాను ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేస్తున్నాం . ఆర్‌డిఓ, డిఎస్‌పి, తర్వాత ఎడి అగ్రికల్చర్ .....

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, పేపర్లో వస్తున్నది.......

ఛైర్మన్ : మీరు కూర్చోండి.

డా ఎన్. రఘువీరా రెడ్డి : అధక్షా, ప్రతి ఒక్కటి కూడా న్యూస్ పేపర్స్‌లో వస్తున్నది. న్యూస్ పేపర్‌లో వచ్చినా,టివిలో వచ్చినా లేదూ ఇంకే విధంగా వచ్చినా ప్రభుత్వ నోటీసుకు వచ్చే ప్రతి ఆత్మహత్యనూ కూడా అవి ఏది అయినా కానీ మా నోటీసుకు వస్తే వెరిఫై చేయిస్తున్నాం . కొన్ని కుటుంబాలు అప్పుల బాధతో, వ్యవసాయకంగా ఇబ్బందులలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటే వారికి గానీ, వారి కుటుంబాల వారికి కానీ రూ. లక్షన్నర ప్యాకేజ్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాము. దీనికి వారు, మంచి కార్యక్రమం చేస్తున్నా కూడా వారు హర్షించకపోగా తప్పులు పడుతున్నారు. మీరలా చేసినా మాకే ఇబ్బందీ లేదు. ఇప్పటికి కూడా మీకు మనవి చేసేది ఈ విధంగా రైతుల సమస్యలు, ఆత్మహత్యలు చేసుకునేటువంటి ఏ ఒక్కరూ కూడా దీని నుంచి తప్పిపోవడానికి లేదు. అలా ఉన్నప్పుడు కలెక్టరుగారికి చెప్పండి. మా దృష్టికి తీసుకు రండి. వచ్చిన వాటిని వెరిఫై చేయించి అందరికీ సహాయం చేయడం జరుగుతుంది. మిత్రులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా గురించి అన్నారు. ఏదో ఒక సభలో ఆడంబరాలకు, పెళ్లికి ఎక్కువ ఖర్చు పెడుతున్నారని అన్నారు. అందువల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. యస్. ఈ రోజు రోశయ్య గారు మనకు ఆదర్శం . చిన్నాభిన్నమైనటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఖజానాను అతను బాధ్యతాయుత ఆర్థిక మంత్రిగా పనిచేయడంతో ఒక కొలిక్కి తెస్తున్నారు. తెచ్చారు. గతంలోనూ ఆర్థిక మంత్రులు ఉన్నారు. చిన్నాభిన్నంగా ఖజానా వాళ్ల చేతులో ఉండేది. కానీ ఈ రోజు రోశయ్య గారు చాలా జాగ్రత్తగా చేస్తున్నారు. ఎందుకంటే అతను ఆడంబరాలకు పోవడం లేదు. వ్యర్థమైన ఖర్చులు చేయడం లేదు. ఈ రోజు రైతులు ...........

(అంతరాయం )

It is not my intention. It is the intention of Congress Party and Congress Government. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి గవర్నమెంట్ ఉన్నప్పటి నుంచి రైతులకు మేము చెబుతున్నది రైతులకు అండదండలుగా ఈ ప్రభుత్వం ఉంటుందని . ఈ రోజు 65 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం గానీ, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారికి రూ. లక్షన్నర ఇవ్వడం గానీ, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మీకు సహకరించడానికి ప్రతి రైతుకూ అప్పులు ఇప్పించడం గానీ, సహకార బ్యాంకుల ద్వారా 5 శాతం వడ్డీ ఇప్పించడం , మహిళలకు లోను పావలా వడ్డీకి ఇప్పించడం, ఫ్రీ కరెంట్ అనే కార్యక్రమాలు మేము చేస్తున్నాము. కానీ మీరు కూడా అనవసరమైన దుబారా ఖర్చులకు పోవద్దు .

సా.6.20

ఖర్చు పెట్టడంలో రోశయ్యగారి మాదిరి ప్రతి ఇంటి యజమాని కావాలని నేను అయితే కోరుతున్నాను. దీనిలో తప్పు ఏమి వుంది, నాకు అయితే అర్థం కావడంలేదు.ఈరోజు మనం ఆడంబరాలకు పోవద్దు అప్పులు చేసి అనవసరమైన ప్రతిష్టలకుపోయి లక్షల, లక్షలు అప్పులు చేసి మీరు ఇబ్బందులు పడవద్దు అని చెప్పడం తప్పు అయితే, ఇది తప్పుగా వుందని అంటే మీరు చెప్పండి, మాకు అయితే ఏమి ఇబ్బంది లేదు. మీ మాదిరి ఇష్టం వచ్చినట్లు రావాలని తరువాత వాళ్ల మానసికంగా వేదించే మాటలని ఎప్పుడు మాట్లడలేదు. Even now I go on record. మేము రైతులను పిలిపిస్తున్నాము దయచేసి దుబారా ఖర్చులకు మీరు పోవద్దు అండీ, మీరు మీ పరిస్థితులు చూసుకొని ఆ విధంగా పొండి, ప్రభుత్వ పరంగా సంపూర్ణమైన సహకారం మీకు వుంటుందని మేము చెప్పడానికి ఏ మాత్రం మేము వెనుకంజవేసే సమస్యలేదు. అటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏమో పల్లెబాట, నగరబాట అన్నారు నీవు ఏమో పొలం బాట అన్నావని అన్నారు. నేను ఏ జిల్లాకు పోయిన కూడా ఖచ్చితంగా ఫీల్డుకి పోతున్నాను. కాకపోతే మాకు రానటువంటి విద్య ఏమంటే దానిని పెద్ద ప్రచారం ఇచ్చుకొనే విద్య మాకు రాలేదు. మీ దగ్గర ఒకసారి ట్యూషన్‌కు కూడా వస్తాను. ఏ విధంగా ప్రచారం చేసుకోవాలని, అటువంటిది పోటీపడవలసిన అవసరం లేదు. నేను కుక్ గ్రామంలో నివసిస్తున్నాను. ఎప్పుడు పోయినా కూడా అక్కడే వుంటాను. తెల్లవారి లేస్తే 5 గంటలకు పొలం పోయి 8 గంటలకు ఇంటికి వస్తాను. I know what it is. ఈరోజు అగ్రికల్చర్ ఆఫీసర్లుతో రైతులకు సంబంధాలు తెగిపోయాయి. ఈ రోజు అందమైన కంప్యూటర్ల అంకెలు గారిడి వేసి పంపి మెప్పుపొందే ఒక సంస్కృతి వచ్చింది అది తప్పు. ఈ రోజు మీరు రైతులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటే ప్రతి ఒక్కరు పొలాల్లో ఉండండి అని వాళ్లకి చెబుతున్నాను. నాతోబాటు ప్రిన్సిపల్ సెక్రటరి, కమీషనర్, ప్రతి ఒక్కరు కూడా ఎక్కడకి పోయిన రైతు దగ్గర నేరుగా మనం వాళ్ల సాధకబాదకాలు తెల్సుకోవాలని ప్రయత్నం చేయడం, దానిని కూడా హర్షించడానికి మీరు ఇష్టంగా లేకపోతే ఆ దేవుడు కూడా మిమ్ములను క్షమించలేడని మనవిచేస్తున్నాను. ఈ రోజు క్లౌడ్ సీడ్సు గురించి చెప్పారు. It is not relevant. But still-- వాళ్లు రైజ్ చేశారు నేను ఒకటి అడుగుతున్నాను. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లౌడ్ సీడింగ్ ప్రారంభం చేశారు. మా అనంతపురం జిల్లాలో జిల్లా కాంగ్రేస్ ప్రెసిడెంట్ అమరణ నిరాహారదీక్షకు కూర్చొంటే విధిలేక గత్యంతరం లేని పరిస్థితులలో ఆ రోజు ప్రారంభించారు. మీరు ఏ విధంగా చేశారో నేను ఆ వివరాలలోకి పోను కాని తరువాత మా ప్రభుత్వం మే నెలలో వస్తే టెండర్సు పిల్చి చేయడానికి ఆలస్యం అయినది. జులై చివర్లో కాని మేము ప్రారంబించడానికి సాధ్యం కాలేదు. ఒక ప్రయత్నం జరిగింది. దానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు అయినది ఒక ప్రయత్నం చేశాను. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో చైనా పోయి వచ్చాము. అక్కడి వాళ్లకి పంటలు కాపాడడానికి క్లౌడ్ సీడింగ్, వడగండ్ల వాన కురిస్తే దానిని న్యూట్రలైజ్ చేయాడానికి క్లౌడ్ సీడింగ్, అదే విధంగా సంఘై నగరంలో వేసవికాలంలో ఎండలు ఎక్కువగా వుంటే ఎ.సి. ఎక్కువ కావాలి, కరెంటు కావాలి దానిని తగ్గించుకోడానికి కోసం అక్కడ మేఘమధనం చేసే ప్రక్రియ 1958 నుంచి కొనసాగుతుంది. ఈ రోజు 14 దేశాలలో కొనసాగుతున్నాయి. అటువంటి ప్రయత్నం ఎన్నికలు ముందు మేము చెప్పాము. ఎన్నికలప్పుడు చెప్పాము, ఇప్పుడు కూడా ప్రయత్నం చేస్తున్నాము. లేకపోతే మీరు ఓపెన్‌గా చెప్పండి, మేఘమధనం వద్దు ఆపివేయండని చెప్పండి మాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ రోజు రీసెర్చి స్ట్రెంథన్ చేస్తూ ఈ మేఘ మదనం కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలి ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఉత్తరం కూడా రాశారు. వాళ్లు కూడా సహకరిస్తామని చెప్పారు. ఈ

రోజుఅగ్రికల్చర్ యూనవర్సిటీ, జెఎన్‌టియు ఈ రెండు కలిపి రీసెర్చి స్టేషన్ ఓపెన్ చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే క్యాబినెట్ కానిస్ట్యూట్ చేసిన వెంటనే ఫస్టు వేసిన క్యాబినెట్ సబ్ కమిటి ఈ రైతుల ఆత్మహత్యలు కాని దీనికి వచ్చినటువంటి పర్యవసానం కాని రాబోయే రోజుల్లో ఏమి చేయాలని ఆరోజు పరిశీలించి ఒక క్యాబినెట్ కమిటి వేసినారు. క్యాబినెట్ సబ్ కమిటి బాగా లోతుగా రైతు సంఘాలతో మాట్లాడి కూడా రిపోర్టు ఇచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు జయతిఘోష్ ఆధ్వర్యంలో దేశంలో Best agriculture-వ్యవసాయంతో సంబంధం ఉన్నటువంటి వాళ్లతో కలిపి ఒక కమిటి వేసినారు. వాళ్లు రాష్ట్రం అంతా 9,10 జిల్లాలు తిరిగి వాళ్లు రిపోర్టు ఇచ్చారు. దానిని 21 డిపార్టుమెంట్సుకు సంబంధించిన అనేక రికమెండేషన్సు చేసింది. వాటిని అన్ని డిపార్టుమెంట్సుకు పంపించడం జరిగింది. అన్ని డిపార్టుమెంట్సు నుంచి వాళ్ల కామెంట్సు వచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే సేమ్ డిసిషన్ తీసుకున్నారు. ఇది బాధ్యతతో రేపు ప్రొద్దున మనం ఇంప్లిమెంటేషన్ కూడా చేయాలి కాబట్టి దానిని మళ్లీ క్యాబినెట్ సబ్‌కమిటి రిఫర్ చేసినారు. మేము అప్పుడు దానిని సంబంధిత మంత్రులతో, సెక్రటరీస్, కమీషనర్సు కూర్చొని మాట్లాడుతున్నాము. ఇంకా 4,5 రోజుల లోపల ఆ కార్యక్రమం కూడా పూర్తి అవుతుంది Mostly in all probability-- ఈ అసెంబ్లీ అయిపోయే లోపల31వ తేదీ లోపల ఘోష్‌గారి కమీషన్ ఒక రిపోర్టు ఇక్కడ మళ్లీ ప్రభుత్వం తీసుకొని పోయి అటువంటి చర్యలు కూడా టేబుల్ మీద ఉంచడం జరుగుతుంది. ఈ రోజు వ్యవసాయం అంటే not agriculture alone, but agriculture, horticulture, sericulture, marketing, cooperation, fisheries, animal husbandry, electricity, irrigation-- ఇవి అన్నీ కలిస్తేనే అగ్రికల్చర్, ఎవరు ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి అస్తవ్యస్తమైన పరిస్థితి వుంది. అందుకోసం గౌరవ ముఖ్యమంత్రిగారు బాగా ఆలోచన చేసి ఈ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయలేదు. ఇక్కడ అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ తీసుకొచ్చి దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అధ్యక్షులుగా ఉండి ఒకే గొడుగు క్రిందకు ఈ శాఖలు అన్ని తీసుకొచ్చి మైక్రోలెవల్లో హైద్రాబాదులో , జిల్లా లెవెల్లో, మండల లెవెల్లో , కూడా అందరు కలసి పనిచేసి విధంగా ఒక విప్లవాత్మకమైనటువంటి ఈ అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ దీనిపైన ప్రొడక్టివిటి పెంచి ఈ కార్యక్రమం కూడా ప్రారంభం చేశాము. వేకెన్సీలు అన్నీ భర్తీ చేయడానికి ఇప్పటికే జి.ఒ.లు ఇస్యూస్ అయినాయి , రేపో, ఎల్లుండో నోటిఫికేషన్ వస్తుంది 275మంది అగ్రికల్చర్ ఆఫీసర్సు 491 ఎఇఒ ఆఫీసర్సు భర్తీ చేయడం జరుగుతుంది. ఉగాది కల్లా రిక్రూట్‌మెంటు పూర్తి అవుతుంది. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఒక్క వేకెన్సీ లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రోజు అగ్రికల్చర్ క్రింద ఉన్న విత్తన సంస్థలు అమ్మి వేయడానికి ప్రయివేటైజేషన్ చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. గతంలో కొన్ని ఆస్థులు అమ్మి వేశారు. ఆగ్రోస్ ఆస్థులు అమ్మి వేశారు. సీడ్సు సర్టిఫై ఏజన్సీ మొత్తం క్లోజ్ చేసేటటువంటి పరిస్థితి, అగ్రికల్చర్ అంటే అన్ని విభాగాలు గట్టిగా పనిచేస్తూనే వ్యవసాయం ద్వారా మంచి సేవలు అందించడానికి వాటిని రివైవ్ చేస్తున్నాము. దానికి కావలసిన నిధులు ఇస్తున్నాము. రాబోయే రోజుల్లో ఈ శాఖలు అన్నిటిని కూడా బలోపేతం చేసి ముందుకు తీసుకొని వెళతాము అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ల్యాప్స్ ఉన్నాయి విత్తనానికి సంబంధించి కాని సాయిల్ టెస్టింగ్, ఫర్టిలైజర్సు, పెస్టిసైట్సు అవి అన్నీ ఏమి పనిచేయని స్థితిలో ఉండిపోతే ఇటీవలనే గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు 30 కోట్ల రూపాయలు అదనంగా విడుదల చేశారు. వాటి అన్నిటినీ రివైవ్ చేస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మేము చైనా పోయి వచ్చిన తరువాత ఒకరిపోర్టు కూడా తయారు చేయడం జరిగింది. రేపో, ఎల్లుండో అందరికి కూడా సర్క్యులేట్ చేయడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన ఏమంటే మేము అయితే పొలిటికల్‌గా అక్కడ ఉన్న డెసిషన్సు చూశాము. రాబోయే రోజుల్లో , మేము అయితే డైలాగులు చెప్పలేము, చైనా నుంచి వస్తే చైనా మాదిరిగా ఇండియాను చేస్తామని చెప్పలేము. శాసించలేము. అక్కడ ఉన్నటువంటి ప్రొడక్టివిటి అంటే 60 శాతం వున్నది. మనకు మల్లే ఎకరంన్నర, రెండు ఎకరాలు వుండవు, అక్కడ రైతుకి 600 గజాలకు మించి ఎక్కువ లేదు. అయినా కూడా చాలా సక్సెస్‌ఫుల్‌గా జరుగుతుంది.ప్రొడక్టివిటి ని బట్టి వుంది కేవలం అగ్రికల్చర్‌పైనే ఆధారపడడం లేదు. ఒక రైతు కుటుంబానికి ప్రత్యామ్నాయం మార్గాలు వాళ్ల ఆదాయ వనరులు చేకూర్చేటటువంటి పరిస్థితులు ఉన్నాయి . మార్కెటింగ్, తిరిగి సబ్సిడీ ఇవిఅన్నీ ఉన్నాయి, వాటిని లోతుగా అధ్యయనం చేయడానికి ఒక నిపుణలతో కూడు కున్నటువంటి కమిటిని పంపుదామని చెప్పి గౌరవ

ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు వాళ్లు అక్కడికి పోయి వచ్చిన తరువాత ఏది ఇక్కడ ఇంప్లిమెంటు చేయడానికి వీలువుంటుందో వాటిని అన్నిటిపై కూడా మేము ఇక్కడ చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

సా.6.30

అధ్యక్షా, గత ఎన్ డి ఎ ప్రభుత్వం విత్తనాలను కూడా వ్యాట్ పరిధిలోకి తీసుకొచ్చి నాలుగు శాతం ట్యాక్స్ కట్టవలసిన పరిస్థితిని తీసుకువస్తే గౌ. ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రి గారు మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు ఢిల్లీలో time and again పర్స్యూ చేయడం వల్ల దానిని వ్యాట్ పరిధినుండి తొలగింపచేయడమనేది ఈ ప్రభుత్వం చొరవ వల్లనే జరిగిందని ఈ సందర్భంగా సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ఫర్టిలైజర్స్ కొరత గురించి చెప్పారు. నిజమే, రెండు మూడు సందర్భాలలో ఆర్టిఫిషియల్ కొరతను సృష్టించడం జరిగింది. యాక్చువల్‌గా యూరియా కొరత కూడా కనిపించింది. వెంటనే మేము అప్రమత్తమై 60 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా హార్టికల్చర్‌కు సంబంధించి మన రాష్ట్రంలో ఇది దాదాపు 15 లక్షల హెక్టార్లలో మాత్రమే వుంది. దీనిని ఇంకా పెంచడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఈ రోజు మన రాష్ట్రంలో ఈ కోకోనట్ పంట విషయంలో కొబ్బరి మొక్కలకు ఎర్రనల్లి తెగులు సోకిన సందర్భంలో రైతులు చాలా ఇబ్బందులనెదుర్కొన్న దశలో గౌ. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వన్ ఇయర్‌లో త్రీ డోసెస్ ఇచ్చేలా వన్ టైంగా యూరియా ఫైట్‌మైట్‌ను హండ్రెడ్ పర్సెంట్ సబ్సిడీతో కేంద్రం ద్వారా తీసుకువచ్చే ఏర్పాట్లు చేసి దానిని కంట్రోల్ చేయడానికి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఇక చిల్లీస్‌కు సంబంధించి గుంటూరులో అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్‌ను ఏర్పాటు చేయడానికి ఒక ఎం ఒ యు పై సైన్ చేయడం జరిగింది. ఆ కార్యక్రమం కూడా వెంటనే రు.20 కోట్లతో ప్రారంభమౌతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇటీవల వంద కోట్ల రూపాయలతో ఫ్రూట్స్ అండ్ విజిటబుల్స్‌కు సంబంధించిన యాక్టివిటీస్‌కు వాల్యూ అడిషన్ చేసే కార్యంకమాల కోసం ఎన్ డి డి పి తో ఒక ఎం ఒ యు కుదుర్చుకోవడం జరిగింది. ఈ కార్య క్రమాలు కూడా జరుగుతున్నాయి. అదేవిధంగా కాంకర్‌కు సంబంధించిన వాళ్లు కూడా ఏడు ఎకరాల స్థలం అడుగుతున్నారు. వంద కోట్ల రూపాయలతో కోల్డ్ చైన్ కార్యక్రమాలు చేయడానికి ముందుకొస్తున్నారు. హార్టికల్చర్‌కు సంబంధించి ప్రత్యేకంగా నిమ్మ, బత్తాయి పంటలు పండించే రైతులు చాలా ఇబ్బందులనెదుర్కొంటున్నారు. వీటికి కూడా వాల్యూ అడిషన్ లేదు. ప్రాసెసింగ్ లేదు. దాదాపు 20, 30 శాతం వేస్ట్ అవుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయడానికి అనేకరకాలైన ప్రోత్సాహకాలను ఇవ్వడం కోసం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ కార్పోరేషన్ ద్వారా దీనికి కావలసిన పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీని రూపొందించమని కోరడం జరిగింది. ఇక ఎ పి ఎం ఐ పి కి సంబంధించి రెండున్నర లక్షల హెక్టార్లలో కార్యక్రమాలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. దీని కోసం ఇదివరకే 40 వేల హెక్టార్లలో అచీవ్ చేయడం జరిగింది. రాబోయే సంవత్సర కాలంలో మిగతా టార్గెట్‌ను పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, I agree with one suggestion. సబ్సిడీ ఏదైతే వుందో అది రైతులకు నేరుగా ఇవ్వాలని నేను కూడా గతంలో చెప్పాను. అందుకే ఈ రోజు దానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించమని అధికారులకు చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ రోజు మార్కెటింగ్‌కు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రు. 110 కోట్లు, రైతు బంధు ద్వారా రు.80 కోట్లు ఖర్చు పెట్టి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కోసం ట్రెయినింగ్ ఇప్పించడానికి కూడా పెద్దయెత్తున రాబోయే రోజుల్లో కార్యక్రమాలు తీసుకోవడానికి కూడా నిర్ణయించడం జరిగింది. ఈ రోజు మిరపకాయలకు ఎం ఎస్ పి గురించి ఏదైతే చెబుతున్నారో దానికి ఎం ఎస్ పి లేదు కాబట్టి ఎం ఐ ఎస్ కోసం ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారితో మాట్లాడినప్పుడు ఆయన వెంటనే నాఫెడ్‌ను పిలిపించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎం ఐ ఎస్ క్రింద కేంద్రం, రాష్ట్రం రెండూ కలిసి చర్యలు తీసుకుంటాయి. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు ఎం ఐ ఎస్ ప్రపోజల్స్ ఢిల్లీకి పంపించడం జరిగింది. మేలైన రకాలను రు. 2700 /-లతోనూ నెక్స్ట్ వెరైటీని రు.2500/-లతోనూ ప్రొక్యూర్ చేయాలని నిర్ణయించడం జరిగింది.

నాఫెడ్ మరియు మార్క్‌ఫెడ్ రెండూ కలిసి ఈ నెల 22, 23 తేదీల్లో కొనుగోళ్లు ప్రారంభిస్తాయని గౌ. సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా కాటన్‌కు సంబంధించి గతంలో ఎన్నడూ లేనివిధంగా భారతదేశం మొత్తంలో 11 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తే ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనేఆరున్నర లక్షల టన్నుల ప్రత్తిని కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా 25 ఎం ఎం ఏదైతే వుందో దానికి సంబంధించి కూడా హామీ ఇవ్వడం జరిగింది. ఇంకా అక్కడ నుంచి సమాచారం రాలేదు. అదేవిధంగా మన అదృష్టం కొద్దీ కాటన్‌కు ధర కూడా రెండు మూడు వందల రూపాయలు పెరిగింది.

( తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ. దయాకర్ రావు, శ్రీ కె.సుబ్బరాయుడు గారి నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఫైనల్‌గా నేను కోరేది ఏమిటంటే ఈ రోజున డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారురెండో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టారు. గౌరవ సభ్యులే కాకుండా ఈ రోజు అందరు కూడా దీనికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సార్, ఇదే హౌస్‌లో మనం చాలా సార్లు రైతులకు కనీస మద్దతు ధరల గురించి డిబేట్ జరుపుకున్న సందర్భంలో మేము దానిపైన ప్రస్తావన చేసినప్పుడు స్పీకర్ గారు మీరు అగ్రికల్చర్ డిమాండ్లపై జరిగే చర్చలో లేవనెత్తినప్పుడు దీనిపై మీకు చాలాక్లారిటీగా, శాటిస్ఫ్యాక్టరీగా క్లారిఫికేషన్స్ వస్తాయని పదే పదే చెప్పారు. కాని ఇప్పుడు మంత్రి గారు చూస్తే వాటి గురించి వన్ మినిట్ కూడా చెప్పకుండా ఏవో ఒకట్రెండు విషయాలు మాత్రం చెప్పికూర్చున్నారు. It is a major issue సార్. మన రాష్ట్రంలో మిర్చి రైతులు, పత్తి రైతులు కనీస మద్దతు ధర లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా మనం చూస్తున్నాం. ఇప్పటికే రెండు వేల కోట్ల రూపాయలు మన రైతాంగం నష్టపోయిన పరిస్థితి వుంది. కనీసం ఇప్పటికైనా వాళ్లకు కనీస మద్దతు ధర దొరకకుంటే మరో రెండు వేల కోట్ల రూపాయల వరకు నష్టపోయే పరిస్థితి కనపడుతున్నది. ఎందుకంటే వీటికి సంబంధించి ధరలు చూస్తుంటే రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. కనుక రైతాంగానికి కనీస మద్దతు ధరలను కల్పించే విషయంలో ఏమిచేయదలచుకున్నారు? ఎట్లా కొనబోతున్నారు? ఎప్పుడు కొనబోతున్నారు? దీనికి ఎక్కడెక్కడ ఏయే యార్డ్స్‌లో బ్రాంచీలు ఓపెన్ చేయబోతున్నారు? ఎంత డబ్బు దీనికోసం కేటాయించబోతున్నారు? వీటిని ఏ రకంగా కొనబోతున్నారు? కొనడానికి ఇప్పటికే ఏమి ఏర్పాట్లు చేశారు? ఇలాంటి విషయాలన్నీ చాలా స్పష్టంగా చెప్పాలి కద సార్? ఎందుకంటే we are under the imression that...... అగ్రికల్చర్ డిమాండ్లపై చర్చ జరిగే సందర్భంలో మేజర్‌గా దీనిపైన మంత్రి గారు ఎంతో క్లారిటీ ఇస్తారని చెప్పి మేం ఆశించాం. కాని దాని మీద ఏదో రొటీన్‌గా ఒకట్రెండు విషయాలు మాత్రం చెప్పి కూర్చున్నారు అధ్యక్షా. ఇది దారుణం. నేను గౌరవ అగ్రికల్చర్ మినిస్టర్ గారిని అడగదలచుకున్నదేమంటే మీరు టోటల్ డీటెయిల్స్ ఇవ్వండి. ఎప్పటి నుండి పర్చేజ్ చేయదలచుకున్నారు? ఎందుకంటే ఇప్పటికే మన రైతాంగం రెండు వేల కోట్ల రూపాయల వరకు నష్టపోయారు. మరో రెండు వేల కోట్ల రూపాయల వరకు నష్టపోయే పరిస్థితి కూడా ఈనాడుమనకు కనపడుతున్నది. కాబట్టి మీరు మార్కెట్‌లో ఎప్పటిలోగా ఎంటర్ అవుతారు? దీని కోసం ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? ఏయే సెంటర్స్‌లో కొనదలచుకున్నారు? వీటి గురించి స్పష్టంగా చెప్పాలి. దానిపైన మేము ఏదైనా క్లారిఫికేషన్స్ అడుగుతాం. అది చెప్పకుండా ఏదో ఒకటి రెండు, విషయాలు మాత్రం రొటీన్‌గా చెప్పి కూర్చోవడం అనేది దారుణం..... అన్యాయం....... అధ్యక్షా. అట్లా కాకుండా మేము అడిగిన అన్ని విషయాలపైన క్లారిటీ ఇవ్వాలని గౌరవ వ్యవసాయశాఖ మంత్రి గారిని నేను కోరుతున్నాను.
సా.6.40

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మన రాయలసీమలో ఒక సామెత ఉంది, "రెడ్డొచ్చె మొదలెట్టె." మీరు ఒక నిర్ణయం తీసుకున్నారు. మంత్రులందరూ మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్ అడగాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు నోట్ చేసుకోండి, తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. అన్నింటికీ సమాధానం చెబుతాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ........ (అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ........ (అంతరాయం)

ఛైర్మన్: మినిస్టర్స్ రిప్లై అయిన తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, నేను మరలా దీనిని రిపీట్‌చేయవలసిన అవసరం లేదు. ఈనాడు స్పీకర్‌గారిని అడగండి. పదేపదే మాకు చెబుతూ వచ్చారు. అగ్రికల్చర్ డిమాండ్స్‌పై చాలా క్లారిటి వస్తుందని మాకు చెబుతూ వచ్చారు. అసలు వారు ఏమి చెప్పారని క్లారిఫికేషన్స్ అడగాలి? అసలు వారు ఏమి చేశారో చెబుతే కదా క్లారిఫికేషన్స్ అడిగేది. మీరు ఏవిధమైన కార్యక్రమాలు చేయదలచుకున్నారు, ఏమేరకు చేశారు మొదలైన విషయలేవీ చెప్పకుండా తరువాత క్లారిఫికేషన్స్ అడగమంటున్నారంటే అంతా మాట్లాడిన తరువాత హౌస్ ఎడ్‌జర్న్‌చేసి వెళతారు తప్ప మాట్లాడటానికి అవకాశం ఇవ్వరు. మద్దతుధరగురించి క్లారిటి ఇవ్వాలని మేము పదేపదే చెబుతూ వచ్చాము. ఇంత అన్యాయం, దారుణమా? మీరు తప్పించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. మిర్చి, ప్రత్తి, పొగాకు, పసుపువంటి పంటలకు మద్దతుధర కల్పిస్తామని పదేపదే ఒప్పుకున్నారు. దానిపైన దాటవేసే విధంగా చేస్తున్నారు. ఈ విషయాలపై క్లారిటి ఇవ్వండి. టోటల్ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మిగిలిన మినిస్టర్స్ మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్ టైమ్‌లో చెబుతామంటే సాధ్యం కాదు. టోటల్ క్లారిటి ఇచ్చినట్లయితే తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఒక ఆనవాయితీ మనకు ఏమి ఉందంటే అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నప్పటికీ అందరూ మాట్లాడిన తరువాత లాస్ట్‌లో క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇచ్చే ఆనవాయితీ మనకు ఉన్నది. అట్లా కాదంటే మీరు డెసిషన్ తీసుకోండి. ఈ ఒక్క దానిగురించే మాట్లాడమంటే గంట, రెండు గంటలు, మూడు గంటలైనా మాట్లాడతాను. మేమేమి నిర్ణయాలు తీసుకున్నామో చెప్పటానికి నేను రెడీగా ఉన్నాను. కోఆపరేటివ్ మినిస్టర్‌గారు మాట్లాడేప్పుడు దేవేందర్‌గౌడ్‌గారు లేరు. అప్పుడు వారే క్లారిఫికేషన్స్ కావాలని అడగలేదు. మిగిలిన మంత్రులు కూడా రిప్లై పూర్తిచేసిన తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు ఏ డెసిషన్ తీసుకున్నప్పటికీ మేము ఎబైడ్ అయి ఉంటాము.

ఛైర్మన్: నోట్ చేసుకుని క్లారిఫికేషన్స్ అప్పుడు సమాధానం చెప్పండి. Now, Minister for Animal Husbandry.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు గత 2, 3 రోజులనుండి పశుసంపదకు సంబంధించిన అనేక విషయాలు ఈనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈ శాఖయొక్క ప్రాధాన్యత చాలా ఉన్నది. ఈనాడు సమాజంలో ఉన్నటువంటి మానవుల మనుగడకు ఈ పశుసంపదే కారణభూతమౌతున్నది. మానవుల జీవితాలతో ఇంతగా మిళితమైన వ్యవస్థ మరొకటి లేదు. ఈ వ్యవస్థద్వారా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలయొక్క జీవనస్థితిగతులను, ఆర్థిక స్వావలంబనను పెంపొందించటానికి వీలున్నది. గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలవల్ల ఈ శాఖయొక్క అభివృద్ధి కుంటుపడింది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతాంగం ఏవిధమైన సుఖశాంతులతో జీవించటానికి వీలులేని నిర్ణయాలు గత ప్రభుత్వం తీసుకున్నది. ఆవిధంగా నిర్లిప్తత, నిర్లక్ష్యానికి గురైన ఈ వ్యవస్థను బలపరచాలని, ప్రాధాన్యత పెంచాలని, ముఖ్యంగా ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం, ముఖ్యంగా గ్రామీణ మధ్యతరగతి రైతాంగం, పేదవర్గాలు ప్రతిఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధిచెందాలని ఈ ప్రభుత్వం కృషిచేస్తున్నది. మనందరం ఆరోగ్యంగా ఉండాలంటే పశుసంపదద్వారా మంచి ఉత్పత్తులు తీసుకురావాలి, నాణ్యమైన, శ్రేష్ఠమైన పదార్థాలైన పాలు, గుడ్లు, మాంసం వంటి మంచి ఆరోగ్యాన్ని అందించే ఆహారపదార్థాలను మెరుగుపరచాలి, ఈ పశుసంపదను కాపాడాలనే లక్ష్యంతో ఈ వ్యవస్థకు ఈ సంవత్సరం రూ.202 కోట్లు మనం బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. గతంలో ఈ దిశలో ప్రయత్నాలు అంతంతమాత్రమే. ఈనాడు

సుమారు 4,960 పశువైద్యశాలలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోగాని, జిల్లా హెడ్‌క్వార్టర్లలో, మండల హెడ్‌క్వార్టర్లలో, పూర్వం తాలూకా హెడ్‌క్వార్టర్లలోగాని పశు వైద్యశాలలు ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలో కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు సుమారు 7 కోట్లవరకు ఉన్నాయి. ఈ పశువుల ఆరోగ్య పరిరక్షణ విషయంలోగాని, మేలైన జాతుల మరియు ఉత్పత్తుల విషయంలోగాని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నాము. గ్రామాలలో ఎక్కడికి అక్కడ పశువుల హాస్పటల్స్‌ద్వారా మేలైన జాతులకు చెందిన పశుసంపదను కాపాడటానికి ప్రయత్నంచేస్తున్నాము. అంతేకాదు సుమారు 10 సంవత్సరాల్లో అనేక జిల్లాల్లో నేనుగాని, ముఖ్యమంత్రిగారుగాని పర్యటించినప్పుడు చాలాచోట్ల పశువుల హాస్పటల్స్ కావాలనే అభ్యర్థన వచ్చింది. వాటిని మేము ఇవ్వవలసిన ఆవశ్యకత ఉన్నది. గత రెండు, రెండున్నర సంవత్సరాల్లో ఈ ఆంధ్రరాష్ట్రంలో సంభవించిన కరువుకాటకాలవల్ల కనీసం మనుష్యులు బ్రతకటానికి కూడా నీలులేని పరిస్థితులు ఉన్నప్పుడు, మానవ మనుగడుకు అవసరమైన ఉత్పత్తుల కొరత తీవ్రరూపం దాల్చినప్పుడు మానవజాతిని కాపాడినది ఈ పశుసంపదే. గ్రామాలలో ఉండే రైతులవద్ద, ఇతర ప్రజలవద్ద ఉండే ఈ పశువులే ఆయా ప్రాంతాల్లో ఉన్న వారియొక్క జీవనస్థితిగతులను మెరుగుపరచాయనే విషయం మా దృష్టికి వచ్చింది. ఇది ఒక బలీయమైన వ్యవస్థ, మానవ జీవన స్థితిగతులను మెరుగుపరచే అతి ప్రధానమైన వ్యవస్థ అనే విషయం ప్రభుత్వం గుర్తించింది. అందువలనే ఈ వ్యవస్థను మెరుగుపరచే పనిలో భాగంగానే బడ్జెట్‌లో రూ.202 కోట్లు కేటాయించుకున్నాము. చాలామంది డాక్టర్లను రిక్రూట్‌చేశాము. బహుశా ఈ పది మాసాల్లోనే ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత డా. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వోద్యోగాలు మొట్టమొదటిసారిగా ఇచ్చిన సంగతి, అదీ మా పశుసంవర్ధకశాఖలో 135 మందికి ఉద్యోగాలు ఇవ్వటమేకాకుండా ఎక్కడైతే వెటర్నరీ సైన్స్ చదువుకున్న విద్యార్థులు ఉన్నారో వారిని ఉద్యోగాలకు తప్పక రమ్మని, దరఖాస్తులు చేసుకోమని నోటిఫికేషన్ ఇస్తే 130 మంది రావటం, వారికి ఓరల్ ఇంటర్వ్యూలుగాని, రిటన్ టెస్ట్‌గాని పెట్టకుండా వారి సర్టిఫికెట్స్‌ను ఒక్కసారి వెరిఫైచేసి ఉద్యోగాలు ఇవ్వటం జరిగింది. ఈవిధంగా మరల మార్చ్ 15వ తేదీకి ఇవ్వాలని అనుకున్నాము. కాలేజ్‌లనుండి బయటకువచ్చే మరో 100 మంది విద్యార్థులకు డాక్టర్ పోస్ట్‌లు ఇవ్వాలనే నిర్ణయం కూడా తీసుకున్నాము.

వ్యవసాయకంగా మన రాష్ట్రం ప్రాధాన్యత కలిగిన రాష్ట్రం. దానికి సంఘటితంగా ఈ పాడి పరిశ్రమను, పశుసంపదను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ఉన్నదనే మాట మనవిచేస్తున్నాను. ఈ ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత వెటర్నరీ సైన్స్ చదువుకోవటానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని పరిస్థితుల్లో, కళాశాలల్లో డిప్లొమో కోర్సులు కూడా లేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రత్యేకంగా వెటర్నరీ సైన్స్ సబ్జెక్ట్‌పై 5 పాలిటెక్నిక్ కాలేజెస్ మంజూరుచేయటం జరిగింది.

సా 6.50

రేపు మే, జూన్ నెలల్లో ఈ కళాశాలలు ప్రారంభించబడుతున్నాయనే మాట గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ పశు సంవర్థక శాఖలో అటెండర్లు ఉండడానికి నీలులేదని చెప్పి గత ప్రభుత్వం ఒకే ఒక్క రోజు 539 అటెండర్ ఉద్యోగాలను రద్దు చేసిన పరిస్థితిని ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. మళ్లీ వాళ్లను రెస్టోర్ చేయడమే గాకుండా ఇంకా ఖాళీలు ఎన్ని ఉన్నాయో తెలుసుకుని వాటిని భర్తీ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే గాకుండా ప్రతి జిల్లా నుంచి ఇంటర్మీడియేట్‌లో సైన్స్ చదువుకున్న సుమారు 30, 35, 40 మంది యువకుల చొప్పున ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీల ద్వారా, పేపరు ప్రకటనల ద్వారా తీసుకుని మొత్తం 960 మందికి ఈ సంవత్సరం ట్రెయినింగ్ ఇచ్చి వారిని వెటర్నరీ అసిస్టెంట్స్ గా తీసుకోవడానికి ఈనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే – ఈ వ్యవస్థను మెరుగుపరచాలని, దీన్ని ఒక బలీయమైన వ్యవస్థగా తయారుచేయాలని. ఈరోజు ఒక బేబీ తన తల్లి గర్భం నుంచి ఈ భూమి మీద పడి క్యార్ క్యార్ మనగానే ఆ పసిబిడ్డకు పాలు కావాలి. అలాగే వంద, తొంభై సంవత్సరాల వృద్ధుడు కూడా తాను తెల్లారి లేచినప్పటి నుంచీ ఛాయ్ కావాలని కోరుకుంటాడు. ఈవిధంగా మనిషి జీవితంలో

అత్యంత ప్రాధాన్యత గలిగిన వ్యవస్థ ఈ భూమి మీద ఏదైనా వుందంటే అది పశు సంవర్ధక శాఖే . ఇది కేవలం మనుష్యులు సృష్టించిన వ్యవస్థ కాదు, ఆ భగవంతుడే సృష్టించాడు. ఇంత మహత్తరమైన వ్యవస్థ యొక్క ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించి, బాధ్యతతో కావలిసిన రీతిలో అన్ని రకాలుగా బలోపేతం చేయడానికి, డా. వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చిన స్ఫూర్తిగాని, ఈ ప్రభుత్వం యొక్క నిర్ణయాల వల్ల గాని ఈనాడు రాష్ట్రంలో పశు సంవర్థక శాఖను ముందుకు నడిపిస్తున్నామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు విద్యా వ్యవస్థలో పోటీతత్వం ఏర్పడింది. సగటున ఈ ఆంధ్ర రాష్ట్రంలో గత ఐదారు సంవత్సరాలలో ఇంజినీరింగ్ కళాశాలలు గాని, మెడికల్ కళాశాలలు గాని, ఎంసిఏ, ఎంబిఏ, బిఇడి కళాశాలలు గాని చాలా పుట్టుకొచ్చాయి. కాని ఆంధ్ర రాష్ట్రంలో కనీసం ఒక వెటర్నరీ కళాశాలనైనా ఏర్పాటు చేద్దామనే ఆలోచన గత ప్రభుత్వానికి రాలేదు. కాని ఈనాడు ఈ వ్యవస్థను ఒక ఉన్నతమైన శ్రేణితో కూడుకున్న వ్యవస్థగా మార్చడానికి, రీసెర్చ్ చేయడానికి, సాంకేతికపరమైన ఆలోచన రేకెత్తించడానికి ఎప్పుడూ ఏ ప్రభుత్వం ఆలోచన చేయని విధంగా మన ప్రియతమ నాయకులు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు మన రాష్ట్రంలో ఒక వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించారు, ఆ మేరకు గత నెల నాలుగో తారీఖున జరిగిన కేబినెట్ మీటింగులో నిర్ణయం కూడా తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈనాడు చాలా మంది సభ్యులు చాలా రకాలుగా అడుగుతున్నారు, హాస్పిటల్స్ కావాలని అడుగుతున్నారు. పశువైద్య శాలల అవసరం వుందని నేను కూడా ఒప్పుకుంటున్నాను. దానికి తగిన రీతిలో విద్యార్థుల కొరత వుందనే ఆలోచిస్తున్నామే తప్ప మరొకటి కాదు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పశువైద్యశాలలు ఏర్పాటు చేయాలని ఎంతో బలీయమైన ఆలోచనతో ప్రభుత్వం వుంది. ఈ రాష్ట్రంలో వున్న రైతాంగాన్ని మనమందరమూ కాపాడాలి, వాళ్లు కోల్పోయిన క్రెడిబిలిటీ, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకరావాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ఏవిధంగానైతే పని చేస్తోందో దానికి సమానమైన రీతిలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం గాని, రైతాంగం గాని మధ్య తరగతి కుటుంబాలు గాని , లేదా ప్రభుత్వం మీద ఆధారపడి ఏదైనా ప్రభుత్వం ఒక పది రూపాయలు సహాయం చేస్తే నా బిడ్డలను నేను పోషించుకుంటాను, నా బిడ్డలను చదివించుకుంటాను అనే ఆలోచనతో ఎవరైతే వున్నారో ఆ కుటుంబాలకు మేము పాడి గేదెలు ఇస్తున్నాం . ముఖ్యమంత్రిగారు నాతో ఒక ప్రత్యేకమైన మాట చెప్పారు , ఎప్పుడైనా ఈ ఆంధ్ర రాష్ట్రంలో పాడి గేదెలను ఇవ్వాలనే ఆలోచన మీకు కలిగి ఇస్తుంటే, ఈ రాష్ట్రంలో పశువులను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించి వాటిని సైక్లింగ్ చేయడం కాదు, అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఇవ్వండనే మాట ముఖ్యమంత్రిగారు నాతో చెప్పారు. ఈ మధ్య సుమారు రెండు వందల పాడి గేదెలను హర్యానా రాష్ట్రం నుంచి తీసుకొచ్చి గ్రామాలలోని పేద వర్గాలకు ఇస్తే వాళ్లు ఎంతో ఆనందపడ్డారు. ఈ ప్రాంతంలో కొనాలంటే అవి రూ. 25, 30వేల ఖరీదు చేస్తాయి, అటువంటిది వాళ్లకు మేము రూ. 15వేలకు ఇవ్వడమే గాకుండా ఆ జిల్లాలో వుండే ఒక శాసనసభ్యుడిని హర్యానా లేదా పంజాబు రాష్ట్రాలకు పంపించి, ఆ శాసనసభ్యుని నేతృత్వంలో అధికారులను కూడా పంపి ఆ పశువులను కొనుగోలు చేసిన సందర్భాన్ని ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. పశు సంపదకున్న ప్రాధాన్యతను ఈ ప్రభుత్వం గుర్తించి, దీన్ని ఏరకంగా మెరుగుపరచాలి, దీని ద్వారా ప్రజలకున్నటువంటి అవసరాలను ఏవిధంగా తీర్చాలనే దిశలో కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరిగింది. పూర్వకాలంలో ఒక నానుడి వుండేది – పాడిపంటలని. ముందు పాడి తర్వాతే పంటలు . ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళితే ఆ గ్రామంలో ఒక రైతు దగ్గర ఏ రకమైన ఆవులున్నాయి, ఏ రకమైన గేదెలున్నాయి, ఏ రకమైన ఆంబోతులున్నాయనే గొప్ప ఆలోచనతో చూసేవారు. తర్వాత ఆ గ్రామంలో దేవాలయాలు ఏమున్నాయి, పాఠశాలలేమైనా వున్నాయా అని చూసేవారు . ఎవరైనా చుట్టపు చూపుగా గాని, స్నేహ పూర్వకంగా గాని ఏదైనా గ్రామానికి వెళితే , వెళ్లిన వారు మొట్టమొదటగా చూసేది ఎవరి ఇంటిలో మంచి గేదె వుంది, ఎవరింటిలో మంచి విలువైన ఆవులు, గేదెలు వున్నాయని చూసేవారు, ఆవిధంగా వున్న రైతును చాలా ఉన్నతమైన వ్యక్తిగా పరిగణించేవారు ఆ రోజుల్లో . అటువంటి పరిస్థితులు మళ్లీ తీసుకరావాలని , వైభోపేతమైన పశుసంపదను కలిగిన రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈనాడు మేమందరమూ ముందుకు సాగుతున్నాం . చాలా మేలైన వీర్యాన్ని తయారు చేసే పరిస్థితుల్లో ఈనాడు ఆంధ్ర రాష్ట్రం వుంది. ఆర్టిఫీషియల్ ఇన్‌సెమినేషన్ – కృత్రిమ గర్భోత్పత్తి ప్రక్రియ ద్వారా ఈ పది మాసాలలో 30

లక్షల పశుసంపదను క్రియేట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. మన ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడ ఏరకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్నా దాన్ని భద్రపరచడమేగాకుండా ఈ సమాజానికి, ఈ మానవాళికి ఉపయోగపడే విధంగా ఒక ఉన్నతమైన ఆలోచనతో ఆ ఇనిస్టిట్యూషన్స్ అన్నింటినీ తయారుచేస్తూ ముందుకెళుతున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం పాడిపరిశ్రమకు పేరెన్నికగన్న రాష్ట్రం . ఆంధ్రరాష్ట్రంలో పాల ఉత్పత్తులకు సంబంధించిన విజయ బ్రాండ్ దేశ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. సుమారు రూ. 15వందల కోట్ల విలువైన బ్రాండ్ అది. భారతదేశంలో ఇతర రాష్ట్రాలలోని పాల ఉత్పత్తులతో పోల్చి చూస్తే, మన ఆంధ్రరాష్ట్ర విజయ బ్రాండ్‌కున్న గొప్ప క్రెడిబిలిటీ చెప్పలేనిది. ఈరోజు భారతదేశంలో ఢిల్లీ, పంజాబు, వెస్ట్ బెంగాల్, కలకత్తా, బొంబాయి, అదే విధంగా గోవా మరియు హైదరాబాదులలో ఈ విజయ బ్రాండ్‌తో తయారు చేసే పాల ఉత్పత్తులను వినియోగదారులు ఎంతో ఇష్టంగా ఆతృతతో కొంటున్న సందర్భాలను మనం చూస్తున్నాం . ఇంతటి ప్రాధాన్యత గల ఈ పరిశ్రమ గత కాలంలో కుంటుపడింది, నిర్వీర్యమైపోయింది, ఒక నిశబ్దకు గురైంది. ఈ పరిశ్రమకు పూర్వకాలంలో వున్నటువంటి ప్రభను తిరిగి రిస్టోర్ చేయడానికి మేము అనేక రకాలుగా కృషి చేస్తున్నామనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, ఇంకేమైనా ఈ పరిశ్రమను బాగు చేయడానికి సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ఆమేరకు ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలయజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు చాలా కట్ మోషన్స్ ఇచ్చారు, ఈ పరిశ్రమకు సంబంధించి మాకున్నటువంటి బాధ్యతను, కమిట్‌మెంటును దృష్టి లో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని మెరుగుపరచాలనే మా సంకల్ప సిద్ధిని గుర్తిస్తూ, గౌరవ సభ్యులు తాము ఇచ్చిన కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని హృదయపూర్వకంగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులందరూ సమాధానాలు చెప్పేటపుడు ఈ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రమని పిలుస్తున్నారు. 1956 కు ముందు ఆంధ్రరాష్ట్రం వుంది, 1956 తర్వాత ఈ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా మారింది . ఆంధ్రరాష్ట్రం అని అనేదుంటే, తెలంగాణా అనే మాట కూడా అనండి. ఎందుకంటే మంత్రివర్యులు సమాధానం చెప్పేటపుడు ఆంధ్రరాష్ట్రమని అంటున్నారు. దయచేసి ఆంధ్రప్రదేశ్ అని పిలవండి లేకపోతే తెలంగాణాను సెపరేట్ చేసి ఏదో ఒకటి చేయండి.

రా.7.00

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గత నాలుగైదు సంవత్సరాల నుండి వరుసగా కరువులు సంభవిస్తున్నాయి. ఈ వరుస కరువులున్నందున మత్స్య పరిశ్రమ అంతంత మాత్రమే నడుస్తున్న మాట వాస్తవమే. కేవలం తీర ప్రాంతాలలో కొద్దిపాటి యాక్టివిటీస్ జరుగుతున్నాయి. కాని దురదృష్ట వశాత్తు కనీవినీ ఎరుగని రీతిలో సునామీ ఎఫెక్ట్ సంభవించింది. దానితో ప్రాణనష్టమే కాకుండా విపరీతమైన అపారమైన ఆస్థి నష్టం కూడా సంభవించింది. మన గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు వెనువెంటనే స్పందించి తీర ప్రాంతాలను సందర్శించి గతంలో ఎన్నడూ లేని విధంగా 24 గంటలు గడవక ముందే రు.1లక్ష ఎక్స్‌గ్రేషియా, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రైమినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి రు.1 లక్ష, భీమా పథకం ద్వారా, ఇన్స్యూరెన్సు స్కీము ద్వారా అర్హులైన వారికి అదనంగా రు.50వేలు మొత్తం కలిపి రు.2.5 లక్షలు చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించడం జరిగింది. పూర్తిగా ఖచ్చితంగా వంద శాతం సబ్సిడీ పైన కొత్త వాటికి కాటమెరన్ కాస్ట్ రు.18 వేలతో, గిల్ వలలు యూనిట్ కాస్ట్ రు.10 వేలతో, ట్రామెల్ వలలు యూనిట్ కాస్ట్ రు.10 వేలతో, లాంగ్‌లైన్ యూనిట్ కాస్ట్ రు.10 వేలతో, ఐలా వలలు రు.2.5 లక్షలతో పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుంది. అంతేకాకుండా రు.10 వేల వరకు పడవలకు మరమ్మత్తులు చేయడానికి అందించడం జరుగుతుంది. చెక్క నావ రు.75 వేలతో యూనిట్, ఫైబర్ తెప్ప రు.1 లక్షతో అదే విధంగా ఫైబర్ నావ రు.1.5

లక్షలతో 75 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుంది. యాంత్రిక పడవలు, మరమ్మత్తులు 60 శాతం సబ్సిడీతో రు.3 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఇది కాకుండా గతంలో వెయ్యి లీటర్సు డీజిలు మోటర్సుకు, మెకనైజ్డ్ బోట్సు ఇవ్వడం జరిగింది. దానికి అది సరిపోవడం లేదు. కాబట్టి దానికి ఎక్కువ పెంచాలని డిమాండు ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రిగారు వెయ్యి నుండి మూడు వేల లీటర్ల వరకు సబ్సిడీపై డీజిల్ ఇవ్వడం జరిగింది. పర్ బోట్‌కు పర్ మంత్ 3వేల లీటర్లు అదనంగా ఇవ్వడం వల్ల రు.5 కోట్ల నుండి రు.6 కోట్ల వరకు ప్రభుత్వంపై ఎక్కువ భారం పడింది. సునామీ ఎఫెక్ట్ వల్ల తీర ప్రాంతంలో ఉన్న వారందరికి పర్మినెంట్ హౌసస్ స్కీమ్ క్రింద 40 వేల ఇళ్లు, రు.40 వేలు యూనిట్ కాస్ట్ అనౌన్స్ చేయడం జరిగింది. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు ఈ ఫిషరీస్‌కు సంబంధించిన కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపడుతుంది. కోలా లక్ష్మణ మూర్తిగారు చేప పిల్లల ఉత్పత్తి క్షేత్రం , విజయ నగరం జిల్లా పునరుద్ధరణ గురించి ప్రస్తావన చేశారు. ఈ క్షేత్రంలో చేపల పిల్లల ఉత్పత్తి జరుగుతుంది. 2004-5వ సంవత్సరంలో అన్‌సీజన్ కండిషన్ అయినప్పటికి 7.5 లక్షల చేప పిల్లల ఉత్పత్తి జరిగింది. గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డిగారు మత్స్యకారుల గృహ వసతి గురించి అడిగారు. 2004-5లో నలభై వేల గృహాలు సునామి మత్స్యకారులకు మంజూరు చేయడం జరిగింది. ఆ కేటాయింపులలో మత్స్యకారుల సహకార సంఘాలను పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది. తమ్మినేని వీరభద్రంగారు ఖమ్మం జిల్లా కలెక్టరుకు ఇచ్చిన వినతి పత్రం గురించి చెప్పారు. పెద్ద చెరువు శిఖం భూములు గతంలో చేసిన వాటిని, పనికి ఆహార పథకం ద్వారా బావులను చదును చేయడం చేపట్టారు. నోముల నర్సింహయ్యగారు , ఏడుగురు సభ్యులు సునామి బాధితుల మత్స్యకారులకు వలలు, పడవలు ఖచ్చితంగా ఇవ్వడం గురించి అడిగారు. ఇప్పుడే చెప్పాను. ప్రభుత్వం ద్వారా సునామీ బాధితులకు వలలు పడవలు ఇవ్వడం జరుగుతుంది.

పై గౌరవ సభ్యులు వారి కోత తీర్మానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ మత్స్య శాఖకు రు.5542.49 లక్షలు ఆమోదించవలసిందిగా కోరడమైంది.

డా. జి.విజయరామారావు: అధ్యక్షా, ఈరోజు ఐదు శాఖలు కలిపి చర్చ చేపట్టిన సందర్భంగా చాలామంది గౌరవ సభ్యులు మా శాఖపై తక్కువ సమయాన్ని కేటాయించారు. ఇతర శాఖలపై వారు ఎక్కువ సమయాన్ని కేటాయించారు. పౌర సరఫరా శాఖ ప్రధానంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రంలో దారిద్ర్య రేఖ క్రింద బ్రతుకుతున్న పేద కుటుంబాల వారికి నిత్యావసర సరకులను పంపిణీ చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కోటితొంభై ఎనిమిది లక్షల కుటుంబాల వారు ఈ శాఖ పరంగా నిత్యావసర సరకులు అందుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా దారిద్ర్య రేఖ క్రింద బ్రతుకుతున్న కుటుంబాల వారి సంఖ్యకు 1.39 కోట్ల కుటుంబాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం, కిరోసిన్, చక్కెర మొదలగు సరకులు అందించబడుతున్నవి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఎఫ్‌సిఐ గోదాముల నుండి గ్రామ స్థాయి ఫెయిర్‌ప్రైస్ షాప్ వరకు ప్రభుత్వ యంత్రాంగం ఈ సరకులను రవాణా చేస్తుంది. గ్రామ స్థాయి డీలర్సుకు ఇవి పంపిణీ చేసి అందించడం జరుగుతుంది. గ్రామ స్థాయిలో ఒక్కొక్క కుటుంబానికి వారికి పంపిణీ చేసేది మాత్రం డీలరే. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జరుగుతున్న నిత్యావసర సరుకులు సక్రమంగా అన్ని కుటుంబాలకు నిర్ధేశించబడిన కుటుంబాలకు అందాలంటే గౌరవ శాసన సభ్యుల నిఘా, పర్యవేక్షణ అవసరం . ప్రతి నియోజక వర్గంలో ఈ పంపిణీ సక్రమంగా జరగడానికి మీ ఆశీస్సులు, నిఘా అవసరమని శాసనసభ్యులకు మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో ఇంత భారీ సంఖ్యలో ఏ రాష్ట్రంలో లేని తెల్లకార్డులు ఉన్నాయి. ఏ రాష్టంలో లేని ప్రజాపంపిణీ వ్యవస్థ ఇక్కడ ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న పంపిణీ వ్యవస్థ మిన్నగా పనిచేస్తుందని ప్రసిద్ధికెక్కింది. అయినా, ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక అవకతవకలు ఉన్నాయి. వాటిని సరిదిద్దాలి. ఈ కోణంతో గౌరవ ముఖ్యమంత్రిగారు మంత్రి వర్గం ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, చుట్టు ప్రక్కల రాష్ట్రాలలో జరుగుతున్న తీరుతెన్నులను అధ్యయనం చేసి ఇంకా మెరుగుపరచాలని, ఆ విధంగా రికమండ్ చేయమని క్యాబినెట్ ఉపసంఘానికి ఆదేశించడం జరిగింది.
రా 7.10

దాని ప్రకారం క్యాబినెట్ ఉప సంఘం చుట్టుపక్కల వున్న రాష్ట్రాలను పర్యటించి, అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఒక మధ్యంతర నివేదిక కూడా అందించడం జరిగింది. ఇప్పుడు ఒక లక్షా ముప్ఫయి తొమ్మిది వేల తెల్ల రేషన్ కార్డులు సర్క్యులేషన్‌లో వున్నా, ఇంకా మారు మూల గ్రామాలలో, మండలాలలో కార్డు లేని కుటుంబాల సంఖ్య గణనీయంగా కనిపిస్తున్నది. మేము పేద వాళ్లం, పేదరికంలో వున్న వాళ్లం, గతంలో మాకు కార్డులు ఇవ్వలేదు, ఇప్పుడైనా ఇవ్వండనే డిమాండ్ రాష్ట్ర వ్యాప్తముగా వుంది. దీనికి అనుకూలంగా ప్రభుత్వ ఆలోచన విధానం ఏమిటంటే పేద వారికి, దారిద్ర్య రేఖ క్రింద బ్రతుకుతున్న వారందరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనతో వున్నాము. దీని కొరకు కొన్ని విధి విధానాలను కూడా నిర్ధారితం చేయవలసిన అవసరం వుంది. దానికి కూడా గౌరవ సభ్యుల యొక్క సహకారం అవసరముంటుందని నేను మనవి చేస్తున్నాను. అయితే ఇతర రాష్ట్రాలలో పర్యటించి వచ్చిన సందర్భముగా మన రాష్ట్రములో ఇంత గణనీయ సంఖ్యలో కార్డులు వున్నా, కొత్త కార్డులు ఇవ్వాలనే ఆలోచనతో అర్హతలను నిర్ధారించడంలో అధ్యయనం జరిగింది. అయితే గతంలో దారిద్ర్యరేఖ క్రింద బ్రతుకుతున్న వారిని నిర్ధారించడంలో వారి యొక్క సంవత్సర ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. 1990-93 ప్రాంతములో ఏ కుటుంబమునకు అయితే పదకొండు వేల రూపాయల సంవత్సర ఆదాయం వుందో, ఆ కుటుంబాలకు, తక్కువ వున్న కుటుంబాలకు తెల్ల కార్డులు అందించడం జరిగింది. ఇప్పుడు నూతనంగా కొత్తగా కార్డులు ఇవ్వాలని, ఈ పదకొండు వేల రూపాయల ఆదాయ పరిమితి సరిపోదు, దీనిని పెంచాలని గౌరవసభ్యులు నుండి చాలా డిమాండ్స్ వున్నాయి. ఇతర రాష్ట్రాలలో వున్న విధానాలను చూసిన తరువాత ఈ ఆదాయ పరిమితిని పెంచడం జరిగింది. పట్టణ ప్రాంతాలలో సంవత్సర ఆదాయం ఇరవై నాలుగు వేల రూపాయల ఆదాయ పరిమితిలోకి వచ్చే కుటుంబాల వారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తే బాగుంటుందనే ఆలోచనతో రికమెండేషన్స్‌ను ప్రభుత్వానికి చేయడం జరిగింది. ఇరవై నాలుగు వేల రూపాయల ఆదాయం వున్న కుటుంబాల వారు ఇప్పుడు ఎక్కడెక్కడ వున్నారో ఐడెంటిఫై చేయాలి. దానికి కూడా నియమావళిని రూపొందించడం జరిగింది. అయితే ప్రధానంగా మురికి వాడలు, బలహీన వర్గాల కాలనీలలో నివసించే కుటుంబాలను, పోర్టర్స్, కూలీలు, రిక్షా నడిపే వారు, బండిలాగే వారు, ప్లాట్‌ఫారమ్స్ పైన పూలు, పండ్లు అమ్ముకునే వారు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించే కుటుంబాల వారిని, ముష్టి వారిని, ఇళ్లల్లో పని చేసే వారు, అసంఘటిత వ్యవస్థలొ పని చేసే వారు, కూలీ,నాలీ పని చేసే కార్మికులందరినీ దారిద్ర్యరేఖ క్రింద వున్న కుటుంబాలుగా గుర్తించాలని నిర్ణయించడం జరిగింది. అయితే మనం ఎవరిని అనర్హులుగా గుర్తించి మినహాయించాలనే విషయంలో ఎవరైతే ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ట్రాక్టర్స్ మొదలైనవి కలిగిన వారు, ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారా స్వయం ఉపాధి కలిగిన వారు, దారిద్ర్య నిర్మూలన క్రింద వాహనాలను పొందిన వారు, సంవత్సరానికి ఆరు వేల రూపాయల పైబడి కరెంట్ బిల్లులను కట్టే కుటుంబాలను, 500 చదరపు అడుగులకు లోబడి వున్నటువంటి, ఉద్యోగాలు కలిగినటువంటి లబ్ధదారులను, ప్రభుత్వ సంఘటిత రంగములో అనగా 500 చదరపు గజాల కంటే ఎక్కువ వున్న కుటుంబాల వారు, ప్రభుత్వ సంఘటిత రంగాలలో పని చేసేటటువంటి కుటుంబాలను కూడా మినహాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో అయితే కుటుంబానికి సంవత్సర ఆదాయం ఇరవై వేల రూపాయలు వుండాలి. వీరెవరంటే గ్రామీణ ప్రాంతములో ఒకటిన్నర ఎకరా మాగాణి వ్యవసాయం చేసుకొనే కుటుంబాలు, ప్రధానంగా భారీ, మధ్య తరహా నీటిపారుదల వసతి కలిగి వున్న వారు, రెండున్నర ఎకరాల మాగాణి, ఇతర వనరుల ద్వారా కలిగి వున్న వారు, మూడు ఎకరాల మెట్ట భూమి, వాణిజ్య పంటలను పండించుకొనే కుటుంబాల వారు, ఐదు ఎకరాల మెట్ట, ఇతర పంటలను పండించే కుటుంబాల వారిని కూడా దారిద్ర్యరేఖ క్రింద తీసుకుంటే బాగుంటుంది అనేది ప్రభుత్వ ఆలోచన.. ఇందులో గత మూడు సంవత్సరములుగా కొన్ని ప్రాంతాలలో నిరంతరముగా, నిర్విరామంగా కరువు, కాటకాలు వుండడం వలన ఈ నిబంధనలను కూడా సడలింపు చేస్తే బాగుంటుందనే ఆలోచన వుంది. వరుసగా మూడు సంవత్సరములపాటు ఎక్కడైతే కరువు వుందో ఆ ప్రాంతములో వుండే వారికి, పైన నిర్దేశించబడిన కుటుంబాల వారికి మినహాయింపు ఇస్తే బాగుంటుంది అనేది ప్రభుత్వ ఆలోచన. ఇందులో అనర్హులు ఎవరంటే ప్రధానంగా ఇక్కడ కూడా స్కూటర్స్ వున్న వారు, ద్విచక్ర వాహనదారులు, కార్లు, లారీలు, ట్రాక్టర్స్ వున్న మొదలగు కుటుంబాల వారికి మినహాయింపు ఇవ్వాలనేది ఆలోచన. అయితే ఆర్థిక సంస్థల ద్వారా స్వయం ఉపాధి పథకం క్రింద ఏ కుటుంబాలు వారు అయితే లబ్ధిపొందుతున్నారో, వారందరికీ కూడా మినహాయింపు ఇవ్వాలనేది ఆలోచన. సంవత్సరానికి ఆరువేల రూపాయలు లోపు కరెంట్ బిల్లు కట్టే

కుటుంబాలు లేదా 500 చదరపు అడుగుల పక్కా భవన నిర్మాణం కలిగిన వారిని కూడా కలుపుకోవాలని ప్రభుత్వ ఆలోచన. ప్రభుత్వ సంఘటిత రంగములలో, కంపెనీలలో పనిచేసే వారికి కూడా ఇందులో మినహాయింపు ఇవ్వడం జరిగింది. అయితే ఈ మధ్య అధ్యక్షా, ఎన్నికల ముందు దాదాపు 35 లక్షల కుటుంబాలకు కొత్తగా తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. 35 లక్షల కుటుంబాలకు అదనంగా రేషన్ అందించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. అంతేగాకుండా కిరోసిన్ సరఫరా కూడా చేయవలసిన బాధ్యత కూడా వుంది. అయితే రాష్ట్ర వ్యాప్తముగా బియ్యాన్ని సేకరించడం అంటే మార్కెట్‌లలో గాని, బయట గాని కొని ఇవ్వగలుగుతాము, కాని కిరోసిన్‌ను అందించాలంటే ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క పెట్రోలియం శాఖ ద్వారానే లభించవలసిన అవసరం వుంది. బయట ఎక్కడా కూడా సేకరించే అవకాశాలు లేనే లేవు. అయితే 35 కుటుంబాలకు, నూతనంగా వచ్చినటువంటి, సర్క్యులేషన్‌లో వున్న లబ్దిదారులకు అందరికీ కూడా కిరోసిన్ పంపిణీ చేసేందుకు ఈ మధ్య కాలంలో గతంలో సరఫరా వున్నటువంటి కిరోసిన్‌ను క్రమబద్ధీకరించి, క్రొత్త కుటుంబాలకు ఇవ్వడం వల్ల కొన్ని ప్రాంతాలకు ఈ కిరోసిన్ అందడం లేదనేటువంటి ఆరోపణలు చాలా విపరీతంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తముగా ఎవరైతే అర్హులైన పేదవారు వున్నారో వారికి, అర్హులైన పేద కుటుంబాలకు ఎక్కడా కుడా, ఏ మండలములో కుడా, ఏ గ్రామంలో కూడా కిరోసిన్ పంపిణీ విధానంలో ఏ మాత్రం అంతరాయం జరగలేదు. అంతరాయం జరిగింది అని అంటే ఎవరైతే బిలో పావర్టీ లైన్‌గా వున్నారో అంటే దారిద్ర్య రేఖకు క్రింద వున్న కుటుంబాలు వారు గాక ధనిక కుటుంబాల వారికి కిరోసిన్ ఇవ్వకూడదు అనేటటువంటిది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయం. గతంలో వున్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. దానికి అనుకూలంగానే కేంద్ర ప్రభుత్వం వారు ఎవరైతే యల్‌పిజి., సిలెండర్స్‌ను వాడగలిగిన కుటుంబాల వారు వున్నారో, అదే కాకుండా దీపం పథకం క్రింద సిలెండర్లు పొందిన కుటుంబాల వారికి కూడా రావలసినటువంటి కిరోసిన్ కోటాను కేంద్ర ప్రభుత్వం నుండి, ఇది ఎన్నికల ముందే కొత్త ప్రభుత్వం రాకముందే కేటాయింపులలో కోత జరిగింది. ఈ కోత వలన నిజంగా రాష్ట్రానికి రావలసిన 72 వేల కిలో లీటర్ల కిరోసిన్ 52 వేల కిలో లీటర్లకు పడి పోయింది. 52 వేల కిలో లీటర్లను క్రమబద్ధీకరించి, సక్రమంగా పంపిణీ చేయవలసిన అవసరమున్నది. ఇక్కడ ఇంకొక విషయం మీకు మనవి చేయవలసిన అవసరమున్నది. గతంలో కిరోసిన్ పంపిణీ విధానంలో నిబద్ధత లేదు. కొన్ని జిల్లాలలో, గ్రామీణ ప్రాంతాలలో కుటుంబానికి ఒకే లీటరు, కొన్ని జిల్లాలలో 20 లీటర్లు, 15 లీటర్లు, 10 లీటర్లు పంపిణీ వ్యవస్థలో కొనసాగుతున్న పద్ధతి వుంది. దీనిని కూడా క్రమబద్ధీకరించాలనే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తముగా ఒకే విధానం అవలంబించాలని ఈ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ జరిగింది. దీని ప్రకారం కార్పోరేషన్ స్థాయిలో, రాష్ట్రములో వున్న కార్పోరేషన్స్‌లో, పట్టణాలలో కుటుంబానికి 10 లీటర్లు, మునిసిపాలిటీ ఏరియాలలోని కుటుంబానికి 6 లీటర్లు, మండల కేంద్రములోని కుటుంబానికి 5 లీటర్లు, గ్రామీణ ప్రాంతములోని కుటుంబానికి 3 లీటర్ల చొప్పున పంపిణీని క్రమబద్ధీకరించడం జరిగింది. దీని ద్వారా ఇందులో క్రమబద్ధీకరించిన విధానంలో యల్‌పిజి., సిలెండర్లు కలిగిన కుటుంబాల వారికి, దారిద్ర్యరేఖకు పైన నివసిస్తున్న కుటుంబాల వారికి అలాగే దీపం స్కీంలో కవర్ అయిన కుటుంబాల వారిని కూడా మినహాయిస్తే బాగుంటుందనే ఆలోచనతోటి, ఎందుకంటే ఇది కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానం. ఇది రాష్ట్ర ప్రభుత్వ విధానం కాదు. అది ఈ మధ్య కూడా నిర్ణయం జరగలేదు, గతంలో జరిగింది అధ్యక్షా. దానికి అనుకూలంగా క్రమబద్ధీకరిస్తే కొంతమంది యల్‌పిజి., సిలెండర్స్ కలిగిన కుటుంబాల వారు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భముగా యల్‌పిజి., సిలెండర్స్ గల అందరికీ కూడా కిరోసిన్‌ను రెండు లీటర్లు అదనంగా ఇవ్వాలి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

రా. 7.20

అధ్యక్షా, ఎల్.పి.జి సిలెండర్ ఉన్నా రెండు లీటర్లు అదనంగా ఇవ్వాలని, గతంలో కోటాలో కత్తిరింపు చేసిన వాళ్లకు ఇస్తామని ఆలోచనతో మళ్లీ కేటాయింపులు జరిగాయి. అట్లాగే ఎల్.పి.జి సిలెండర్లు కలిగిన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి కుటుంబాల వారికి విద్యుచ్ఛక్తి సక్రమంగా రాత్రి పూట జరగని సందర్భంలో, ఇల్యూమినేషన్ సమస్యతో రాత్రి పూట వెలుతురు కొరకు ఒకొక్క కుటుంబానికి ఒక లీటరు కేటాయింపు చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జరుగుతున్నటువంటి సరుకు రవాణాలు ఇవన్నీ సక్రమంగా, సమగ్రంగా జరగాలంటే శాసనసభ్యుల అండదండలు, సహకారం

అవసరం. రాబోయే కాలంలో , ఎవరైతే కార్డులు లేని నిరుపేదలున్నారో, తెల్ల కార్డుల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాల వారికి కార్డులివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో సర్వే చెయ్యాలని ఆలోచిస్తున్నాము. సర్వే చేసిన సంధర్భంగా ఎంత మంది కుటుంబాలకు, అసలైన పేదలకు కార్డు లేని వాళ్లు ఎంత మంది తేలినా వాళ్లందరికీ తెల్ల రేషను కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ సర్వే నిర్వహణలో గతంలో జరిగిందేమిటంటే, ప్రభుత్వ అధికార యంత్రాంగం వాడ వాడ, ఇంటి ఇంటికి తిరిగి సర్వే చేసింది. సర్వే చేసిన సంధర్భంగా కొన్ని కుటుంబాల వాళ్లను విస్మరించారు, కొన్ని వాడలను విస్మరించారు. తద్వారా కొంతమందికి ఇవ్వలేదనే ఆరోపణలున్నాయి. ఇది నివారించాలంటే, రేపు జరిగే సర్వేలో ప్రభుత్వ అధికారులు వాడ వాడ పోవడమే కాదు, వార్డుల వారీగా, గ్రామాల వారీగా కౌంటర్లను ఏర్పాటు చేసి ఎవరైతే లబ్ధిదారులుంటారో, ఎవరైతే కార్డులు కావాలంటున్నారో ఎవరైతే గతంలో ఉన్నటువంటి కార్డులను క్రమబద్ధీకరించాలని అనుకుంటున్నారో వాళ్లందరికీ, వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసిన సందర్భంగా రిపోర్ట్ చేసుకొని, రికార్డ్ చేసుకోవాలని ప్రభుత్వ ఆలోచన. ఎవరైతే అర్హులుంటారో, పింక్ కార్డు కావాలని అన్నారో, వారికి తక్షణమే కార్డులు ఇష్యూ చేసే అవకాశం ఉంది. నిజంగా, ఆదాయ వ్యయ పరిమితి నిర్ధారణలో ఏమైనా అనుమానాలుంటే తరువాత అధికారులు కుటుంబాల సర్వే నిర్వహించి అందరిని నిర్ధారించి తెల్ల కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈరోజు పౌరసరఫరాల శాఖ తరపున ప్రవేశపెట్టబడ్డ ఈ గ్రాంటులను సభ ఆమోదించి, సభ వారు ప్రతిపాదించినటువంటి కట్‌మోషన్స్ 82 నుండి 98 వరకు ఉపసంహరించి, సభ ఆమోదించాలని, సభకు నేను మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Now, we will go to a round of clarifications. Then, I will put the cut motions to vote.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు కోపరేటీవ్ మినిస్టర్ గారు మాట్లాడుతూ సహకార రంగంలో ఉన్న రుణాలను రీ షెడ్యూల్ చేయడానికి వాణిజ్య బ్యాంకులలో చెయ్యగలిగాము గాని సహకార రంగంలో నాబార్డు, ఆర్‌బిఐ ఆదేశాలు రానందున రీ షెడ్యూల్ చెయ్యలేకపోయామని చెప్పారు. నేను గత అసెంబ్లీ సమావేశాలలో స్పష్టంగా నాబార్డ్ వారిచ్చిన గైడ్‌లైన్స్ ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించిన కాపీలను కూడా మంత్రి గారికి ఇచ్చాము. ఇవ్వాళ మంత్రి గారేమో అక్కడ నుండి క్లియరెన్స్ రాలేదు కాబట్టి మేము సహకార రంగంలో రుణాలు రీషెడ్యూల్ చెయ్యలేకపోయామని అన్నారు. అది సరైనది కాదు. నాబార్డు వారు కూడా గైడ్‌లైన్స్ ఇచ్చారు, రుణాలు రీషెడ్యూల్ చెయ్యమన్నారు. గతంలో కూడా ఎన్నో సందర్భాలలో సహకార వ్యవస్థలో ఉన్న రుణాలు కూడా కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రీ షెడ్యూల్ చేసిన పరిస్థితులున్నాయి. కారణాలు ఏవైనా ఉండొచ్చు కాని వాళ్లు ఆదేశాలు ఇవ్వనందు వల్ల మేము చెయ్యలేకపోయామని చెప్పడం సరైనది కాదని తెలియజేస్తున్నాను. అదే విధంగా మంత్రి గారు ఇంకొక మాట చెప్పారు. 12 శాతంగా ఉన్న వడ్డీని ఆప్కాబ్, డిసిసిబి ద్వారా చెరొక అర శాతం తగ్గించుకొని పదకొండు శాతంలో మేము ఆరు శాతం వడ్డీ రాయితీ ఇస్తామని చెబుతునన్నారు. ఇది మనకి చూడడానికి కనబడేదే కాని, ఎంత మంది రైతులకి ఉపయోగం అని ఆలోచించినప్పుడు, ఆచరణకి వచ్చినప్పుడు ఎక్కువ మంది రైతులకు ఇది ఉపయోగకరంగా ఉండడం లేదనేది వాస్తవం. ఎవరికి మనం వడ్డీ రాయితీ కల్పిస్తామో, ఏ రైతులైతే లోన్స్ తీసుకొని సక్రమంగా రుణాన్ని కట్టారో, ఆ రైతులకు మనం రాయితీ ఇస్తామని అన్నాము కాని తీసుకున్న రుణాలు, సహకార రంగంలో తీసుకున్న ప్రతి ఒక్క రైతుకి కూడా ఈ రాయితీ సౌకర్యం లేదని మంత్రి గారు గుర్తించాలి. నేను కోరేదేమిటంటే, డబ్బున్న రైతు తీసుకున్నప్పుడు అతను కట్టగలడు. కాని, సామాన్యుడైన రైతు ఆర్థిక పరిస్థితులలో వారు అనుకున్న సమయంలో వాళ్ల వాయిదాలు కట్టలేకపోతే వాళ్లకు ఈ ఆరు శాతం రాయితీ ఉపయోగం లేదు కాబట్టి సహకార రంగంలో తీసుకున్న ప్రతి ఒక్క రైతుకి కూడా ఈ వడ్డీ రాయితీని కల్పించే అవకాశం పరిశీలిస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా రీస్ట్రక్చరింగ్ గురించి చెబుతున్నారు. ఈ రీ స్ట్రక్చరింగ్ మీద చర్చ జరగవలసిన అవసరం ఉందని మంత్రి గారిని కోరుతున్నాను. ఇందాక చెప్పారు మంత్రి గారు సెంట్రల్ గవర్నమెంట్ కమిటి ఉంది, దానిని తీసుకున్నప్పుడు రెండు అంశాలు పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది కాబట్టి మేము వయబిలిటీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చేస్తామన్నారు. ఈ రీ స్ట్రక్చరింగ్ అనేది ఇవ్వాళ చాలా మంది శాసన

సభ్యులకు తెలుసో తెలియదో నాకు అర్థం కాదు కాని, ఏ ఏ నియోజక వర్గాలలో ఏ ఏ టాక్స్‌లు ఉండబోతున్నాయి, ఏ టాక్స్ వేయబోతున్నారు, ఏవి అధికారులు ప్రతిపాదించారు, ఏ వయబిలిటీ మీద వాటిని తీసుకుంటారు అనేది సరైన సమాచారం ఎవరికీ తెలియదు. దీనిని మీరు ఒక పారదర్శకత్వంగా చెయ్యాలి. ఎందుకంటే ఎక్కడో కొన్ని సొసైటీలు ఉంచుకొని, కొన్ని సొసైటీలను తీసి వెయ్యడం వీటన్నింటి వల్ల లేనిపోని అపోహలు వస్తాయి. కాబట్టి పారదర్శకతలో జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రీస్ట్రక్చరింగ్ మీద సరైన అవగాహన కలగాలి. ఏ గైడ్‌లైన్స్ లో చేస్తున్నారు, ఏ గైడ్‌లైన్స్ ప్రభుత్వం ఫిక్స్ చేసింది, దేని ద్వారా చెయ్యబోతున్నారనేది చర్చ జరిపి దానిని ప్రతిపాదన చేస్తే బాగుంటుంది కాని ఆఫీసర్స్ కూర్చొని కొన్ని సొసైటీలు ప్రపోజ్ చేసి, కొన్ని సొసైటీలను ఎత్తేస్తామనంటే దాని వల్ల మొత్తం వ్యవస్థకే ఇబ్బంది కలిగే పరిస్థితులు వస్తాయి. దయచేసి ఆ విధంగా చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు చెప్పారు. ఈ సభలో గత రెండు, మూడు సార్లుగా మేము ఆందోళన చేస్తున్నాము. మీరు కూడా చెప్పారు, మొన్న జీరో అవర్‌లో అడిగినప్పుడు, అగ్రికల్చర్ డిమాండ్ వస్తుంది అప్పుడు ఎం.ఎస్.పి గురించి మాట్లాడండి అన్నారు. ఆ యం.ఎస్.పి గురించి మంత్రి గారిని చెప్పమని మొన్న జీరో అవర్‌లో మేము మీ దృష్టికి తీసుకొచ్చాము. ఇప్పుడు మంత్రి గారు ఒకటి చెప్పారు. ఇన్ని రోజులుగా ఈ అసెంబ్లీలో గిట్టుబాటు ధర కోసం మేము ఆందోళన చేస్తున్నప్పటికీ ఈ మిర్చి ధర ఇవాల్టి వరకు కూడా స్పష్టమైన ప్రకటన చెయ్యకపోవడం దురదృష్టకరం.
రా.7.30

మంత్రిగారు చెప్పారు, వారి యొక్క చరిత్ర గురించి చెప్పారు. వారు రైతుబిడ్డే అన్నారు. దానిని నేను కాదనడం లేదు. కాని నేను అడుగుతున్నాను మొన్న వారు గుంటూరు వచ్చారు. అక్కడి మిర్చి మార్కెట్ ప్రధానమైన మార్కెట్. అక్కడే మంత్రిగారు ఒక రీజనల్ కాన్ఫరెన్స్ పెట్టుకున్నారు. పెట్టుకున్నప్పుడు కనీసం ఆ మార్కెట్‌ను చూసి ఉండి ఉన్నట్లయితే, రైతుల యొక్క స్థితిగతులు, బాధలు అన్నీ తెలిసి ఉండేవి...

మిస్టర్ స్పీకర్ : ఇది డిబేట్ కాదండీ ! స్పెసిఫిక్‌గా అడగండి. సభ్యులు చాలా మంది ఉన్నారు.

శ్రీ డి. నరేంద్రకుమార్ : సరే సార్, నేను మంత్రిగారిని డైరక్టుగా అడుగుతున్నది ఏమిటంటే, మీరు ఇప్పుడు దేశవాళి రకం మిర్చిని రూ. 2500 లకు, హై క్వాలిటీ మిర్చిని రూ. 2700 లకు కొంటామని చెప్పి ప్రకటించారు. అది సరైనది కాదు, సహేతుకమైనది కాదు. మేము అడుగుతున్నది ఏమిటంటే, గతంలో ఎన్నికల ముందు, తర్వాత మంత్రిగారు కూడా చెప్పారు మేము ఇన్ని క్వింటాళ్ల సరుకు కొన్నామని.....

మిస్టర్ స్పీకర్ : చాలు కూర్చోండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్, అయిపోయింది. మిర్చి ధర మీద మేము అడిగేదేది, గతంలో రూ. 2700 లకు కొన్నారు. ఈరోజు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇతర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. కాబట్టి కనీసం మూడు వేల రూ.లకు మిర్చిని కొనుగోలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.....

(మైక్ కట్ చేయబడింది )

మిస్టర్ స్పీకర్ : ఒక్కొక్కరు పది పది అడిగితే ఎట్లా? ఎస్...సుబ్బారాయుడు.......

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఇంతకు ముందు అడిగితే డిమాండ్స్ అప్పుడు మాట్లాడమన్నారు, ఇప్పుడు అడుగుతుంటే సమయం లేదంటున్నారు? ఎట్లా సార్? మాలో మాకు పోటీ పెడితే ఎట్లా సార్?

Hon'ble Speaker : I have called Subbarayudu

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, నేను సునామి గురించి ఫిషరీస్ మినిస్టర్‌గారి నుండి క్లారిఫికేషన్ అడుగుతున్నాను. సి. ఎం.గారు అసెంబ్లీలో సునామి కింద ఇచ్చే రిలీఫ్ ఏదయితే ఉందో, దాని గురించి చాలా స్పష్టంగా చెప్పారు. 25 శాతం బ్యాంకుల నుండి రుణ సదుపాయం కల్పిస్తామని, మరో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు వచ్చిన డొనేషన్ల నుండి ఇస్తామని, 50 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఇస్తామని చెప్పారు. అంటే 75 శాతం పూర్తిగా సబ్సిడీ కింద, 25 శాతం రుణాల కింద ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే, మొన్న మా నియోజకవర్గంలో జరిగిన ఒక ప్రోగ్రామ్‌కు నేను వెళ్లినపుడు మంత్రిగారు వచ్చి ఏమి చెప్పారంటే, 50 శాతం సబ్సిడీ కింద, 25 శాతం వెలుగు ప్రోగ్రామ్ కింద అప్పు రూపంలో, 25 శాతం బ్యాంకుల నుండి రుణం కింద, అంటే 50 శాతం అప్పు, 50 శాతం సబ్సిడీ కింద ఇస్తామన్నారు. ఈ సందర్భంగా నేను కోరేదేమిటంటే, మత్స్యకారులు సునామి వల్ల అనేక రకాలుగా నష్టపోయారు. కాబట్టి మీ స్టేట్ గవర్నమెంట్‌కు అనేక రకాలుగా డొనేషన్స్ వచ్చాయి, అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పూర్తిగా సపోర్టు చేస్తున్నది కాబట్టి నూటికి నూరు శాతం సబ్సిడీ కింద ఇవ్వాలని కోరుతున్నాను.....

(అంతరాయం )

ఇవ్వలేదు సార్. నేను మొన్న మీటింగ్‌కు కూడా హాజరై వచ్చాను. చాలా క్లియర్‌గా చెప్పారు. 25 శాతం బ్యాంక్ అప్పు కింద, 25 శాతం వెలుగు ప్రోగ్రామ్ కింద అప్పు, 50 శాతం సబ్సిడీ అని క్లియర్‌గా చెప్పారు. కనుక ఆ విధంగా కాకుండా నూటికి నూరు శాతం సబ్సిడీ రూపంలో ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా మత్స్యకారులు ఎప్పటి నుండో వారిని ఎస్.సి. జాబితాలో చేర్చమని కోరుతున్నారు. వారు బాగా వెనుకబడిన వారు. ఈరోజున అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ మీరే అధికారంలో ఉన్నారు కాబట్టి, ఫిషర్‌మెన్ కమ్యూనిటీని ఎస్.సి. జాబితాలో చేర్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా కిరోసిన్ విషయానికి వస్తే, గతంలో మేము రూరల్ ఏరియాల్లో నాలుగు లీటర్ల కిరోసిన్ ఇచ్చే వాళ్లము. అదే విధంగా గ్యాస్ ఇచ్చిన వారికి కూడా నాలుగు లీటర్ల కిరోసిన్ సప్లయ్ చేశాము. అయితే ఈ రోజు కిరోసిన్ సప్లయ్‌లో కోత విధించిన మూలంగా ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజానీకం చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ఇంతకు ముందు ఏ మాదిరిగా అయితే ఇచ్చామో అదే విధంగా కిరోసిన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, గౌ.వ్యవసాయ శాఖ మంత్రిగారు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విత్తన వ్యాపారస్థులను వ్యాట్ పరిధిలో చేర్చకుండా జాగ్రత్తలు తీసుకున్నందుకు చాల సంతోషము. వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

వ్యవసాయ మార్కెట్ యార్డుల విషయానికి వస్తే, ఈనాడు మార్కెట్ యార్డులను కూడా ఆదాయపు పన్ను శాఖ పరిధిలోకి తీసుకుని వచ్చారు. రైతుల పంట అమ్మకాల నుండి మార్కెట్ యార్డులు వసూలు చేసే ఒక శాతం ట్యాక్స్ ఏదయితే ఉందో, దానిని మార్కెట్ యార్డు యొక్క ఆదాయం కింద చూపించి, ఆదాయపు పన్ను శాఖ పరిధిలోకి తీసుకుని వచ్చారు.

(ట్యాక్స్ కాదు, మార్కెట్ సెస్ అని కొంత మంది సభ్యులు అన్నారు )

నాకు తెలిసి ఏ ప్రభుత్వ శాఖను కూడా ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలో చేర్చినట్లుగా తెలియదు. పోయి, పోయి రైతులకు ఉపయోగపడే వ్యవసాయ మార్కెట్ యార్డులను చేర్చడం ....whether it is agricultural cess whatever it is, అది రైతులకు ఉపయోగ పడే ఆదాయం. దానిపై ఇన్‌కమ్ ట్యాక్స్ వేయడం అన్యాయం. ఈ ఒక్క సంవత్సరం కాదు అధ్యక్షా, నాలుగు సంవత్సరాల నుండి మీరు పన్ను చెల్లించడం లేదంటూ, నాలుగు సంవత్సరాల లెక్కలను కాలిక్యులేట్ చేసి ఆర్థిక భారం వేయబోతున్నారు. దాని వల్ల ఒక్కొక్క మార్కెట్ యార్డుపై దాదాపుగా 5 నుండి 10 లక్షల రూ.ల ఆర్థిక భారం పడబోతున్నది.. నేను మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరేదేమిటంటే, మీరు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో టేకప్ చేస్తారా? లేకపోతే, గౌ. ఆర్థిక శాఖ మంత్రిగారితో టేకప్ చేస్తారో తెలియదు గాని, అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులను ఆదాయపు పన్ను శాఖ పరిధి నుండి మినహాయించే విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్ ) : అధ్యక్షా, తమరి ద్వారా ఎనిమల్ హజ్బెండరీ మినిస్టర్‌కు సంబంధించి నాలుగు సూచనలు చేస్తున్నాను. ప్రౌల్ట్రీని అగ్రికల్చర్‌గా గుర్తించాలని అడిగాము. దాని మీద వారు సమాధానం చెప్పలేదు. రెండవది, మిడ్ డే మీల్స్‌లో వారానికి రెండుసార్లు గుడ్డు పెడుతున్నారు. మన ఆంధ్రప్రదేశ్ Egg basket అని పేరు పొందింది. దాని గురించి మంత్రిగారు స్పష్టంగా ఏమీ చెప్పలేదు. ఎక్కడెక్కడ అయితే పర్సనల్‌గా ఫీల్ అవుతున్నారో, అక్కడ పెడుతున్నారు కాని ప్రభుత్వ పరంగా ఆదేశాలు జారీ చేస్తారా?

వ్యవసాయ శాఖకు సంబంధించి, గతంలో రైతు క్లబ్బులు పెట్టారు. అయితే వాటికి రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం లేదు. రెండవది, చిన్న రైతులకు హ్యాండ్ పంపులు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

సునామీ పేరిట ఏదయితే ఈ రీజియన్‌లో ఉన్న ఇండ్లు కాని, డబ్బులు కాని ఫిషర్‌మెన్‌కు ఇచ్చేందుకు డైవర్ట్ చేస్తున్నారని తెలిసింది. అట్లా కాకుండా ఇక్కడ కూడా కరవు ఉంది కాబట్టి ఇక్కడ ఉన్న వారికి ఇవ్వాలని కోరుతున్నాను.

చివరగా, ఇప్పుడు పద్మశాలీల సొసైటీల సభ్యులకు ఏ విధంగా అయితే క్రెడిట్ కార్డ్సు ఇస్తున్నామో , ఫిషర్‌మెన్ కమ్యూనిటీ వారికి కూడా అటువంటి క్రెడిట్ కార్డ్సు ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 25 వేల ఎకరాల పత్తి పంటలో బి.టి. విత్తనాలు వచ్చాయని చెప్పారు. అది సత్యదూరము. రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణా, గుంటూరు, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 90 వేల ఎకరాల్లో నకిలీ బి.టి. విత్తనాలు వచ్చాయి. ఆ విధంగా నష్టపోయిన రైతులకు ఎప్పటిలోగా నష్టపరిహారం ఇప్పిస్తారు? ఎంత తొందరగా ఇప్పిస్తారు? మార్క్‌ఫెడ్ ద్వారా 3 వేల రూ.లకు తక్కువ కాకుండా ఏడు సెంటర్లు ద్వారా కొనుగోలు చేస్తామంటున్నారు. ఇది చాలా దారుణం, అన్యాయం అధ్యక్షా. కృష్ణా జిల్లాలో ఒక్క సెంటర్ కూడా లేదు. దయచేసి ప్రతి జిల్లాలో తప్పనిసరిగా ఒక సెంటర్ ఉండే విధంగా చర్యలు తీసుకోమని కోరుతున్నాను. అదే విధంగా మేము అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు తరచుగా టొబాకో బోర్డు అధికారులతో, రైతులతో, ఎం.ఎల్.ఏ.లతో సమావేశాలు నిర్వహించే

వారు. ఈరోజు పొగాకు రైతులు ఒంగోలులో నిలువు దోపిడికీ గురవుతున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు వెంటనే పొగాకు బోర్డు అధికారులతో, వ్యాపారస్తులతో, రైతులతో, ఎం.ఎల్.ఏ.లతో సమావేశాల్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

జోన్ రెండు, మూడులో రెండు లక్షల ఎకరాలకు నీరు అందక ఎండిపోయాయి. గతంలో రఘువీరారెడ్డిగారు, మీరూ ఇక్కడ ఉన్నప్పుడు, వేరుశనగ పంటలకు నష్టపరిహారాన్ని అప్పటి గవర్నమెంట్ ముక్కు పిండి వసూలు చేసింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు రఘువీరారెడ్డిగారు కూడా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఖమ్మం, కృష్ణా జిల్లాలో రెండు లక్షల ఎకరాల పంట ఎండిపోయింది. ఈ పంటలను కాపాడుతామని ప్రభుత్వం హామి ఇచ్చింది. కాబట్టి నష్టపరిహారం ఇప్పించమని అడుగుతున్నాము.

అదే విధంగా కృష్ణా జిల్లా గన్నవరంలో వెటర్నరీ అండ్ ఫిషరీస్ యూనివర్సిటీని నెలకొల్పాని మా కోస్తాంధ్ర ఎం.ఎల్.ఏ.ల కోరిక. చాలా మంది ఎం.ఎల్.ఏ.లు ముఖ్యమంత్రిగారిని అడిగారు. కాబట్టి గన్నవరంలో వెటర్నరీ యూనివర్సిటీని నెలకొల్పాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మంత్రిగారు ఆరున్నర లక్షల టన్నుల పత్తిని కొనిపించామని చెపుతున్నారు. దానిని మార్కెట్ యార్డుల్లో కొన్నారా, లేక రైతుల దగ్గర కొన్నారా? ఎవరెవరి దగ్గర నుండి కొన్నారో ఆ వివరాలను మీరు సభ ముందు పెట్టినట్లయితే దళారుల ద్వారా కొన్నారా, ఇతరత్రా కొన్నారా మీకే తెలుస్తుంది. వీటన్నింటికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.
రా. 7.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సహకార రంగానికి సంబంధించి మంత్రి గారిని రెండు క్లారిఫికేషన్స్ అడగాలని అనుకుంటున్నాను. ఒకటేమో ఎన్ని సొసైటీలు మూసేస్తున్నారు, ఎంత మంది ఉద్యోగులు బయటకి పోతున్నారు? ఈ క్రమానికి సంబంధించి ఏమైనా పారదర్శకంగా చేస్తున్నారా లేక వీఆర్ఎస్ పద్ధతులలో ఫోర్స్‌ఫుల్‌గా చేయబోతున్నారా? ఇది ఉందా, లేదా? రెండవది బుక్ అడ్జెస్ట్‌మెంట్ తో గతం నుండి వస్తుంది ఇప్పుడు కాదని మంత్రి గారు ఇంతకు ముందు చెప్పి నప్పుడు చెప్పారు. నేను అనేదేమిటంటే, బుక్ అడ్జెస్ట్‌మెంట్ అంటే గగన విహారం చేసినట్లు సార్. కలలో వెళ్లిపోతున్నట్లుంటుంది. పెద్దలు తీసుకోనేమో ప్రతి సొసైటీకి అరడజన్ మంది రైతులు.. రైతుల పేరున పెద్దలు ఆ సొసైటీలను మింగేసారు. ఆ నష్టానికి సంబంధించి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేయడం వల్ల పేద రైతులు అర్హులైన వారు అనేక రకాల చిక్కులకు గురవుతున్నారు. సొసైటీల వారీగా అలాంటి వాళ్లను డిఫాల్టర్స్‌గా, ఆ సొసైటీలను మూసేసినటువంటి వాళ్లను, అన్ని రకలుగా తప్పు చేసిన వాళ్లగా చిత్రీకరించవలసిన అవసరం ఉంది. జయతి ఘోష్ రెకమండేషన్స్ అన్నీ అప్పు ఇప్పించే దాని మీదే. వన్ టైం సెటిల్‌మెంట్ దీనికి లేదు. అప్పు ఇవ్వడానికి వీళ్ల చాలా వెనుకాముందు ఆడుతున్నారు. అది ఇబ్బంది అవుతుంది, రైతుకు అప్పు దొరకడం లేదు. ఇక వ్యవసాయానికి సంబంధించి తమరు కూడా చెప్పారు, ఏదైనా ఉంటే డిమాండ్స్ అప్పుడు అడగండని. 70 శాతం మంది ఈనాడు వ్యవసాయం మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. వారు చెప్పిన దాని ప్రకారం చేస్తే ఏమో ఆరు రూపాయల అప్పు చెయ్యకపోతే మూడు రూపాయల అప్పు రైతుకి. తోటలకు సంబంధించి 113.64 లక్షల టన్నుల పండ్ల ఉత్పత్తి చేస్తున్నారు. మేము అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము, అక్కడికి పోతున్నాము, ఇక్కడికి పోతున్నామని మీరు చెబుతున్నారు. అరచేతిలో వైకుంఠం మాకెందుకు? నిమ్మకు ఎంత రేటిస్తారు? మార్కెట్‌లో ఇప్పటి దాకా సార్ ఒక పెద్ద మనిషి ఉన్నాడు హైదరాబాద్‌లో. నిమ్మ మొత్తం ఆయన దగ్గరే ఉంటుంది, ఆయన ఎక్కడికి పంపుతాడో మాకు తెలియదు. నేను తెలుసుకోవాలంటే ఎట్లా తెలుసుకుంటాను. మేము ఇండివీడ్యువల్స్‌మి. అసలు రాష్ట్రం బాధ్యత ఏమిటి? ఆరణ్యరోదన సార్. గతంలో వాళ్లకి అసలు పట్టలేదు. మీకు పడుతుందా పట్టదా? బత్తాయి తోటకు వెళ్తే .... మీరు కూడా రైతు కుటుంబం నుండి వచ్చారు. మీకు కూడా అన్నీ తెలుసు. అక్కడ నిలువు దోపిడి సార్. దాదాపు 20 శాతం పోతుంది. టన్నుకి 20 శాతం దళారీలు మోస్తున్నారు. ఈ

పండ్లకు సంబంధించి  ఆధారితమైన పరిశ్రమలు పెడతారా, పెట్టరా? ఎటు వైపు పోతారు? మీ గమనం అంతా రెండు సంవత్సరాలలో తేలిపోతుంది. ఇప్పుడు మీరు మార్కెట్ దోపిడీని అరికట్టి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తారా, లేదా? ఇంకొక అంశం ఏమిటంటే, కూరగాయలకు సంబంధించి అర్థపై పైసలకు టమాట బయట కొంటారు, మన దగ్గర ఆరు రూపాయలకు అమ్ముతారు. ఏమనుకుంటున్నారు మీరు, ఏ రకంగా కూరగాయ రైతులను ఆదుకుంటారు? వ్యవసాయానికి సంబంధించి .. పెప్సీ కోల, కోక కోలా ఇవన్నీ క్రిమిసంహారక మందులు సార్. కొబ్బరి నీళ్లకు గాని నిమ్మ నీళ్లకు గాని అవి బ్యాన్ చేయించి వీటికి ఇవ్వండి. లాలు ప్రసాద్ యాదవ్ గారు రైల్వేకి సంబంధించి మొత్తం చిన్న కుండలను, మట్టి కి సంబంధిన వస్తువులు పెట్టడం వల్ల గిరాకీ వచ్చేసింది. కుమ్మరి వాళ్లకు సంబంధించి సరిపడ గిరాకి వచ్చేసింది. మీరు ఈ పెప్సీ కోలా, కోక కోలా ఇవన్నీ తీసెయ్యండి. మన కొబ్బరి నీళ్లకు, నిమ్మకు గిరాకి వస్తుంది. మీరు చరిత్రలో నిలుస్తారు. గ్రామీణాభివృద్ధి మంత్రి గారు చెప్పారు. ప్రతి వాళ్లు నేత బట్ట తొడగాలని దానికి మేము కూడా ఒప్పుకున్నాము.

సార్ ఇంకొకటి, విత్తనాలు తయారుచేసే విధానం కేంద్ర ప్రభుత్వం అనుమతితో మీరు చేస్తామంటున్నారు. అది ఎంత కాలం పడుతుంది? ఇప్పుడు తయారుచేస్తేనే రేపు సీజన్‌కి మీరు విత్తనాలు ఇవ్వగలరు. ఇంకా ఎంత కాలం పడుతుంది? ఈ అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఇద్దరిద్దరుంటారు మండలానికి. మీకు అంతే ఉన్నారు. మాకు అంతే ఉన్నారు. వీరు ఎక్కడ ఉంటారో తెలియదు. మండలానికి రెండు గ్రామాలైనా సరే. మీరు ట్రెయినింగ్ ఇచ్చామని ఆ ట్రెయినింగ్ ఇచ్చే పద్ధతులలో వ్యవసాయం చేయించి ఇంకొక రైతుకి ఆదర్శంగా నిలుస్తారా? మీరు ఆ రకంగా ఎప్పటి లోగా చేస్తారు? రసాయనిక ఎరువులకు సంబంధించి ఎన్‌కెపి , 2003-04లో 18.53 లక్షల టన్నులు వాడారు. మీ లెక్కే! ఈ సంవత్సరం ఏమో 5.98 లక్షల టన్నులు వచ్చింది. దాదాపు ముప్పావు వంతు తక్కువగా ఉంది. డిసెంబర్, 2004 అంటున్నారు. ఈ రెండు నెలల్లో మూడంతలు పెరుగుతుందా? ఎన్‌కెపి వినియోగం తగ్గిందా లేకపోతే మీ లెక్క తప్పుందా? మార్కెంట్ సెస్ గురించి ఇప్పుడే సోదరుడు జీవన్ రెడ్డి గారు చెప్పారు. అది నిజమేనా? ఆ రకంగా ఇన్‌కం టాక్స్ ఏమైనా పెట్టారా, దానికి మీరు ఏమి అనుకుంటున్నారు? రైతుకు మిగిలేది ఏముందో మీరు గమనించి చెప్పండి. పాడి పరిశ్రమకు సంబంధించి ఒక్క ఎకరం మెట్ట సేద్యానికి ఒక గేదెకు, ఒక ఆవుకు సమానం. ఇది అరణ్యరోదన లాగ ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే, విజయ డైరీ అని చెప్పారు మా మంత్రి గారు. మరిప్పుడు మథర్ డైరీ సంగతి ఏమిటి? గుజరాత్ వాళ్ల పేరుతో నడుస్తుంది ఆనంద్ మార్గ్. వారు లక్షల లీటర్లు సప్లై చేసి లాభం వారు తీసుకుంటున్నారు, భారం మాత్రం మనం మోస్తున్నాము. మన దగ్గర వ్యాపారం చేసుకుంటున్నారు వాళ్లు. ఇది నిజమా, కాదా చెప్పండి. ఇంకొకటి, కాకినాడ కు సంబంధించిన డైరీ స్థలాన్ని అమ్మకానికి పెట్టిన మాట నిజమా, కాదా? మీకు ఏమైనా తెలుసా, తెలియదా? నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో వీటికి సంబంధించిన పరిస్థితి ఏమిటి? అసలు మీ దృష్టిలో వీటికి సంబంధించి ఉందా? మనం హౌస్ కమిటీ వేసాము విశాఖ డైరీ మీద. వాడు నిర్విఘ్నంగా దోచుకు తింటూనే ఉన్నాడు. ఇది ఎప్పటి వరకు చేస్తారో చెప్పండి. ఇంకొకటి మా ఫెడరేషన్ సార్. మీ ముందే మాట్లాడాము. గొర్రెలకు సంబంధించి పది కోట్ల రూపాయలు సర్కార్ దగ్గర ఉన్నాయి. ఫెడరేషన్ వేస్తామని అంటున్నారు. రోశయ్య గారు ఇదిగో వచ్చె, అదిగో వచ్చె అని చెబుతున్నారు. గొర్రెల పెంపకం దార్లకు ఫెడరేషన్ వెయ్యమని చెప్పండి. వెయ్యము అంటే వెయ్యము అని చెప్పండి. వెయ్యకుండా అక్కడకి వెళ్లారు. రామకృష్ణుడు గారు ఇక్కడ లేరు 86 కోట్లు ఇస్తామని అన్నారు. 6 కోట్లు ఇచ్చి80 కోట్లు ఎగనామం పెట్టి ఆఖరికి 180 నుండి 45 కి వచ్చారు. మరి మీరు ఏమనుకుంటున్నారో, ఎప్పటి లోగా చేస్తారో, చెప్పండి.

ఫిషరీస్‌కు సంబంధించి ఒక్కటే. మంత్రి గారు కాస్త లోతుగా వెళ్లాలి, మత్స్య శాఖలో ఉన్నారు కాబట్టి. బోగస్ సొసైటీస్ వాళ్లు బొంబాయిలో ఉంటారు మద్రాసులో ఉంటారు. ఈ బోగస్ సొసైటీ మెంబర్స్‌ని ఏరయ్యమని పోయిన సారి పెడితే ఈ పెద్దలంతా కలిసి స్టే ఇచ్చారు. ఒక్క వ్యక్తి కోసం స్టే ఇచ్చి మొత్తం టోటల్ స్టేస్‌ని అన్నింటిని ఆపేసారు. బోగస్ మెంబర్స్ తింటున్నారు. మిగతా వారికి ఇబ్బంది వస్తుంది. ఆ స్టే ఉందా లేదా? ఆ స్టే వెకేట్ చేసి బోగస్ మెంబర్స్‌ని ఏరేస్తారా, లేదా మీరు దయచేసి చెప్పాలి. మత్స్యకార్మికులు దళారీల చేతుల్లో మగ్గుతున్నారు. రెండవ అంశం ఏమిటంటే, త్సునామికీ ట్రాన్స్‌ఫర్ చేసిన

ఇళ్లు మత్స్యకార్మికులకు ఇక్కడ తొగ్గాయి. మీరు ఏమి చెయ్యబోతున్నారో చెప్పండి. ఇస్తారో, ఇవ్వరో చెప్పండి. చివరిగా, మా సోదరుడు మంత్రి గారు విజయరామ రావు గారికి సంబంధించినది. నేను అనేదేమిటంటే, ఎకనామిక్ సర్వే మీరొక్కసారి తరువాతైనా చూసుకోండి. 2003కు సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో 39.80 లక్షల టన్నుల రైస్‌ని పంపిణీ చేస్తే, 2004/05 19.1. 05 వరకు 10.92 టన్నుల రైస్‌ని మాత్రమే పంపిణీ చెసారు. మీ ఎకనామిక్ సర్వే ఒకసారి తీసి చూడండి. ఆ లెక్క తప్పా, మీ పంపిణీ తప్పా చూడండి. అట్లాగే ఏప్రిల్, మార్చికి సంబంధించిన లెక్క ఏమిటంటే, 22.59 లక్షల టన్నులు. 30.9.04 వరకు మీ లెక్క ప్రకారంగా 13.32 టన్నులు పంచినట్లు ఉంది.

రా.7.50

ఎకనామిక్ సర్వే లెక్కలు మీకు చెపుతున్నాను. చివరగా, ఈ రోజు కొంత మంది ప్రింట్ మీడియా సోదరులు అడిగిన మాటను మీకు చెపుతున్నాను. నిప్పు పట్టుకోకుండా పొగ రాదు. తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చదివిస్తున్న కుటుంబాల వారు బి.పి.ఎల్.కి పైకి వెళ్లిపోయారని భావించి, వాళ్ల నుండి తెల్ల రేషన్ కార్డులను తీసేసుకునే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారనే వార్త చెప్పారు. మరి వాస్తవానికి అయితే అది జరగకూడదు. గతంలో కూడా సబ్సిడీ తగ్గించాలనే దురాలోచన, దుర్బుద్ధితో పై వాడు చెప్పితే అప్పటి గవర్నమెంట్ ఆ విధంగానే చేయడంతో వారు ఇక్కడకు వచ్చారు. మరి మీకు కూడా అటువంటి ఆలోచన ఏమైనా ఉందా ? దాని గురించి వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, ఇది సివిల్ సప్లయిస్ మినిస్టర్‌కు సంబంధించినది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు హడావుడిగా చాలా తెల్లని రేషన్‌కార్డులు ఇచ్చారు. అయితే ఇప్పుడు వాటి మీద నిత్యావసర వస్తువులు ఇవ్వడం లేదు. ఇది వాస్తవమా కాదా? ఈ కార్డులపై నిత్యావసర వస్తువులను ఎప్పటిలోగా ఇస్తారు? రెండవది, కిరోసిన్‌కు సంబంధించి గతంలో ఇచ్చినంతగా ఇప్పుడు ఇవ్వడం లేదు. ఇప్పుడు తగ్గించి ఇవ్వడానికి కారణం ఏమిటి? మూడవది, డీలర్ల దగ్గర excess కార్డులు ఉన్నాయి. వాటిని ఏ విధంగా తొలగిస్తారు?

ఇక వ్యవసాయ శాఖ మంత్రికి సంబంధించి, రైతులకు గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లేనప్పుడు ఏదైనా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా? రెండవది, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు మనకు ఎక్కువుగా లభ్యమవుతున్నాయి. వాటిని ఏ విధంగా అరికడతారు? మూడవది, మిర్చి రైతులకు, పొగాకు రైతులకు అపార నష్టం వస్తున్నది. వీరిని ప్రభుత్వం ఏ విధంగా ఆదుకొంటుంది? నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు సప్లయ్ చేసే కంపెనీల వల్ల రైతులకు అపార నష్టం వస్తున్నది కాబట్టి, ఆ కంపెనీల నుండి రైతులకు నష్టపరిహారం ఇప్పించే చర్యలు తీసుకుంటారా?

ఇక పశుసంవర్థక శాఖ మంత్రికి సంబంధించి వెటర్నరీ హాస్పిటల్స్‌ల్లో డాక్టర్లు, కాంపౌండర్లు, అటెండర్లు పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? రెండవది, ఇప్పుడు కరవు తీవ్రంగా ఉండటం వల్ల పశువులకు పశుగ్రాసం దొరకడం లేదు. కాబట్టి పశుగ్రాసాన్ని ఏ విధంగా సప్లయ్ చేస్తారో చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను. మూడవది, మొన్నటి సునామి వల్ల శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లోని మత్స్యకారులు చనిపోలేదు కాని, వాళ్ల కుటుంబాలు చాలా అండమాన్‌లో స్థిర నివాసం ఏర్పరచుకుని ఉన్నారు, అయితే ఆ కుటుంబాల్లోని చాలా మంది కుటుంబ సభ్యులు చనిపోయారు. కొంత మంది తమ భర్తలను కోల్పోవడం, మరి కొంత మంది తమ భార్యలను, పిల్లలను ఈ సునామిలో పోగొట్టుకోవడం జరిగింది. మిగిలిన వారు కొంత మంది వచ్చేశారు. ఇటువంటి వారికి ప్రత్యేక ప్యాకేజ్ ఏదైనా ప్రకటిస్తారా?

ఇక కోఆపరేటివ్ శాఖకు సంబంధించి, సహకార రంగ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ఏ విధంగా బలోపేతం చేస్తారు? అలాగే 2500 సహకార సంఘాలను మూసివేస్తున్న మాట నిజమేనా? అదే విధంగా 8 వేల మంది ఉద్యోగస్థులను కూడా తీసేసిన మాట వాస్తవమేనా? అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో బ్యాంకులు లేవు. అటువంటి ప్రాంతాల్లోని రైతులకు ఏ విధంగా లోన్లు ఇస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

جناب محمد مقتدا خاں ۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر انیمل ہسبنڈری سے گذارش کرتا ہوں کہ شہر حیدرآباد میں ہزاروں لیٹرس دودھ پاکٹوں کے ذریعہ فروخت کیا جا رہا ہے ۔ یہ دودھ پاکٹوں کے ذریعہ فروخت کیا جارہا ہے ۔ یہ دودھ اصلی نہیں ہے بلکہ یہ دودھ اونگل ڈسٹرکٹ اور دیگر گاؤں سے منگولیا جاتا ہے ۔ لاکھوں لیٹر دودھ جو دو' تین مہینوں سے رکھا ہوا ہوتا ہے اسکو کیمیکل کے ذریعہ صاف کر کے پاکٹوں میں بھر کر فروخت کیا جاتا ہے ۔ یہ slow poison ہے جس کے استعمال سے بچوں کی صحت پر بُرے اثرلت پڑ رہے ہیں ۔ حکومت کی جانب سے کبھی بھی ان پاکٹوں کامعائنہ نہیں کیا گیا ۔ میں حکومت سے گذارش کرتا ہوں کہ ان پاکٹوں کے دودھ کو فروخت کرنے والوں کے خلاف قانونی کاروائی کریں ۔ ان پاکٹوں کے استعمال کرنے کی وجہہ سے نہ صرف بچوں کی صحت پر بلکہ بڑوں کی صحت پر مضر اثرات مرتب ہورہے ہیں ۔ اس میں شک نہیں بیکہ میرا بھی یہی کاروبار ہے ۔ دودھ فروخت کرنےوالے پاکٹوں کے دودھ کو اصلی کہہ کر فروخت رہے ہیں جبکہ یہ ملاوٹی دودھ ہے ۔ اس کو فوری روکا جائے ۔ نہیں تو اس دودھ کے استعمال سے بچوں کی صحت پر بُرے اثرات مرتب ہونگے ۔

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు) : అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రిగారు మాట్లాడుతూ, రాబోయే అకడమిక్ సంవత్సరం నుండి రాష్ట్రంలోని అయిదు జోన్లల్లో అయిదు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలను ప్రారంభించబోతున్నామని చెప్పడం జరిగింది. ఇటీవల పేపర్లో కూడా వచ్చింది. వాటి పేర్లు కూడా చెప్పడం జరిగింది. అయితే నేను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చేది, మన రాష్ట్రంలో ఆరు జోన్లు ఉన్నాయి. ఆరు జోన్లకు గాను అయిదు జోన్లల్లో మాత్రమే ఈ వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలు పెడతామని.........

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఆరు కాదు, ఏడు జోన్లు ...

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : ఏడవ జోన్ కొంచెం కంట్రావర్సీలో ఉంది కాబట్టి, దాని పేరు నేను చెప్పడం లేదు. ఈ ఆరుజోన్లల్లో జోన్ మూడు గురించి మీరు ఇచ్చిన ప్రకటలో లేదు. కాబట్టి నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడిగేది రాష్ట్రంలో అయిదు జోన్లల్లో అయిదు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలు పెట్టినపుడు, జోన్ మూడు కింద గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఉన్నాయి, అందులో ఏ ఒక్క జిల్లా కూడా ఈ ప్రతిపాదన గురించి ఎందుకు నోచుకోలేదు? ఈ కాలేజీలు పెట్టడానికి మూడు కోట్ల రూ.లు ఖర్చు అవుతుందని ఒక అంచనా కూడా తయారుచేయడం జరిగింది. ఈ మూడు కోట్ల రూ.ల్లో రెండు కోట్ల రూ.లు కేవలం **infrastructure** కే ఖర్చు అయ్యే విధంగా అంచనాలు తయారయ్యాయి. నేను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని రాపూరు ప్రాంతంలో తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి భవనాలు ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తి కావడంతో ఈ రోజు ఆ భవనాలన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. కాబట్టి ఆ భవనాలను అంటే రెండు కోట్ల రూ.లకు సమానమైన భవనాలు మీకు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ఆ భవనాల్లో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీని పెట్టే విధంగా నెల్లూరు జిల్లా రాపూరు ప్రాంతంలో మంజూరు చేసే ప్రయత్నం చేయండని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది, మా ప్రాంతం మెట్ట ప్రాంతం. కేవలం నిమ్మ పంట మీదనే ఆధారపడుతున్న రైతాంగం ఉంది. గతంలో కూడా ఈ యొక్క సమావేశాల్లో నిమ్మ పంట గురించి ప్రస్తావించడం జరిగింది. నేను ఇప్పుడు మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చేది, ఈ పంటకు సంబంధించి, కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లను లేదా బై ప్రొడక్ట్స్ తీసుకుని వచ్చేటటువంటి అగ్రికల్చరల్ ఓరియంటెడ్ ఆగ్రో బేస్డ్ సెంటర్స్‌ను కాని ప్రమోట్ చేయగల్గితే, ఈ నిమ్మ పండించే రైతాంగానికి ఉపయోగపడుతుంది. లేకుంటే మధ్య దళారీలవల్ల నిమ్మ రైతాంగం ఇవ్వాళ పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది. చివరగా, ఈవేళ మిర్చి కొనుగోలు చేయడానికి మార్కెఫెడ్‌ను మనం రంగంలోకి తీసుకుని వస్తున్నాము.

రా.8.00

గతంలో ఇదే శాసనసభలో టొబాకో పర్చేజ్ విషయంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల రైతులను గుంటూరులో ఉన్న మార్కెట్ యార్డుకి రమ్మన్నారు. వారికి కూపన్సు కూడా ఇచ్చారు. అయితే అక్కడకు తీసుకువచ్చేలోగా టైము అయిపోయిందని, డబ్బు అయిపోయిందని చెప్పి మేము కొనలేము అని వెనక్కు తిప్పి పంపించేశారు. అప్పుడు మార్కెటింగ్ శాఖా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు కూడా మార్కెటింగ్ శాఖకు ఆదేశాలిచ్చారు, నెల్లూరు జిల్లా టుబాకోను కొనమని. మాకు మంజూరైన డబ్బు అయిపోయిందని, కాబట్టి కొనలేమని రైతులను తిప్పి పంపించిన విషయం గుర్తుండే వుంటుంది. అందుచేత మంత్రి గారి దృష్టికి ప్రత్యేకంగా తెచ్చేది. నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంత రైతాంగం మిర్చిని పండిస్తున్నారు. మిర్చిని కొనుగోలు చేయడానికి గుంటూరు యార్డుకు తీసుకురావాలంటే డబ్బు అయిపోయిందని, క్వాలిటీ లేదని తిప్పి పంపించే ప్రయత్నం చేస్తే రైతాంగం తీవ్రంగా నష్టాన్ని ఎదుర్కొంటారు. వ్యవసాయ శాఖా మంత్రి గారికి పోయిన సారి జరిగింది తెలుసు. ప్రత్యేకంగా మంత్రి గారిని కోరేది, మిర్చి కొనుగోలును నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయండి. నిధులు గుంటూరుకు ఏ విధంగా కేటాయిస్తున్నారో నెల్లూరు జిల్లాలో కూడా పంటను ఎసెస్ చేసి, కావలసిన నిధులను మంజూరు చేయమని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, ఇది పశు సంవర్ధక శాఖా మంత్రి గారికి చెందినది . అమరచింత నియోజకవర్గం కరువు బాధిత నియోజకవర్గాలలో ముందుంది. మేత లేక కొన్ని వందల పశువులను కబేళాకు తరలిస్తున్నారు. గడ్డి ఎలాగూ లేదు. వ్యవసాయ శాఖా మంత్రి గారి పుణ్యమా అని గడ్డి విత్తనాలు దొరుకుతున్నాయి. వాటిని వేద్దామంటే నీళ్లు లేవు. ఇంకా గట్టిగా అడిగితే అది ప్రకృతి వైపరీత్యం అంటున్నారు. మన చేతులలో లేదు అంటున్నారు. మన చేతులలో ఒకటి ఉంది. పశువులకు చిన్న చిన్న రోగాలు వచ్చినా మండలానికి కూడా ఒక మంచి హాస్పిటల్ లేదు. గౌరవ మంత్రి గారు మండలానికి రెండు అయినా తప్పకుండా పశువుల హాస్పిటల్సును ఇవ్వాలని నోరు లేని పశువుల మీద కనికరించి మా నియోజకవర్గానికి 8 పశువుల హాస్పిటల్సును మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోవర్ధన్ (బాన్సువాడ) : అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖా మంత్రి గారికి సంబంధించింది. మా వద్ద నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడలో 500 ఎకరాలతో చెరుకు పరిశోధనా కేంద్రం ఉంది. ఇది పని చేయడం లేదు. 400 ఎకరాలు మరొక చోట వ్యవసాయ శాఖకు చెందినది ఫారమ్ ల్యాండు ఉంది. ఈ 900 ఎకరాలు ఉట్టిగా ఉంది. పంట పండటం లేదు. ఎవరికీ కేటాయించ లేదు కూడా. నా మనవి ఏమిటంటే, రూ.3 కోట్లు పెట్టి వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నారు మీరు. ల్యాండ్ ఎవైలబుల్‌గా ఉంది కాబట్టి నిజామాబాదు జిల్లాలో కూడా ఒక వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

రెండవది, మొన్న వడగళ్ల వాన వల్ల మా జిల్లాలో బాన్స్‌వాడ, నిజామాబాదు, బోధన్, జుక్కల్, డిచ్‌పల్లి, ఆర్మూరు ప్రాంతాలలో విపరీతంగా పంటలు నష్టపోయారు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా తక్కువ ఉంది. దయచేసి ఇన్‌పుట్ సబ్సిడీ పెంచాలని కోరుతున్నాను.

మూడవది, పశు సంవర్ధక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. మొన్న పడిన వడగళ్ల వాన వల్ల నిజామాబాదు జిల్లాలో 10 దున్నపోతులు, 100 మేకలు, 8 వేల కోడిపిల్లలు, 30 గేదెలు, 2 ఎద్దులు, 2 ఆవులు దాదాపు 8 వేల 204 వరకూ పశువులు చనిపోయాయి. వీటి గురించి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, నరేంద్ర గారు, నర్సింహులు గారు చాలా విషయాలు మంత్రి గారి దృష్టికి తెచ్చారు. కొన్ని విషయాలు మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి, వాస్తవాలు చెప్పండి. హామీ ఇవ్వండి. మిర్చి ఎంతకు కొంటారు? ఎన్ని క్వింటాళ్లు కొంటారు? ఎంత డబ్బు కేటాయించారు? మిర్చి గతంలో రూ.3,200కు దేశవాళీది కొన్నారు. టమాటా మిర్చి రూ.5,200కు అమ్మింది. టమాటా మిర్చి ఎంతకు కొంటారు ఈ వేళ? దేశవాళీ మిర్చి ఎంతకు కొంటారు? మార్కెట్‌లో క్వాలిటీ లేదని తగ్గించే అవకాశం ఉంటుంది కాబట్టి, ఇంత రేటు అని ఫిక్సు చేయాలి. క్వాలిటీ కాదని చెప్పమని కోరుతున్నాను.

రెండవది, కాటన్ విషయంలో లక్ష్మీనారాయణ గారు, రఘువీరా రెడ్డి గారు ఒక నెల క్రితం 25 ఎంఎం గురించి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. 25 ఎంఎం ని కూడా సిసిఐ కొనమని ఆర్డర్సు ఇచ్చారని, కొంటున్నారని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక నెల నుంచి 25 ఎంఎం ఒక్క క్వింటాలు కూడా రాష్ట్రంలో కొనలేదు. దయచేసి 25 ఎంఎం మీరు కొంటారా? ఎన్ని క్వింటాళ్లు కొంటారు?

మూడవది, కల్తీ విత్తనాల గురించి రఘువీరా రెడ్డి గారు 4 నెలల క్రితం ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారికి గుర్తుండవచ్చు. కల్తీ విత్తనాల కింద పరిహారం మైకో కంపెనీ ద్వారా వత్తిడి తెస్తామని, వారు ఇవ్వకపోతే ప్రభుత్వమైనా నష్టపరిహారం ఇస్తారని చెప్పారు. జాయింట్ డైరెక్టర్లు జిల్లాల వారీగా 90 వేల ఎకరాలు రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయారని అన్నారు. ఒక్క వరంగల్ జిల్లాలోనే 50 వేల ఎకరాలు దెబ్బ తిన్నాయి. చెట్టు మొలిచేక దెబ్బ తిన్నాయి. పూత రాలేదు. ప్రతి ఎకరానికి రూ.20 వేలు నష్టపోయారు. గతంలో నష్టం అయితే రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ ద్వారా ఇప్పించడం జరిగింది. దయచేసి 6 నెలలు అయింది. ఎప్పటి వరకూ ఇవ్వగలరు? గతంలో ప్రత్తి విషయంలో రూ.2,000 కోట్ల వరకూ రైతులు నష్టపోయారు. మిర్చికి రేటు తేడా వల్ల సుమారు రూ.500 కోట్లు నష్టపోయారు. మార్కెట్‌లో అమ్మిన వాళ్ల లిస్టు మీ వద్ద ఉంది. వాళ్ల విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నరేంద్ర గారు మాట్లాడుతూ రీషెడ్యూల్‌మెంటుకి గైడ్‌లైన్సు ప్రజలకు తెలియాలని అన్నారు. రీషెడ్యూల్‌మెంటు గైడ్‌లైన్సు మొట్టమొదట వాళ్ల ప్రభుత్వం ఉన్నపుడే పి.బి.ఎ. రామారావు కమిటీ అని వేయడం జరిగింది. పి.బి.ఎ. రామారావు ఇచ్చిన గైడ్‌లైన్సు ప్రకారం 6 గైడ్‌లైన్సు పెట్టారు.

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా అందరూ ఒకేసారి లేచి అభ్యర్థించారు. అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : రెండవది, వనరుల నిర్వహణ .. ..

(అంతరాయం)

ఆరు లాభాలు, ఆడిట్ వర్గీకరణ. వీటిలో ఏ 3 ఫుల్‌ఫిల్ అయినా అది వయబుల్ అని పి.బి.ఎ. రామారావు కమిటీ రిపోర్టు 6 గైడ్ లైన్సు జిల్లా అధికారులకు ఇచ్చి, దాని ప్రకారం రిపోర్టు తయారు చేయమన్నాము. దాని ప్రకారం తయారు చేయమన్నపుడు రాష్ట్రంలో 735 సొసైటీలు వయబుల్‌గా వచ్చాయి.

రా . 8 . 10

తరువాత కేంద్రప్రభుత్వం పెట్టిన టాస్క్‌ఫోర్స్ వైద్యనాథన్ గారు ఇచ్చిన కమిటీ రిపోర్టు ఆధారం చేసుకుని, తరువాత ఇంటెరం రిపోర్టు ఇచ్చారు . అందులో రెండు గైడ్‌లైన్స్ తీసుకుని, వయబుల్, మార్జిన్ వయబుల్ ప్రకారంగా పెరిగినా ఫరవాలేదు ఆయన గైడ్‌లైన్స్ ప్రకారం అనుకుంటే గ్రాస్ ఇంటరెస్ట్ మార్జిన్, ఆపరేటింగ్ ఎక్స్‌పెన్సెస్‌లో 50 పర్సంట్ ఉండాలి . ఆ రకంగా అఫీషియల్ కమిటీలో ఇచ్చాము . వైద్యనాథన్ కమిటీ ప్రకారంగా తీసుకుంటే ఎన్నివస్తాయి చూడమంటే 946 సొసైటీలు రాష్ట్రంలో వయబుల్, మార్జినల్ వయబుల్‌గా వచ్చాయి . రీ షెడ్యూల్‌మెంట్‌కు నాబార్డు గైడ్‌లైన్స్ ఇచ్చింది . కేవలం గైడ్‌లైన్సే ఇచ్చింది కానీ ఫైనాన్షియల్ సపోర్ట్ ఒక్క రూపాయి కూడా ఇస్తామని చెప్పలేదు . కమర్షియల్ బ్యాంకులకు, కోపరేటివ్ బ్యాంకులకు తేడా ఉంది . కమర్షియల్ బ్యాంకులు 85 శాతం బిజినెస్ చేసి 15 శాతం అగ్రికల్చర్ లోనింగ్ ఇస్తారు . నాబార్డ్ గైడ్ లైన్స్ చూస్తే మీరు ఎఫర్ట్ చేయగలిగితే రీ షెడ్యూల్‌మెంట్ చేయండి అన్నారు గానీ, గత అసెంబ్లీ లో ఇది చర్చకు వచ్చింది, నరేంద్రకుమార్‌గారు లేవనెత్తారు, ఆ ఎఫర్ట్స్ బాడీ సర్క్యులర్ ఆయనకు కూడా పంపాము . 95 శాతం అగ్రికల్చర్ లోనింగ్ ఉన్న పరిస్థితిలో ఎఫర్ట్‌బాడీ దానిని భరించే స్థితిలో లేదు . 9 డిసిసిబి లు సెక్షన్ 11 క్రింద వ్యవస్థ కుప్ప కూలింది . కుప్పకూలిన పద్ధతిలో వ్యవస్థను అప్పగించి నువ్వు ఎందుకు చేయలేదు అంటే చేయకుండా ఉండడానికి మాకు సరదా కాదు . అక్కడి ఎల్‌టిలో దగ్గర దగ్గర రు . 1000 కోట్లు చేస్తున్నాము . రెండవది రీ ఆర్గనైజేషన్ షెడ్యూల్‌మెంట్‌కు చేయాలని అనుకున్నాము తరువాత ఇంటరెస్ట్ రిబేట్ గురించి అడిగారు . సాధ్యమయినంతవరకు ముఖ్యమంత్రిగారు ఎన్నికల్లో చెప్పిన 6 శాతం ఇంటరెస్ట్ రిబేట్ రైతులకు రుణాలలో ఇచ్చేదానికి కట్టుబడి ఉంటాము . అంతేకాకుండా ఇంకొక అడుగు ముందుకు వేసి ఆప్కాబ్, డిసిసిబి ల నుండి వచ్చే లాభాలలో సగం శాతం తగ్గించుకుని, ఇందులో 6 శాతం రిబేట్ ఇస్తూ, 5 శాతానికే ఇచ్చాము . వారికి తెలుసు ఈ రిబేట్ అయినాకరంటు రుణాలకే గాని, పాత బాకీలకు ఇచ్చే పరిస్థితి కాదు . పాతబకాయిలకు వన్‌టైం సెటిల్‌మెంట్ అడుగుతున్నారు . దీనిపై ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన రేపు సాయంత్రం మీటింగ్ పెడుతున్నాము, అందులో దీనిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . రీ స్ట్రక్చరింగ్ గైడ్‌లైన్స్ అడిగారు . చెప్పాను . నోముల నర్సింహయ్యగారు ఎన్ని సొసైటిలు ఉంటాయి, ఎన్ని పోతాయి అని అడిగారు . అది ప్రాసెసింగ్ లో ఉంది . ఇంకా ఫైనల్ లిస్ట్ రాలేదు . ఎంతమంది ఉద్యోగస్థులు ఉంటారు అనేదానికి ఉదయం వచ్చిన ప్రశ్నలో సమాధానం చెప్పాను . లిస్ట్ ఫైనల్ కాకుండా ఎంతమంది ఉంటారు, ఎంతమంది ఇంటికిపోతారు అని చెప్పడం కాదు . రిపోర్టు సబ్మిట్ చేశారు . మూడురోజుల క్రితం కూడా క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చుని మళ్లీ కొన్ని సజెషన్స్ ఇచ్చాము . దానిప్రకారంగా వర్కవుట్ చేసుకుని రమ్మని చెప్పాము . వాళ్లు చేస్తున్నారు . కమ్యూనిస్ట్ పార్టీ నుండి విల్‌ఫుల్ డిఫాల్టర్ల నుండి కఠినంగా వసూలు చేయాలనే మాట చెప్పారు . సాధ్యమయినంతవరకు కఠినంగా విల్‌ఫుల్ డిఫాల్టర్ల నుండి వసూలుచేయాలని ప్రభుత్వం నుండి మెమో రూపంగా ఇచ్చాము . ఉదయం చెప్పాము . వాళ్లు వసూలు చేస్తుంటే మళ్లీరావడం, కలక్షన ఆపమని చెప్పడం, ఈ డిమాండ్ రెండు వైపులా ఉంది . ఈ రెండు దృష్టిలో పెట్టుకుని క్లియర్‌గా విల్‌ఫుల్ డిఫాల్టర్ల దగ్గర నుండి మాత్రమే వసూలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవసభ్యులు సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ సబ్సిడీ ఎనౌన్స్ చేస్తే వారి నియోజకవర్గంలో ఇవ్వలేదని చెప్పారు . నేను చెప్పింది ఎకార్డింగ్ టు జివో నెం . 15, తేదీ 16 . 3 . 2005 ద్వారా గిల్‌నెట్‌కు రు . 10 వేలు, థర్మల్ నెట్‌కు రు . 10 వేలు, ల్యాండ్‌లైన్ నెట్‌కు రు 20 వేలు, ఐలవలకు రు 2 లక్షల 50 వేలు . ఇది పూర్తిగా ఉచితంగా 100 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడుతుంది . ఒకవేళ మీ దగ్గర 75 శాతం సబ్సిడీతో ఇది ఇస్తే వారికి కూడా ఇది వర్తింపజేస్తున్నాను . ఇది కాకుండా హౌసింగ్ గురించి చెప్పారు . 40 వేల ఇండ్లు జిల్లావారీగా అన్నారు . శ్రీకాకుళం జిల్లాకు 9 వేల 435, విజయనగరం కు 1470, విశాఖపట్టణం కు 3630, తూర్పు గోదావరికి 9450, పశ్చిమ గోదావరికి 1330, కృష్ణా కు 3670, గుంటూరు కు 3200 , ప్రకాశం కు 3540, నెల్లూరు కు 4520, ఈ విధంగా 40 వేల ఇండ్లు జిల్లావారీగా శాంక్షన్ చేశాము . ఇది కేవలం 9 జిల్లాలకు, సునామీ బాధిత కుటుంబాలకు సంబంధించింది . గౌరవసభ్యులు నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ బోగస్ సొసైటీల గురించి చెప్పారు . మత్స్య పరిశ్రామిక సహకార సంఘాల బోగస్ నంబర్లను తొలగించడానికి జిల్లా లెవెల్లో కమిటీలు ప్రభుత్వం జివో ఎంఎస్ నెం . 35, , యానిమల్ హస్బెండరి, డైరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ క్రింది ఆఫీసర్స్‌తో నియమించబడింది . ఆర్‌డివో ఛైర్మన్‌గా ఉంటారు . జాయింట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మెంబరుగా, డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్, మెంబరు, ఎడి, ఫిషరీస్, మెంబరుగా ఉంటారు . ఇప్పటివరకు ఈ కమిటీ 4326 బోగస్ సభ్యులను సంఘం నుండి తొలగించడం జరిగింది . ఇది కాకుండా స్పెసిఫిక్‌గా ఉంటే సభదృష్టికి తస్తే వారిపైన చర్య తీసుకుంటాము . ఇది కాకుండా తీరప్రాంతాలలో కాకుండా వేరే జిల్లాల్లో ఫిషర్‌మెన్‌కు కేటాయించే ఇండ్లు విషయం యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది . దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటాము .

శ్రీ జి సూర్యారావు : స్పీకర్ సర్, డిమాండ్ల మీద చాలావరకు వివరణ సభ్యులకు తెలియజేయడం జరిగింది . సభ్యులు సంతృప్తి చెందారని అనుకుంటాను . 1, 2 పాయింట్లు మరి సభ్యులు ఎట్లాగూ నన్ను అడగడం జరుగుతుంది . ఆ సందర్భంగా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో కొని సబ్జక్టులు టచ్ చేయలేకపోయాను . ముఖ్యంగా శాసనసభ్యులు రాజేందర్ గారు కోళ్ల పరిశ్రమ గురించి అడిగారు .

రా.8.20

నిజమే. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, బహుశ భారత దేశంలోనే మన రాష్ట్రం కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో వుందని చెప్పడానికి నేను ఎంతో గర్వపడుతున్నాను. అంతే కాకుండా ఈ సంవత్సరం 1486 కోట్ల కోడిగుడ్లను ఉత్పత్తి చేయడం, వాటిని వివిధ దేశాలకు, భారత దేశంలోని ఇతర ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి, భారత దేశానికి, మన ఆంధ్ర రాష్ట్రానికి కోడిగుడ్ల ఉత్పత్తి విషయంలో కాని, వాటి ప్రాధాన్యతల విషయంలో కాని మనం గౌరవాన్ని సంపాదించుకున్నాము.

ఈ సందర్భంలో ఈ రంగాన్ని వ్యవసాయ రంగంగా ఆమోదించాలనే కోరిక ఏదైతే వుందో, అవసరమైతే ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, అగ్రికల్చర్ మినిస్టర్ గారితో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటాము. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో వుండి చదువుకుంటున్న ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు ప్రతి రోజూ కోడిగుడ్లను ఉదయం, సాయంత్రం ఇచ్చి తద్వారా మీరు ఈ పరిశ్రమను ఆదుకోమని చెప్పారు. తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరుగుతుంది. ఇప్పటికే ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు వారానికి ఒకటి రెండు రోజులు కోడిగుడ్లను ఇవ్వడం జరుగుతోంది. రోజూ పెట్టే విషయంలో పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

అట్లాగే ఉమామహేశ్వర రావు గారు తెనాలిలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, ఒక వెటర్నరీ కళాశాల పెట్టమని అడిగారు. తప్పకుండా ప్రభుత్వానికి ఈ ఆలోచన వుంది. ఈ సంవత్సరానికి మాత్రం మనం అడ్వెంచరస్ స్టెప్స్ తీసుకున్నాము. వెటర్నరీ

యూనివర్సిటీని కాని, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల కాని పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాము. 3 కళాశాలల్లో తప్పకుండా విద్యార్థుల సంఖ్య పెంచడానికి కొన్ని కొత్త, నిర్దిష్టమైన ఆలోచనలతో ముందుకు వెళుతున్నాము. భవిష్యత్తులో తప్పకుండా ఆ ప్రాంతం యొక్క ఆవసృకతను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటాము.

అంతే కాకుండా పెద్దలు నరసింహయ్య గారు మాట్లాడుతూ, కాకినాడ డెయిరీని అమ్మకం పెట్టారని విన్నాము, నిజమా అని అన్నారు. రెండు రోజుల క్రితం ఆ విషయం మా తూర్పుగోదావరి జిల్లా శాసన సభ్యుల ద్వారా తెలిసింది. వెంటనే మా అధికారులతో మాట్లాడాను. మా ప్రిన్సిపాల్ సెక్రటరీ గారితో 2 గంటలు ఈ విషయం మాట్లాడి, ఈ విధంగా ఎందుకు జరిగింది, ఎట్లా జరిగింది, ఇది వాస్తవమా, కాదా అనేది తెలియజేయమని అడగడం జరిగింది. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌తో పాల అమ్మకాలు చేస్తున్నారు, దానిని అరికడతారా అని అడిగారు. ఈ ఆంధ్ర రాష్ట్రంలో వున్న విజయ డైరీకి ఒక బ్రాండ్ వుంది. కేవలం దానికున్న ఎంబ్లమ్ విలువే రు.1500 కోట్లు. అంత ప్రాధాన్యత కలిగిన ఈ వ్యవస్థను కొన్ని కొన్ని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు బలహీన పరుస్తున్నారు. అయితే, ప్రైవేటు డెయిరీ విషయాలలో ప్రభుత్వం నియంత్రించడానికి అధికారాలు చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి తప్పకుండా రాబోయే రోజుల్లో దీని మీద ప్రత్యేకమైన ఆలోచనతో, ఏ రకంగా దానిని చట్టబద్ధం చేయాలనేది ఆలోచిస్తాము.

తరువాత గొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ పెడతారా అని అడిగారు. అందుకు ముఖ్యమంత్రి గారు ఇప్పటికే వారి ఆమోదాన్ని తెలిపారు. తప్పకుండా చాలా త్వరలోనే ఈ రాష్ట్రంలో వుండే గొర్రెల, మేకల పెంపకం దారులకు సంబంధించిన ఫెడరేషన్‌ను పెడతాము. దేముడు గారు మాట్లాడుతూ, వివిధ ఆసుపత్రులలో ఖాళీగా వున్న పోస్టులను ఏ విధంగా భర్తీ చేస్తారని అడిగారు. తప్పకుండా చాలా త్వరలోనే అటెండెంట్‌లు, అటెండర్లు పోస్టులను భర్తీ చేస్తాము. వెటర్నరీ డాక్టర్ పోస్టులను పూర్తి చేయడానికి లేదు. డాక్టర్ పోస్టుల షార్టేజ్ వుంది. ఈ మధ్య ఫిబ్రవరి మాసంలో 200 మంది వెటర్నరీ గ్రాడ్యుయేట్లు వచ్చారు. వారు ఎక్కడున్నా తీసుకొచ్చి, బలవంతంగా వారికి ఈ రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్లుగా ఉద్యోగం ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం వుంది. అదే విధంగా అఫ్సర్‌ఖాన్ గారు పరిశుభ్రమైన పాలు రావడం లేదు, పిల్లలకు హానికరంగా వుంటోంది, పట్టణాలలో అటువంటి పాల అమ్మకాలు జరుగుతున్నాయని చెప్పారు. నిజమే, నేను ముందరే చెప్పాను. పాల అమ్మకాల విషయంలో కాని, పాల తయారీ విషయంలో కాని, పాల క్వాలిటీ విషయంలో కాని ప్రత్యేకమైన అధికారాలు మా డిపార్టుమెంట్‌కు లేవు.

ప్రభుత్వ అనుమతి లేకుండానే వేలాది మంది ప్రైవేటు డెయిరీల వారు ఈ రాష్ట్రంలో పాల వ్యాపారం చేస్తున్నారు. ఏ విధంగా ఈ విషయంలో గైడ్ లైన్స్ రూపొందించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వారికి అనుమతి ఇచ్చేలా కాని, లేక రాటిఫై చేసేలా కాని చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది.

మనం ఇప్పటికి సుమారు 22 రోజుల నుంచి ఈ అసెంబ్లీ ఆవరణలో విజయా డెయిరీ వారి బటర్ మిల్క్‌ను త్రాగుతున్నాము. చాలా పరిశుభ్రంగా వుంది, రుచిగా వుందని అందరూ చెబుతున్నారు. మొన్న కొంత మంది సభ్యులు కారం ఎక్కువగా వుందని చెబితే, మా ప్రిన్సిపాల్ సెక్రటరీ గారితో మాట్లాడి చెప్పడం జరిగింది. ఆ మరునాడు చాలా కమ్మగా, రుచికరంగా బటర్‌మిల్క్‌ను తయారు చేసి పంపించడం జరిగింది. ఇక్కడున్న సభ్యులందరికీ, మా డిపార్ట్‌మెంట్ యొక్క డిమాండ్స్ వున్న ఈ రోజున బటర్ మిల్క్ ఇద్దామని అనుకున్నాను కాని, కుదరలేదు. రేపు కాని, ఎల్లుండి కాని గౌరవ స్పీకర్ గారికీ, గౌరవ సభ్యులకూ ఇస్తాము.

రామనారాయణ రెడ్డిగారు వెటర్నరీ కళాశాల, పాలిటెక్నిక్ కావాలని అడిగారు. తప్పకుండా. ఈ ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటగా 5 వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి

గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది. మనం ఇంకా చాలా కాలేజీలు పెట్టుకోవచ్చు, ఇంకా చాలా కార్యక్రమాలు చేయవచ్చు. ప్రాంతాలూ, ప్రదేశాలనూ దృష్టిలో పెట్టుకోకుండా, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడైతే వుందో చూసి, ఈ 5 కళాశాలలను తెలంగాణాలో 3, ఆంధ్రలో 1, రాయలసీమలో 1 పెట్టబోతున్నాము. దీనికి ఈ 5 సంవత్సరాలలో రు.743 కోట్లను ఖర్చు పెట్టాలని ఆలోచిస్తున్నాము.

అదే విధంగా స్వర్ణసుధాకర్ గారు కూడా వెటర్నరీ హాస్పిటల్స్ కావాలని అడిగారు. నేను ముందుగానే మనవి చేసాను. మనకు మండలానికి ఒక వెటర్నరీ హాస్పిటల్ కావాలి. ఆ విధంగా ఏర్పాటు చేయాలనే ఆలోచనా, సంకల్పం కూడా ఈ ప్రభుత్వానికి వుంది. అయితే డాక్టర్లు లేరు. డాక్టర్లు లేని కారణంగా మీకు హాస్పిటల్‌ను ఇచ్చి, డాక్టర్లను ఇవ్వకపోతే, మాకు హాస్పిటల్‌ను ఇచ్చారు కాని, డాక్టర్లను ఇవ్వలేదనే నిందను మొయ్యడానికి నేను సిద్ధంగా లేను. మనం క్రమంగా ఒక కొత్త ప్రక్రియను ప్రారంభించాము. గత బడ్జెట్‌లో సుమారుగా 26 వెటర్నరీ మొబైల్ క్లినిక్స్‌ను, ఈ బడ్జెట్‌లో సుమారుగా 20 క్లినిక్స్‌ను పెట్టాము. ఒక వ్యాన్‌లో వెటర్నరీ డాక్టర్, అటెండెంట్, మెడికల్ కిట్‌ను ఇవ్వడం జరుగుతుంది.

ఎక్కడైతే పశువులు వుంటాయో అక్కడకు ఈ ప్రభుత్వం వెళుతుంది. గత ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన, శ్రమదానం అని రకరకాలైన కార్యక్రమాలను చేపట్టారు, అవి విజయవంతం అయ్యాయో లేదో నాకు తెలిదు కాని ఈ ప్రభుత్వం మాత్రం పశువులు ఎక్కడైతే వున్నాయో, వాటిని వెతుక్కుని వెళ్లి, ఆ పశువులకు వైద్య సదుపాయం అందజేయాలనే సంకల్పం ఈ ప్రభుత్వం దగ్గర వుంది. అందుకనే వెటర్నరీ క్లినిక్స్ పెట్టుకున్నాము. వాటి ఫలితాలు మనకు రావాలంటే మనకు కొంత సమయం పడుతుంది. సభ్యులను మరీ పెద్దగా ఆందోళనకు పోవద్దని కోరుతున్నాను. ఎందుకంటే మీరు కోరిన విధంగా ఆసుపత్రులను ఇవ్వడం కష్టం కాదు కాని డాక్టర్లు లేని మూలంగా మీకు పశువుల ఆసుపత్రులను ఇవ్వలేకపోతున్నాము. 969 వెటర్నరీ కాంపౌండర్ పోస్టులను భర్తీ చేసే ఉద్దేశ్యంతో వచ్చే నెలలో వారికి ట్రైనింగ్‌ను ప్రారంభించబోతున్నాము. ఒక సంవత్సర కాలం కోర్సు గల ఆ ట్రైనింగ్‌ను వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నాము, బహుశా వచ్చే బడ్జెట్ సెషన్‌కల్లా వారికి ఉద్యోగాలను ఇవ్వడం జరుగుతుంది. ఈ రకమైన ఆలోచనలతో మా వెటర్నరీ డిపార్ట్‌మెంట్ ముందుకు నడుస్తోందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

మాట్లాడగలిగే మనుషుల ప్రాణాలకు ఈ సమాజంలో మనం ఏ విధంగా ప్రాధాన్యతను ఇస్తున్నామో, అదే విధంగా మాట్లాడలేని మూగ జీవాలకు కూడా అదే ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మూగ జీవాల మీద ఆధారపడి మనిషి బ్రతికే పరిస్థితిని మనం చూస్తున్నాము.

రా 8 . 30

అయితే వారి ప్రాణం రక్షించే విషయంలో గాని, ఆరోగ్య భద్రత విషయంలో గానీ వాటి లైఫ్‌ను పొడిగించే విషయంలో గానీ, మేలైన ఉత్పత్తులు వాటిద్వారా మనకు వచ్చి, తద్వారా వచ్చే ఆరోగ్యకరమైన విషయంలో ప్రభుత్వం చక్కటి నిర్ణయాలు తీసుకుంటుంది , ఆ నిర్ణయం ద్వారా ముందుకు వెళతామని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

డా జి విజయరారావు ః స్పీకర్ సర్, గౌరవనీయులు నర్సింహయ్యగారు వివిధ అంశాలను లేవనెత్తారు . గత సంవత్సరం 39 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ అయితే ఈ సంవత్సరం 17 లక్షలకు పడిపోయింది అని ఆర్థిక సర్వే కావించడం జరిగింది నిజమా అంటునారు . అన్నారు . పంపిణీకి సంబంధించిన ని కాదు . ఆర్థిక సర్వే చూపించింది లెవీ బియ్యానికి సంబంధించిన విషయం . గత సంవత్సరం 30 లక్షల మెట్రిక్ టన్నుల లెవీ క్రింద సేకరించాలని నిర్ణయించడం జరిగింది . ఈ సంవత్సరం 17 లక్షల కాదు, 40 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు అంచనా వేయడం జరిగింది . ఇప్పటివరకు 17 లక్షల టన్నులు లెవీ క్రింద సేకరణ జరిగింది . రబీ, ఖరీఫ్ రెండు

సీజన్లలో 40 లక్షలకు చేరుకోవచ్చని తెలియజేస్తున్నాను. ప్రైవేటు పాఠశాలల్లో, కాన్వెంట్ లలో చదివే పిల్లల కుటుంబాలకు కార్డులు ఇవ్వకుండా నిర్ణయం జరిగింది నిజమా అంటున్నారు. మేము ఈ అంశం పైన దృష్టి సారించలేదు గానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల కుటుంబాల వారికి తెల్ల రేషన్‌కార్డు ఇవ్వాలని భావిస్తున్నాము. ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లల కుటుంబాలు వారి ఆర్థిక స్థోమత రుజువు చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రైవేటు స్కూల్స్‌లో చదివే పిల్లల కుటుంబాల వారు పేదవారయితే వారికి ఇవ్వడంలో ఏమీ ఇబ్బంది ఉండదని మనవిచేస్తున్నాను.

దేముడు గారు బోగస్ రేషన్‌కార్డులు ఉన్నాయినీ, కార్డులు ఉన్న కుటుంబానికి అందరికీ సరుకులు అందించడంలేదని కిరోసిన్ తగ్గించారనీ ఈ మూడు అంశాలు లేవనెత్తారు. కార్డులు ఉన్నవారందరికీ అర్హత కలిగిన పేద కుటుంబాల వారికి అన్ని సరుకులు అందించడం జరుగుతుంది. ఏ జిల్లాలో గానీ, ఏ మండలంలో గానీ తగ్గించడం జరగలేదు. కిరోసిన్ కూడా తగ్గింది అని చెబుతున్నారు ఇది వాస్తవం కాదు. కిరోసిన్‌ను క్రమబద్ధీకరించడం జరిగింది. కొన్ని జిల్లాలో గతంలో కుటుంబానికి 20 లీటర్లు ఉంది. కొన్ని జిల్లాలో ఆదిలాబాద్, మెదక్, కర్నూలు, అనంతపూర్, కడప లాంటి జిల్లాల్లో రెండు లీటరు, ఒక లీటరు కుటుంబానికి ఇస్తున్నారు. దీనిని క్రమబద్ధీకరించడం ద్వారా అన్ని కుటుంబాలను కవర్ చేయాలనే ఆలోచనతో క్రమబద్ధీకరించడం జరిగింది. దీనివలన ఆదిలాబాద్‌లో 123 శాతం పెరిగింది. కరీంనగర్ లో 51 శాతం, ఖమ్మంలో 93, వరంగల్ ల్లో 37, మాబూబ్ నగర్ లో 67 శాతం, మెదక్‌లో 42 శాతం, నల్గొండ లో 16 శాతం, నిజామాబాద్ లో 13 శాతం, రంగారెడ్డి లో 1 శాతం, నెల్లూరులో 16 శాతం, ప్రకాశం లో 20 శాతం, గుంటూరులో 66 శాతం, కృష్ణా లో 3 శాతం, చిత్తూరులో 7 శాతం పెరిగింది. కడపలో 130 శాతం, అనంతపూర్‌లో 80 శాతం పెరిగింది. ఎక్కడ ఏ జిల్లాకు కేటాయింపులు తగ్గించడం జరగలేదు.కానీ దీపం క్రింద ఎల్‌పిజి సిలెండరు కలిగిన కుటుంబాల వారికి మాత్రం కిరోసిన్ కోటా తగ్గించాలని కేంద్రప్రభుత్వం ఆదేశంచడం జరిగింది. అయినా పూర్తిగా తగ్గింపు చేయలేదు. వారికి కూడా రెండు లీటర్లు ఇస్తున్నాము. ఒక లీటరు కొన్ని కుటుంబాలకు ఇస్తున్నామ్లు ఎక్కడా తగ్గింపు జరగలేదని మీద్వారా మనవిచేస్తూ, రాజేందర్‌గారు, దేవుడు గారు పింక్ కార్డు ఉది, వైట్ కార్డు అర్హత ఉంది, మీరు వైట్‌కార్డు ఇచ్చారు అంటున్నారు . దేవుడుగారు డీలర్ల వద్ద బోగస్ కార్డులు ఉన్నాయి అని అంటున్నారు. మేము మళ్లీ కొత్త కార్డులు ఇవ్వడానికి సర్వే నిర్వహించాలని అనుకుంటున్నాము, నిజంగా చాలా జిల్లాల నుండి చాలా గ్రామీణ ప్రాంతాల నుండి కొంతమంది డీలర్ల దగ్గర బోగస్ కార్డులు ఉన్నాయని ఆరోపణలు వచ్చిన మాట వాస్తవం. వాటి సంగతి తేల్చడానికి ఏరివేత కార్యక్రమం ప్రారంభించితే సభ్యుల సహకారం ఉండాలి, సభలో సభ్యులంతా ఏరివేయండి అంటే మాకు అభ్యంతరం లేదు. కాన మేము పని కట్టుకుని బోగస్ కార్డుల పేరుమీద ఏరివేత కార్యక్రమం చేపట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఈ మధ్య ఎవరయితే అర్హులైన పేదవారు కార్డులు కావాలని అడుగుతున్నారో వారికి ఇవ్వాలనే ఆలోచన ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని పైలట్ సర్వే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ప్రకారం కొంతమంది కుటుంబాలకు తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. వారి శాతం 4 . 3 ఉంది. 5 లక్షల 42 వేల కుటుంబాల వారికి ఈ తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి గానీ అర్హత లేదు. బోగస్‌కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పైలట్ సర్వేలో తేలింది 6 . 7 శాతం బోగస్ కార్డులు ఉన్నాయి అంటే 8 లక్షల 47 వేల 59 బోగస్‌కార్డులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని నిరూపించబడింది. అర్హత కలిగన కుటుంబాలకు కార్డులు లేవు. దీని శాతం దాదాపు 11 గా ఉంది. వారి సంఖ్య 14 లక్షల 12 వేల 636గా నిరూపణ జరిగింది. ఈ సర్వే నిర్వహించిన సందర్భంగా అన్ని రాజకీయపార్టీల సహకారం ఉంటే అండదండలు ఉంటే, గ్రామీణ ప్రాంతంలో ఉన్న అన్ని పార్టీల గ్రామకమిటీలు వారి సహకారంతో ఆ గ్రామంలో ఉన్న స్వచ్ఛందసంస్థలు అన్ని వర్గాలవారు సహకరించితే తప్పకుండా అర్హత కలిగిన కుటుంబాలకు అందరికీ పేదవారికి కార్డులు ఇవ్వడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో రేషన్‌షాపు డీలర్ల దగ్గర ఉంటే, పింక్ కార్డులు అర్హత లేనివారి దగ్గర ఉంటే ఇది కూడా నిర్ధారణ జరగాలి. అతి త్వరలో సర్వే చేపట్టాలనే ఆలోచనతో ఉన్నాము. ఈ సందర్భంగా అన్ని పార్టీల

సభ్యుల సహకారం కావాలి . లేనివారికి కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉంది . లేనివారిని నిర్ధారించడంలో మీ సహకారం కావాలని మీద్వారా సభ్యులను అభ్యర్థిస్తున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : స్పీకర్ సర్, మాగుంట పార్వతమ్మగారు జింక్ సల్ఫేట్, జిప్సం సకాలంలో అందడంలేదని అంటున్నారు . ఈ సీజన్‌లో సకాలంలో అందే విధంగా ఏర్పాటుచేస్తాము . ఈ మిర్చికి సంబంధించిన 23వ తేదీ నుండి కొనుగోలు ప్రారంభం చేస్తాము . మార్కెఫెడ్ , నాఫెడ్ రెండూ కలిపి గుంటూరు, ఖమ్మం, వరంగల్ ప్రాంతాలలో మార్కెట్లు ప్రారంభం చేస్తాము . రాష్ట్రమంతా కూడా చేస్తాము . ధర కూడా మంచి క్వాలిటీకి రు 27 వందలు, సమానమైనది రు 25 వందలుగా నిర్ణయం తీసుకున్నాము . ఆ ప్రకారంగా కొనుగోలు చేస్తాము . పొగాకుకు సంబంధించి మినిమం క్వాలిటి ప్రైస్ రు 34 . 70 పైసలు ఉంటే, ఈ రోజు తెప్పించుకున్న రేటు ప్రకారం రు . 44 ఉంది . 21 వ తేదీ ముఖ్యమంత్రిగారు సంబంధిత శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి ఏమన్నా సమస్యలు ఉంటే పరిష్కారం చేయడం జరిగింది . కాటన్‌కు సంబంధించి ఆరున్నర లక్షల టన్నులు సిసి ఐ కొనుగోలు చేసింది . ఇది రికార్డు ఇంతవరకు ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు . 25 ఎం . ఎం స్టాపుల్ లెంగ్త్ ఉన్నది కొనాలని అడిగాము . అది కూడా ఒప్పుకున్నారు . దానిలో నష్టం 5 శాతం భరించాలంటే దానికి కూడా ఒప్పుకున్నారు **.**

**రా. 8.40**

కేంద్ర ప్రభుత్వం నుండి ఫైనల్‌గా ఆదేశాలు రావాల్సి ఉంది. జీవన్ రెడ్డి గారు మార్కెట్ సెస్‌పై ఇన్‌కం ట్యాక్స్ వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇది చాలా దురదృష్టకరం. ఇన్‌కం ట్యాక్స్ యాక్ట్ అమెండ్‌మెంట్ 2002లో, అప్పుడు ఉన్న ఎన్.డి. ఏ. ప్రభుత్వం తీసుకు వచ్చినా, ఎన్నికలు ఉన్నాయని పెంచలేదు. ఇప్పుడు వేస్తున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గార్కి రిప్రజంట్ చేయడం జరిగింది. we had put in all our efforts. అది కేంద్ర ప్రభుత్వం తసుకోవాల్సిన నిర్ణయం. టమాట, నిమ్మకాయలకు సంబంధించి, ఎన్.డి.డి.బి. తో అగ్రిమెంట్ అయ్యాము. ఇక్కడ కానీ, లేకపోతే నెల్లూరు ప్రాంతంలో 'ఫుడ్ పార్క్స్'ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాము. త్వరలో దీని ద్వారా మార్కెట్ టై అప్ చేసి, నిమ్మకాయలు, టమాటాలు పండించే రైతులకు బాసటగా ఉంటాము. అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమీషనర్ (ఎ.పి.సి)ని ఛైర్మన్‌గా పెట్టి, ఎక్స్‌పర్ట్స్ కమిటినీ కాన్‌స్టిట్యూట్ చేశాము. వీటి గురించి స్టడీ చేయాలని చెప్పాము.

కొన్ని పాలిటెక్నిక్ కాలేజీల విషయంలో ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటని అడిగారు. ప్రతి జిల్లాలో కనీసం ఒక పాలిటెక్నిక్ కాలేజీ తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నాము. ఎవరైనా ముందుకు వస్తే, ప్రయివేటు పరంగా కూడా పెట్టాలన్న ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉంది. స్పూరియస్ పెస్టిసైడ్స్ కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలుతీసుకొంటూన్నారని అడిగారు. ఇంత వరకు పది కోట్ల విలువ గల వాటిని సీజ్ చేయడం జరిగింది. 3కోట్ల23లక్షల ఎం.ఓ.యు.కి అందకుండా నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. వరంగల్‌కి సంబంధించి, రూ.2.49 కోట్లు కమిటి నిర్ధేశించిన విధంగా 'మైకో' వారు చేయాలని ఉంది. స్పూరియస్‌కి సంబంధించి, అనుభవమైన డీలర్స్ ఉన్నారో వారికి, కనీస విద్యార్హతగా డిప్లొమాగా పెట్టి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చారు. వాటిని విత్‌డ్రా చేసుకొని ఈ పద్దులను ఆమోదించాలని కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, మినిమం సపోర్ట్ ప్రైస్ గురించి అడిగాము. మంత్రి గారి నుండి సమాధానం రాలేదు.

(అంతరాయం )

పాయింట్ ఆఫ్ ఆర్డర్. మేము మా ప్రొటెస్ట్ తెలియజేస్తాము.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- అధ్యక్షా, point of clarification. డిమాండ్స్ పై ప్రొటెస్ట్ చెప్పే అవకాశం లేదు. At the most డిమాండ్ చేయవచ్చు. వ్యతిరేకిస్తే వ్యతిరేకంగా ఓటు వేయవచ్చు. కానీ ఎక్కడా లేని విధంగా ఈ విధంగా ప్రొటెస్ట్ చెప్పడం సబబు కాదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- ఈ హౌస్‌లో మినిమం సపోర్టు ప్రైస్ నిమిత్తం డిమాండ్ చేశాము. You are kind enough to ఖచ్చితంగా డిమాండ్స్ సమయంలో మంత్రిగారితో సపోర్ట్ ప్రైస్ పైన రిప్లై చెప్పిస్తామని అన్నారు. మంత్రి గారి నుండి ఇప్పుడు ప్రాపర్ రిప్లై రాలేదు. For that I want to register our Party's protest but not on the Demand. మంత్రి గారి నుండి సమాధానం రాలేదు.

MR.SPEAKER ; That is why I gave you the option.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఈ రోజు మేము చాలా స్పెసిఫిక్‌గా చెప్పాము. మిర్చి, ప్రత్తి రైతులు ఇప్పటికే రెండు వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. వెంటనే మార్క్‌ఫెడ్ ని ఫీల్డ్‌లో దించి పర్చేజ్ చేయించాలని చెప్పాము. దీని విషయమై ఎటువంటి చర్య తీసుకోలేదు. ఏదో మొక్కుబడిగా చేయడానికి ప్రయత్నం చేస్తునారు.

MR.SPEAKER ; The Issue has been over. The issue has been raised and the Minister answered for that. The matter is closed. If you still wants to ask, you have to ask for division.

శ్రీ దేవేందర్‌గౌడ్ :- మీరు దీనిపైన ఎటువంటి చర్య తీసుకోలేదు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రత్తి ధర 700 నుండి 800 మధ్యకు వచ్చింది. మిర్చి ధర పడిపోతోంది. ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా తప్పించుకొనే విధంగా ప్రయత్నం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, వారుచేసింది ఏమాత్రం న్యాయంగా లేదు. వారు కావాలనుకొంటే, ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. కేవలం ఒక్క పాయింట్‌పై వారు వాకౌట్ చేశారు. అంటే మిగిలిన వాటన్నిటినీ వారు ఆమోదించినట్లే అనుకోవాలా, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారు కాటన్ గురించి చెప్పారు. గత సంవత్సరం కాటన్‌ని సిసిఐ ద్వారా ఒక లక్ష మెట్రిక్ టన్నుల 1725 రూపాయల నుండి 1925 రూపాయల వరకు కొన్నారు. This time ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకోవడం వల్ల , ఆరున్నర మెట్రిక్ టన్నులను రూ.1560 నుండి 2010 రూపాయల వరకు కొనడం జరిగింది. It is a చిల్లీస్‌కి సంబంధించినంత వరకు వీరి చరిత్ర చూస్తే అర్థమౌతుంది. మీరు 2002లో కొన్నది కేవలం 602 టన్నులు కొన్నారు. ఆ రోజు పెట్టిన రేటు 2400 రూపాయలు. గత సజన్‌లో రూ.2300గా ఫిక్స్ చేశారు. అది కూడా ఎలక్షన్స్ ముందు డిక్లేర్ చేశారు. కానీ మేము వచ్చిన తరువాత కొనడం జరిగింది. ప్రపంచంలో చిల్లీస్ ధర చూస్తే, సిలోన్‌లో 'సునామి' సంభవించడం వల్ల ఇబ్బంది వచ్చింది. ప్రపంచం మొత్తం గుర్తించింది. రైతులను ఆదుకోవాలని 2700కి తగ్గించి కొంటున్నాము. మిగిలిన క్వాలిటీ రూ. 2500లకు కొంటున్నాము. మార్క్‌ఫెడ్‌ని దించుతున్నాము. కాబట్టి వారు ఇది జీర్ణించుకోలేక ఈ రోజు వాకౌట్ చేస్తున్నారు.

MR. SPEAKER : Now, I will put the cut-motions to vote. Cut-motions Nos. 1 to 98 are before the House.

Now, the question is :

రా.8.50

శ్రీ కె.రోశయ్య : ఇప్పుడు సభలో కొన్ని పద్ధతులు ఉన్నాయి. ప్రభుత్వ విధానాలతో ఏకీభవించకపోతే వారు వాకౌట్ చేయడానికి సంపూర్ణంగా హక్కు ఉంది. నిరశన తెలియజేయడానికి వారికి హక్కు ఉంది. ఇష్టంలేని డిమాండ్సు మీద ఓటింగ్ జరిగినప్పుడు వారికి బలం ఉంటే సభలో మిగిలిన స్నేహితుల తోడ్పాటు లభ్యం అవుతుంది అనుకుంటే బలాన్ని కూడగట్టుకుని డిమాండు ఓట్ డౌను చేయాలి. కానీ డిమాండు పై ఓటింగ్‌కి తమరు మొదలు పెట్టిన తర్వాత మేము వాకౌట్ చేస్తాము అంటే ఏమిటి? దాని అర్థం ఏమిటండీ? సభలో వారి వైపు వచ్చే వారు ఎవరూ లేరు, మేము చాలా బలహీనంగా ఉన్నాం అన్న సంగతి వారికి తెలుసు . బయట సంగతి వదలి పెట్టండి. లోపల వారికి మేము ఓటింగు పెట్టిన తర్వాత వారి బలం మరీ పలచగా ఉంది. వాళ్ల సంఖ్య 45 కూడా లేదు. 10 లేక 12 మంది మాత్రమే ఇక్కడ ఉన్నారు. అందు వల్ల వాళ్లు బలహీన పడతామని వెళ్లడం తప్ప ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. నేను వారికి ఒక్కటే తెలియజేస్తున్నాను. వారు బయట ఉండి వింటూనే ఉంటారు. వారు 9 ఏళ్లు పరిపాలన చేశారు. ఆ 9 ఏళ్లలో డిమాండ్సు మూవ్ చేశారు. డిమాండ్సు మీద చర్చలలో పాల్గొన్నారు. డిమాండ్సు మీద ఓటింగు జరిగిన సందర్భాలు ఉన్నాయి. మూజువాణీ ఓటుతో డిమాండ్సు పాస్ అయినవి ఉన్నాయి. అంతేగానీ డిమాండ్సు మీద మేము వాకౌట్ చేస్తున్నామని నిరసన చెప్పడం పద్ధతి కాదు.

MR. SPEAKER: The question is:

" That the Government be granted a sum not exceeding Rs.181,01,63,000/- under Demand No.XXX (30) -- cooperation. "

" That the Government be granted a sum not exceeding Rs. 726,39,36,000/- under Demand No.XXVII (27) -- Agriculture. "

" That the Government be granted a sum not exceeding Rs. 258,36,94,000/- under Demand No.XXVIII (28) -- Animal Husbandry and Fisheries. "

" That the Government be granted a sum not exceeding Rs. 630,03,90,000/- under Demand No.XXXVIII (38) -- Civil Supplies Administration. "

{Pause}

The motions were carried and the Demands were granted.

MR. SPEAKER: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow i.e., Saturday, the 19th March, 2005.

{Then the House adjourned at 8.52 p.m., to meet again at 8.30 a.m., on Saturday, the 19th March, 2005}